నాణ్యత పక్కదారి...

ఒక పని వేలాది వాహనాలకు ఇబ్బందులు కలిగిస్తోంది... లక్షలాది ప్రయాణికులకు ఆందోళన రేపుతోంది... అదే పని కోట్లాది విలువైన ఆస్తులను నాశనం చేస్తోంది...! నాణ్యత లేక.., నిబంధనలు పట్టక... ఇలా ఒంగోలు-కర్నూలు రహదారి పనులు ఇష్టమొచ్చినట్లు చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు.



నిర్మాణంలో కింద పొరలో రాళ్లు, గ్రానైట్ వ్యర్థాలు

- అడుగున గ్రానైట్ వ్యర్థాలతోనే నిర్మాణం
- పలుచోట్ల బీఎస్ఎన్ఎల్ కేబుళ్లు ధ్వంసం
- రద్దీ సమయంలో చెట్ల నరికివేత
- ఇదీ ఒంగోలు-కర్నూలు రహదారి పనుల తీరు

ఈనాడు డిజిటల్– ఒంగోలు

- గ్రానైట్ గనులను అడుగున దాచినట్లు... పెద్ద పెద్ద రాళ్లను కింది పొరలో వేస్తున్నారు. పట్టించుకోలేదు...
- సిమెంటు రంగులోనే ఉండే గ్రానైట్ వ్యర్థాల పొడిని... రెండు పొరల్లో కప్పేస్తున్నారు... దీన్ని ఎవరూ ప్రశ్నించలేదు...!
- రూ. కోట్ల విలువైన భూగర్భ కేబుళ్లను ధ్వంసం చేశారు. ఆపేవారు లేకపోయారు.
- ట్రాఫిక్ లేని సమయంలో నరకాల్సిన చెట్లను వాహన రద్దీ సమయంలో కొట్టేస్తున్నారు. అడిగే వారు లేరు. జరిగిన పనికి నీటితో తగినంతగా క్యూరింగ్ కూడా చేయించడం లేదు. దీన్ని పరిశీలించేవారే కరువయ్యారు...
- అధికారుల అలసత్వం, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా రూ. 23 కోట్ల విలువైన పనులు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. గత నెలలో ఈ విషయాలను 'ఈనాడు' వెలుగులోకి తెచ్చినా అధికారులెవరూ కిమ్మనలేదు. పైగా అంతా బాగానే ఉందన్నట్లు మాట్లాడుతున్నారు.

రోజూ గంటల తరబడి రద్దీ...

నిమిషానికి కనీసం 30 వాహనాలు ఈ రహదారిపై ప్రయాణిస్తాయి. బస్సులు, లారీలు, కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఇలా అన్ని రకాల వాహనాలపై గంటకు సగటున 10 వేల మంది ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి కీలక మార్గంలో విస్తరణ పనులు అత్యంత నిర్లక్ష్యంగా జరుగుతున్నాయి. పొక్లెయిన్‌తో తవ్వకాల వల్ల ఒక చోట వాహనాలు నిలిచిపోతుంటే, చెట్లు కొడుతున్న కారణంగా మిగతా 15లో »



విస్తరణ పనులతో అసలే ఇరుకు... ఆపై ధూళి...

ఈనాడు ప్రకాశం
గురువారం 4 జనవరి 2018 16 పేజీలు



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వినయ్‌చంద్, ఎమ్మెల్యేలు, అధికారులు

ప్రతి ఒక్కరికీ తాగునీటి భద్రత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి ఒక్కరికీ తాగునీటి భద్రత కల్పించేందుకు గ్రామీణ నీటిసరఫరా అధికారులు రూ.2,024 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ వినయ్‌చంద్ తెలిపారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం కలెక్టర్ వినయ్‌చంద్ జిల్లాలోని ఎమ్మెల్యేలతో తాగునీటి ప్రణాళికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ రోజుకు 70 లీటర్ల మంచినీటి సరఫరా చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అందులో భాగంగా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు ప్రతిపాదన తయారు చేసి పంపాల్సి ఉందన్నారు. ఆ ప్రకారంగా జిల్లాలోని 2,303 ఆవాస ప్రాంతాల్లో 542 పనులు చేపట్టేందుకు రూ.2,024.54 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. దీనిపై ఎమ్మెల్యేల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నామని, ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. తాగునీటి ప్రణాళికలకు సంబంధించి ఎమ్మెల్యేలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వివరించారు. సమావేశంలో అద్దంకి, కందుకూరు, కొండపి, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి, పర్చూరు ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, పోతుల రామారావు, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ముత్తుముల అశోక్‌రెడ్డి, పాలపర్తి డేవిడ్‌రాజు, కదిరి బాబురావు, ఏలూరి సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సంజీవరెడ్డి, డీఈ మహేష్ పాల్గొన్నారు.

నష్టాల లెక్క కొలిక్కి...

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే


వర్షాభావంతో జిల్లాలో జరిగిన పంటనష్టం అంచనాకు చేపట్టిన కార్యక్రమం పూర్తికావచ్చింది. రెండు రోజుల్లో నివేదికను ప్రభుత్వానికి పంపడానికి వ్యవసాయశాఖ సన్నాహాలు చేస్తోంది. ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి రెండు రోజుల క్రితమే పంపించారు. అందిన సమాచారం ప్రకారం సుమారు 50 వేల హెక్టార్లలో ఖరీఫ్, రబీ పంటలు దెబ్బతిన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇటీవల వాతావరణ పరిస్థితుల వల్ల మరికొన్ని మండలాల్లో పంటలను దెబ్బతిన్న జాబితాలో చేర్చాలని ప్రతిపాదించారు. ఆయా మండలాల వ్యవసాయ అధికారులు వివరాలు పంపితే దెబ్బతిన్న పంటల విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉంది.

33 శాతం పైగా దెబ్బతిన్న పంటలకే

పంట నష్టాలకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలను పరిశీలన బృందాలకు అందజేశారు. 33 శాతం పైగా పంట నష్టం జరిగి ఉంటేనే నమోదు చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే పొలాల నుంచి తీసిన పంటలను పరిగణనలోకి తీసుకోవద్దని మిగతా 15లో »

- జిల్లాలో 50 వేల హెక్టార్లపై కరవు ప్రభావం
- రైతువారీ అంచనాలు దాదాపు పూర్తి





సాగుకు ఏ మాత్రం వీల్లేకుండా వందల అడుగుల ఎత్తున్న కొండ

అక్రమాల అన'కొండ'లు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే

'సాగుకు ఏ మాత్రం పనికి రాని రెవెన్యూ కొండకు రెవెన్యూ అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తారు. అడ్డదారుల్లో భూమి పొందిన వారు వీటిని బ్యాంకుల్లో పెట్టి తక్కువ వడ్డీకి వచ్చే వ్యవసాయ రుణాలు తీసుకోవడం. ప్రభుత్వం ఇచ్చే రాయితీలపై పొందడం. రుణమాఫీలు ప్రకటిస్తే భారీగా లబ్ది పొందడం'. ఇదీ యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రభుత్వ భూములపై సాగుతున్న అక్రమాల పర్వం. ఈ దందాల్లో రెవెన్యూ అధికారులే కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రతిఫలంగా రూ.లక్షల్లో తీసుకుని జేబులు నింపుకొంటున్నారు. విధులతోపాటు.. ప్రభుత్వ పథకాలను అన్ని విధాలా పక్కదారి పట్టించేందుకు ప్రధాన కారణమవుతున్నారు. అక్రమార్కుల మాటెలా ఉన్నా.. వీరికి అన్ని విధాలా సహకరిస్తూ రికార్డులను తారుమారు చేస్తున్న అధికారులపై చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. దీంతో కొంత మంది అధికారుల అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది.

వందల అడుగుల ఎత్తున్న కొండకు పాసుపుస్తకాలు

పుల్లలచెరువు మండలం పుల్లలచెరువు రెవెన్యూ ఇలాకాలోని సర్వే నెం.253లో దాదాపు 400 ఎకరాల రెవెన్యూ కొండ ఉంది. ఇదంతా ఏ మాత్రం సాగుకు యోగ్యం కానిది. వీటికి గత ప్రభుత్వ హయాంలో చేసిన భూపంపిణీలో నలుగురికి డి.పట్టాలిచ్చారు. ఆ తర్వాత వచ్చిన అధికారులు సైతం అనధికారికంగా ఈ సర్వే నెంబరును వెబ్‌ల్యాండ్‌లో 30 సబ్‌డివిజన్లుగా మిగతా 15లో »

- పాసుపుస్తకాలిచ్చిన రెవెన్యూ అధికారులు
- భూమి లేకపోయినా బ్యాంకు రుణాలు కొల్లగొట్టిన వైనం
- రుణమాఫీలోనూ లబ్ధి పొందిన అక్రమార్కులు
- పుల్లలచెరువులో రెవెన్యూ అధికారుల లీలలు

'కార్బైడ్ లాంటి రసాయనాలతో పండ్లను మాగబెడుతున్న వ్యాపారులు తీవ్రవాదుల కంటే ప్రమాదకరం. అలాంటి వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోండి. దొరికిన వారికి శిక్షలు వేయండి. ఇవీ పండ్లలో రసాయనాల వినియోగంపై 'ఈనాడు' ప్రచురించిన కథనానికి స్పందించి రెండేళ్ల కిందట హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు.'

ఆహార పదార్థాల కల్తీ నియంత్రణ చట్టం ప్రకారం రసాయనాలు ఉపయోగించి పండ్లు మాగబెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దోషులకు మూడేళ్ల జైలుశిక్షతో పాటు జరిమానా విధించాలని కోర్టు ఆదేశించింది. కానీ జిల్లాలోని కనిగిరి ప్రాంత నిమ్మ వ్యాపారులు ఇవేవీ పట్టించుకోవడం లేదు. లాభార్జనే ధ్యేయంగా.. నిమ్మకాయలు, ఇతర పండ్లలో విచ్చలవిడిగా కార్బైడ్, ఇతర రసాయనాలు వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దీనిపై 'న్యూస్‌టుడే' పరిశీలనాత్మక కథనమిది.



నిమ్మకాయల మధ్యన విచ్చలవిడిగా వాడుతున్న కార్బైడ్

నిగనిగలు.. విష సెగలు..

- నిమ్మకాయల్లో విచ్చలవిడిగా కార్బైడ్ వాడకం
- వ్యాపారులకు పట్టని కోర్టు ఆదేశాలు
- ప్రమాదకరమంటున్న నిపుణులు

న్యూస్‌టుడే, కనిగిరి

రాష్ట్రంలో నిమ్మకాయలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం కనిగిరి. జిల్లాలోనే అతి పెద్ద మార్కెట్ ఇది. ఇక్కడి నుంచి రోజూ టన్నులకొద్దీ నిమ్మకాయలు కోల్‌కతా, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు, ముంబయి ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇవి చూడటానికి తాజాగా నిగనిగలాడుతూ ఉంటాయి. కానీ ఆ తళకుల వెనుక ప్రమాదకరమైన కార్బైడ్ రసాయనం ఉందని ఎవరికీ తెలియదు. నిమ్మకాయలు త్వరగా పక్వానికి వచ్చేందుకు వ్యాపారులు విచ్చలవిడిగా కార్బైడ్ వాడుతున్నారు. సహజంగా నిమ్మకాయ పండుగా మారడానికి నెల రోజులు పడుతుంది. కానీ కార్బైడ్ వినియోగంతో ఇక్కడ పది రోజుల్లో కాయలు పండ్లవుతాయి.

మార్కెట్ మొత్తం కార్బైడ్ ప్రభావమే

ఇక్కడ సరకు నిల్వ ఉంచిన గదుల్లో ఎక్కడ చూసినా కార్బైడ్ పొట్లాలే కనిపిస్తున్నాయి. ఇదేంటని వ్యాపారులను ప్రశ్నిస్తే 'ఎక్కువ రోజులు కాయలు చెట్టుమీద ఉంటే కుళ్లిపోతున్నాయి. ధర పలకడం లేదు. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో కార్బైడ్‌ను వినియోగిస్తున్నాం' అని చెబుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఇలాగే చేస్తున్నామని వారి సమాధానం. వినియోగించిన కార్బైడ్ పొట్లాలు మార్కెట్ అంతటా కనిపిస్తాయి.

పక్వానికి రాక ముందే మార్కెట్లోకి...



కార్బైడ్ పొట్లాలు



కార్బైడ్ పొడి

ఆరోగ్యానికి పండ్లు మేలు చేస్తాయనే భావనతో ప్రజలు ధరకు వెరవకుండా పండ్లు కొంటున్నారు. కానీ వ్యాపారులు కార్బైడ్ వాడుతుండడంతో ఆరోగ్యానికి బదులు క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే ప్రమాదం పొంచి ఉంది. అరటి, ద్రాక్ష, సపోట, మామిడి వంటి పండ్లలో ఇది ఎక్కువగా జరుగుతోంది. ముఖ్యంగా అరటికాయలు పక్వానికి రావడానికి 15 రోజుల ముందుగానే కోసి, కిప్రాన్ అనే రసాయనంతో వాటిని మాగపెడుతున్నారు. మిగతా వాటిలో అక్కడక్కడా కార్బైడ్ పొట్లాలు ఉంచి పండ్లుగా మారుస్తారు. ఈ పద్ధతులు ప్రమాదకరమని తెలిసినా అధికాదాయం సాధించాలనే ఆశతో రసాయనాలు వాడుతూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తున్నారు.

చెన్నై నుంచి కార్బైడ్ దిగుమతి

నిమ్మకాయలను గతంలో వరిగడ్డి పొగతో మగ్గబెట్టేవారు. ప్రస్తుతం మార్కెట్‌లో మంచి రేటు పలుకుతుండటంతో త్వరగా కార్బైడ్ ద్వారా మగ్గించి మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో నిషేధం ఉండడంతో వ్యాపారులు చెన్నై నుంచి అక్రమంగా కార్బైడ్‌ను దిగుమతి చేసుకుంటున్నారు. కేజీ రూ.100 చొప్పున కొంటున్నారు. క్వింటా నిమ్మకాయలకు కిలో కార్బైడ్ పొట్లాలు పెట్టి ప్రజారోగ్యానికి సవాలు విసురుతున్నారు.

దాడులు శూన్యం - గత అయిదేళ్లుగా ఇదే తంతు

పండ్లను మాగబెట్టేందుకు కార్బైడ్ సహా ఏ రసాయనాలు వాడినా కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. దీన్ని ఉల్లంఘించి వ్యాపారం చేస్తే మూడు సంవత్సరాలు జైలుశిక్ష, జరిమానా విధించాలని తెలిపింది. కాని వ్యాపారులు ఈ ఆదేశాలను లెక్క చేయట్లేదు. గత అయిదేళ్లుగా నిమ్మకాయలకు, ఇతర పండ్లకు రసాయనాల వినియోగం మానుకోలేదు. అధికారులు పైపై హెచ్చరికలు తప్ప, ఎక్కడా దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

ఆ పండ్లను తింటే అనారోగ్యమే

కార్బైడ్, కిప్రాన్ లాంటి రసాయనాలతో మగ్గబెట్టిన పండ్లు తింటే ఆరోగ్యం దెబ్బతింటుంది. నిగనిగలాడుతున్నాయనుకుంటే క్యాన్సర్, నోటి అలర్జీ వచ్చే ప్రమాదం ఉంది. ఇది జీర్ణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. తలనొప్పితోపాటు చర్మవ్యాధులు వ్యాపిస్తాయి. వీలైనంతంగా వరకు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలి. సహజ సిద్ధంగా మాగిన పండ్లను తినడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. – సంగు సుబ్బారెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి

కఠిన చర్యలు తప్పవు

నిమ్మ, ఇతర కాయలను మగ్గబెట్టడానికి కార్బైడ్, కిప్రాన్ లాంటి రసాయనాలు వాడటం నేరం. అలా చేసిన వారికి జైలు శిక్ష, జరిమానా తప్పదు. రసాయనాలు వాడుతున్నట్లు గుర్తిస్తే మా దృష్టికి తీసుకు రండి. వెంటనే దాడులు చేసి విష రసాయనాలు వినియోగిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం.

– వీర్రాజు, జిల్లా ఆహార తనిఖీ అధికారి

నల్లమడ పనులు చేపట్టాలి

పర్చూరు, న్యూస్‌టుడే: నల్లమడ వాగు అభివృద్ధికి ప్రభుత్వం రూ.350 కోట్లు మంజూరు చేసినా పనులు చేపట్టలేదని త్వరగా జరిగేలా చూడాలని స్థానికులు విన్నవించారు. ఎస్సీ, ఎస్టీలకు 75 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు అమలు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ కమిషనర్, ఎండీ చక్రవర్తి తెలిపారు. పర్చూరు మండలం చిననందిపాడులో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన బుధవారం పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్తు విషయాన్ని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఈ విధంగా స్పందించారు. దీనిపై ఇంత వరకు ఉత్తర్వులు వెలువడలేదని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటన అమలు కాకపోవడం ఏమిటని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించాలని తద్వారా ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని 50 గ్రామాలకలు తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చిననందిపాడు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ప్రత్యేక అధికారి తెలిపారు.

8 నుంచి రూడ్‌సెట్‌లో సెల్‌ఫోన్ శిక్షణ

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: రూడ్‌సెట్ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ మరమ్మతు, సర్వీసింగ్‌పై 30 రోజులపాటు నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టరు డి.వి.వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎనిమిదో తేదీ నుంచి 30 రోజులు జరిగే శిక్షణకు వసతిగృహం, భోజనం సౌకర్యం ఉచితంగా కల్పిస్తామన్నారు. 18 ఏళ్ల నుంచి 40 ఏళ్లలోపు వయస్సు ఉన్న వారు తెలుగు చదవడం, రాయడం వస్తే చాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏడో తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 98494 62222లో సంప్రదించాలన్నారు.





హాజరైన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్

విద్యారంగానికి చేయూత అవసరం

- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలు ప్రారంభం

చీరాల, న్యూస్‌టుడే : విద్యార్థుల సమస్యలు పరిష్కరించటంతోపాటు విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వ చేయూత అవసరమని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల సందర్భంగా బుధవారం గోపాలకృష్ణయ్య పార్కు వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తోందన్నారు. విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని, పోలవరం మినహా మరో సమస్యను పట్టించుకోవటం లేదన్నారు. జిల్లాలో ఒక్క ప్రభుత్వ రంగ విద్యాసంస్థను కూడా ఏర్పాటు చేయలేదని, ప్రకటించినవి కూడా కార్యరూపం దాల్చలేదన్నారు. విద్యార్థులకు ఆధార్ కార్డు ఇతర అంశాలతో సంబంధం లేకుండా ఉపకార వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు విద్యార్థులు రైల్వేస్టేషన్ కూడలి నుంచి ప్రదర్శనగా గడియారస్తంభం మీదుగా సభాస్థలికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వినోద్, కార్యదర్శి సీహెచ్ సుధాకర్, కొండారెడ్డి, తిరుపతిరావు, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు. గురువారం కూడా మహాసభ జరుగుతుందన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, ఇతర ప్రముఖులు



గృహ రుణమేళా గోడపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రీజనల్ మేనేజరు పి.వి.ప్రతాప్‌రెడ్డి

సొంతింటి కల సాకారం చేసుకోండి

- ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజరు పి.వి.ప్రతాప్‌రెడ్డి

ఒంగోలు సమతానగర్, న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు నూతన సంవత్సర కానుకగా గృహ రుణ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ బ్యాంకు రీజనల్ మేనేజరు పి.వి.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకూ భారీ గృహ రుణమేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో గృహాల కొనుగోలుకు, నిర్మించుకునేందుకు, మరమ్మతులకు ఎలాంటి బ్యాంకు ఛార్జీలు లేకుండా రుణాలు మంజూరు చేస్తామన్నారు. అర్బన్ ప్రాంతంలో రూ. 50లక్షలపైన గృహ రుణాలు తీసుకున్న వారికి వడ్డీలో 0.5శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒంగోలు ప్రాంతీయ కార్యాలయ పరిధిలో గత నెల 29న దారకానిపాడులో నూతన శాఖను ఏర్పాటు చేశామని, దీంతో జిల్లాలో 72శాఖలతో వినియోగదారులకు తమ సేవలను అందిస్తున్నామన్నారు. ఖాతాదారులు అవకాశాన్ని వినియోగించుకుని వ్యాపారాభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి మన్నం సుబ్బారావు, సీనియర్ మేనేజర్లు రమేష్, తావుర్యా, మేనేజర్లు మురళీకృష్ణ, మాల్యాద్రి, శ్రీనివాసులు, మనోహర్ తదితరులు ఉన్నారు.

శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు పరామర్శ

జరుగుమల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పంగులూరివారిపాలెం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు పిన్నిక శ్రీనివాసరావు కుటుంబసభ్యులను పలువురు ప్రజాప్రతినిధులు బుధవారం పరామర్శించారు. శ్రీనివాసరావు సతీమణి పద్మావతి(39) డిసెంబరు 17న హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో పద్మావతి అవయవాలు కళ్లు, కిడ్నీలు, లివర్, గుండెను పలు సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు దానం చేశారు. పంగులూరవారిపాలెంలో బుధవారం పద్మావతి దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పద్మావతి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా అధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు, జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు, మాజీ మంత్రి మహీధర్‌రెడ్డి, తెదేపా నాయకులు కరణం వెంకటేష్, దామచర్ల సత్యనారాయణ, రామా గోపీ, కంచర్ల ప్రసాద్, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు, మండల తెదేపా అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, ఎంపీపీలు పోటు పద్మావతి, చదలవాడ చంద్రశేఖర్, జడ్పీటీసీ సభ్యురాలు గాలి పద్మావతి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.



పద్మావతి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్, జూపూడి

పురుగుల మందు తాగి యువకుడి మృతి



మృతి చెందిన కాశీ భీమిరెడ్డి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మండలంలోని రామచంద్రకోటలో వెన్నా కాశీ భీమిరెడ్డి(23) అనే యువకుడు పురుగుల మందు తాగి బుధవారం మృతి చెందారు. పెద్దదోర్నాల ఎస్సై రామకోటయ్య తెలిపిన వివరాల ప్రకారం భీమిరెడ్డికి మూడు సంవత్సరాలుగా వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పులపాలై తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. బుధవారం పొలానికి వెళ్లి పురుగుల మందు తాగడంతో పరిసర ప్రాంతాల రైతులు గమనించి మార్కాపురం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన తల్లి లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు స్టేషన్‌లో ఎస్సై వివరించారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



శివ మృతదేహం

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: రైలు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన బుధవారం చీరాల రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ అవ్వారు శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం ... స్థానిక జవహర్‌నగర్‌కు చెందిన కె.శివ(40) కూలి పని చేస్తూ జీవిస్తుంటాడు. ఇతను బుధవారం తెల్లవారుజామున పనికి వెళ్లేందుకు రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతిచెందాడు. ఇతనికి భార్య అలివేలు, కుమార్తె వెంకటసాయి కల్యాణి, కుమారుడు శ్రీనివాసరావులు ఉన్నారు. ఈ మేరకు మృతదేహానికి శవపరీక్ష నిర్వహించి కటుంబ సభ్యులకు అప్పగించారు. హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చింత చెట్టు పై నుంచి జారి వ్యక్తి ...



మృతుడు గజ్జి చిన్న పుల్లయ్య

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు నగర పంచాయతీ రాజానగర్‌లో బుధవారం చింత చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తూ జారి పడటంతో తంబళ్లపల్లె పంచాయతీ గుమ్మలపల్లె గ్రామానికి చెందిన గజ్జి చిన్నపుల్లయ్య (62) మృతి చెందాడు. చిన్నపుల్లయ్య తన భార్య వెంకటమ్మ, మనుమడితో కలిసి గిద్దలూరు రాజానగర్‌లోని చింతచెట్టు కాయలు కోసేందుకు బుధవారం ఉదయం 10 గంటలకు వెళ్లారు. చెట్టు ఎక్కి కాయలు కోస్తున్న ఆయన ప్రమాదవశాత్తూ కింద పడటంతో తలకు గాయమైంది. వెంటనే అతన్ని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలిస్తుండగా కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామం వద్ద మృతి చెందాడు. మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, పోస్టుమార్టం నిర్వహించారు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.మల్లికార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్నదమ్ముల మధ్య ఘర్షణ

❖ డబ్బుల విషయంలో అన్నను కత్తితో పొడిచిన తమ్ముడు

పీసీపల్లి, న్యూస్‌టుడే: కౌలు డబ్బుల పంపకంలో అన్నదమ్ముల మధ్య వివాదం చిలికి చిలికి గాలివానలా మారి చివరికి కత్తితో దాడి చేసేందుకు దారి తీసింది. ఈ సంఘటన బుధవారం మండలంలోని వెంగళాయపల్లిలో జరిగింది. ఎస్సై రామకృష్ణ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కమ్మ మాలకొండయ్య, అతని తమ్ముడు కమ్మ వెంగయ్యలు పొలాన్ని కౌలుకు ఇచ్చారు. అయితే కొంతకాలంగా కౌలు డబ్బులు పంచుకునే విషయంలో ఇద్దరి మధ్య కొద్దిరోజులుగా గొడవలు జరుగుతున్నాయి. తన భాగం నగదు ఇవ్వాలని బుధవారం వెంగయ్య తన అన్న మాలకొండయ్యను అడిగారు. ఆయన నెల తర్వాత ఇస్తానని చెప్పడంతో అందుకు ఒప్పుకోలేదు. దీంతో ఇద్దరి మధ్య తోపులాటకు దారి తీసింది. ఆగ్రహించిన వెంగయ్య జేబులో ఉంచుకున్న కత్తితో దాడి చేసి గాయపరిచి పరారయ్యాడు. మాలకొండయ్యను స్థానిక వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుటుంబ వివాదాలతో ఆత్మహత్యాయత్నం

చీరాల పట్టణం: కుటుంబంలో గొడవల కారణంగా వ్యక్తి ఎలుకల మందు తిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. బాధితుడి వివరాల ప్రకారం... తోటవారిపాలెం ఇందిరానగర్‌కాలనీకి చెందిన వెంకట శివరమేష్ బుధవారం ఈ ఘటనకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు 108 సాయంతో చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు.

వ్యక్తిపై కేసు నమోదు

చీరాల పట్టణం: స్థానిక గంజిపాలెం భాష్యం స్కూల్ ఎదురుగా నివశిస్తున్న ఓ వివాహితపై అదే ప్రాంతానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి మంగళవారం రాత్రి ఇంటికి వచ్చి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు.

దంపతుల మధ్య గొడవ ...

చీరాల పట్టణం: దంపతుల మధ్య గొడవల కారణంగా భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్తపై ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం జయంతిపేటకు చెందిన అనిల్, మందాకిని దంపతులు. వీరిద్దరి మధ్య గత కొన్నేళ్లుగా విభేదాలున్నాయి. ఈ క్రమంలో బుధవారం చీరాలలోని ఓ వైద్యశాలలో పనిచేస్తున్న మందాకిని వద్దకు వెళ్లి అక్కడ ఉన్న ఫర్నీచర్‌ను ధ్వంసం చేశాడు. తిరిగి ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అక్కడ అద్దాన్ని పగులకొట్టాడు. దీనిపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు చెప్పారు.

అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య

అద్దంకి, న్యూస్‌టుడే : బుధవారం సాయంత్రం 9వ వార్డులో నివాసముంటున్న టైలర్ దుర్గారావు అప్పులబాధ తాళ్లలేక ఆత్మహత్యకు పాల్పడ్డారని ఎస్సై సుబ్బరాజు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయం చూసి పంకాకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడాడని, వెంటనే కిందకు దించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బస్సులో మారిన విలువైన సంచి అప్పగింత

పొదిలి, న్యూస్‌టుడే: కొనకనమిట్ల మండలం పాతపాడుకు చెందిన కుందురు వెంకటేశ్వరరెడ్డి డిసెంబరు 30న పొదిలిలో బీహెచ్‌ఈఎల్ సూపర్ లగ్జరీ బస్సు ఎక్కి హైదరాబాద్ వెళ్లారు. దిగేటపుడు తన బ్యాగుకు బదులు వేరే బ్యాగు తీసుకుని దిగిపోయారు. ఆయన వదిలిన బ్యాగును డ్రైవర్ రామారావు జాగ్రత్త చేసి... పొదిలి డిపో మేనేజర్ శివప్రసాద్‌కు అందజేశారు. బ్యాగును పరిశీలించగా రూ.10 వేల నగదు, విద్యార్థులకు సంబంధించిన చదువు ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయి. బ్యాగులో ఉన్న చరవాణి నెంబరు ఆధారంగా బ్యాగు యజమాని వెంకటేశ్వరరెడ్డిని పిలిపించి బుధవారం అందజేశారు. వెంకటేశ్వరరెడ్డి గేట్ కోచింగ్‌కు హైదరాబాద్ వెళ్లారు. బ్యాగు మారిన విషయం ఇంట్లో చెబితే కోప్పడతారన్న భయంతో చెప్పలేదు. బ్యాగును సురక్షితంగా ప్రయాణికుడికి అందించిన డ్రైవర్ రామారావును డీఎం ప్రత్యేకంగా అభినందించారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) మౌనిక, ఎన్‌ఎంయూ నాయకులు ఎస్కే ఎం.గౌస్, సీహెచ్.ఎస్.శేషుకుమార్, జి.వి.నారాయణ, ఎస్కే ఎ.ఆలీ, కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాలినేని వాహన శ్రేణిలో ప్రమాదం

❖ సింగరాజుకు స్వల్ప గాయం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, వైకాపా ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాస రెడ్డి వాహన శ్రేణిలో నెల్లూరు వద్ద ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఒంగోలు నగర పార్టీ అధ్యక్షుడు సింగరాజు వెంకట్రావు స్వల్పంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే... వైకాపా అధ్యక్షుడు వై.ఎస్.జగన్ నిర్వహిస్తున్న పాదయాత్రలో పాల్గొనేందుకు బాలినేనితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం చిత్తూరు జిల్లాకు బయలుదేరారు. వీరి వాహన శ్రేణి నెల్లూరులోని ఫోర్డ్ షోరూమ్ సమీపంలో ప్రమాదానికి గురైంది. ఎదురుగా దూసుకొచ్చిన వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో బాలినేని ఉన్న వాహనం డ్రైవరు సడన్ బ్రేక్ వేశారు. వెనుకనే వస్తున్న వాహన శ్రేణిలో ఉన్న వాహనాలు ఈ విషయాన్ని గుర్తించకుండా దూసుకొచ్చాయి. సింగరాజు వెంకట్రావు ప్రయాణిస్తున్న వాహనం తమ ముందున్న వాహనాన్ని బలంగా ఢీ కొంది. దీంతో వెంకట్రావు సీటులో నుంచి ముందుకు వెళ్లి అద్దాన్ని ఢీకొన్నారు. ఆయన తలకు గాయమైంది. వాహనం ముందు భాగం దెబ్బతింది. వెంకట్రావును ఆయన అనుచరులు హుటాహుటిన ఒంగోలుకు తరలించారు. స్థానిక సంఘమిత్ర ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. ప్రమాదం ఏమీ లేదని తెలియడంతో ఇంటికి వెళ్లిపోయారు. పెద్ద ప్రమాదం కాకపోవడంతో బాలినేనితో పాటు మరికొందరు నాయకులు చిత్తూరు జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

ఫ్లెక్సీ వివాదంలో వ్యక్తి అరెస్టు



సురేంద్రను అదుపులోకి తీసుకున్న ఎస్సై

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలోని పామూరు రహదారి కూడలిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించిన వివాదంలో వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రభాకర్‌రావు తెలిపారు. డిసెంబర్ 31న జరిగిన సంఘటనపై మాజీ శాసన సభ్యుడు దివిశివరాం అభిమానులు ఫిర్యాదు చేశారు. దీనిపై పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా పరిశీలించి పామూరు రహదారి మలుపులో నివాసం ఉంటున్న మాదాల సురేంద్రగా నిర్ధరించినట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. పట్టణం, మండలంలో వర్గాలకు సంబంధించిన వివాదాలకు కారణమయ్యే విషయాలపై పోలీసుశాఖ కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు.

చెల్లని చెక్కుల కేసుల్లో జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: తీసుకున్న బాకీలు చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కులు చెల్లని కేసుల్లో నిందితుడు ఒంగోలుకు చెందిన సోమా అశోక్‌కు ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఎం.సుధ జైలు శిక్ష విధించారు. నిందితుడు తన అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన గంటా జానకీరాం వద్ద 2013 అక్టోబరు 12న రూ. 12 లక్షల అప్పు తీసుకున్నారు. దానిని చెల్లించే నిమిత్తం 2015, జనవరి పదోతేదీ రూ. 12 లక్షలకు చెక్ ఇచ్చారు. రుణ దాత దానిని నగదుగా మార్చుకునేందుకు యత్నించగా- నిందితుడి ఖాతాలో తగినంత డబ్బు లేక అది చెల్లలేదు. విషయాన్ని లాయరు నోటీసు ద్వారా తెలిపినా నిందితుడి నుంచి సరైన స్పందన లేకపోవడంతో కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన మెజిస్ట్రేట్ నిందితుడిపై నేరం రుజువైనందున ఏడాదిపాటు జైలు శిక్ష విధించారు. రూ. 12.10 లక్షలు జరిమానా వేశారు. జరిమానాలోని రూ. 12 లక్షలు ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు.

❖ ఇదే నిందితుడు 2014 ఏప్రిల్ 3న ఒంగోలుకు చెందిన శంకరశెట్టి రాము వద్ద రూ.13 లక్షలు అప్పు తీసుకున్నారు. దానిని చెల్లించే నిమిత్తం 2015 మార్చి 9న రూ.13లక్షలకు చెక్కు ఇచ్చారు. దానిని నగదుగా మార్చుకునేందుకు యత్నించగా- నగదు చెల్లింపు నిలిపివేయమని నిందితుడు బ్యాంకుకు తెలపడంతో చెక్కు చెల్లలేదు. విషయాన్ని లాయరు నోటీసు ద్వారా తెలిపినా... నిందితుడి నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఆయన కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన మెజిస్ట్రేటు నిందితునిపై నేరం రుజువైనందున ఏడాది జైలుశిక్ష విధించారు. రూ. 13.10 లక్షలు జరిమానా వేశారు. జరిమానాలోని రూ. 13లక్షలు ఫిర్యాదికి పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

కారును ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

❖ హైదరాబాద్‌కు చెందిన అయిదుగురికి తీవ్రగాయాలు



నుజ్జయిన కారు ముందు భాగం

పెద్దారవీడు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం కారును ఢీకొన్న సంఘటనలో అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పెద్దారవీడు మండలం తోకపల్లి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదుకు చెందిన మహ్మద్ మజారే, సోయల్, ఉన్నీసాబేగం, ఆయేషా బేగం, సోబియా గాయాలపాలయ్యారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. నెల్లూరులోని దర్గాకు వెళ్లి వస్తుండగా తోకపల్లి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ముందుగా మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం వెంటనే ఒంగోలుకు తీసుకువచ్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముక్కంటి తెలపారు.

సైకాలజి లెక్చరర్ సృజన్ కుమార్ ఆధ్వర్యంలో...
D.Ed IInd Year పూర్తవుతున్న వారి కొరకు
TET CRASH COURSE 30 DAYS (300 HRS)
Fee: 4,000/- Only (With Material)
నేడే FREE DEMO @ 9am-6pm
లగేజితో రండి ... విజేతలుగా వెళ్ళండి...
టీచర్స్ అకాడమి
బ్రాడీపేట 3/1, గుంటూరు. 9542601888

GROUP-II
అవగాహన సదస్సు
GUNTUR INSTITUTE OF COMPETITIONS
GIC - Cell : 9618644949
తేది, సమయం: 7 జనవరి 2018 (ఆదివారం) 10 గం.లకు
స్థలము: GIC, 13/1 అరండల్‌పేట, గుంటూరు.

గిద్దలూరు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొమరోలు.న్యూస్‌టుడే : కొమరోలు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో మండల ఇన్‌ఛార్జి ఏఈఈ ముత్యాల నాయుడు తెలిపారు. ఉప కేంద్రం పరిధిలో మరమ్మతుల పనులు కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని అన్నారు. వినియోగదారులు అర్థం చేసుకొని సహకరించాలని కోరారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

కంభం, న్యూస్‌టుడే : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ఆదిఆంధ్ర పాఠశాలలో బుధవారం చిన్నారులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయుడు రసూల్ బేగ్, పీడీ మురళీ కృష్ణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



గిద్దలూరు : ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి





కంభం : ఎంపీడీవో గాలెయ్యతో వాగ్వివాదానికి దిగిన రైతులు, జన్మభూమి - మా ఊరు సభ వద్ద పోలీసుల బందోబస్తు



బేస్తవారపేట : నీటి సమస్య తీర్చాలని అధికారులను కోరుతున్న ఆర్. కొత్తపల్లివాసులు

ప్రతి పేదకూ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ☛ ఆరు మండలాల్లో భారీగా జన్మభూమి సభలు

బుధవారం రెండోరోజు గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. గిద్దలూరు మండల కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి పాల్గొనగా మిగిలిన మండలాల్లో స్థానిక అధికారులు, సిబ్బంది గ్రామసభలను నిర్వహించారు. చంద్రన్న కానుక, పింఛన్లు, ఉపకారవేతనాలు, రేషన్‌కార్డులు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు పోషకాహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. పశువైద్యులు, వైద్యాధికారులు శిబిరాలు నిర్వహించారు.

పొదలకుంటపల్లె (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : తెదేపా ప్రభుత్వం ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందజేస్తోందని ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఆయన ఆధ్వర్యంలో పొదలకుంటపల్లెలో జన్మభూమి- మా ఊరు గ్రామసభ నిర్వహించారు. నియోజకవర్గానికి ప్రభుత్వం 6వేల పక్కాగృహాలు మంజూరు చేసిందన్నారు. ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, గ్రామ సర్పంచి కాల్వ రూతమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కంభంలో వాగ్వివాదం

జంగంగుంట్ల (కంభం), న్యూస్‌టుడే : జంగంగుంట్ల జన్మభూమి - మా ఊరు సభలో తర్లువాడ, కంభం, అర్థవీడు మండలాల పొలాల్లో సరిహద్దులపై అవగాహన లేని రైతులు తమకు పంట పరిహారం అందలేదని నిరసన వ్యక్తం చేశారు. అధికారులు సభ నిర్వహణకు వేదికపైకి వెళ్లకుండా అరగంట పాటు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల బందోబస్తు మధ్య సభను నిర్వహించారు. గ్రామనాయకుడు పాపిరెడ్డి, సర్పంచి శ్రీరాం చెన్నయ్య వేదికపైకి అధికారులను ఆహ్వానించారు. పరిహారం మాటేమిటని ఎంపీడీవో గాలెయ్యను పాపిరెడ్డి అడిగారు. పరిహారం చెల్లించాల్సిన భూమి మార్కాపురం మండలంలోని భూపతిపల్లి గ్రామ రెవెన్యూకు చెందిందని అధికారులు స్పష్టం చేయడంతో సమస్య సద్దుమణిగింది. పంట నష్ట పరిహారం నమోదు, ఉపాధి హామీ నిధుల చెల్లింపులపై పలువురు ఫిర్యాదు చేశారు. ఐసీడీఎస్ సీడీపీవో ధనలక్ష్మి ఓ చిన్నారికి అన్నప్రాసన నిర్వహించారు. సంక్రాంతి చంద్రన్న కానుకను తహసీల్దారు ఉషారాణి, జడ్పీటీసీ సభ్యుడు జాకీర్ హుస్సేన్, సర్పంచి చెన్నయ్య, ఎంపీటీసీ సభ్యురాలు కొప్పుల విజయలక్ష్మి అందించారు. ప్రాథమిక పాఠశాలలో ఆనందలహరి సామగ్రి గదిని ఎంఈవో మాధవకృష్ణారావు ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యుడు ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతిపై మాట్లాడారు. గత ఏడాది శనగ పంటకు ప్రీమియం చెల్లించిన రైతులకు రూ.174 లక్షల బీమా వచ్చిందని ఏవో మీరయ్య వెల్లడించారు. పాఠశాల విద్యార్థులు చేసిన మరుగుదొడ్డి ప్రాముఖ్యత, చదువు ప్రాముఖ్యత నాటికలు ఆకట్టుకున్నాయి. మండల స్థాయి అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రూ. 4 లక్షలతో చెత్త- సంపద తయారీ కేంద్రం

పెద్దఓబినేనిపల్లి, సలకలవీడు (బేస్తవారపేట) : మండలంలోని సలకలవీడు, పెద్దఓబినేనిపల్లి పంచాయతీల్లో బుధవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు తాతపూడి ఐజయ్య ఆధ్వర్యం వహించారు. తాగునీటి ట్యాంకర్ల సంఖ్య పెంచాలని ఆర్. కొత్తపల్లి గ్రామస్థులు కోరారు. గతేడాది రబీ పప్పుశనగకు ప్రీమియం చెల్లించినా పరిహారం రాలేదని కలగొట్ల వాసులు ఫిర్యాదు చేశారు. పెద్దఓబినేనిపల్లిలో రూ. 4 లక్షలతో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం నిర్మించనున్నట్లు ఏపీవో కిశోర్ తెలిపారు. గ్రామంలో 15 మందికి ఎన్‌టీఆర్ గృహాలు మంజూరైనట్లు ఏఈ గోరంటయ్య పేర్కొన్నారు. తహసీల్దారు నాగేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి షాజహాన్, ఎంపీడీవో దస్తగిరి, ఏపీడీ పద్మావతి, సర్పంచి పుష్పావతి, ఏఈలు, జేఈలు వెంకటనరసయ్య, బిలాల్, శ్రీనివాస నాయక్, ఈవోఆర్డీ అన్నమ్మ, ఏపీఎం నాగశంకరరావు, నాయకులు వెన్నా కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడిమెట్ట (రాచర్ల) : జన్మభూమి ప్రత్యేకాధికారి జి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం గుడిమెట్టలో జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చెరువు పంటకాలువలకు మరమ్మతులు చేయించాలని, పొలాలదారిలో ఇరుపక్కలా కంపచెట్లను తొలగించాలని కోరారు. 448 నూతన జాబ్‌కార్డులు, 106 మందికి పారితోషకాలు, 17 రేషన్‌కార్డులు, ఇరువురికి రూ.2.30లక్షల చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీపీ రెడ్డి లక్ష్మిదేవి, సర్పంచి ఎం.చంద్రశేఖరరెడ్డి, ఎంపీడీవో సయ్యద్‌మస్తాన్‌వలి, తహసీల్దారు కె.ఎలిజబెత్‌రాణి, ఎంఈవో ఎం.కాశీఈశ్వరరావు, ఏఈలు సుబ్బారెడ్డి, భావానీ, కదీర్‌బాష, శివలింగమయ్య, ఏపీవో మహాలక్ష్మి, ఏపీఎం రఘునాథబాబు, పలుశాఖల అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాదినేనిపల్లె (కొమరోలు గ్రామీణం) : బుధవారం బాదినేనిపల్లె, సూరావారిపల్లె గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు సభలు నిర్వహించారు. ఎంపీపీ కామూరి అమూల్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు, చంద్రన్న బాండ్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో నరసయ్య, ఎల్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచులు లక్ష్మమ్మ, సుమిత్ర, ఈవోపీఆర్డీ ప్రసాద్, ఏవో మెర్సీ, ఏపీఎం శ్రీరాం, వర్క్ ఇన్స్‌పెక్టర్ వినోద్, ఇతర శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అర్థవీడు : ఎంపీపీ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం వెలగలపాయ, గన్నేపల్లి గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు గ్రామసభ నిర్వహించారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఈ పాస్ పుస్తకాలు, చంద్రన్న బీమా బాండ్లు, చిన్నారులకు బాల అమృతాన్ని సర్పంచి గురవయ్య, దొనకొండ ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములురెడ్డి, అధికారులు అందజేశారు. గన్నేపల్లిలో అంగన్‌వాడీ చిన్నారులకు అన్నప్రాసన చేశారు. బహుమతులు అందజేశారు. తహసీల్దారు ప్రసాద్, ఎంపీడీవో సుకుమార్, ఆర్ఐ గంగిరెడ్డి, సర్వేయర్ సిలార్‌ఖాన్, పీఆర్ జేఈ ఆంజనేయరెడ్డి, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు జ్యోతి, నీటిపారుదలశాఖ జేఈ అంజిరెడ్డి, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, పశువైద్యులు వంశీ, హరిబాబు, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కోటగడ్డవీధి (గిద్దలూరు పట్టణం) : ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు నిర్వహిస్తోందని నగర పంచాయతీ ప్రత్యేకాధికారి, డీఎఫ్‌వో కె.ఖాదర్‌బాషా అన్నారు. బుధవారం ఉదయం నగర పంచాయతీలోని కోటగడ్డవీధి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జన్మభూమి- మా ఊరు గ్రామసభ నిర్వహించారు. కమిషనర్ పి.కృష్ణమూర్తి, కౌన్సిలర్ అన్నా వెంకట రమణ, వివిధశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



రాచర్ల : నూతన రేషన్‌కార్డు అందజేస్తున్న దృశ్యం



కొమరోలు గ్రామీణం : బాదినేనిపల్లెలో రేషన్ కార్డుల పంపిణీ



అర్థవీడు : వెలగలపాయ సభలో చంద్రన్న బీమా బాండు అందజేత

గిద్దలూరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా సుందరరావు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు డిపో మేనేజర్‌గా జె.సుందరరావు బుధవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. డిపోను నష్టాల నుంచి గటెక్కించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన మేనేజర్‌ను నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎన్ఎంయూ నాయకులు ఈఆర్‌సీ గౌడ్, పుల్లయ్య, మర్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డీఎంకు అభినందనలు తెలియజేస్తున్న దృశ్యం

ధ్యానంతో ప్రశాంతత

రాచర్ల, న్యూస్‌టుడే : ధ్యానంతో ప్రతి ఒక్కరికీ మనసిక ప్రశాంతత లభిస్తుందని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధి ఏవీఎస్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాచర్ల స్పందన ఉన్నత పాఠశాల ఆవరణలో హార్ట్‌ఫుల్ నెస్ ఆచార్యులు శ్రీకమలేష్ డి.పటేల్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి ధ్యాన శిక్షణ ప్రారంభించారు. బుధవారం జరిగిన ముగింపు సభలో శ్రీనివాస్ ప్రసంగించారు. స్పందన పాఠశాల కరస్పాండెంట్ పి.పరమేశ్వరరెడ్డి , విశ్రాంత ఉపాధ్యాయులు డి.ఓబులరెడ్డి, వెంకటయ్య, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న గురువు శ్రీనివాసరావు

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 35389
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర - ఎంసీఏ, నటరాజ్– 2 కంట్రీస్ కృష్ణ - హలో, శ్రీనివాస - ఒక్క క్షణం, బేస్తవారపేట : కళ్యాణి - ఎంసీఏ, ఊర్వశి - హలో , కంభం: వెంకటేశ్వర : హలో! , స్టార్ : 2 కంట్రీస్, విక్టరీ : ఎంసీఏ

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ
వంటి శుభసందర్భాలకు ఈనాడులో
తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
వివరాలకు సంప్రదించండి : గిద్దలూరు
9701112824, 8008709789, 7674014267

మహిళల విద్యాభివృద్ధిలో పూలే సేవలు ఎనలేనివి

సావిత్రీబాయి పూలేకు ఘననివాళి

గుడిమెట్ట (రాచర్ల), న్యూస్‌టుడే : సావిత్రీబాయిపూలే మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారని ఉపవిద్యాశాఖాధికారి ఎం.కాశీఈశ్వరరావు అన్నారు. గుడిమెట్ట ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. తహసీల్దారు ఎలిజబెత్‌రాణి, ప్రధానోపాధ్యాయులు ఈశ్వర రావు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొమరోలు : పూలే దంపతులు అభ్యుదయ విలువల పెంపునకు కృషి చేశారని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ గిద్దలూరు నియోజకవర్గ కన్వీనర్ పి. మహేష్‌బాబు అన్నారు. కొమరోలు చర్చిలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. పూలే దంపతులు అణగారిన వర్గాల వారిని అక్కున చేర్చుకున్నారని చెప్పారు. మండల కన్వీనర్ బి.రమేష్, మహిళా కన్వీనర్ జి. ఎలిజబెత్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

కంభం : సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు ఆలిండియా కాపు ఫెడరేషన్ ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు పులి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో రొట్టెలు పంపిణీ చేశారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు ఆధ్వర్యం వహించారు. ఆలిండియా కాపు ఫెడరేషన్ కార్యదర్శి దేవిరెడ్డి నాగేంద్రుడు, నీటిసంఘం అధ్యక్షుడు శ్రీపతి బాలకోటయ్య, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గంగారపు ఓబయ్య, సొసైటీ మాజీ అధ్యక్షుడు దేవిరెడ్డి శేషయ్య, తదితర కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

కందులాపురం (కంభం) : ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం కందులాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయనులను సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కంభం : బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో బహుజన సమాజ్‌వాది పార్టీ నాయకులు పానుగంటి సతీష్ కుమార్ ఆధ్వరంలో సావిత్రీబాయి పూల్ జయంతిని నిర్వహించారు. ఎంపీడీవో గాలెయ్య, సబ్‌రిజిస్ట్రార్ నర్సింహారావు , ఎంఈవో మాధవకృష్ణారావు, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, డాక్టర్ రంగారావు, ఎస్సీ, ఎస్టీ నాయకులు నాగరాజు తదితరులు మాట్లాడారు. కంభం, అర్ధవీడు, బేస్తవారపేట మండలాల నుంచి వచ్చిన విద్యార్థినులతో చర్చావేదిక నిర్వహించారు. విద్యార్థినుల ప్రసంగాలు, సూచనలకు ముఖ్యఅతిథులు ముగ్ధులయ్యారు. పులి పుల్లయ్య సారు సతీమణి రాధా దేవమ్మ, ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న శ్రీరాములు మాస్టారులను సత్కరించారు. ఆయా పాఠశాలలు, కళాశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

జేసీ అగ్రహారం (బేస్తవారపేట) : సావిత్రీబాయ్ పూలే జయంతిని పురస్కరించుకొని జేసీ అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అక్కపల్లి ప్రాథమిక పాఠశాలలోనూ సావిత్రీబాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయులు జమాల్, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారపేట : బీసీ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మట్టా కాంప్లెక్స్‌లో సావిత్రీబాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కె. వి.చెన్నయ్య, డి.సిద్ధిక్, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్.వి. ప్రసాదు, తెదేపా పట్టణ అధ్యక్షుడు పోసా శేఖర్, నాయబ్ రసూల్, జి. వెంకటేశ్వర్లు, డి.కాసింవలి, కె. వెంకటేశ్వర్లు, సూరి తదితరులు పాల్గొన్నారు.




కంభం : పెద్దలను సత్కరిస్తున్న ముఖ్యఅతిథులు, కందులాపురం పాఠశాలలో ఉపాధ్యాయనులకు సత్కారం



రాచర్ల: సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి



బేస్తవారపేట : ఉపాధ్యాయనులను సన్మానించిన ఉపాధ్యాయులు

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

గిద్దలూరు పట్టణం	80085 74135
రాచర్ల	80085 74136
కొమరోలు	80085 74137
కొమరోలు గ్రామీణం	8008574138
కంభం	8008574141
బేస్తవారపేట	8008632343
అర్ధవీడు	9652372246



స్థలం పరిశీలిస్తున్న అధికారులు

డంపింగ్‌యార్డ్‌కు స్థల పరిశీలన

గుడిమెట్ట (రాచర్ల) న్యూస్‌టుడే : గుడిమెట్ట డంపింగ్ యార్డు నిర్మాణానికి అధికారులు బుధవారం స్థల పరిశీలన జరిపారు. గ్రామంలోని చెత్త, వ్యర్థపదార్థాలు సేకరించి సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దుదామని అధికారులు తెలిపారు. ఇందులో తయారయ్యే వానపాముల ఎరువుతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. సర్వేనెంబర్ 257 ఇందుకు కేటాయించిన కొండపోరంబోకు స్థలాన్ని పరిశీలించారు. ఎంపీడీవో మస్తాన్‌వలి, ఏపీవో మహాలక్ష్మి, సర్పంచ్ చంద్రశేఖరరెడ్డి, సర్వేయర్, టీఏ, వీఆర్వో , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవన స్థలానికి వినతి

కంభం, న్యూస్‌టుడే : కాపు సంఘ భవనం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని సర్పంచి స్టార్ బాషాకు వినతిని కాపు సంఘ నాయకులు బుధవారం అందించారు. ప్రభుత్వం కాపు భవనానికి నిధులు మంజూరు చేసిన విషయం అందరికి తెలిసిందే. అంకాలమ్మతిప్ప వీధిలో ఉన్న స్థలాన్ని ఆ భవన నిర్మాణానికి కేటాయించాలని వారు విన్నవించారు. ఆ స్థలాన్ని హద్దులతో చూపించాలని కోరారు. సర్పంచి వెంటనే అందుకు తగిన చలానాను తహసీల్దారు వారికి చెల్లించారు. సర్వేయర్ హద్దులు చూపించి తీర్మానం చేసిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అనువుగా ఉంటుందని పెద్దలు తెలిపారు. కాపు సంఘం నాయకులు తురిమెళ్ల సర్పంచి వీరమ్మ, మాజీ సొసైటీ ఛైర్మన్ శేషయ్య, గంగారపు ఓబయ్య, నీటిసంఘం అధ్యక్షుడు బాలకోటయ్య, పులి విజయ భాస్కర్, నాగేంద్రుడు, తోట శ్రీనివాసులు, రామకృష్ణ, పాల్గొన్నారు.

గత టెట్‌లో 5, 9, డియస్సీలో 105 టీచర్ పోస్టులు,
టెట్ పూర్తి స్థాయి సిలబస్ 25 రోజుల్లో అవనిగడ్డ, Hyd, వైజాగ్ ఫ్యాకల్టీచే
TET-DSC (SGT SA's, TPT)
కొత్త బ్యాచ్: 03-01-2018 at 9 AM to 5 PM, ఉ. సా. బ్యాచ్‌లు కలవు
సైకాలజీ : రమేష్ (అవనిగడ్డ, తెలంగాణా), Jan 3,4,5,6,7 తేదీల్లో పూర్తి
ట్రై మెథడ్: శ్రీనివాస్ (కర్నూలు, Hyd)
ఇంగ్లీష్: భాస్కర రెడ్డి, (Associate Professor)
శ్రీ రాజేశ్వరి 9103 04693
స్థలం: శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల ఆఫీస్: మెడినోవా ఎదురుగా (శ్రీనిధి టిఫిన్ సెంటర్ వద్ద), నంద్యాల.

ఇద్దరికి గాయాలు

పూసలపాడు (బేస్తవారపేట), న్యూస్‌టుడే : పూసలపాడు సమీపాన బుధవారం ద్విచక్రవాహనం పైనుంచి పడి ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. హైవే సమీప ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మడ్డు సురేష్, ఎం గోవర్ధన్‌రెడ్డి మధ్యాహ్న సమయంలో గ్రామంలో నుంచి పాఠశాలకు ద్విచక్రవానంపై వస్తుండగా మార్గంమధ్యలో అదుపు తప్పి కిందపడ్డారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులకు బేస్తవారపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తీసుకెళ్లారు.

కూరగాయల ధరలు

టమోటా- 10, పచ్చిమిర్చి- 35, దొండకాయలు- 20, బంగాళదుంపలు- 20, బెండ- 30, బీట్‌రూట్- 50.

గ్యాస్ సమాచారం

గిద్దలూరు పట్టణం: విష్ణునారాయణ గ్యాస్ ఏజెన్సీలో జనవరి 3న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.

● శ్రీరామ భారత్ గ్యాస్ ఏజెన్సీలో జనవరి 3న నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు. **అర్ధవీడు:** జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో జనవరి 3 వరకూ నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు. **బేస్తవారపేట:** అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 26 వరకు నమోదు చేసుకున్న వారికి గురువారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు. **కంభం:** స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో జనవరి 1 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనకదుర్గాదేవి తెలిపారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

రాచర్ల, న్యూస్‌టుడే : మండలంలోని పలు ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. రాచర్లలో బాల బాలికలకు కబడ్డీ పోటీలను పీడీ నాయబ్ రసూల్ నిర్వహించారు. ఆకవీడు, గుడిమెట్ట ప్రాథమికోన్నత పాఠశాలలు, గుడిమెట్ట ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆకవీడులో విజేతలకు పంచాయతీ కార్యదర్శి గణేష్, వీఆర్వో కొండయ్య విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. రాచర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ దుస్తులు అందిస్తానని తెలిపారు. తహసీల్దారు ఎలిజబెత్‌రాణి, ఎంపీడీవో మస్తాన్‌వలి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మూర్తయ్య, ఎస్వీ భాస్కరరెడ్డి, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్లు ఇలా.. నడిచేదెలా..!

రాచర్ల, న్యూస్‌టుడే : గ్రామంలోని రోడ్లపై వృథా నీరు చేరి బురదమయంగా మారుతున్నాయి. బొడ్డు పెద్దిరెడ్డి ఇంటి నుంచి చిన్న చావిడి ముందు వరకు సిమెంట్ రహదారి నిర్మాణానికి ఇటీవల రోడ్డును తవ్వి వదిలేశారు. అయితే పెద్దిరెడ్డి ఇంటి ముందు గల సింగిల్‌ఫేజ్ బోరు మోటారు నుంచి వృథా నీరు రోడ్డుపై చేరుతోంది. డీలరు అంకన్న ఇంటి ముందు కూడా ఇదే పరిస్థితి నెలకొంది. వృథా నీరు రోడ్లను బురదమయం చేయడంతో ప్రజలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై 'న్యూస్‌టుడే' ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ మనోహర్‌రెడ్డిని వివరణ కోరగా.. వారంలోగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. డీలరు ఇంటి వద్ద నీరు నిలువకుండా చర్యలు చేపడతామని చెప్పారు.



డీలరు అంకన్న ఇంటి వద్ద రోడ్డు దుస్థితి

మురుగును తొలగించరా.. !

కొమరోలు, న్యూస్‌టుడే: స్థానిక టపాబావి వీధిలోని మురుగు కాలువలో చెత్త పేరుకుపోయి ఎక్కడి మురుగు అక్కడే నిలుస్తోంది. గుట్ట వద్ద గల ట్యాంకు కొళాయిలు ద్వారా వృథాగా పోతున్న నీరు వెళ్లేందుకు కాలువ లేక మురుగంతా రోడ్డుపైకి చేరుతోంది. ఫలితంగా దోమల బెడద ఎక్కువై స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న 'న్యూస్‌టుడే' సమస్యలను సర్పంచి షేక్ అబ్దుల్‌ఖాదర్ దృష్టికి తీసుకెళ్లగా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

మంత్రి శిద్దాను కలిసిన ఫారెస్టు కన్జర్వేటర్

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ పి.మల్లికార్జునరావు బుధవారం రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మల్లికార్జునరావు జిల్లాకు జన్మభూమి- మా ఊరు కార్యక్రమ ప్రత్యేక అధికారిగా వచ్చారు. దాంతో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అదనపు కన్జర్వేటర్ ఎ.కె.మౌర్యా కూడా కలిశారు. అటవీశాఖ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే ప్రకృతి పిలుస్తోంది తదితర కార్యక్రమాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ప్రణాళిక అమలుపై చర్చించారు.



మంత్రి శిద్దాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీసీసీఎఫ్ మల్లికార్జునరావు

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.85 పై॥

★ నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర

బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)

హైదరాబాద్-96, కర్నూలు-96, విజయవాడ-91, తూర్పు, పశ్చిమ గోదావరి-89, చిత్తూరు-78, నెల్లూరు - 88, విశాఖపట్నం - 87, గుంటూరు -91, ఒంగోలు - 93.

నెల్లూరులో జనవరి 21న బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక



బలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ నెల్లూరులో జనవరి 21న పరిచయ వేదిక నిర్వహిస్తుంది.

వేదిక : డి.ఎస్.ఆర్. కళ్యాణ మండపం, డోర్ నెం. 23-1219, శోధన్‌నగర్, ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, నెల్లూరు.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 11-01-2018.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, 24-384ఎ, 2వ అంతస్తు, పి.ఎస్.ఆర్.ఎన్ క్లేవ్, సరస్వతినగర్, నెల్లూరు. ఫోన్స్ : 8897511778, 9704671294, అనంతపురం : 8008551134, కర్నూలు : 8008551140, తిరుపతి : 9121178837, కడప : 8008551141, ఒంగోలు : 9121178837.

రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు/వరుడుల గుర్తింపు కార్డు (ఆధార్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్సు/ఓటర్ కార్డు), ఫొటో వెంట తీసుకురాగలరు లేదా మా వాట్సాప్ నెంబరు 8008550212 కు పంపగలరు.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ టెలిమార్కెటింగ్ కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

BUSINESS OFFER

హోల్‌సేల్ వస్త్రవ్యాపారులకు మావద్ద ఆల్ శారీస్, డ్రస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). సైకె ఇంజినీరింగ్, విజయవాడ - 88972 67259.

PUTHRA A&M ప్రై॥లి॥ కంపెనీకి మీ ప్రాంతంలో ఫ్రాంచేజీలు ఏర్పాటుకై సంప్ర: visit: www.mycashinon.com Wanted Sales Exe 9394847777, 040 - 48507777

COMPUTER EDUCATION

AP.Govt **ఉచితంగా** కంప్యూటర్ టాలీ, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించి జాబ్ కల్పించబడును. ఉచిత భోజనం హాస్టల్ వసతి కలదు. K.K. కంప్యూటర్స్, ఒంగోలు. 9441903162.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టి, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 79953 92747, 96030 55647.

Advertisement Enquiry
9701112824
8008709902
9652666030
8008709971

AYURVEDIC

సెక్స్ సుఖవ్యాధులు, సోరియాసిస్, ఆస్టమా, వెన్నునొప్పి, కంటి, గుండె, చెవి, కిడ్నీ, షుగర్, సంతానలేమికి మొ॥ చికిత్స కలదు మనోహర ఆయుర్వేదిక హాస్పటల్, Cell: 9441441284.

PEOPLE CARE

OLD AGE HOME

విజయ్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

REAL ESTATE

రాజధాని అమరావతి రాయపూడి మందడం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడికి అతి దగ్గరలో గ॥ 7500/- అపార్ట్‌మెంట్ ప్లాట్ 15 లక్షలు. బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

PLOT FOR SALE

గుంటూరు సిటీ నందు పొన్నూరురోడ్ శ్రీచైతన్య ఠాగూర్ జూనియర్ కాలేజ్ ఎదురు మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 1016 చదరపు గజముల కమర్షియల్ స్థలము షాపింగ్ కాంప్లెక్స్‌లకు, మోటర్ షోరూమ్‌లకు, ఇతర కమర్షియల్‌కు అనువైన స్థలము చుట్టూ 8 అడుగులు కాంపౌండ్‌వాల్, డస్ట్‌పుల్లింగ్ చేసిన 2 కల్వర్ట్స్, 2 పెద్ద గేట్లతో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న స్థలము అమ్మకమునకు కలదు. ✆ 93941 02664, 95732 68961.

JOBS

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

ఒంగోలులో HR GROUP All Home Needs Store & షోరూమ్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ & గోడౌన్ ఇన్‌ఛార్జి, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. Q: 10th - డిగ్రీ, జీ: 9 -11,500, A: 22- 45y, . Send Your Resume Mail Id:hrgroups997@gmail.com. ✆ 94415 46479

ఒంగోలులో ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు ఇంటర్ & డిగ్రీ చదివిన స్త్రీ/పురుషులకు మంచి అవకాశం. Age. 20+ ✆ 96189 27837.

ఒంగోలు, నంద్యాలలో మా కంపెనీ యందు జరుగుచున్న పనులను నిర్వహించుటకు 2-3 సం॥ల అనుభవంగల సివిల్ ఇంజనీర్ / ఒంగోలులోని మా ఆఫీసు యందు పనిచేయుటకు పర్చేజ్ మేనేజర్ 2 సం॥ల ఇతర కన్‌స్ట్రక్షన్ కంపెనీలలో పనిచేసిన అనుభవం కలవారు కావలెను. Email అడ్రస్. bramanjicontractor@gmail.com ✆ 7995557832- 33.

TVS **టూవీలర్** కంపెనీకు అకౌంటెంట్స్ -2, Q: B.Com/ M.Com with Tally, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ -2, Q: 10th, కన్‌స్ట్రక్షన్ మేనేజరు -1. అనుభవము కలవారు కావలెను. సం॥ విష్ణుప్రియ TVS, గుంటూరురోడ్డు, ఒంగోలు. సెల్: 9392048667, 08592 -235551.

షేర్లు ఆపరేటింగ్ చేయుటకు లేడి కంప్యూటర్ ఆపరేటర్స్ -2 కావలెను. సంబంధిత రంగంలో అనుభవము & ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: ఇస్మాయిల్ గ్రూప్ ✆ 8886999993.

MARKETING / SALES

ప్రముఖ దినపత్రికకు ప్రకాశం జిల్లాలో ప్రకటనలు సేకరించుటకు యువకులు కావలెను. వయస్సు: 19-26 సం॥లు అర్హత: ఇంటర్ / డిగ్రీ తెలుగు చదవడం, వ్రాయడం ఇంగ్లీష్ భాషపై అవగాహన, రూ. జీతం: 10,645/-+ టి.ఏ + డి.ఏ, ఇన్‌సెంటీవ్స్. సంప్ర: 8008555132.

FACULTY / TEACHERS

ఒంగోలు గోపాల్‌నగర్ 1st లైన్‌లోని ప్రజ్ఞ స్కూల్ నందు 1st క్లాస్ అన్ని సబ్జెక్టులు, III to VI హిందీ, సోషల్, బోధించుటకు టీచర్లు కావలెను. Ph: 8019896702.

SECURITY GUARDS

అద్దంకి ప్రాంతము నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ 12 గం॥ జీతం: 9500-10,000 రూమ్ మరియు భోజన సదుపాయము కలదు. 81062 99599, 97030 50011.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను
ఈనాడు లో ఇవ్వండి
ప్రకాశం జిల్లా పేజీలో
B/W ప్రకటన
కేవలం రూ. 500/-
మాత్రమే
ప్రకాశం జిల్లాలో
కలర్ ప్రకటన
రూ. 700/-
మాత్రమే
జి.ఎస్.టి. 5% అదనం
Timings:
10 AM to 6 PM
నమూనా ప్రకటన
W-3


Size: 3 x 5
H-5
Contact:
ఒంగోలు : 9701112824, 8008709902
చీరాల : 8008709908
మార్కాపురం : 8008709789



నియామక ఉత్తర్వులను అందజేస్తున్న జేసీ నాగలక్ష్మి

20 మంది డిప్యూటీ సర్వేయర్లకు నియామకాలు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికైన 20 మంది డిప్యూటీ సర్వేయర్లను జిల్లాకు కేటాయించారు. కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో వారికి జేసీ నాగలక్ష్మి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందజేశారు. సర్వే ల్యాండ్ రికార్డ్సు ఏడీ బి.సురేంద్ర ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాల స్క్రీనింగ్ జరిగింది. నియమితులైన వారికి ఆరు నెలలపాటు సర్వేతో పాటు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆ తర్వాత మండలాలకు పోస్టింగ్‌లు ఇస్తారని ఏడీ సురేంద్ర తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా ఎస్సీ, ఎస్టీ కేసుల దర్యాప్తు విభాగం డీఎస్పీగా నియమితులైన జె.రాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల వరకూ ఒంగోలు ట్రాఫిక్ డీఎస్పీగా వ్యవహరించిన రాంబాబు కొన్ని రోజులుగా వీఆర్‌లో ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ విభాగం డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ఎస్పీ సత్యఏసుబాబు, అదనపు ఎస్పీ ఉదయరాణిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆటల పోటీలు నిర్వహించాలి

ఒంగోలు విద్య: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రణాళిక ప్రకారం అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను, ఎంఈవోలను డీఈవో కోరారు. అన్ని పాఠశాలల విద్యార్థులను బృందాలుగా ఏర్పరచి మండల కేంద్రాల్లోనే పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయాలన్నారు. నాలుగో తేదీ ఖోఖో, అయిదో తేదీ అథ్లెటిక్స్ నిర్వహించాలన్నారు. 6 కబడ్డీ, 7 5కె రన్, ఎనిమిదో తేదీ ఖోఖో, తొమ్మిదో తేదీ వాలీబాల్, పదో తేదీ అథ్లెటిక్స్ నిర్వహించాలని ఆయన కోరారు.

6న అండర్-19 క్రీడాకారుల ఎంపిక

ఒంగోలు క్రీడావిభాగం(కర్నూల్‌రోడ్డు): స్కూల్ గేమ్స్ సమాఖ్య అండర్-19 విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 6న బాల్ బ్యాండ్మింటన్, త్రోబాల్, హ్యాండ్‌బాల్, యోగాలో బాల బాలికల జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్లు కార్యదర్శి కాకాని భాస్కరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒంగోలు ఏబీఎం కళాశాల క్రీడా మైదానంలో జరిగే ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 01.01.1999 ఏడాది తర్వాత పుట్టినవారై ఉండాలన్నారు. జిల్లాలోని ఏదో ఒక ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న వారై ఉండాలన్నారు. వివరాలకు 94401 16561లో సంప్రదించవచ్చన్నారు.

స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి 48 పాఠశాలల ఎంపిక

ఒంగోలు విద్య: జిల్లాలోని 48 పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపినట్లు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అందులో 21 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని, రాష్ట్రస్థాయి పరిశీలన ముగిసిన వెంటనే వివరాలను జాతీయ పురస్కారాలకు పంపుతామన్నారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 2, 2018 విజేతలు

1. సి.హెచ్ జ్యోతి నిఖిల, జగ్గయ్యపేట; 2. వి. రమ్య, మధిర; 3. కె.పద్మ భారతి, యలమంచిలి; 4. ఎస్. శైలజ, జగ్గయ్యపేట; 5. కె. పూజిత, చిలకలూరిపేట; 6. డి. నాగ యశస్వి, వైజాగ్; 7. దుర్గా స్రవంతి, కనుమోలు, కృష్ణా; 8. కె.వి. లావణ్య, బుచ్చిరెడ్డి పాలెం; 9. సి.హెచ్. సంధ్యా రాణి, చీరాల; 10. శైలజ, రామదుర్గం, బళ్ళారి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

ఉత్తమ ఉపాధ్యాయనులకు పురస్కారాలు

❑ సావిత్రిబాయి పూలే పేరిట ప్రదానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: తొలి మహిళా ఉపాధ్యాయని సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా విద్యా రంగంలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయనులకు ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ మందిరంలో బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు పురస్కారాలను సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, ఎస్ఎస్ఏ రాష్ట్ర ఈడీ శ్రీనివాస్, ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు, రెక్టార్ ఆచార్య గాయత్రిదేవి తదితరులు పాల్గొన్నారు. పురస్కారాలు పొందిన వారిలో ప్రకాశం జిల్లా ఉపాధ్యాయనుల వివరాలిలా ఉన్నాయి. ◗ కస్తూరిబా బాలికా విద్యాలయాలు: బి. హెప్సిబా(చవటపాలెం, ప్రకాశం), ఎన్. శోభ(కె.బిట్రగుంట, ప్రకాశం) ◗ కస్తూరిబా బాలికా విద్యాలయం ప్రత్యేకాధికారులు: ఎన్. స్రవంతి(కె.బిట్రగుంట, ప్రకాశం) ◗ స్కూల్ అసిస్టెంట్లు: మేడికొండ సుమలత (ఎస్‌వీఎస్ఏకే హైస్కూల్, గంగవరం, ఇంకొల్లు మండలం, ప్రకాశం), ◗ సెకండ్ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జిటి) విభాగం: యడ్లపల్లి సమత(వింజనంపాడు, ప్రకాశం) ◗ ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం. విభాగం: కె.మల్లీశ్వరి(ఎంపీపీఎస్ పందిళ్లపల్లి, ప్రకాశం) ◗ పీడీ, పీఈటీల విభాగం: డి.వరలక్ష్మి(జీజీహెచ్‌ఎస్, పొదిలి, ప్రకాశం).◗ ఐఈఆర్‌టీ విభాగం: ఎస్.ఎస్.సుకవిత(కనిగిరి, ప్రకాశం జిల్లా)





సభలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, సభా ప్రాంగణంలో రంగవల్లులను పరిశీలిస్తున్న దృశ్యం

నూరు శాతం సంతృప్తే ప్రభుత్వ లక్ష్యం

చీమకుర్తి జన్మభూమి సభలో మంత్రి నారాయణ

చీమకుర్తి, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం... రెండు కళ్లుగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగుతోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. ప్రజల సగటు ఆదాయం పెంచడంతో పాటు అందరూ నూరుశాతం సంతృప్తిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. చీమకుర్తి నగర పంచాయతీలో బుధవారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక బోర్డు పాఠశాలలో ఛైర్మన్ కొత్రపు రాఘవరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే కష్టపడడం సాధ్యమని... తద్వారానే సగటు ఆదాయం మెరుగుపడుతుందన్న భావనతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్యానికి అధిక ప్రాముఖ్యం ఇస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైద్యరంగంలో పలు మార్పులు తీసుకువచ్చి... పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో వచ్చే ఏడాదిన్నర కాలంలో 6.81 లక్షల పక్కా గృహాల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. పురపాలకసంఘాల్లో రహదారులు, కాలువలు నిర్మాణానికి రూ.11 వేల కోట్లు అవసరమని రూపొందించిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ప్రాధాన్యతా క్రమంలో నిధుల మంజూరుకు అంగీకరించారన్నారు. చీమకుర్తి నగర పంచాయతీ పరిధిలో రహదారులు, కాలువల అభివృద్ధికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షకుపైగా జనాభా ఉన్న 30 పురపాలక సంఘాల్లో అమృత్ పథకం కింద తాగునీటి అవసరాలు తీర్చేందుకు కేంద్రం నుంచి నిధులు మంజూరైనట్లు చెప్పారు. చీమకుర్తి సమగ్ర మంచినీటి పథకానికి సంబంధించి రూ.67 కోట్లతో పంపిన ప్రతిపాదనలకు త్వరలో ఆమోదం లభించనుందని... ఫిబ్రవరి కల్లా టెండర్లు పిలవనున్నారని చెప్పారు. ఈ ఏడాది చివరికల్లా ఈ పథకం పనులు పూర్తిచేస్తామని తెలిపారు. పక్కా గృహాల కోసం అర్హులైన వారు ఇప్పటికీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. చీమకుర్తి నగర పంచాయతీ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన భూమి కొనుగోలుకు తక్షణం రూ.2 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. కలెక్టర్ నుంచి ప్రతిపాదనలు అందిన మరుసటి రోజే నిధుల మంజూరుకు చర్యలు చేపడతామన్నారు. నగర పంచాయతీ కార్యాలయం భవనం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని శనివారం కల్లా రెవెన్యూ నుంచి నగర పంచాయతీ వారికి బదలాయించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీకాలనీ వాసుల శ్మశాన స్థలం అభివృద్ధికి ప్రతిపాదనలు పంపితే వెంటనే నిధులు మంజూరు చేస్తామన్నారు. సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు అందజేయనున్నట్లు చెప్పారు. చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామసభల్లో వస్తున్న అర్జీలను ఆన్‌లైన్ చేయిస్తున్నామని... ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాసన మండలి సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ ఒంగోలు నగరం, కందుకూరు, కనిగిరి పురపాలక సంఘాలతో పాటు వందలాది గ్రామాల ప్రజలకు తాగునీరు, 72 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు తోడ్పడుతున్న రామతీర్థం జలాశయం నిల్వ సామర్థ్యం పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ చీమకుర్తి ప్రాంతంలోని గ్రానైట్ పరిశ్రమల నుంచి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతున్నందున... ఆ మేరకు ఇక్కడ వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బీ.ఎన్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బాగా అమలవుతున్నాయన్నారు. పౌరసరఫరాల సంస్థ డైరక్టర్ మన్నం శ్రీధర్‌బాబు మాట్లాడారు. ఏఎంసీ ఛైర్మన్ పమిడి వెంకట్రావు, ఎంపీపీ మేదరమెట్ల ఈశ్వరమ్మ శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గంగిరెడ్డి సుబ్బాయమ్మ ఓబులరెడ్డి, ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు, కమిషనర్ బి.శ్రీనివాసులు, జన్మభూమి కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పథకాలకు సంబంధించిన ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. రైతులకు ట్రాక్టర్లు మంజూరు చేశారు. డ్వాక్రా, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామీణ సీఐ మాకినేని మురళీకృష్ణ, చీమకుర్తి, సంతనూతలపాడు ఎస్సైలు జి.వి.చౌదరి, షేక్ ఖాదర్‌బాషా బందోబస్తు పర్యవేక్షించారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి శిద్దా రాఘవరావు



కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు

నదుల అనుసంధానం చేసిన ఘనత ముఖ్యమంత్రిదే

ఊళ్లపాలెంలో జన్మభూమి-మా ఊరులో పాల్గొన్న మంత్రి శిద్దా

ఊళ్లపాలెం(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: నదుల అనుసంధానం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. మండలంలోని ఊళ్లపాలెం ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం ఉన్నతంగా జీవించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. రూ.16,500 కోట్ల లోటు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని బస్సులో ఉండి పరిపాలన ప్రారంభించిన చంద్రబాబు అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు అన్ని పూర్తిచేసి కరవు లేకుండా చూడాలన్న ముఖ్యమంత్రి సంకల్పం నెరవేర్చేందుకు అందరూ సహకరించాలని కోరారు. ప్రపంచంలోనే ఉత్తమ రాజధాని నిర్మాణానికి రైతులు 33,350 ఎకరాల భూములు స్వచ్ఛందంగా అందజేశారన్నారు. ప్రతిపక్షనేత వై.ఎస్.జగన్ అవినీతి అక్రమాస్తుల కేసులతో కోర్టు చుట్టూ తిరుగుతూ ముఖ్యమంత్రిని నిందించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒంగోలులో కిడ్నీ బాధితులకు, జ్వరాల తీవ్రతను తగ్గించడానికి అత్యాధునిక యంత్రాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే స్వామి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. గ్రామంలో రూ.16 కోట్లు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఖర్చు చేసినట్లు వివరించారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా రేషను కార్డులు, వలలు, చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేశారు. సీడీపీవో ఉమా ఆధ్వర్యంలో శ్రీమంతాలు, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జన్మభూమి కార్యక్రమ ప్రత్యేక పరిశీలకుడు అనిల్‌కుమార్ మౌర్య, ఆర్డీవో మల్లికార్జున, నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి ఉమాదేవి, ఎంపీపీ శోభారాణి, జడ్పీటీసీ సభ్యులు ఎస్తేరమ్మ, సర్పంచి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యులు జి.బాలకోటమ్మ, వేల్పుల సింగయ్య, గృహ నిర్మాణశాఖ డీఈ శర్మ, ఎంఈవో బి.శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదల చూపునకు రక్ష

★ ఎనిమిది ఆసుపత్రుల్లో ఆప్తమాలజీ సేవలు ★ అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు
★ అపోలో సంస్థతో ఒప్పందం ★ ఫిబ్రవరి ఒకటి నుంచి అమలు



ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి జిల్లాలోని ఎనిమిది ఆసుపత్రుల్లో టెలీ ఆప్తమాలజీ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇందుకోసం ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో అవసరమైన పరికరాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే వైద్యశాఖలో పని చేస్తున్న ఆప్తమాలజిస్టులు అవసరార్థులకు కంటి పరీక్షలు చేసి.. అవసరాన్ని బట్టి టెలీ మెడిసిన్ విధానంలో నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుంటారు. దీని కోసం వైద్యశాఖ అపోలో సంస్థతో ఇటీవల ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ఇప్పటికే ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను నిర్వహిస్తుండగా- ఇప్పుడు కొన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఆప్తమాలజీ సేవలు ప్రారంభిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 115 సీహెచ్‌సీలను ఎంపిక చేయగా- జిల్లాలో ఎనిమిది ఆసుపత్రులు ఎంపికయ్యాయి.

ముందుగా ఆరు చోట్ల...

కంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు జాతీయ ఆరోగ్య కార్యక్రమం కింద ఈ సేవలు అందుబాటులోకి తెస్తున్నారు. వైద్య విధాన పరిషత్తు పర్యవేక్షణలో ఇది కొనసాగుతుంది. జిల్లాలో మొత్తం 8 కేంద్రాలు ఎంపికైనా.. రెండు చోట్ల ఆసుపత్రి భవనాలు నిర్మాణంలో ఉండటంతో.. అక్కడ మరో మూడు నెలల తర్వాత ప్రారంభించాలని నిర్ణయించారు. కనిగిరి, గిద్దలూరు, అద్దంకి, కొండపి, చీమకుర్తి, దర్శి ఆసుపత్రుల్లో ఫిబ్రవరి నుంచి కంటి పరీక్షలు జరుగుతాయి. యర్రగొండపాలెం, పర్చూరు ఆసుపత్రుల్లో రెండు నెలలు ఆలస్యంగా ప్రారంభమవుతాయి. వైద్య విధాన పరిషత్తు సమన్వయకర్త డాక్టర్ ఉషా మాట్లాడుతూ ఎంపిక చేసిన కేంద్రాల్లో ఆప్తమాలజీ నిపుణులు అందుబాటులో ఉండి కంటి పరీక్షలు చేస్తారన్నారు. టెలీ ఆప్తమాలజీ విధానం ద్వారా రోగులకు అవసరమైన సలహాలు, సూచనలను అప్పటికప్పుడే నిపుణుల నుంచి తీసుకుంటారన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకూ ఆయా కేంద్రాలకు వెళ్లి వైద్య సేవలు పొందవచ్చన్నారు. అవసరమైన వారిని పెద్దాసుపత్రులకు పంపి ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తారన్నారు. రోగులు పైసా ఖర్చు లేకుండా వైద్యం పొందవచ్చన్నారు.



పట్టణంలో సాగుతున్న నిరసన ప్రదర్శన

దాడులను ఖండిస్తూ

ముస్లింల నిరసన ప్రదర్శన

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లాలాచెరువు నూరాని మసీదులో మౌజన్‌ను కొందరు దుండగులు కిరాతకంగా హత్య చేయడమేకాకుండా... పవిత్ర ఖురాన్‌ను చించివేయడాన్ని నిరసిస్తూ మజ్లిసుల్ ఉలమ కమిటీ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలో బుధవారం పెద్దఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. కంభం రోడ్డులోని షాదీఖానా నుంచి రీడింగ్ రూం, పాత బస్టాండ్, నాయుడువీధి, రథం బజారు, రాజాజీ వీధి, కోర్టుకూడలి మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వేలాదిగా ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ... మసీదులోకి అక్రమంగా ప్రవేశించడమేకాకుండా వృద్ధుడైన మౌజన్‌ను హత్య చేయడం దారుణమన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను చించివేయడం అమానుషమన్నారు. లౌకిక దేశంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయన్నారు. ముస్లింలు, దళితులపై గత కొన్నేళ్లుగా దాడులు అధికమయ్యాయన్నారు. నిందితులను కఠినంగా శిక్షిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు. ముస్లింల ప్రదర్శనకు సీపీఐ, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మజ్లిసుల్ ఉలేమా కమిటీ సభ్యులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం సోదరులు

ఒకే ఒక్కడు



సాధించిన పతకాలు చూపుతున్న చైతన్య నాసర్

సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబ నేపథ్యం. కూలి పనులకు వెళ్తే తప్ప కడుపు నిండని దైన్యం. అయితేనేం... కబడ్డీలో దిట్ట. బరిలోకి దిగితే ఏ స్థాయి పోటీ అయినా... పాయింట్లు పరిగెత్తుకుంటూ రావాల్సిందే. ఆ ప్రతిభే ఆయనకు స్టూడెంట్ ఒలింపిక్స్ భారత కబడ్డీ జట్టులో స్థానం సంపాదించి పెట్టింది. మలేసియాలో జరిగిన ఆ టోర్నీలోనూ సత్తా చాటాడు. భారత జట్టు స్వర్ణం సాధించడంలో కీలకభూమిక పోషించాడు. జిల్లా ఖ్యాతిని ప్రపంచ యవనికపై రెపరెపలాడించాడు. ఆ కుర్రాడిపేరు శిగినం చైతన్యనాసర్. స్వస్థలం... కొనకనమిట్ల మండలం పుట్టూరివారిపల్లె.

– న్యూస్‌టుడే, కొనకనమిట్ల

- కష్టాలకు ఎదురొడ్డి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ
- స్టూడెంట్ ఒలింపిక్స్ కబడ్డీలో మెరిసిన పుట్లూరివారిపల్లె కుర్రాడు

చైతన్య నాసర్ ఆరు నుంచి పదో తరగతి వరకు కొనకనమిట్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ఆ సమయంలోనే పీఈటీ మల్లె రామ్మోహన్‌రెడ్డి... చైతన్యనాసర్‌లోని క్రీడా ప్రతిభను గమనించి ప్రోత్సహించారు. కబడ్డీపై మక్కువ చూపుతుండడంతో ఆ అంశంలోనే శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలోనే పలు పోటీల్లో పాల్గొని తన ప్రతిభ నిరూపించుకున్నాడు చైతన్యనాసర్. తరువాతి కాలంలో పీఈటీ రామ్మోహనరావు బదిలీపై వెళ్లినా... అందుబాటులో ఉన్న మరో పీఈటీ రవీంద్రబాబుకు చైతన్యనాసర్‌ను పరిచయం చేశారు. అప్పటి నుంచి ఆయన వద్ద శిక్షణ కొనసాగింది. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించడమే లక్ష్యంగా రవీంద్రబాబు శిక్షణ సాగించారు. అన్నివిధాలా వెన్నంటి ఉండి ప్రోత్సహించారు. కళాశాల స్థాయిలోనూ కబడ్డీని విడిచిపెట్టలేదు. నిరంతరం సాధన చేస్తూ... నేషన్ సర్కిల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌తో పాటు వివిధ జాతీయ స్థాయి టోర్నీల్లో సత్తాచాటాడు. కబడ్డీపై మక్కువతోనే పీఈటీ కోర్సు సైతం పూర్తిచేశాడు చైతన్యనాసర్.



కబడ్డీ సాధనలో చైతన్య నాసర్

అమ్మకు తోడుగా కూలి పనులకు...

చైతన్యనాసర్ క్రీడల్లో ఘనాపాఠి అయినా... కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. తల్లిదండ్రులు కృష్ణయ్య, పోలమ్మ రెక్కల కష్టంపైనే పూట గడిచేది. ఆయా సందర్భాల్లో పోటీలకు వెళ్లాల్సి వచ్చినపుడు ఇబ్బందులు ఎదురైనా... ఎలాగోలా టోర్నీల్లో పాల్గొనేవాడు. ఈ కష్టాలు చాలవన్నట్లు... గత ఏడాది మార్చిలో తండ్రి కృష్ణయ్య అకస్మాత్తుగా మృతి చెందారు. దీంతో పరిస్థితి తలకిందులైంది. అయినప్పటికీ గుండె నిబ్బరం చేసుకుని... తనకు ఇష్టమైన కబడ్డీ సాధన కొనసాగించాడు. కుటుంబ పోషణ కోసం తల్లితో కలిసి ఇప్పటికీ కూలి పనులకు వెళ్తున్నాడు చైతన్యనాసర్.



పీఈటీ రవీంద్రబాబు... చైతన్య నాసర్‌లోని ప్రతిభను గమనించి ఏడాది పాటు ప్రత్యేకంగా తన వద్దనే ఉంచుకుని కబడ్డీలో శిక్షణ ఇచ్చారు. రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లేందుకు, అక్కడ సత్తాచాటేందుకు ఆయనే కారణం. ఈ కాలమంతా... భోజన, వసతి సదుపాయాలను సైతం రవీంద్రబాబే సమకూర్చారు.

ఇదీ ఘనత...

నాలుగో స్టూడెంట్ ఒలింపిక్స్ ఏషియన్ గేమ్స్ కబడ్డీపోటీలు... డిసెంబరు 22 నుంచి 24 వరకు వరకు మలేసియాలో జరిగాయి. ఈ టోర్నీలో భారత్, మలేసియా, సింగపూర్, ఇండోనేషియా, పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాల జట్లు తలపడ్డాయి. హోరాహోరీగా జరిగిన పోటీల్లో భారత్, మలేసియా జట్లు ఫైనల్స్‌కు చేరాయి. తుదిపోరులో ఆతిథ్య జట్టుపై మన జట్టు ఘన విజయం సాధించింది. భారత జట్టు గెలుపులో చైతన్య నాసర్ కీలక భూమిక పోషించడం విశేషం.

ఎంపిక ఇలా...

తొలుత స్థానికంగా ప్రతిభ చాటిన చైతన్య నాసర్... ప్రకాశం జిల్లా జట్టులో స్థానం సంపాదించాడు. మచిలీపట్నంలో జరిగిన అంతర్ జిల్లాల పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచాడు. దురదృష్టవశాత్తు ఫైనల్స్‌లో విశాఖ జట్టు చేతిలో జిల్లా జట్టు పరాజయం చవిచూసి వెనుదిరగాల్సి వచ్చింది. అయినప్పటికీ... చైతన్య నాసర్ ప్రదర్శన చూసిన ఎంపిక కమిటీ సభ్యులు రాష్ట్రజట్టులోకి ఆయనను తీసుకున్నారు. ఔరంగాబాద్ (మహారాష్ట్ర)లో అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వేదికగా జాతీయ స్థాయి పోటీలు నిర్వహించారు. అక్కడా మన జట్టు సత్తా చాటింది. ఫైనల్స్‌లో హరియాణాతో తలపడి ఓటమి పాలైనప్పటికీ... ఆంధ్రా జట్టు స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసింది. అత్యధిక పాయింట్లు సాధించిన ఆటగాళ్లలో చైతన్య నాసర్ ఒకరిగా నిలిచాడు. అలా భారత జట్టులో అవకాశం దక్కించుకున్నాడు.



ఔరంగాబాద్‌లో బహుమతి అందుకుంటూ...



మలేసియాలో మిగతా జట్టు సభ్యులతో కలిసి...

ప్రో కబడ్డీలో చోటు సాధిస్తా...

అందరి ప్రోత్సాహంతోనే కబడ్డీలో రాణించగలుగుతున్నాను. స్టూడెంట్ ఒలింపిక్స్ రాష్ట్ర కార్యదర్శి రేవంత్ పవన్ కుమార్, జాతీయ కార్యదర్శి ప్రతీప్ భరద్వాజ్ వెన్నంటి ఉండి, అన్ని విధాలా ప్రోత్సహించడంతో... మలేసియాలో మన జట్టు ఘన విజయం సాధించింది. పీఈటీలు రామ్మోహన్‌రావు, రవీంద్రబాబు... కబడ్డీలో నన్ను తీర్చిదిద్దడంతో పాటు అన్ని విధాలా నన్ను తీర్చిదిద్దారు. వారివల్లే ఈ స్థాయికి చేరుకోగలిగాను. ప్రోకబడ్డీలో చోటు సంపాదించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నాను.

– చైతన్యనాసర్

అన్నదమ్ముల జోడీ...

గెలుపు గుర్రంపై స్వారీ!



- ట్యాబ్లెట్ల కవర్ తయారీలో ప్రత్యేక గుర్తింపు
- వినూత్న పరిశ్రమల ఏర్పాటుతో రాణిస్తున్న సోదరులు

వారిద్దరూ అన్నదమ్ములు. ఉన్నత చదువులు చదివారు. అదే స్థాయిలో కొలువులూ సాధించారు. జీతానికి, జీవనానికి కొదువలేదు. అయినప్పటికీ ఏదో వెలితిగా భావించారు. సొంతంగా ఏదైనా చేయాలన్న ఆలోచనలు చేశారు. తొలుత అన్న ముందడుగు వేశాడు. విదేశాల్లో ఉన్నతోద్యోగాన్ని వదిలి పరిశ్రమల బాట పట్టాడు. వినూత్నంగా ఆలోచించి ట్యాబ్లెట్ కవర్ల తయారీ యూనిట్ ప్రారంభించాడు. అవరోధాలను అధిగమించి మార్కెట్‌లో నిలదొక్కుకున్నాడు. అన్న బాటలోనే తమ్ముడూ నడిచాడు. చేస్తున్న ఉద్యోగాన్ని వదిలేసి... సోదరుడి కంపెనీలోనే అనుభవం సాధించాడు. అదే రంగంలో మరో యూనిట్ ఏర్పాటుచేశారు. ప్రస్తుతం ఇద్దరూ ఒకే రంగంలో ఉన్నా... వేర్వేరుగానే వ్యాపారాలు సాగిస్తున్నారు. మంచి ఫలితాలు సాధిస్తూ మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నారు... కాకర్ల అరుణ్ కుమార్, అభినవ్ కుమార్ సోదరులు. వీరిది సంతనూతపాడు మండలంలోని ఎండ్లూరు గ్రామం. వీరి తల్లిదండ్రులు కాకర్ల ప్రభాకరరావు, మనోరమ. ఫార్మాస్యూటికల్ రంగంలోనే పనిచేసిన ప్రభాకరరావు... కొడుకులిద్దరినీ ఉన్నతంగా చదివించారు. ఆ తరువాత ఉపాధి మార్గాలను వారే నిర్ణయించుకుని... తమ ఆలోచనలతో ముందుకుసాగారు. దక్షిణ భారతదేశంలోనే వీరికంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

– న్యూస్‌టుడే, మద్దిపాడు

పెద్ద సంస్థలకు దీటుగా...



అరుణ్‌కుమార్ యూకేలో ఎంఎస్ పూర్తిచేశారు. చదువు పూర్తయిన తరువాత అక్కడే మంచి సంస్థలో ఉన్నత కొలువు సాధించారు. వేతనం కూడా అదే స్థాయిలో వచ్చేది. కొన్నాళ్లు పనిచేశాక తన ఆలోచనలకు ఉద్యోగం చేయడం సరి కాదని భావించారు. తనే సొంతంగా ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నారు. స్వదేశం వెళ్లి ఏదైనా పరిశ్రమ పెట్టాలన్న ఆలోచన చేశారు. ఇందుకు ఫార్మాస్యూటికల్ రంగానే ఎంచుకున్నారు. ఇదే విషయాన్ని తండ్రితో పంచుకున్నారు. వద్దని తొలుత ఆయన వారించారు. కొడుకు పట్టుదలతో పాటు తనకూ ఆ రంగంలో అనుభవం ఉన్నందున... తరువాత అంగీకరించారు. తరువాత చకచకా అడుగులు పడ్డాయి. తను సంపాదించిన మొత్తం, తండ్రి సహకారంతో గ్రోత్‌సెంటర్‌లో స్థలం కొనుగోలు చేశారు. కర్మాగారం ఏర్పాటు సమయంలో పలు ఆటంకాలు ఎదురయ్యాయి. అయినప్పటికీ... ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగారు. అవాంతరాలన్నీ దాటి అరుణ్ సాయి ఫాయిల్స్ పేరిట ట్యాబ్లెట్లు ప్యాకింగ్ చేసే కవర్ తయారీ పరిశ్రమను ప్రారంభించారు. ఈ కవర్‌ను పూర్తిగా అల్యూమినియంతో తయారు చేస్తారు. ఇటువంటి కర్మాగారాలు దక్షిణ భారతదేశంలో చాలా తక్కువగా ఉన్నాయి. రాష్ట్రం వరకు అరుణ్‌కుమార్‌దే తొలి యూనిట్‌గా చెప్పవచ్చు. జిందాల్, ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి పెద్ద సంస్థలు మాత్రమే వీటిని తయారు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెటింగ్ విషయంలో కొంత సమస్య ఎదురైంది. క్రమేణా వాటిని అధిగమించి నిలదొక్కుకున్నారు. ప్రస్తుతం... మద్రాస్ ఫార్మాస్యూటికల్స్, ఫోర్డు ఇండియా, గ్రాన్యూల్స్ ఇండియా వంటి పదికి పైగా పెద్ద ఫార్మా సంస్థలకు ప్యాకింగ్ కవర్ అందిస్తున్నారు. ఏటా రూ.అయిదు కోట్ల టర్నోవర్ సాధిస్తున్నారు. తన సంస్థ ద్వారా మరో ఇరవై మందికి ఉపాధి కల్పిస్తున్నారు. 'మనం ఓ నిర్ణయం తీసుకున్నాక... ఇబ్బందులు ఎదురైనా, ఓపిక వహించి నేర్పుగా ముందుకు సాగితే అనుకున్న ఫలితాలు సాధ్యమవుతాయ'ని చెప్పారు అరుణ్‌కుమార్.



కర్మాగారంలో పనులను పరిశీలిస్తూ...

అన్న బాటలో...



అభినవ్‌కుమార్ ఎంటెక్ (సివిల్) పూర్తిచేశారు. అనంతరం ముంబయి వెళ్లి... చదివిన రంగంలోనే మంచి ఉద్యోగం సంపాదించారు. తరువాత కొన్నాళ్లు ఆర్కిటెక్చర్ రంగంలోనూ కొనసాగారు. ఉద్యోగం బాగున్నా... స్వశక్తితో ఏదైనా చేయాలన్న ఆలోచన ఆయనను నిలువనీయలేదు. అదే విషయాన్ని తండ్రి, సోదరుడితో పంచుకున్నారు. ఈ నేపథ్యంలో తండ్రి సూచన మేరకు అన్న సంస్థలోనే కొన్నాళ్లు పనిచేశాడు. పరిశ్రమ నిర్వహణ, మార్కెటింగ్ అంశాలపై పట్టు సాధించారు. ట్యాబ్లెట్ ప్యాకింగ్‌లో ప్రధాన కవర్‌కు అనుబంధంగా ఉండే ఫాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయించుకున్నారు. గ్రోత్‌సెంటర్‌లోనే మరో స్థలం తీసుకొని వేద ఫాయిల్స్ పేరుతో కర్మాగారాన్ని ప్రారంభించారు. తండ్రి, సోదరుడి సలహాలతో వ్యాపారాన్ని బాగా విస్తరించారు. రెడ్డీస్ ల్యాబ్‌కు తన ఉత్పత్తులను ఎక్కువగా పంపుతున్నారు. తన సంస్థ ద్వారా మరో ఎనిమిది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. 'మనం ఎంచుకున్న రంగంలో తగిన అనుభవం సాధిస్తే... ఇబ్బందులు ఎదురైనా తగిన విధంగా రాణించగలమ'ని తెలిపారు అభినవ్ కుమార్.

పాలప్రాంతే

- ప్రైవేటు డెయిరీల కేంద్రం సంతమాగులూరు
- ఇక్కడి నుంచే వివిధ రాష్ట్రాలకు పాల పదార్థాల ఎగుమతి

జిల్లాలో పంటలకు ఎంత ప్రాధాన్యముందో పాడి పరిశ్రమకు అంతే ప్రాముఖ్యత ఉంది. అన్ని మండలాల్లోనూ పాడి పోషణ సాధారణమైనా... సంతమాగులూరు మాత్రం ప్రత్యేకం. ఇక్కడి నుంచే పదికి పైగా పేరెన్నికగన్న ప్రైవేటు డెయిరీలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. వీటి నుంచి తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు నిత్యం పాలు, పాల ఉత్పత్తులు ఎగుమతవుతున్నాయంటే ఈ ప్రాంత ప్రాధాన్యం అర్థం చేసుకోవచ్చు. ప్రకాశం-గుంటూరు జిల్లాల సరిహద్దు మండలంగా ఉన్న సంతమాగులూరు ఈ ప్రత్యేకత సాధించడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. – న్యూస్‌టుడే, సంతమాగులూరు



ఓ డెయిరీలో పాలను ప్రాసెసింగ్ చేస్తున్న కార్మికులు

ఎన్నో అనుకూలతలు...

సాగర్ జలాలు ఎప్పుడు విడదల చేసినా... అద్దంకి బ్రాంచి కాలువ ద్వారా మొదటిగా మండల పరిధిలోని అడవిపాలెం 18/0 మైలు నుంచే జిల్లాలోకి ప్రవేశిస్తాయి. అంటే సాగర్ జలాలు వచ్చిన ప్రతిసారీ ఏబీసీ ద్వారా తొలిగా నీరందేది ఈ మండల ప్రజలకే. దీంతో పాటు ఏల్చూరు, సంతమాగులూరు, వెల్లలచెరువు, కుందుర్రు, కొప్పరం, పరిటాలవారిపాలెం గ్రామాల్లో సాగు నీటి చెరువులు విస్తరించి ఉన్నాయి. అనుబంధంగా వ్యవసాయ పంపు సెట్లూ ఎక్కువగానే ఉన్నాయి. మాగాణి, ఆరుతడి, పశుగ్రాసం పంటలకు ఎప్పుడూ ఇబ్బంది ఉండదు. ఈ అనుకూలతలే ఇక్కడ పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదం చేశాయి. ఇక్కడ దాదాపు ప్రతి ఇంటా పాడి తప్పనిసరి. మూడొంతులకు పైగా జనాభాకు అదే జీవనాధారం.

కార్యకలాపాలు నిర్వహిస్తున్న డెయిరీలివి...

ప్యారిస్ వారి ఆధ్వర్యంలో వెల్లలచెరువులో తిరుమల మిల్క్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కొనసాగుతోంది. పుట్టావారిపాలెంలో హెరిటేజ్ పుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, హేమ, జెర్సీ; ఏల్చూరు, కొమ్మాలపాడు గ్రామాల్లోని సూర్య, మస్కతి; మక్కెనవారిపాలెంలో లలిత డైయిరీలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఈ డైయిరీలు నిత్యం 40-50 వేల లీటర్ల పాలు సేకరించి... ప్రాసెసింగ్ చేస్తున్నాయి. పాల నుంచి వెన్నను వేరు చేసి... పాల ప్యాకెట్లతో పాటు పెరుగు, వెన్న, నెయ్యి, కోవా, మజ్జిగ, లస్సీ తదితర అనుబంధ ఉత్పత్తులను తయారుచేస్తున్నాయి. వీటిని తెలుగు రాష్ట్రాలతో పాటు సమీప రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడుకూ ఎగుమతి చేస్తున్నాయి.

గ్రామీణ ఉపాధికి ఊతం...

మండలంలోని 15 వేల కుటుంబాల్లో పదివేలకు పైగా పాడిపైనే ప్రధానంగా ఆధారపడుతున్నాయి. మొత్తం ఇరవై పంచాయతీల్లో 250కి పైగా ఉన్న పాల సేకరణ కేంద్రాల ద్వారా ఆ కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. పాలు, అనుబంధ ఉత్పత్తుల అమ్మకపు దుకాణాల ద్వారా 600 కుటుంబాలు ఆదాయం పొందుతున్నాయి. మండలంలోని సంస్థల ద్వారా ఏటా రూ.వంద కోట్లకు పైగా పాలు, అనుబంధ ఉత్పత్తుల వ్యాపారం జరుగుతుండడం విశేషం. ఈ పరిశ్రమల ద్వారా నేరుగా అయిదు వందల మందికి పైగా... పరోక్షంగా కొన్ని వేల మందికి ఉపాధి లభిస్తోంది.

రవాణాకు అనుకూలం

సంతమాగులూరు ప్రాంతం రెండు జిల్లాల సరిహద్దే కాదు... మంచి రవాణా మార్గాలు అందుబాటులో ఉన్న ప్రాంతం కూడా. పుట్టావారిపాలెం ప్రధాన కూడలి... రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకలను కలుపుతుంది. వెల్లలచెరువు, సంతమాగులూరులో రైల్వే స్టేషన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారణంగా ఆయా సంస్థల ఉత్పత్తుల రవాణాకు ఎటువంటి ఇబ్బందీ ఉండదు. ఇది కూడా డెయిరీల ఏర్పాటుకు ఓ కారణం.



ఆయన పెద్దగా చదువు కోలేదు. అయితేనేం... వ్యవసాయంలో పీహెచ్‌డీని మించిన అనుభవం ఉంది. ఆ అనుభవ సారాన్నే రంగరించి... వినూత్న పద్ధతిలో సేద్యం సాగిస్తున్నారు. సొంత ఆలోచనలు... ఆచరణలో ఎదురైన అనుభవాలతో ముందుకు సాగుతున్నారు. కొత్తరకం పంటలు సాగు చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. వ్యవసాయం దండగ కాదు... తగిన ప్రణాళికతో సాగితే లాభసాటే అని చాటి చెబుతున్నారు. మిగిలిన రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు... అద్దంకి మండలం చిన్నకొత్తపల్లి శివారు శ్రీనివాసనగర్‌కు చెందిన రైతు దేవినేని కోటేశ్వరరావు.

– న్యూస్‌టుడే, అద్దంకి

క్యాప్సికం అదరహో!

- జిల్లాలో నూతనంగా సాగు
- ఆదర్శంగా నిలుస్తున్న అద్దంకి రైతు

కోటేశ్వరరావుది ఉమ్మడి కుటుంబం. మొత్తం ముగ్గురు సోదరులు. వారసత్వంగా వచ్చిన మూడు ఎకరాల భూమినే నమ్ముకుని వీరంతా ముందుకు సాగారు. సేద్యం విషయంలో సాధారణ రైతులకు భిన్నంగా ఆలోచించేవారు కోటేశ్వరరావు. సంప్రదాయ విధానాలు, పంటలతో పెద్దగా లాభం ఉండదని అప్పట్లోనే గుర్తించి... తన ఆలోచనలను సోదరులతో పంచుకుని ఆధునిక సాగువైపు అడుగులు వేశారు. కొత్త వంగడాలు, నారు కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు. అక్కడ నూతన సాగు పద్ధతులను గుర్తించి... ఇక్కడి అవసరాలకు అనుగుణంగా ఆయా విధానాలను అవలంబించడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఉద్యాన శాఖ రాయితీలు, ఆధునిక పద్ధతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకున్నారు. ఉద్యానశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు తూచా తప్పకుండా పాటిస్తూ... వ్యవసాయక్షేత్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకున్నారు. సాగు విధానాల్లోనే కాదు... ఉత్పత్తుల మార్కెటింగ్‌లోనూ తనదైన ఆలోచనలతో ముందుకు సాగుతూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. కుటుంబసభ్యులే అన్ని పనులు చేయడం మరింత కలిసివచ్చింది. అంతా సమష్టిగా కష్టపడడం వల్లే... పొలంపై వచ్చిన ఆదాయంతోనే దశాబ్దకాలంలో మరో ఆరు ఎకరాలు కొనుగోలు చేయగలిగారు. ప్రస్తుతం... జిల్లాలో పెద్దగా సాగవని బెంగళూరు మిర్చి (క్యాప్సికం)తో పాటు తీగజాతి టమాటా పండిస్తున్నారు.


> అప్పట్లో మదనపల్లి, అనంతపురం వెళ్లి టమాటా నారు తెచ్చేవారు. ఓసారి మదనపల్లి నుంచి రావాల్సిన టమాటా నారు పొరపాటున విజయవాడ వెళ్లింది. తిరిగి స్వగ్రామం వచ్చే సరికి అదికాస్తా చెడిపోయి పనికిరాలేదు. ఆ సమయంలోనే... మనమే నారు ఎందుకు పెంచకూడదన్న ఆలోచన కలిగింది. అలా మూడేళ్ల క్రితం రూ.ఆరు లక్షల పెట్టుబడితో... ఉద్యాన, వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ షేడ్ నెట్‌లో మొక్కలు, నారు పెంపకం ప్రారంభించారు. ఇపుడు ఆ ఫలాలు అందుతున్నాయి.

క్యాప్సికం సాగు ఇలా...

వ్యవసాయ క్షేత్రంలో 1.15 ఎకరాల్లోని షేడ్‌నెట్‌లో మొత్తం 12 వేల క్యాప్సికం మొక్కల్ని నాటారు. ఒక్కో మొక్క రూ.1 చొప్పున రూ.12 వేలు ఖర్చు చేశారు. కూలీ ఖర్చులు, ఎరువులకు రూ.15 వేలు, మొక్కల్ని పైకి లాగి కట్టేందుకు పురికొస కోసం రూ.10 వేలు ఖర్చు చేశారు. అక్టోబరులో సాగు ప్రారంభించగా డిసెంబరు రెండో వారానికి కాపు వచ్చింది. ఇప్పటి వరకు మూడు కోతలు కోశారు. తొలి కోతకు అయిదు క్వింటాళ్లు, రెండో కోతకు తొమ్మిది క్వింటాళ్లు, మూడో కోతలో పది క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కిలోకు రూ.30 చొప్పున 24 క్వింటాళ్లకు రూ.72 వేల ఆదాయం సమకూరింది. ఈ ఏడాది మే వరకు కాపు వస్తుందని... కనీసం 15 టన్నుల వరకు ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని కోటేశ్వరరావు తెలిపారు.



తీగజాతి టమాటా



షేడ్ నెట్‌లో సాగు చేస్తున్న క్యాప్సికం

అదే బాటలో టమాటా...

క్యాప్సికం మాదిరిగానే షేడ్ నెట్‌లోనే తీగజాతి టమాటా సాగు చేస్తున్నారు. ఆధునిక పద్ధతుల్లో పెంచిన ఈ టమాటాకు పూతరాలకుండా ఉండేందుకు బోరాన్ వంటి సూక్ష్మ పోషకాలు తప్ప రసాయన ఎరువులు పెద్దగా వాడలేదు. ఒక్కో మొక్క రూ.0.70 పైసల చొప్పున పది వేల మొక్కలకు రూ.7 వేలు, మల్చింగ్ పేపరుకు రూ.పది వేలు, దారపుకొసలకు రూ.అయిదు వేలు వెరసి మొత్తం ఖర్చు రూ.22 వేలు దాటలేదు. సాధారణ పద్ధతుల్లో అయితే ఈ ఖర్చు మూడు రెట్లు ఉంటుంది. అక్టోబరులో సాగు ప్రారంభించగా ప్రస్తుతం ఆరడుగుల ఎత్తు పెరిగింది. ఇపుడిప్పుడే కాపు వస్తోంది. ఇవి సాధారణ రకం కంటే ఎక్కువ రోజులు నిల్వ ఉండడం మరో విశేషం. ప్రస్తుతం 25 కిలోల డబ్బా ఖరీదు రూ.200 వరకు పలుకుతోంది. మామూలు రకం టమాటాలు 25 కిలోల డబ్బా రూ.100 నుంచి రూ.150 మాత్రమే పలుకుతున్నాయి.

వ్యవసాయాన్నే నమ్ముకున్నాం...

వారసత్వంగా వచ్చిన మూడు ఎకరాలనే నమ్ముకుని... ముగ్గురు సోదరులం ముందుకు సాగుతున్నాం. కుటుంబమంతా పొలం పనులు చేస్తాం. కాలానికి అనుగుణంగా... కొత్త పద్ధతులు, నూతన పంటలు పండిస్తున్నాం. అధికారులూ తగిన సూచనలు చేస్తూ అండగా నిలుస్తున్నారు. ఆ కారణంగానే మంచి దిగుబడులు సాధించగలుగుతున్నాం. కొంతవరకు డ్రిప్, మల్చింగ్ పద్ధతులు పాటిస్తున్నాం. పండిన కూరగాయలను మార్కెట్‌కు తరలించేందుకు ప్రభుత్వం రాయితీపై ఇచ్చిన సంచార రథాన్ని వినియోగిస్తున్నాం. కాలానికి తగ్గట్టుగా రైతు మారితేనే మంచి ప్రయోజనం ఉంటుంది. ఇది మా అనుభవ పాఠం.

– దేవినేని కోటేశ్వరరావు



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.



ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు
- 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కలవరపెట్టేదైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరఫున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్ఠవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టి భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన'లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహారభద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.
- నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.

- సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం ఆర్థికలేమితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్చలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.
- వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్షనా గొంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికరక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం,

> ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.

సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్‌లాపిన్ అభిప్రాయపడ్డారు.

- డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయి సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయి సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చునేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

ప్రతిభ

ఏపీ టెట్

చరిత్ర

- ✪ సుమారు 100 కోట్ల సంవత్సరాల కిందట భూమి ఏర్పడింది.
- ✪ భూమిపై ఆవిర్భవించిన తొలి జీవ పదార్థం లార్వా.
- ✪ ప్లాజిల్లేటాను ప్రాథమిక జీవరాశిగా పేర్కొంటారు.
- ✪ ఏప్స్ అనే తోకలేని కోతి నుంచి మానవుడు ఆవిర్భవించాడు.
- ✪ మానవుడు నివసించిన తొలి ఖండం ఆఫ్రికా. ఆఫ్రికాలోని ఆదిమానవుడిని ఆస్ట్రలో పిథికస్ అంటారు.

భారత్‌లో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం..?

ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు ఆదిమానవుడు

- ✪ భారతదేశంలో నివసించిన ఆదిమానవుడిని రామా పిథికస్ అంటారు.
- ✪ ఐరోపాలో నివసించిన ఆదిమానవుడిని నియాండెర్తల్ నరుడు అంటారు.
- ✪ మొదటి మేధావి మానవుడిగా హోమో ఎరక్టస్‌ను పేర్కొంటారు.
- ✪ ఆధునిక మానవుడి శాస్త్రీయ నామం హోమో సెపియన్
- ✪ మానవుడి అభివృద్ధి మొత్తం 5 దశల్లో జరిగింది.
- ✪ ఆదిమానవుడి కాలాన్ని మూడు యుగాలుగా విభజించారు. అవి: 1. ప్రాచీన శిలాయుగం, 2. మధ్య శిలాయుగం, 3. నవీన శిలాయుగం
- ✪ ప్రాచీన, మధ్య శిలాయుగాల్లో మానవుడు వేటను ప్రధాన వృత్తిగా చేసుకుని సంచార జీవితాన్ని గడిపేవాడు. ఈ యుగాల్లో మానవుడు ఆహార సేకరణ/ ఆహార అన్వేషణ దశలో ఉండేవాడు.
- ✪ ప్రాచీన శిలాయుగంలో మానవుడు పెద్ద పెద్ద బండరాళ్లను పెచ్చులుగా కొట్టి ఆయుధాలుగా ఉపయోగించేవాడు. వాటినే ఛేదకాలు, దరకాలు, చేతి గొడ్డళ్లు అనేవారు.
- ✪ మానవుడు చేతి గొడ్డలిని వాడిన కాలం ప్రాచీన శిలాయుగం.
- ✪ మధ్య శిలాయుగంలో అతిచిన్న రాళ్లను ఆయుధాలుగా ఉపయోగించాడు. కాబట్టి ఈ యుగాన్ని సూక్ష్మ శిలాయుగం అంటారు.
- ✪ సూక్ష్మ శిలాయుగంలో మానవుడు నిప్పును కనుక్కున్నాడు. జంతువులను మచ్చిక చేసుకున్నాడు.
- ✪ నవీన శిలాయుగంలో మానవుడు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకుని, స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ యుగంలో రాతి గొడ్డలి, రాతి కొడవలి, రాతి పారలను ఆయుధాలుగా ఉపయోగించాడు.
- ✪ మధ్యప్రదేశ్‌లోని నంద్రా గ్రామంలో రాతి పనిముట్లు లభించాయి.
- ✪ జమ్మూ కశ్మీర్‌లో రాతితో చెక్కిన పరికరాలు లభించాయి.
- ✪ ఝార్ఖండ్‌లో పురాతన రాతి పనిముట్లు లభించాయి.
- ✪ తమిళనాడులోని గుడియం గుహల నుంచి సూక్ష్మరాతి పరికరాలను వెలికితీశారు.
- ✪ మహారాష్ట్రలోని నెవాస ప్రాంతంలో నవీన శిలాయుగపు పనిముట్లు లభించాయి.
- ✪ ఆదిమానవుడు ఉపయోగించిన రాతి గొడ్డలి ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కామకూర్‌లో లభించింది.
- ✪ కర్నూలు జిల్లాలోని బెలూమ్ గుహలు, బేతంచెర్ల, బనగానపల్లి ప్రాంతాల్లో ఆదిమానవుడి ఆనవాళ్లను కనుక్కున్నారు.
- ✪ ఎముకలతో చేసిన పనిముట్లు కర్నూలు జిల్లాలోని ముచ్చర్ల చింతమానులో లభించాయి (ఇవి భారత ఉపఖండంలో ఇంకెక్కడా దొరకలేదు).
- ✪ ఆదిమానవుడు గుహల్లో చిత్రాలను గీసేవాడు.
- ✪ వై.ఎస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఆదిమానవుడి పది రాతి చిత్రకళా స్థావరాలు లభించాయి.
- ✪ చింతకుంట రాతి చిత్రకళా స్థావరాల్లో మొత్తం 200 చిత్రాలున్నాయి. వీటిలో 10 తెలుపు రంగులో ఉండగా మిగిలినవి ఎరుపు రంగులో ఉన్నాయి.
- ✪ ఎరుపు రంగు చిత్రాల్లో ఒకే గుహలోని మూపురం ఉన్న ఎద్దు చిత్రం ప్రసిద్ధి చెందింది. ఈ గుహను స్థానికంగా ఎద్దుల, ఆవుల గుండు అని పిలుస్తారు.

ఆంధ్రదేశంలో ఉన్న ఇతర రాతి చిత్ర కళా స్థావరాలు

- ✪ బొల్లారం, కాలువబుగ్గ, కేతవరం, ఆథోని - కర్నూలు జిల్లా.
  - ✪ శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంబ ఖండ్రిగ - చిత్తూరు
  - ✪ నాయుడుపల్లె, సింగరాయకొండ - ప్రకాశం
  - ✪ వేల్పుమడుగు, భోగదవి తెనగల్ - అనంతపురం
  - ✪ చింతకుంట, దాపల్లి - కడప
  - ✪ కావలి, నందిపాడు - నెల్లూరు
  - ✪ వినుకొండ - గుంటూరు
- ✪ 12000 సంవత్సరాల నుంచి మానవులు వ్యవసాయం చేసి, పంటలు పండించడం ద్వారా ఆహారాన్ని పొందుతున్నారు.



రచయిత

బొత్స నాగరాజు
విషయ నిపుణులు

- ✪ **భారతదేశంలో ఆదిమానవుల ప్రారంభ వ్యవసాయ ఆనవాళ్లు లభించిన ప్రాంతాలు**
  బెలూచిస్థాన్ - 9000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  కశ్మీర్ - 5000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  బిహార్ - 4000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
- ✪ ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 5000 సంవత్సరాల కిందటి బూడిద దిబ్బలు బయటపడ్డాయి.
- ✪ అనంతపురం జిల్లాలోని పాళ్వాయిలో బూడిద దిబ్బలు/ మసి దిబ్బలు వెలుగు చూశాయి.
- ✪ ఆదిమానవులు అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసేవారు.
- ✪ మన రాష్ట్రంలో నేటికీ యానాదులు, చెంచులు సంచార జీవితాన్ని గడుపుతున్నారు.
- ✪ ఆదిమానవులు పురుషులు, స్త్రీలు, పిల్లలు అంతా కలిసి గుంపులు, గుంపులుగా వేటకు వెళ్లేవారు.
- ✪ వేట బాగా జరగాలని జంతువులు, వృక్షాలు, నదులు, పర్వతాలను పూజించేవారు.
- ✪ ఆదిమానవుడు తన ఆహార పదార్థాలను మట్టి పాత్రలు/ కుండల్లో దాచుకునేవాడు.
- ✪ చనిపోయిన వారికి రాక్షసగుళ్ల పేరుతో సమాధులు నిర్మించేవారు.

సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం

- ✪ 2700 సంవత్సరాల కిందట ప్రజలు గంగా, యమునా పరీవాహక ప్రాంతాల్లో స్థిరపడ్డారు.
- ✪ సంస్కృత భాషలో జన అంటే తెగ, పదం అంటే స్థిరపడిన ప్రాంతం.
- ✪ మహా జనపదాల కాలంలో దిల్లీ, ఆత్రంజిఖేర, కౌశాంబి, పట్నా, అయోధ్య, రాజగర్ లాంటి నగరాలు అభివృద్ధి చెందాయి. (రెండో నగరీకరణ).
- ✪ గమనిక: సింధు నాగరికత కాలాన్ని తొలి నగరీకరణగా పేర్కొంటారు.
- ✪ 16 మహాజనపదాల్లో 14 జనపదాలు రాచరిక వ్యవస్థను, 2 జనపదాలు గణతంత్రాలను కలిగి ఉండేవి.
- ✪ వజ్జి, మల్ల నాటి రెండు గణతంత్రాలు.
- ✪ ఎన్నికైన రాజ్యాధినేత ఉన్న రాజ్యాలను గణతంత్రాలుగా పేర్కొంటారు.
- ✪ భారతదేశంలో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం మగధ సామ్రాజ్యం.
- ✪ వజ్జి గణరాజ్యం మగధకు ఉత్తర దిక్కులో ఉండేది.
- ✪ మహిళలు, బానిసలు, సేవకులకు గణరాజ్య సభల్లో పాల్గొనే హక్కు లేదు.
- ✪ బుద్ధుడు, మహావీరుడు గణ రాజ్యాలకు చెందినవారే.
- ✪ **మగధ తొలి సామ్రాజ్యంగా ఆవిర్భవించడానికి దోహదపడిన అంశాలు:**
  - ✪ శక్తిమంతమైన రాజులు, వంశాల పాలన
  - ✪ ఇనుప గనులు విస్తారంగా ఉండటం
  - ✪ సారవంతమైన నదీ తీరప్రాంతాలు ఉండటం.
- ✪ మగధ రాజ్యం గంగానదికి రెండు వైపులా విస్తరించి ఉంది.
- ✪ మగధ దక్షిణ భాగంలో ఇనుప గనులు విస్తారంగా ఉన్నాయి.
- ✪ హర్యంక వంశానికి చెందిన బింబిసారుడు, అజాతశత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.
- ✪ మహాపద్మనందుడి కాలంలో మగధ వాయవ్యం నుంచి ఒడిశా వరకూ విస్తరించింది.
- ✪ మహాజనపదాల కాలంలో భూయజమానులను గృహపతి/ గాహపతి అనేవారు.
- ✪ వ్యవసాయ కూలీలను భర్తుకా అని, బానిసలను దాసులు అని పిలిచేవారు.
- ✪ యుద్ధంలో ఓడిపోయిన సైనికులను దాసులుగా మార్చేవారు.
- ✪ రాజులు సిరిసంపదలతో ఉండటానికి పన్నులు అధికంగా వసూలు చేయడంతోపాటు నిత్యం ఇతర రాజ్యాలపై దండయాత్రలు చేసేవారు.
- ✪ పట్టణాల్లో ఉండే వృత్తిపనివారు ఒకరోజు రాజు పొలంలో ఉచితంగా పని చేయడం ద్వారా వృత్తి పన్ను చెల్లించేవారు.
- ✪ రైతులు రాజుకు చెల్లించే భూమి శిస్తును 'భాగ' అనేవారు. ఇది పంటలో 1/6 వంతు.
- ✪ గోండుల గ్రామపెద్ద పట్లాను పోలి ఉండేవాడు.
- ✪ గ్రామంలో అధిక ధనవంతుడైన వ్యక్తిని గ్రామపెద్దగా నియమించేవారు.
- ✪ గ్రామపెద్ద పాలనా, న్యాయ, పోలీస్ విధులు నిర్వహించేవాడు.
- ✪ నాణేల ముద్రణ, ఉపయోగం మహాజనపదాల కాలంలోనే ప్రారంభమైంది.

మొదటి సామ్రాజ్యాలు

- ✪ మౌర్య వంశ, మౌర్య రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. గొప్పవాడు అశోకుడు.
- ✪ మౌర్యుల పాలనకు ఆధారాలు: అశోకుడి శాసనాలు, అర్థ శాస్త్రం, ఇండికా.
- ✪ కౌటిల్యుడు సంస్కృత భాషలో రచించిన అర్థశాస్త్రం ఒక పాలనాశాస్త్రం.
- ✪ గ్రీకు రాయబారి మెగస్తనీస్ చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో ఇండికా గ్రంథాన్ని గ్రీకుభాషలో రాశాడు.
- ✪ మౌర్యుల కాలంలో రాజ్యం నేటి అఫ్గనిస్థాన్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు, తూర్పున బెంగాల్ వరకు విస్తరించింది.
- ✪ మౌర్యుల రాజధాని పాటలీపుత్రం.
- ✪ పాటలీపుత్రం, దాని చుట్టూ ఉన్న ప్రాంతం చక్రవర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండేది.
- ✪ అధికారుల పనితీరును వేగుల ద్వారా రాజులు తెలుసుకునేవారు. దూతల ద్వారా రాజు తన సందేశాలను అధికారులకు పంపేవాడు.
- ✪ తక్షశిల, ఉజ్జయిని, సువర్ణగిరి, తోశాలి లాంటి ప్రాదేశిక రాజధానులను రాజకుమారులు పరిపాలించేవారు. వారిని గవర్నర్లు/ కుమారామాత్యులుగా పిలిచేవారు.
- ✪ మౌర్యుల కాలంలో సువర్ణగిరి బంగారు గనులకు ఎంతో ప్రసిద్ధి చెందింది.
- ✪ తక్షశిలలో విదేశీ వస్తువులు విరివిగా దొరికేవి.
- ✪ భారతదేశంలో తొలి శాసనాలు వేయించింది అశోకుడు. అతడి శాసనాలు ఎక్కువగా ప్రాకృత భాషలో, బ్రాహ్మీలిపిలో ఉన్నాయి.
- ✪ 'నేను చక్రవర్తి అయిన 8 సంవత్సరాలకు కళింగయుద్ధం (క్రీ.పూ. 261) చేశాను' అని అశోకుడు తన 13 వ శిలాశాసనంలో (ధౌళి/ జౌగాడ శాసనం) పేర్కొన్నాడు.
- ✪ కళింగ యుద్ధంలో లక్షమందికి పైగా మరణించడంతో అశోకుడు హృదయ పరివర్తన చెంది, యుద్ధాన్ని త్యజించాడు.
- ✪ ఉపగుప్తుడి సలహాతో అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు.
- ✪ ధమ్మ/ ధర్మ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి ధర్మ మహామాత్రులు అనే ఉద్యోగులను నియమించాడు.
- ✪ ధమ్మ ప్రాకృత పదం కాగా ధర్మ అనేది సంస్కృత పదం.
- ✪ సిరియా, ఈజిప్ట్, గ్రీస్, శ్రీలంక దేశాల్లో ధర్మాన్ని ప్రచారం చేయడానికి రాయబారులను పంపాడు.
- ✪ మనుషులకే కాకుండా జంతువులకు కూడా వైద్య సదుపాయాలు కల్పించిన తొలి భారతీయ చక్రవర్తిగా అశోకుడు పేరొందాడు.
- ✪ మౌర్యులకు సామంతులుగా ఉన్న శాతవాహనులు దక్కన్‌లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు.
- ✪ శాతవాహనుల రాజధాని ధాన్యకటకం (అమరావతి).
- ✪ గౌతమీపుత్ర శాతకర్ణి, వాశిష్ఠీ పుత్ర పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి లాంటి రాజులు గొప్పవారు.
- ✪ అమరావతి, భట్టిప్రోలు, వడ్డమానుకొండ లాంటి ప్రాంతాల్లో బౌద్ధ ఆలయాలు, స్తూపాలను నిర్మించారు.
- ✪ రోమ్, బెంగాల్‌తో సముద్ర వ్యాపారం చేశారు.
- ✪ రోమన్ నాణేలు, రోమ్ శైలి కుండలు వీరి రాజ్య భాగాల్లో లభించాయి.
- ✪ పులోమావి పాలనాకాలం నాటి మ్యాకదోని శాసనం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో దొరికింది.
- ✪ పులోమావి 8 వ పాలనా సంవత్సరంలో మాక్యదోని శాసనం వేశారు.
- ✪ పులోమావి మహాసేనాపతి స్కందనాగుని శాతవాహన ఆహారంలో కుమారదత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామంలో కాంత తెగ నాయకుడు సమ్వ ఒక చెరువును తవ్వించినట్లు మాక్యదోని శాసనం పేర్కొంటోంది.
- ✪ వేపుర గ్రామాధిపతి - కుమారదత్త. కాంత తెగ నాయకుడు - సమ్వ
- ✪ శాతవాహనులను ఓడించి క్షాంతామూలుడు ఇక్ష్వాక రాజ్యాన్ని స్థాపించాడు.
- ✪ ఇక్ష్వాకుల రాజధాని విజయపురి (కృష్ణానది తీరం, నాగార్జున కొండ ప్రాంతం)
- ✪ వీరు రాముడి వంశానికి చెందినవారుగా చెప్పుకున్నారు.
- ✪ క్షాంతామూలుడు, వీరపురుషదత్తుడు లాంటి రాజులు అశ్వమేధ, రాజసూయ యాగాలు చేశారు.
- ✪ నాగార్జున కొండవద్ద అతిపెద్ద ఆరామం, స్తూపం నిర్మించారు. (స్తూపం, చైత్యం, విహారం ఈ మూడూ ఉన్న ప్రాంతాన్ని ఆరామం అంటారు.)

భారత ఉపఖండంలో కొన్ని ముఖ్యమైన సామ్రాజ్యాలు

కుషాణులు

- ✪ కుషాణులు రెండువేల సంవత్సరాలకు పూర్వమే చైనా ప్రాంతం నుంచి వలస వచ్చి అఫ్గనిస్థాన్ కేంద్రంగా తమ సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- ✪ కుషాణుల్లో గొప్పవాడు కనిష్కుడు.
- ✪ కనిష్కుడు క్రీ.శ. 78 లో సింహాసనాన్ని అధిష్ఠించి, శక యుగాన్ని ప్రారంభించాడు.
- ✪ శక యుగాన్నే శాలివాహన శకం లేదా శతాబ్దంగా పేర్కొంటున్నారు.
- ✪ భారతదేశం శక క్యాలండర్‌ను అనుసరిస్తోంది. శక యుగం సాధారణ యుగానికి 78 సంవత్సరాల తర్వాత ఉంటుంది.
- ✪ భారత్‌లో కుషాణుల కాలంలో ఇరాన్, చైనా, రోమ్ దేశాలతో వ్యాపారం బాగా జరిగేది.

గుప్తులు

- ✪ గుప్తులు బిహార్‌లోని పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- ✪ గుప్త వంశ మూలపురుషుడు శ్రీగుప్తుడు. (క్రీ.శ. 320 లో శ్రీగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించినట్లు చెబుతారు)
- ✪ గుప్త రాజ్య స్థాపకుడు మొదటి చంద్రగుప్తుడు.
- ✪ గుప్త రాజుల్లో గొప్పవాడు రెండో చంద్రగుప్తుడు. ఇతడి బిరుదు విక్రమార్కుడు.
- ✪ రెండో చంద్రగుప్తుడి కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు.
- ✪ రెండో చంద్రగుప్తుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులు ఉండేవారు. నవరత్నాల్లో కాళిదాసు గొప్పకవి.
- ✪ **ముఖ్యమైన గుప్తరాజులు:** మొదటి చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, రెండో చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కంధగుప్తుడు.

ప్రజల సమస్యలపై సమర భేరి

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సీపీఎం సమర భేరి మోగిస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు అన్నారు. కనిగిరిలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో జరిగే సీపీఎం 12వ మహాసభల్లో చర్చించే అంశాలపై రూపొందించిన పత్రాలను బుధవారం ఆయన సుందరయ్య భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్లో 22 అంశాలు తక్షణమే పరిష్కరించాల్సినవిగా గుర్తించామన్నారు. వాటిపై చర్చిస్తామన్నారు. ప్రభుత్వం జిల్లాను విస్మరించినందుకు నిరసనగా ఎనిమిదో తేదీ ప్రదర్శన చేపడతామన్నారు. 291 మందితో పార్టీ ప్రతినిధులతో సభ జరుగుతుందన్నారు. జిల్లాలో దొనకొండ, నిమ్జ్ ప్రాంతాల్లో పరిశ్రమలు, విశ్వ విద్యాలయం, ఫుడ్ పార్కు, ప్రాజెక్టుల పూర్తి, అక్వా కల్చర్, స్మార్ట్ సిటీ, రామాయపట్నం ఓడరేవు, విమానాశ్రయం నిర్మాణాలు చేస్తామని తొమ్మిది వాగ్దానాలు చేసి.. ఒక్కటి పూర్తి చేయలేదన్నారు. నీరు-చెట్టు పేరుతో చేసిన పనుల్లో అవినీతి జరిగిందని, వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని, సాగర్ నీటిని విడుదల చేయలేదన్నారు. డెయిరీ, పీడీసీసీ బ్యాంకు, డీసీసీబీలు అవినీతి రొచ్చులో ఉన్నాయన్నారు. ఐక్య ఉద్యమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, జిల్లా నాయకులు జి.వి.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై రూపొందించిన పత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే..పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ.9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడెవీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఘూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బగానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC: ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయే - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: ఉదయం: 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు: ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటీ చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్యం, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

maa: ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్యా (రిపీట్).

GEMINI: ఉదయం: 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO: ఉదయం: 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, **మధ్యాహ్నం:** 12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

రైతేరాజు

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వరి పొలాల్లో ఎలుకల నిర్మూలన
2. వేరుశనగలో జిప్సం ఆవశ్యకత
3. పసుపు సాగులో ఇందూరు యువ రైతు ఆదర్శం

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. గుర్రపుడెక్కతో సేంద్రియ ఎరువు ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఐఐసిటి
2. ఆధునిక పద్ధతిలో బంతిసాగు

'ఆత్మ' చేయూతతో ప్రకాశం రైతులకు లాభాలు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

మిరపలో తెగుళ్ల నివారణ

వాణిజ్య పంటలలో ప్రధానమైనది మిరప. ఈ పంటను ఎక్కువగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలో పండిస్తారు. నష్టమైనా, లాభమైనా ఏటా ఎంతో కొంత విస్తీర్ణంలో సాగు చేస్తారు. అలాంటి మిరపకు కొన్నేళ్లుగా చీడపీడలు అధికమయ్యాయి. పెట్టుబడి ఎక్కువగా పెట్టే ఈ పంట సాగులో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే నష్టాలు తప్పవు. ప్రస్తుతం మిరప పూత, పిందె, కాయ దశలో ఉంది. ఈ ఏడాది బొబ్బర తెగులు (వైరస్) సోకి చాలా మంది రైతులు నష్టపోయారు. మిరపలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను పిడుగురాళ్ల ఉద్యానశాఖ అధికారి మోహన్ వివరించారు.

పైముడత: తామర పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి రసం పీల్చడం వల్ల ఆకులు పైకి ముడుచుకొని ఉంటాయి. దీని నివారణకు లీటరు నీటికి ట్రైజోఫాస్ 1.25 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. వేపనూనె 5 మి.లీ. జిగురు 1.5 మి.లీ. (గమ్)తోకలిపి పిచికారి చేయాలి.

కింది ముడత: ఇది నల్లి వల్ల వస్తుంది. నల్లి ఆశించిన ఆకులు కిందికి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనిపిస్తాయి. ఇంకా ముదిరితే ఆకు పసుపు రంగులోకి మారి పూత, పిందె రావటం తగ్గిపోయి, వచ్చినవి రాలిపోతాయి. దీని నివారణకు ఫాసలోన్ 3 మి.లీ. డైకోఫాల్ 5 మి.లీ. లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలి. దీనికి వేపనూనె, జిగురు కలపాలి. పైముడత, కింది ముడత రెండూ ఉన్నట్లయితే పెగాసిస్ లీటరు నీటికి 2 గ్రా. చొప్పున పైరుపై చల్లుకుని బొబ్బర తెగులు ఆశించకుండా చూసుకోవచ్చు.



పైముడత తెగులు

పేనుబంక: చిన్న పురుగులు గుంపులు గుంపులుగా చేరి లేత కొమ్మలు, ఆకుల కాండంపై చేరి రసం పీల్చడం వల్ల నల్లగా మారి వైరస్‌ను వ్యాప్తి చెందిస్తాయి. దీని నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక పేనుబంక, తెల్లదోమను ముందుగానే గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టి, బొబ్బర తెగులు రాకుండా అరికట్టవచ్చు.

ఆకుమచ్చ: సర్కోస్పోర తెగులు వల్ల ఆకులపై గోధుమరంగు మచ్చలు ఏర్పడతాయి. నివారణకు బ్లైటాక్స్ 3 గ్రా. గానీ డైథేన్-ఎం-45 2.5 గ్రా./లీటరు నీటికి చొప్పున కలిపి, దానికి + స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

బూడిద తెగులు: బూడిద తెగులు సోకిన ఆకులపై తెలుపురంగులో బూడిదలా కనిపించే మచ్చలు ఏర్పడతాయి. తెగులు మరింత ఉధృతమైనప్పుడు ఆకులు పుసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. దీని వల్ల పూత, పిందె నిలబడకుండా రాలిపోతాయి. దీని నివారణకు కెరాథేన్ 1 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఎండు తెగులు భూమిలోని శిలీంధ్రం వల్ల వస్తుంది. దీని వల్ల మొక్కలు గుంపులు గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు కిలో ట్రైకోడర్మావిరిడీ శిలీంధ్రాన్ని 100 కిలోల పశువుల ఎరువులో కలిపి పైరులో చల్లుకోవాలి. పంటకు నీటి తడులు అందించినప్పుడు ఈ శిలీంధ్రం వ్యాప్తి చెంది తెగులు పెరగకుండా ఆపుతుంది. అంతేగాక బైటాక్స్ 3 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి మొక్కలపై చల్లాలి.

పూత రావటానికి : పూత బాగా రావటానికి పొటాషియం నైట్రేట్ (13-0-45) 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక వచ్చిన పూత పిందెగా మారి రాలుతుంటే ప్లానోఫిక్స్ 4 మి.లీ., 5 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. సూక్ష్మపోషకాల లోపం తలెత్తినప్పుడు ఫార్ములా-4, 5 గ్రా. + బోరాన్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మాచవరం (గుంటూరు జిల్లా)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి, నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్' ఏర్పాటుచేయాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి రబ్బర్‌మ్యాట్లను పరచాలి.. తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. పశువుల మల మూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

మరుగున రూ.కోటి ఆదాయం

● 20 ఏళ్లుగా పట్టించుకోని జామాయిల్ తోటలు ● ఎండుముఖం పడుతున్న చెట్లు...
● విక్రయానికి ఆసక్తి చూపని ఒంగోలు, సింగరాయకొండ మార్కెట్‌యార్డులు



మార్కెట్‌యార్డులో ఏపుగా పెరిగిన జామాయిల్ తోట

న్యూస్‌టుడే, టంగుటూరు

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరుల పెంపు దిశగా చర్యలు తీసుకుంటుంటే... ఒంగోలు, సింగరాయకొండ వ్యవసాయ మార్కెట్ యార్డుల అధికారులు, పాలకవర్గ సభ్యులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఆదాయానికి గండి కొడుతున్నారు. 19 ఎకరాల విస్తీర్ణంలో 20 ఏళ్ల నుంచి ఏపుగా పెరిగిన జామాయిల్ చెట్లను అమ్మడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వహిస్తున్నారు. సాధారణంగా మూడు సంవత్సరాలకు ఒకసారి పెంచిన చెట్లను నరికి విక్రయించాల్సి ఉండగా ఇన్నాళ్లుగా ఒంగోలు, సింగరాయకొండ మార్కెట్‌యార్డు పాలకవర్గాలు వాటిని పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

సమన్వయ లోపమే...

టంగుటూరు ప్రభుత్వ కార్యాలయాల సముదాయం సమీపంలో ఒంగోలు మార్కెట్‌యార్డుకు సంబంధించి 15 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దీని చుట్టూ ప్రహరీ, లోపల భాగంలో ప్రజాపంపిణీ వ్యవస్థకు చెందిన గోదాం నిర్మించారు. మిగతా భూమిలో 1995 నవంబరులో సామాజిక అటవీశాఖ ద్వారా ఉచితంగా వచ్చిన 32 వేల జామాయిల్ మొక్కలను నాటారు. వ్యవసాయ భూమి చుట్టూ ప్రహరీ ఉండటంతో వాతావరణ అనుకూలించి జామాయిల్ చెట్లు ఏపుగా పెరిగాయి. అప్పటి నుంచి నాలుగు సార్లు ప్రభుత్వాలు, మార్కెట్‌యార్డు పాలకవర్గాలు మారాయి. కానీ పెరిగిన తోట గురించి మాత్రం ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అదేవిధంగా కొండపి వ్యవసాయ



ఎండిపోతున్న జామాయిల్ చెట్లు

మార్కెట్ యార్డు పరిధిలోని సింగరాయకొండలో నాలుగు ఎకరాల భూమి ఉంది. దీంట్లో 20 ఏళ్ల క్రితం అటవీశాఖ సౌజన్యంతో జామాయిల్ మొక్కలు నాటారు. ఆ తర్వాత వాటిని సంరక్షించారు. కానీ అప్పట్లో పాలకవర్గసభ్యులు, అధికారులు మధ్య సమన్వయం లేకపోవడంతో తోట ద్వారా ఆదాయం పొందే ఆలోచనలు చేయలేదు. ప్రస్తుతం తోట ఏపుగా పెరిగినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.

రూ.కోటి ఆదాయం నిరుపయోగం...

జామాయిల్ తోట సాగు ప్రారంభించిన తర్వాత ప్రతి మూడేళ్లకోసారి చెట్లను నరికి విక్రయిస్తారు. ఈ విధంగా ఎకరాకు 30 టన్నుల కట్టె వస్తుంది. 19 ఎకరాలకుగాను సుమారు 570 నుంచి 600 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఇన్నేళ్లుగా సరాసరిన జామాయిల్ టన్ను ధర రూ.3,000గా నిర్ణయిస్తే 19 ఎకరాలకుగాను సుమారు రూ.18 లక్షలు ఆదాయం వస్తుంది. 20 ఏళ్లలో తోటల ద్వారా ఆరుసార్లు దిగుబడి పొందవచ్చు. దీని వల్ల సుమారు రూ.కోటికి పైగా వచే ఆదాయాన్ని మార్కెట్‌యార్డులు కోల్పోయాయి. పదేళ్ల కాంగ్రెస్‌పాలన, ప్రస్తుత తెదేపా పాలనలోగానీ ఒంగోలు, సింగరాయకొండ మార్కెట్‌యార్డు పాలకవర్గ సభ్యులు జామాయిల్ తోట గురించి మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో చేతికి అందివచ్చే ఆదాయాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఆలస్యం చేస్తే పొయ్యిలోకే...

కొందరు నాయకుల స్వార్థపూరిత చర్యల వల్ల ఇరవై ఏళ్లలో జామాయిల్ తోటల నుంచి ఆదాయం నిలిచిపోయింది. పలుమార్లు తోటల వేలానికి ప్రయత్నాలు జరిగినా అవి సత్ఫలితాలనివ్వలేదు. సాధారణంగా జామాయిల్ కర్రను పేపర్‌మిల్లుకు తరలిస్తారు. అయితే 20 ఏళ్లు దాటిన ఈ తోటలను కొనుగోలు చేయడానికి ఏ పేపర్‌మిల్లు ప్రతినిధులు ఆసక్తి చూపరని కొందరు వ్యాపారులు భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని చెట్లు పూర్తిగా ఎండుముఖం పట్టాయి. ఇంకా ఆలస్యమైతే జామాయిల్ తోట కేవలం పొయ్యిలోకే వినియోగించాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.



విస్తరణకు నోచుకోని చీమకుర్తి-గంగవరం రహదారి



రహదారిలోని నేల చప్టా

నిధులు మంజూరైనా నిష్ఫలమే!

❖ ప్రారంభం కాని చీమకుర్తి-గంగవరం రహదారి విస్తరణ పనులు ❖ మళ్లీ మొదటికి వచ్చిన టెండరు ప్రక్రియ

న్యూస్‌టుడే - ఒంగోలు, చీమకుర్తి

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా ఉంది చీమకుర్తి-గంగవరం రహదారి విస్తరణ పనుల వ్యవహారం. ఈ మార్గం అభివృద్ధికి ఏదాది క్రితం మంత్రి నిధులు మంజూరు చేయించినా... పనులు దక్కించుకునే విషయమై గుత్తేదారుల మధ్య నెలకొన్న పోటీ రెండు నియోజకవర్గాల ప్రజలకు శాపంగా మారింది. సదరు వ్యక్తులు ఒకరిపై ఒకరు ఫిర్యాదుల చేసుకున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు పూర్తిగా టెండర్లనే రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిధులు మంజూరైన రోడ్ల పనులు ఇప్పటికే తుదిదశకు చేరుకోగా... ఈ దారి వ్యవహారం మళ్లీ మొదటికి రావడం పరిశీలనాంశంగా మారింది.

ఇదీ విషయం...

అప్పట్లో రవాణా, రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉన్న శిద్దా రాఘవరావు... చీమకుర్తి వయా గంగవరం, దర్శి రహదారిని రెండు వరుసలుగా విస్తరించేందుకు నిధులు మంజూరు చేయించారు. చీమకుర్తి - దర్శి మధ్య సుమారు 35 కిలోమీటర్ల పరిధిలో ఈ రహదారి విస్తరించి ఉంది. ఇందులో రోడ్లు భవనాల శాఖ కనిగిరి డివిజన్ పరిధిలో 25 కిలోమీటర్లు, ఒంగోలు డివిజన్ పరిధిలో సుమారు పది కిలోమీటర్లు ఉంది. చీమకుర్తి నుంచి పల్లామల్లి కంకర మిల్లుల ప్రాంతం వరకు ఒంగోలు డివిజన్ పరిధిలో ఉంది. ఆయా డివిజన్ల పరిధిలోని రహదారిని రెండు వరుసల మార్గంగా నిర్మాణం చేయించేందుకు మంత్రి శిద్దా నిధులు మంజూరు చేయించారు. ఆ మేరకు ఒంగోలు సబ్‌డివిజన్ పరిధిలో 26 కిలో మీటరు నుంచి 35 కిలో మీటరు వరకు ఏడు మీటర్ల వెడల్పున రెండు వరుసుల రహదారి నిర్మాణం, ఈ మధ్యలోని చీమకుర్తి శ్మశానం వాగు, భీంపల్లి వాగు, లోతు వాగులపై వంతెనల నిర్మాణానికి రూ.19 కోట్లు మంజూరయ్యింది. టెండరు ప్రక్రియ కూడా చేపట్టడంతో ఈ రహదారి రెండు వరుసల రోడ్డుగా కొత్తరూపు సంతరించుకుంటుందని, చీమకుర్తి- గంగవరం, దర్శి, తాళ్లూరు మధ్య మెరుగైన రవాణా మార్గం అందుబాటులోకి వస్తుందని ఆయా గ్రామాల వారు ఆశించారు. ఈ మేరకు మంత్రి చొరవతో నిధులు మంజూరయ్యాయి కాని... పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

ఇదీ అసలు గుట్టు...

ఈ పనుల నిర్వహణ కోసం సుమారు పది నెలల క్రితం టెండర్లు పిలిచారు. వీటిని దక్కించుకొనేందుకు ఇరువురు గుత్తేదారులు పోటీ పడ్డారు. టెండర్లు ఖరారు సమయంలో ఒకరిపై ఒకరు ఫిర్యాదుల చేసుకోవడంతో... వాటిని ఖరారు చేయకుండా నిలిపి వేశారు. కొన్నాళ్లు వేచి చూసిన ఉన్నతాధికారులు ఆ తర్వాత టెండర్లను రద్దు చేశారు. దీంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. ఉన్నతాధికారుల సూచనల మేరకు... రహదారి నిర్మాణ పనులకు సంబంధించి మళ్లీ అంచనాలు తయారు చేసి సాంకేతిక పరమైన అనుమతుల కోసం ప్రభుత్వానికి పంపారు. చీమకుర్తి-గంగవరం రహదారితో పాటు ఇతర ప్రాంతాల్లో నిధులు మంజూరైన పలు రోడ్లు నిర్మాణ పనులు ఇప్పటికే తుది దశకు చేరుకున్నాయి. ఇక్కడ మాత్రం టెండరు దశలోనే నిలిచి పోవడంతో ఈ రోడ్డులో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పల్లామల్లి ప్రాంతంలో విస్తరించిన కంకర పరిశ్రమలు, చీమకుర్తి నుంచి ఇటు దర్శి, అటు అద్దంకి నియోజకవర్గాలకు ఈ మార్గం అనుసంధానంగా ఉంటుంది. దగ్గర దారి కూడా అయిన నేపథ్యంలో వాహనాల రాకపోకలు బాగా పెరిగాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి సత్వరం అనుమతులు సాధించి... పనులు ప్రారంభమయ్యేలా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే దర్శి నుంచి గంగవరం మీదుగా పల్లామల్లి కంకర మిల్లుల ప్రాంతం వరకు ఆర్ అండ్ బీ కనిగిరి డివిజన్ పరిధిలో రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. మిగిలిన పది కిలోమీటర్ల పరిధిలోనూ ఆ పనులు ప్రారంభం దిశగా అంతా చొరవచూపాల్సి ఉంది.

7న భద్రాద్రి అర్చకులతో సుదర్శన లక్ష్మీనరసింహ యజ్ఞం

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో తొలిసారిగా భద్రాచలం రామాలయం అర్చకులు కోటి రామస్వరూప రాఘవచార్యులు బృందం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి కోర్టు సెంటర్ ఘడియారం వారి వీధిలోని అనంత కోదండ రామస్వామి దేవస్థానం వద్ద సుదర్శన లక్ష్మీనరసింహ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఒంగోలు నగర బ్రాహ్మణ సేవాసమితి ప్రకటించింది. సమితి అధ్యక్షుడు సీవీఎల్ సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు బుధవారం ఇందుకు సంబంధించిన సంకల్ప పూజలు నిర్వహించి వివరాలు వెల్లడించారు. భక్తులందరూ ఆహ్వానితులేనని అన్నారు.

తనిఖీ అధికారులమంటూ మోసం

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు సమీపంలో ఆటోనుంచి పరదాపట్లలు దించుతున్న వ్యక్తిని వాహన తనిఖీ అధికారులమంటూ బెదిరించి నగదు తీసుకుని ఉడాయించారు. ఈ మేరకు మార్టూరు స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. యద్దనపూడి మండలం గన్నవరానికి చెందిన దేవరకొండ నాగేశ్వరరావు వద్దకు ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు వాహన తనిఖీ అధికారులమంటూ బెదిరించి రూ.1000 నగదును తీసుకెళ్లినట్లు ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.



బస్సు నడుపుతూనే యంత్రంతో టికెట్ ఇస్తున్న డ్రైవర్



ప్రయాణికుడికి చిల్లర అందిస్తూ...

ఇవి కాదా... ప్రమాద కారకాలు!

☛ 'వన్ మ్యాన్ సర్వీసు'తో ప్రయాణికుల భయాందోళన

జీతాల భారాన్ని తగ్గించుకునేందుకు ఆర్టీసీ ప్రవేశపెట్టిన 'వన్ మ్యాన్ సర్వీసు'(డ్రైవర్ కమ్ కండెక్టర్ విధానం) ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. పల్లెవెలుగు బస్సులు మినహా మిగతా సర్వీసుల్లో ఈ విధానమే అమలవుతోంది. బస్సు నడిపే డ్రైవరే కండెక్టరుగా మారి టికెట్లు ఇవ్వాలి. దీంతో బస్సు నడుపుతూనే వాటిని ఇచ్చే క్రమంలో కొన్నిసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. టికెట్లు కొట్టడం, చిల్లర ఇవ్వడం, ప్రయాణికులను లెక్కించుకోవడం తదితర పనులన్నీ డ్రైవరే చూసుకోవాల్సి ఉంది. బుధవారం మార్కాపురం-ఒంగోలు అల్ట్రా డీలక్స్‌లో కనిపించిన దృశ్యాలను 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

– న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

హాయ్! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదా. పరిశీలించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతూ ఉంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.


పుట్టింది ఎప్పుడంటే?

● 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
● జస్టిన్ స్యూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
● ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

● ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.





దారి కనుక్కోండి!


సబ్జెక్ట్ ల్యాబ్ — సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We ______ with our (ముక్కు బొమ్మ)
2. We ______ with our (కళ్ల బొమ్మ)
3. We ______ with our (చెవి బొమ్మ)
4. We ______ with our (నాలుక బొమ్మ)
5. We ______ with our (చేతుల బొమ్మ)

జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.రాయ్‌పూర్
కవలలు: 2,4 సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See
3.Listen 4.Taste 5.Touch

బింబా & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 1



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడిగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి, బి. నేతాజీ, ఏడో తరగతి, జడ్పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు
- మదర్ థెరిసా

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్



కవలలేవి? ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



ఆరోగ్యప్రదాతకు 'ఉదారత' మెరుగులు

● అద్దంకి ఆసుపత్రికి మరిన్ని సదుపాయాల కల్పన



అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రి

అద్దంకి, న్యూస్‌టుడే : దానధర్మాలకు అద్దంకిలో కొదవ లేదు. ఆయా మంచి పనుల నిర్వాహకులను దృష్టిలో ఉంచుకుని దాతలు స్పందించడం ఇక్కడి విశేషం. అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు ఇటీవల కాలంలో దాతలు పరికరాలతోపాటు అవసరమైన సమయాల్లో రోగులకు మందులు కూడా అందిస్తున్నారు. వేసవిలో రోగుల సౌకర్యార్థం



పోస్టుమార్టం గది ఎదుట నిర్మిస్తున్న రేకుల షెడ్డు

దాతల సహకారంతో నాలుగు కూలర్లు అందించారు. అంతకుముందు ఈసీజీ పరికరం కూడా ఇచ్చారు. తాజాగా మరిన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో టీవీలు, సీసీ కెమెరాలు, పోస్టుమార్టం గది ఎదుట రేకులషెడ్, పాలకమండలి సమావేశానికి అవసరమైన సమావేశ హాలు, క్యాంటిన్ నిర్వహణకు గదులు ఏర్పాటు చేస్తున్నారు.

ఆక్రమణల తొలగింపుతో అభివృద్ధికి శ్రీకారం

అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట గతంలో ఆక్రమణలు ఎక్కువగా ఉండేవి. వారిని ఖాళీ చేయించే సరికి ఆసుపత్రి వైద్యులకు తలప్రాణం తోకకు వచ్చేది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఏర్పడిన తొలి రోజుల్లో సిమెంటు రహదారి నిర్మాణ పనులను నగరపంచాయతీ అధికారులు చేపట్టారు. దీని ఆసరాగా పాలకమండలి ఆక్రమణలను పూర్తిగా తొలగించగలిగింది. తిరిగి ఎవరూ ఆక్రమించకుండా ఉండేందుకు ఇనుపతీగను ప్రాంగణం పొడవునా వేశారు. లోపల మొక్కలు పెంచుతున్నారు. వాటికి బిందు సేద్యం పద్ధతిలో నీరందిస్తున్నారు. అవి ఏపుగా పెరుగుతున్నాయి.

ఆధునిక వసతులు అందుబాటులోకి


అద్దంకికి చెందిన దాతల సహకారంతో ఆసుపత్రిలో మూడు టీవీలు బిగిస్తున్నారు. రెండు టీవీలు కొత్త భవనంలో, ఒకటి ఇన్‌పేషెంట్ వార్డులో బిగిస్తున్నారు. వీటి విలువ రూ.60వేలు. అపరిచిత వ్యక్తుల సంచారం లేకుండా ఉండేందుకు గాను రూ.20వేలతో నాలుగు చోట్ల సీసీ కెమెరాలు బిగించనున్నారు. పాలకమండలి సమావేశ గదికి రూ.80వేలు, మార్చురీ గది పక్కనే రేకులషెడ్‌కు రూ.35 వేలు, క్యాంటిన్‌కు రూ.80వేలను దాతలు వెచ్చించనున్నారు. టీవీలను బుధవారం ప్రారంభించారు.



రోగుల వినోదం కోసం ఏర్పాటు చేసిన టీవీలు

అన్నీ అందుబాటులో...

-కొల్లా వెంకటరామాంజనేయులు, ఛైర్మన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, అద్దంకి



ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వసతుల కల్పనకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే శుభ్రత విషయంలో ప్రభుత్వమే సిబ్బందిని నియమించాం. పరిశుభ్రత చర్యలు పక్కాగా కొనసాగుతున్నాయి. ఆసుపత్రిలో జరిగే 'గుప్పెడు బియ్యం' రోగులు, అటెండెంట్లకు ఉచిత భోజన సదుపాయం పథకానికి దాతలు పెరిగారు. మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలి. టీవీలు ఏర్పాటు చేసి అన్ని చోట్ల ఆరోగ్యం గురించి తెలియజెప్పే ఛానల్స్ ప్రసారం చేయాలి. సమావేశానికి మందిరాల అవసరం తప్పనిసరైందిజ దాతలు సహకరిస్తున్నందునే అన్నీ సమకూరుతున్నాయి.

అక్రమాల అన'కొండ'లు



పుల్లలచెరువులో సర్వే నెం.253లోని కొండ

(మొదటిపేజీ తరువాయి)

చేసి 66.25 ఎకరాలను 30 మందికి పాసు పుస్తకాలిచ్చారు. వీటిలో డి.పట్టాలిచ్చింది 12 ఎకరాలకు మాత్రమే. మిగతాదంతా అనధికారికంగా కట్టబెట్టారు. 2013 నుంచే ఈ వ్యవహారం నడిపిస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టు 28న సైతం ఇద్దరికి ఆన్‌లైన్ చేశారు. గతేడాది డిసెంబరులో మరికొంతమందికి ఆన్‌లైన్ చేశారు.

గజిబిజిగా రికార్డులు

అనధికారికంగా కట్టబెట్టే భూములు కావడంతో ఆన్‌లైన్ చేసేసిన అధికారులు కార్యాలయలోని 1బి రికార్డులోనూ హడావుడిగా ఖాతాలు సృష్టించి ఎంట్రీ చేశారు. సదరు ఖాతాల్లో పాసుపుస్తకం యూనిక్ నంబరు, రైతు ఫోటో, తహసీల్దారు సంతకం, భూమి రకం తదితర వివరాలేవీ నమోదు చేయలేదు. పుల్లలచెరువు రెవెన్యూ గ్రామంలో 2,401 ఖాతాలు ఉండగా వీటిలో చివరి 400ల ఖాతాల్లో చాలావరకు ఇలాగే ఉన్నాయి. అధికారుల అక్రమాలకు ఇదో నిదర్శనం. రికార్డులను సైతం నిబంధనలకు విరుద్ధంగా మార్చేశారు. రూ.లక్షల్లో చేతులు మారడంతో రికార్డులను సైతం మార్చేశారనే ఆరోపణలున్నాయి.


నకిలీ పాసుపుస్తకాలేనా?

ఈ సర్వే నంబరులో ఎక్కించిన భూముల లబ్ధిదారులకు నకిలీ పాసుపుస్తకాలు(మాన్యువల్) ఇచ్చినట్టు స్పష్టంగా తెలుస్తోంది. 2014 తర్వాత ప్రభుత్వం మాన్యువల్ పట్టాదారు పాసుపుస్తకాల ప్రక్రియను నిలిపేసి ఈ-పాసుపుస్తకాలు అందిస్తోంది. కానీ వీరిలో చాలా మందికి మాన్యువల్ పాసుపుస్తకాలు జారీ చేశారు. పుల్లలచెరువు మండలంలో ఇప్పటికీ వినుకొండ కేంద్రంగా నకిలీ పాసుపుస్తకాలను తెచ్చి అనధికారికంగా జారీ చేస్తున్నారు.

బ్యాంకుల్లో రుణాలు

అనధికారికంగా పాసుపుస్తకాలు పొందిన వారు దర్జాగా బ్యాంకుల్లో రుణాలు తీసుకుని అనుభవిస్తున్నారు. ఇలా పుల్లలచెరువు, నాయుడుపాలెం, వై.పాలెంలోని పలు బ్యాంకుల్లో సుమారు రూ.20 లక్షల వరకు రుణాలు పొందారు. కొందరు బ్యాంకు అధికారులు సైతం వీరికి సహకరించి రుణాలు మంజూరు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. అసలైన రైతుకు రుణమివ్వాలంటే ముప్పుతిప్పలు పెట్టే బ్యాంకర్లు వీరికి మాత్రం భూమి ఉందో.. లేదో చూడకుండానే ఎడాపెడా రుణాలిస్తున్నారు. అన్ని మండలాల్లోనూ ఇలాంటి ప్రక్రియే సాగుతోంది.

వై.పాలెంలోనూ...: యర్రగొండపాలెం మండలంలోనూ ఇలాంటి అక్రమాలు కోకొల్లలుగా ఉన్నాయి. మిల్లంపల్లెలోని సర్వే నం.513లోని కొండకు గతంలో 83 మందికి పట్టాలిచ్చారు. చాలామంది బడాబాబులకు కట్టబెట్టారు. ఇది సాగుకు పనికొచ్చే భూమి కాదు. అయినా దీనిపై బ్యాంకుల్లో రూ.కోటి వరకు రుణాలు తీసుకున్నారు. 2014లో ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ పథకంలోనూ వీరు భారీగా లబ్ధి పొందారు. అప్పట్లో దీనిపై 'ఈనాడు'లో కథనం ప్రచురితం కాగా, సదరు ఖాతాల రద్దుకు కలెక్టర్‌కు ఫైలు పంపించామని ఇక్కడి అధికారులు పేర్కొంటున్నారు. కానీ ఖాతాలు రద్దు చేసే అధికారం ఆర్డీవోకు ఉన్నా.. జిల్లా అధికారులకు దస్త్రం వెళ్లడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



రెవెన్యూ 1బి రికార్డులో ఫోటో, తహసీల్దారు సంతకం తదితర వివరాలేవీ లేకుండా నింపిన దృశ్యం

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

- పెంచల కిషోర్, ఆర్డీవో, మార్కాపురం

సాగుకు యోగ్యం కాని కొండ భూములకు భూపంపిణీలో సైతం పట్టాలివ్వకూడదు. పుల్లలచెరువులో జరిగిన వ్యవహారంపై క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. వై.పాలెం ఖాతాల రద్దుకు వచ్చిన ఫైలు విషయం పరిశీలించాల్సి ఉంది.

నష్టాల లెక్క కొలిక్కి...

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ప్రస్తుతం పొలాల్లో ఉన్న పంటలను మాత్రమే పరిశీలించాలని సూచించారు. వర్షపాతం, ఎన్ని రోజుల నుంచి వర్షం పడలేదు, పంటకు పెట్టిన పెట్టుబడి, సక్రమంగా పండితే వచ్చే దిగుబడి, వర్షాభావం వల్ల ఎంత పంట దెబ్బతిన్నది, దానివల్ల దిగుబడిలో వచ్చే తేడా తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని పంట నష్టాలను అంచనా వేశారు. ఒకేసారి రైతుల ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ నంబర్లు నమోదు చేశారు.

ఖరీఫ్‌లో ఎక్కువ నష్టం...

ఖరీఫ్ ప్రారంభం అయ్యాక ఒక్క ఆగస్టు మాసంలో తప్ప తరువాత చినుకు పడలేదు. దీనితో ఖరీఫ్ పంటలు అధికంగా దెబ్బతిన్నాయి. మొత్తం 2.43 లక్షల హెక్టార్లు సాగు కాగా వాటిలో 37046 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. మొత్తం 43 మండలాల్లో 37247 మంది రైతులకు నష్టం జరిగినట్లు నమోదు చేశారు. ప్రధాన పంటల్లో కంది 33716 హెక్టార్లు, పత్తి 2900 హెక్టార్లు దెబ్బతింది. మినుము, బొబ్బర్లు, ఆముదం, వరి, అలసంద తక్కువ విస్తీర్ణంలో ఉన్నాయి.

రబీలో: రబీ పంటలకు సంబంధించి మొత్తం 45 మండలాల్లో 7869 మంది రైతులకు చెందిన 7035 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లినట్లు పరిశీలనలో తేలింది. వీటిలో ప్రధాన పంటలు శనగ 2741 హెక్టార్లు ఉండగా వరి, అలసంద, ఉలవ, పెసర, జొన్న, నువ్వు తదితర పంటలు సుమారు అయిదు వేల హెక్టార్లలో దెబ్బతిన్నాయి. పర్చూరు, చీరాల వ్యవసాయ డివిజన్‌లో తొలిదశలో పంట నష్టం అంతగా లేకపోవడంతో అక్కడి అధికారులు నమోదు చేయలేదు. గత 10 రోజులుగా వర్షాలు లేనందున ఆయా మండలాల్లో కూడా నష్టాలు ఉన్నట్లు సమాచారం అందుతోంది. దీనితో మరికొంత విస్తీర్ణం పెరుగుతుందని భావిస్తున్నారు. నివేదిక ప్రభుత్వానికి పంపితే నష్టపరిహారం విడుదలకు కేంద్రానికి నివేదిక పంపుతారని అధికారులు తెలిపారు. గతంలో ఖరీఫ్‌లో మాత్రమే వర్షాభావ పరిస్థితి ఉండేది. ఈసారి రెండు సీజన్లలో పంటలు దెబ్బతిన్నాయి.

నాణ్యత పక్క'దారి'...

(మొదటిపేజీ తరువాయి)

మరో చోట రాకపోకలకు ఆటంకమేర్పడుతోంది. కల్వర్టుల నిర్మాణం వల్ల మరో చోట రద్దీ తప్పడం లేదు. ఇలా ఒంగోలు నుంచి పేర్నమిట్ట చివరి వరకు 8 కిలోమీటర్ల పరిధిని దాటాలంటే ఒక్కోసారి గంట సమయం పడుతుంది. ఈ గంట కూడా ఇరుకిరుకుగా, ఏ క్షణం ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో అనేంత భయంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఇన్ని పనులు జరుగుతున్నా ఒక్క పోలీసు కూడా ఈ మార్గంలో విధులు నిర్వహించడం లేదు. ఉదయం, సాయంత్రం సుమారు రెండేసి గంటలసేపు వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఆ సమయంలో రాకపోకలకు ఆటంకం కలిగించకుండా ఉండేలా పనులు చేస్తే బాగుంటుంది.

- పొక్లెయిన్‌తో పని జరుగుతున్న చోటనే చెట్లను కొడుతున్నారు. ఈ చెట్ల కొమ్మలు రహదారిపై వేస్తున్నారు. భారీ వాహనాలు ప్రయాణించే రహదారిలో ఇది తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. కనీసం ఒకరిద్దరు పోలీసులు ఇక్కడ పర్యవేక్షించినా కష్టాలు కొంత తప్పేవి. నిత్యం పాఠశాల, కళాశాల బస్సులు, కీలక మార్గాల్లో ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించే రహదారి విషయంలో పోలీసులు, రవాణా శాఖ, ర.భ.శాఖ అధికారులు కూడా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

బీఎస్ఎన్ఎల్ కేబుళ్లు ధ్వంసం

పని చేస్తున్న క్రమంలో భూగర్భంలో ఎంత లోతు తవ్వాలి, భూగర్భంలో ఏమైనా ఉంటే ఎలా తొలగించాలని ముందుగానే ప్రణాళికలు ఉండాలి. ఈ విషయంపై ఇతర శాఖలతో సంప్రదింపులు జరపాలి. కానీ ఈ పనులు హడావిడిగా త్వరగా పూర్తి చేసేయాలనే తలపుతో రహదారి పక్కన 3 నుంచి 4 అడుగులు తవ్వారు. ఇలా తవ్విన చోట్ల బీఎస్ఎన్ఎల్ కేబుళ్లు తెగిపోయాయి. పేర్నమిట్ట పరిధిలో చాలా లైన్లు ప్రస్తుతం పనిచేయడం లేదు. వీటి విలువ రూ. 1.15 కోట్లు ఉంటుందని అంచనా. కొన్ని చోట్ల పైపులు కూడా పగిలాయి. విద్యుత్తు స్తంభాలు విరిగిపోయాయి.

అడుగు పొరలో గ్రానైట్ వ్యర్థాల రాళ్లు



చెట్లు నరుకుతున్న దృశ్యం

గ్రానైట్ వ్యర్థాలు సాధారణ రహదారి పనులకే ఉపయోగించరు. అటువంటిది ఈ కీలక పనిలో వాడుతున్నారు. దీనికి ఆర్అండ్‌బీ అధికారులు అనుమతులు కూడా ఇచ్చేశారు. ఈ అధికారిక అనుమతులు కేవలం గ్రానైట్ పొడిని వాడేందుకు మాత్రమే ఉండగా.., పనులు త్వరగా పూర్తిచేయాలని, తవ్వింది త్వరగా కప్పేయాలని అడుగు పొరన అడుగున్నర ఎత్తు వరకు పెద్దపెద్ద గ్రానైట్ వృథా రాళ్లను వాడుతున్నారు. ఇది అత్యంత ప్రమాదకరం. వీటిపై ఎర్రమట్టి, కంకరరాళ్లు వేసి కప్పుతున్నారు. భారీ వాహనాలు తిరిగే మార్గం కావడంతో అవి త్వరగా కుంగిపోతాయని నిపుణులు పేర్కొంటున్నారు. పని జరిగిన చోట తరచూ నీటితో తడపాల్సి ఉన్నా, మొక్కుబడిగా చేస్తున్నారు. రాష్ట్రంలోని ఓ కీలక రాజకీయ నేత అనుచరుడు ఈ పనులను దక్కించుకోవడంతో ఎక్కడా నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు లెక్క చేయకుండా పనులు జరిగిపోతున్నాయి. ఈ పనులు జరుగుతున్న తీరుపై ఆర్అండ్‌బీ ఎస్ఈ రమేష్‌కుమార్‌ను వివరణ కోరగా, రహదారిలో అడుగున కూడా గ్రానైట్ వ్యర్థాలు, పెద్ద రాళ్లు వేయకూడదని చెప్పామన్నారు. క్యూరింగ్ సరిగా చేయకున్నా, రాళ్లు వాడుతున్నా వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పప్పుశనగకు బీమా దగా



శనగ పంటకోత ప్రయోగం (దాచిన చిత్రం)



బేస్తవారపేట మండలం కలగొట్లకు చెందిన రైతు రామచంద్రుడు గతేడాది 20 ఎకరాల్లో పప్పుశనగ వేశారు. 13 ఎకరాలకు సుమారు రూ. 3.50 లక్షల పెట్టుబడి పెట్టగా బీమా ప్రీమియంగా రూ. 4,500 బీమా చెల్లించారు. సరైన వానల్లేక ఎకరాకు బస్తా దిగుబడి కూడా రాలేదు. మొత్తం ఆదాయం ప్రీమియం అంత నగదు కూడా రాలేదు. అప్పులు మిగిలాయి. ఇది ఆయన ఒక్కని పరిస్థితి మాత్రమే కాదు. బేస్తవారపేట, కొమరోలు మండలాల్లో గత రబీలో పప్పుశనగ సాగు చేసిన చాలామంది పరిస్థితి ఇలాగే ఉంది.

- 570 హెక్టార్లకు అందని పరిహారం
- రూ.2.70 కోట్ల నష్టం

కొమరోలు, బేస్తవారపేట, న్యూస్‌టుడే

ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులకు ఆదుకోవాల్సిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా కొందరికే పరిమితమైంది. కొమరోలు, బేస్తవారపేట మండలాల్లో గతేడాది రబీలో సాగు చేసిన 633 మందికి శనగ రైతులకు బీమా రాలేదు. బేస్తవారపేట 183, కొమరోలు 450 మందికి బీమా ఇవ్వకుండా కంపెనీలు దగా చేశాయి. రెండు మండలాల్లో సుమారు 570 హెక్టార్ల పప్పు శనగ పంటకు బీమా చేశారు. హెక్టారుకు రూ. 750 చొప్పున ప్రీమియం చెల్లించారు. పూర్తిస్థాయిలో పంట నష్టపోతే హెక్టారుకు రూ. 49 వేలు రావాల్సి ఉంది. ఈ లెక్కన రూ.2.70 కోట్ల పరిహారం మొత్తాన్ని రైతులు కోల్పోయారు. కొమరోలు మండలంలో తీవ్ర బెట్టతో పైరు మొలకదశలోనే ఎండిపోయింది. పరిహారం చెల్లింపునకు ఆధారమైన పంటకోత ప్రయోగాలు చేశారు కూడా.

రైతులను ముంచిన పరిధులు

పక్కపక్కనే ఉన్న రెడ్డిచెర్ల, బ్రాహ్మణపల్లె, భావాపురం రెవెన్యూ గ్రామాల పరిధిలోని పప్పుశనగ వేసిన రైతులు ఎక్కువగా నష్టపోయారు. 400 హెక్టార్లకు బీమా పరిహారం రాలేదు. కొమరోలు పరిధిలోని భావాపురం గ్రామస్థుల పొలాలకు బీమా అందింది. రెడ్డిచర్ల పరిధి మరికొందరి భూములకు పరిహారం రాలేదు. సూరవారిపల్లె పరిధిలోని తమ్మునికి పరిహారం వస్తే రెడ్డిచెర్ల ఇలాకాలోని అన్నకు సాయం అందలేదు. బేస్తవారపేట మండలంలోని కలగొట్ల, నేకునాంబాదు, సలకలవీడు, ఆర్.కొత్తపల్లి గ్రామాల్లోని రైతులకు ఎలాంటి సాయం రాలేదు.

భారీగా ప్రీమియం చెల్లింపులు

బేస్తవారపేట మండలంలో 183 మంది రైతులు 173 హెక్టార్లకు రూ. 1.30 లక్షల ప్రీమియం చెల్లించినా పరిహారం రాలేదు. కొమరోలు మండలంలో 1250 మంది రైతులు 1,186.63 హెక్టార్లకు రూ.8.22 లక్షలు ప్రీమియంగా చెల్లించగా 800 మంది బ్యాంకు ఖాతాల్లో హెక్టారుకు రూ. 25 వేల నుంచి రూ. 40 వేల వరకు నిధులు జమ అయ్యాయి. ఆ మొత్తం రూ. 5.81 కోట్లు ఉండగా... పంట పూర్తిగా నష్టపోయిన మరో 400 మందికి ప్రీమియం మొత్తానికి 20 శాతం కలిపి ఖాతాల్లో జమ చేశారు. హెక్టారుకు రూ.750 చెల్లించగా రైతుకు రూ.900 జమ చేశారు. మిగిలిన 50 మంది ఖాతాల్లో ఒక రూపాయి కూడా పడలేదు. సుమారు రూ. 2 కోట్ల మేర పరిహారం రావాల్సి ఉంది.

మళ్లీ బీమా జాబితాను కంపెనీకి పంపిస్తాం

గతేడాది రబీ పప్పుశనగ నష్టపోయిన రైతుల జాబితా మెయిల్ వచ్చింది. వారంలోగా ఆయా రైతులు బ్యాంకు ఖాతాల్లో చూసుకొని పరిహారం రాకపోతే వ్యవసాయధికారులను సంప్రదించాలి. రాకపోతే మళ్లీ బీమా కంపెనీలకు జాబితా పంపిస్తాం. జిల్లాస్థాయి సమావేశంలోనూ ఈ విషయంపై ఉన్నతాధికారులను అడిగాను. బీమా కంపెనీకి లేఖలు రాయాలని చెప్పారు.

- నాగార్జునసాగరు, ఏడీఏ గిద్దలూరు



శనగ పంటకోత ప్రయోగానికి తీసుకున్న యూనిట్ (దాచిన చిత్రం)

అప్పు చేసి శనగ సాగు



గతేడాది రెండు హెక్టార్లలో అప్పుచేసి పప్పుశనగ సాగు చేశాను. రూ. 1500 ప్రీమియం చెల్లించాను. అనారోగ్యంతో రూ.లక్ష విలువైన రెండు ఎద్దులు మృతి చెందాయి. రూపాయి పరిహారం రాలేదు. వ్యవసాయ బోర్లు వట్టిపోయాయి. మా గ్రామంలో పది మందికి పరిహారం రాలేదు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు.

- వద్రా చిన్న గురవయ్య, మిట్టమీదిపల్లి, కొమరోలు మండలం

మొలక దశలోనే ఎండిపోయింది



గతేడాది సాగు చేసిన పంట మొలక దశలోనే ఎండిపోయింది. ఇప్పటికీ పైసా బీమా రాలేదు. బీమా కంపెనీలు మోసం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. రైతులను ఆదుకోవాలి. ప్రీమియం డబ్బులు కూడా రాలేదు. నిలువునా ముంచారు. రైతులు ఎలా బతుకుతారు. రెండేళ్లుగా ఏటా నష్టపోతున్నాం.

- పఠాన్ అక్బర్‌వలి, రైతు మల్లారెడ్డిపల్లి, కొమరోలు మండలం

హెచ్‌ఎంల సీనియారిటీ జాబితా సిద్ధం చేయాలి

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: డిప్యూటీ ఈవోలుగా పదోన్నతులు కల్పించేందుకు జిల్లాలోని జడ్పీ, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోల సీనియారిటీ జాబితాను సిద్ధం చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి డీఈవోకు బుధవారం ఆదేశాలు జారీ అయ్యాయి. జాబితాలో వ్యత్యాసాలు లేకుండా చూడడంతో పాటు ఈ నెల ఎనిమిదో తేదీకల్లా జాబితాను పంపించాలని కోరారు.

TET ప్రారంభం
నేడే తరగతులు ప్రారంభం
విద్యార్థినుల కొరకు ప్రత్యేక హాస్టల్
మాకు ఎక్కడా బ్రాంచీలు లేవు
కర్నూలు ప్రతిభ 94402 55167 89851 25425

2015-DSC, SGTలో 155, PETలో 17కి 10 ఉద్యోగాలు
TET, DSC-P.E.T S.G.T
SGT 2015 1 RANK
4వ బ్యాచ్ ప్రారంభం: 03-1-2018
శ్రీవికాస్ అంజయ్య రోడ్, ఒంగోలు 9948234516 9247238725

HYD, అవనిగడ్డ ఫ్యాకల్టీచే...
TET Paper-I D.Ed 2015-17 అభ్యర్థుల స్పెషల్ బ్యాచ్: 3-1-2018
మాథ్స్ Shortcut స్పెషలిస్ట్ రవిసార్ (పుస్తక రచయిత)
స్టేట్ ఫేమస్: జి.వి.రమణ & నాగరాజు గారిచే సైకాలజీ ప్రత్యేక తరగతులు @999/-, ప్రారంభ తేది.07-1-2018
మొదటి 50 మందికి ఫీజు: 4,000/- (with Materials)
చంద్రసార్ ఆధ్వర్యంలో శ్రీ విజయ భారతి అంజయ్య రోడ్, ఒంగోలు 96403 50888 99497 89361

9వ వర్ధంతి
జననం 19-09-1988 మరణం 04-01-2009
కీ||శే|| కేశన బాలనాగరాజు B.Tech
కడవకుదురు: చినగంజాం (మం)
సదా నీ జ్ఞాపకాలతో...
అమ్మ - నాన్న
కేశన యల్లమంద - రాజేశ్వరి
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

అన్ని కాలనీల్లో దళిత తేజం తెలుగుదేశం



మాట్లాడుతున్న జూపూడి ప్రభాకర్‌రావు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని దళిత కాలనీల్లో.. 'దళిత తేజం తెలుగుదేశం' కార్యక్రమాన్ని 82 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకరరావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెదేపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను దళిత వాడలు, కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 20 వరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆలోచన- చంద్రబాబు ఆచరణ నినాదాన్ని దళిత వాడల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా దళిత కాలనీల్లో రచ్చబండ నిర్వహించి.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేయడం, దళిత ప్రజానీకంలో పథకాల గురించి అవగాహన కల్పించడం తదితరాలు చేపడతామన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు చేతుల మీదుగా రూ. 11 కోట్ల విలువైన రుణాలు, ఆర్థిక సాయాన్ని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించామన్నారు. అంతకు ముందు ఆయన దర్శిలో జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభ ఘన విజయమైందని, దానిని జయప్రదం చేయడంలో పాల్పంచుకున్న అధికార యంత్రాంగం, తెదేపా నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో తెదేపా జిల్లా కార్యదర్శి కొమ్మూరి రవిచంద్రశేఖర్‌బాబు, నాయకులు జయరావు, సుందరరావు పాల్గొన్నారు.

ఈఏపీ కింద 206 గ్రామాలకు తారు రోడ్డు నిర్మాణం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎక్స్‌ట్రనల్ ఎయిడెడ్ ప్రాజెక్టు (ఈఏపీ) కింద జిల్లాలోని 206 గ్రామాలకు తారురోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ఈఎన్‌సీ సాంకేతిక సలహాదారుడు బుగ్గయ్య తెలిపారు. సంతపేటలోని పంచాయతీరాజ్‌శాఖ ఇంజినీరింగ్ విభాగం సర్కిల్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ రాజ్‌శాఖ అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ జనాభా 250 పైబడి.. ఇప్పటి వరకూ రహదారి నిర్మాణం లేని గ్రామాల ప్రాతిపదికన వాటిని గుర్తించామన్నారు. ఎంపిక చేసిన 206 గ్రామాల్లో ఈ నెల 15వ తేదీలోపు రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. ఆ రహదారుల నిర్మాణానికి ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌వెస్ట్‌మెంట్ బ్యాంకు ద్వారా రుణం తీసుకుంటామన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ త్రిమూర్తినాయుడు, పీఐయు ఈఈ మారుతీరాం పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న ఈఎన్‌సీ సాంకేతిక సలహాదారుడు బుగ్గయ్య

శింగరకొండ దర్శిని



అద్దంకి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి దేవాలయాల్లో గురువారం ప్రత్యేకపూజలు జరుగుతాయి. పుష్యమి నక్షత్రం. తదియ తిథి. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 50 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వేదపండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు. - న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి)

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన మీ కుటుంబసభ్యులు / ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
ఒంగోలు: 9701112824, 8008709902
చీరాల: 8008709908,
మార్కాపురం: 8008709789

అద్దంకి

ఆగిన రాకపోకలు

అద్దంకి, న్యూస్‌టుడే: నామ్ ఎక్స్‌ప్రెస్‌వే రహదారి విస్తరణ పనుల్లో బుధవారం పాతబస్టాండ్ ప్రాంతంలో సైడు కాలువ నిర్మాణ కోసం తవ్వకాలు జరపగా భారీగా తంతి తీగలు తెగాయి. సుమారు 300 తంతి సేవలు నిలచిపోయినట్లు జేటీవో శ్రీనివాసరావు తెలిపారు. దీంతో పట్టణ ప్రజలు, వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు.

పరికరాల అందజేత

బల్లికురవ, న్యూస్‌టుడే : బల్లికురవ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక అవసరాల గల విద్యార్థులకు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో ఉన్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది సహకారంతో బుధవారం వ్యాయామ పరికరాలను అందించారు. గొట్టిపాటి అదిబాబు, మందలపు వీరాంజనేయులు, బొంతు సురేష్ బాబు, కారుమంచి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



అద్దంకి : 4వ వార్డులో ప్రతిజ్ఞ చేస్తున్న కౌన్సిలర్ అంజలి, అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు



అద్దంకి : శంఖవరప్పాడులో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో, సర్పంచులు



సంతమాగులూరు : బండివారిపాలెం సంక్రాంతి కానుక సరకులను లబ్ధిదారులకు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



బల్లికురవ : ఉపాధిహామీ పత్రాన్ని అందిస్తున్న ప్రత్యేక అధికారి

చంద్రన్న బీమాతో భరోసా

ప్రశాంతంగా జన్మభూమి- మాఊరు సభలు

బుధవారం రెండోరోజు అద్దంకి నియోజకవర్గంలోని నగర పంచాయతీ, మిగిలిన అన్ని మండలాల్లో 5వ విడత జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. అద్దంకి నగర పంచాయతీలోని 4వ వార్డులో జరిగిన సభలో ఎమ్మెల్యే జి. రవికుమార్ పాల్గొనగా మిగిలిన మండలాల్లో స్థానిక అధికారులు, సిబ్బంది గ్రామసభలను నిర్వహించారు. చంద్రన్న కానుక, పింఛన్లు, ఉపకారవేతనాలు, రేషన్‌కార్డులు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు పోషకాహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. పశువైద్యులు, వైద్యాధికారులు శిబిరాలు నిర్వహించారు.

అద్దంకి, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రజలకు చంద్రన్న బీమా ద్వారా పూర్తిస్థాయిలో భరోసా ఉంటుందని ఎమ్మెల్యే జి. రవి కుమార్ అన్నారు. బుధవారం 4వ వార్డులో జన్మభూమి- మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఒక్కో లబ్ధిదారు నుంచి రూ.15లు మాత్రమే వసూలు చేస్తున్నారని, 18-59 ఏళ్లవారు ప్రమాదవశాత్తూ మృతి చెందితే రూ.5లక్షల, సాధారణ మృతి అయితే రూ. 2 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. అద్దంకి పట్టణంలో 10939 మంది చంద్రన్న బీమా కింద నమోదు కాగా 85 మందికి గుర్తింపు కార్డులు అందాల్సి ఉందన్నారు. 150 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఏడుగురికి చంద్రన్న బీమాను లబ్ధిదారులకు అందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ కుట్టుమిషన్‌లు పంపిణీ చేస్తున్నట్లు మెప్మా ప్రతినిధి మరియమ్మ చెప్పారు. నగరపంచాయతీ కమిషనర్ నారాయణరావు, కౌన్సిలర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

శంఖవరప్పాడు (అద్దంకి) : రాష్ట్రప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందరికీ అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎంపీడీవో సి. హేమాద్రినాయుడు తెలిపారు. శంఖవరప్పాడులో జరిగిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చక్రాయపాలెంలో గ్రామసభకు తహసీల్దారు పి. బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. విద్యుత్తు స్తంభాల విషయంలో గ్రామస్థులు కొందరు అధికారుల్ని నిలదీశారు. తహసీల్దార్ సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. గోపాలపురంలో 14 అర్జీలు, చక్రాయపాలెంలో 19 అర్జీలు, శంఖవరప్పాడులో 25 అర్జీలు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ముందుగా గ్రామాల్లో ప్రతిజ్ఞ చేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించారు.

బండివారిపాలెం (సంతమాగులూరు) : ప్రజా ప్రతినిధులు, అధికారులు బుధవారం బండివారిపాలెం, కుందుర్రు గ్రామాల్లో జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. రేషన్ కార్డులు, సంక్రాంతి కానుక సరకులు అందజేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, మండల ప్రత్యేకాధికారి ఎల్. వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ శ్రీనివాసకుమార్, గ్రామ పంచాయతీ సర్పంచులు పసుపులేటి అనురాధ, యోగి లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు బి. లక్ష్మి, పున్నారావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

గొర్రెపాడు (బల్లికురవ) : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అద్దంకి నియోజకవర్గ ప్రత్యేక అధికారి పంచాయతీరాజ్ ఈఈ రమణారావు అన్నారు. బుధవారం గొర్రెపాడు, కొత్తూరు, వెలమవారిపాలెం గ్రామాల్లో 5వ విడత జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించకుంటే ఆ నిధులు మురిగిపోయే అవకాశం ఉందని పంచాయితీ రాజ్ ఈఈ అన్నారు. గర్భిణి స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, తహసీల్దారు సుధాకర్‌రావు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు కూకట్లపల్లిలో...

కూకట్లపల్లి (బల్లికురవ) న్యూస్‌టుడే : కూకట్లపల్లి జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి గురువారం అద్దంకి ఎమ్మెల్యే జి. రవికుమార్ హాజరవుతారని ఆ గ్రామ సొసైటీ సర్పంచి విప్పల అంజిరెడ్డి బుధవారం తెలిపారు. గ్రామంలో పలు అబివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు.

రావినూతల (మేదరమెట్ల) : పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దారు శివనాగిరెడ్డి తెలిపారు. బుధవారం రావినూతల్లో 5వ విడత జన్మభూమి- మా ఊరు సభ నిర్వహించారు. సర్పంచి కోనంకి అంజమ్మ అధ్యక్షత వహించారు. మొదటగా జన్మభూమి ప్రతిజ్ఞచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్థులు ఎక్కువగా మరుగుదొడ్ల సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేశారు. 102 అర్జీలు రాగా మరుగుదొడ్ల నిర్మాణానికి 12, రేషన్‌కార్డులకు 30, పింఛన్ల కోసం 30, గృహనిర్మాణానికి 2, నివేశన స్థలాల కోసం 5, రుణాలకోసం 9, రెవెన్యూ శాఖకు 8 అర్జీలు వచ్చాయి. చంద్రన్నభీమా ఉపకార వేతనాలు, బాండ్లు అందజేశారు. ఉపసర్పంచి పుట్టా భాస్కర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు రమణ, సభ్యురాలు వీరమ్మ, ఏపీవో గాయత్రీలక్ష్మి, విద్యుత్తు ఎస్‌ఈ ఆంజనేయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఇందిర, వెలుగు సీసీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కుర్రవానిపాలెం (మేదరమెట్ల) : ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు అందించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు గ్రామసభలను నిర్వహిస్తోందని ఈవోఆర్డీ లక్ష్మీకాంత్ తెలిపారు. బుధవారం కుర్రవానిపాలెంలో జరిగిన సభలో ప్రసంగించారు. సర్పంచి మొండ్రు పల్లవిరాణి అధ్యక్షత వహించారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా 13మంది రైతులకు రూ. 8,79,096 విలువ చేసే ట్రాక్టరు, నాగలి, విత్తనపుగొర్రులను అందజేశామన్నారు. 16అర్జీలు వచ్చాయి. మరుగుదొడ్ల నిర్మాణం కోసం 8, పింఛన్లకోసం 3, రేషన్‌కార్డులకు 5 ఉన్నాయి. కార్యక్రమంలో ఎంఈవో పున్నయ్య, వైద్యాధికారి ఉదయ్‌శంకర్, హౌసింగ్ ఏఈ హరిత, వెలుగు ఏపీఎం దేవరాజ్, పీఆర్ ఏఈ ప్రసాదు, ఉద్యానవనశాఖ ఎంపీఈవో బీబీ జాను, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దేవసేన, గ్రామస్థులు పాల్గొన్నారు.

బైటముంజులూరు (పంగులూరు) : పంగులూరు మండల ప్రత్యేకాధికారి బి. సింగయ్య ఆధ్వర్యంలో బుధవారం బైటముంజులూరులో జన్మభూమి- మాఊరు గ్రామ సభ నిర్వహించారు. సర్పంచి శివరాజు అధ్యక్షత వహించారు. బాలికా విద్యను ప్రోత్సహించాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ జిల్లా ఉపవైద్యాధికారి మాధవీలత గ్రామస్థులను కోరారు. సభలో ఎంపీడీవో శ్యాంప్రసాద్, డాక్టర్ ప్రమోద్, వెలుగు ఏపీఎం అనూరాధ, ఆర్. డబ్ల్యూఎస్ ఏఈ బ్రహ్మయ్య, గృహనిర్మాణశాఖ ఏఈ సుబ్బారావు, వి. ఆర్. ఓ. ఎస్. కె. సిరాజ్, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. 52మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, 18మంది లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, 11మందికి నూతనంగా పింఛన్లు పంపిణీ చేశారు. కశ్యాపురంలో సర్పంచి తెలగతోటి రాముడు అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామ సభలో తహసిల్దార్ పి. పార్వతి, ఈ. ఓ. పి. ఆర్. డి రాంబాబు, పి. ఆర్. ఏ. ఈ రామ్‌కుమార్, మండల పరిధిలోని పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.





మేదరమెట్ల : రావినూతలలో పాల్గొన్న గ్రామస్థులు, గ్రామస్థుల సమస్యలు వింటున్న అధికారులు



పంగులూరు : బైటముంజులూరులో ప్రసంగిస్తున్న సింగయ్య



హాజరైన విద్యార్థినులు

మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు

అద్దంకి, న్యూస్‌టుడే: మహిళలను విద్యావంతుల్ని చేసి వారిలో చైతన్యం కలిగించిన దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయని సావిత్రిబాయిపూలే అని చారిత్రక పరిశోధకులు విద్వాన్‌జ్యోతి చంద్రమౌళి అన్నారు. ఆమె జయంతిని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాసు అధ్యక్షత వహించారు. తంగిరాల వెంకటేశ్వర్లు, మొండ్రు సుబ్బారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

కామేపల్లి (సంతమాగులూరు) : కామేపల్లి ప్రాథమికోన్నత, మక్కెనవారి పాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కామేపల్లిలో ఉపాధ్యాయనులు గొట్టిపాటి మాధవి, పాలపర్తి వెంకట గౌరి కుమారిని సన్మానించారు. అద్దంకికి చెందిన వ్యాపారి బీవీ కృష్ణారెడ్డి మక్కెనవారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రూ. 10 వేలు నగదు విరాళం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు షేక్ పీర్ సాహెబ్, కృష్ణకుమార్, గ్రామ పెద్దలు ఆంజనేయులు, శివకోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పోతురాజు, వెంకటేశ్వర్లు, సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిభాయి పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 50837
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

అద్దంకి

తెరపై ఈనాడు

అద్దంకి: అద్దంకి కళామందిర్- ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), శ్రీరామ-2 కంట్రీస్, వివిఎస్‌ఎస్-హలో, మినీ వీఎస్‌ఎస్- ఒక్కక్షణం

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ
వంటి శుభసందర్భాలకు ఈనాడులో
తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
జీఎస్‌టీ 5% అదనం
వివరాలకు సంప్రదించండి : అద్దంకి
9701112824, 8008709908, 8008510798

పరిమళించిన దాతృత్వం

రూ.6.50 లక్షలతో ఆలయ పునరుద్ధరణ

చందలూరు (పంగులూరు) న్యూస్‌టుడే :

దాతల విరాళాలతో చందలూరు పురాతన చెన్నకేశవ స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటోంది. అన్ని రకాల హంగులతో కనువిందు చేస్తోంది. 15వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయలు వంశస్థుడు అచ్చుతరాయలు ఈ ఆలయాన్ని నిర్మించారు. స్వామి ధూప, దీప నైవేద్యాల నిర్వహణకు 68 ఎకరాలను కేటాయించారని ఆలయం ఎదుట శిలాశాసనంలో లిఖించి ఉంది. ఇందులో దేవాదాయ శాఖ 28 ఎకరాలను అర్చకులకు ఇచ్చి, మిగిలిన భూమిని స్వాధీనం చేసుకుంది. ఈ భూమిలో ఫలసాయానికి వేలం వేస్తున్నా వచ్చేది అంతంత మాత్రమే. దీంతో ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పల్లపోతు శ్యామ్‌సుందరరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు బెల్లంకొండ దశరథరామయ్యల ఆధ్వర్యంలో గ్రామస్థులంతా రూ. 6.50 లక్షల చందాలు వేసుకుని ఆలయానికి పూర్వవైభవం తీసుకొచ్చారు.

◗ ఆలయం చుట్టూ రక్షణ గోడలను నిర్మించి, మూడు ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేశారు. గుడి చుట్టూ బండలు పరిపించారు. చిన్నచిన్న మరమ్మతులు చేయించి కనువిందు చేసేలా రంగులద్దారు. పురాతన ధ్వజస్తంభానికి బంగారు పూత వేయించారు. గర్భగుడిలో టైల్స్ పరిపించారు. ఏసీ యంత్రంను ఏర్పాటు చేశారు. భూమిలో కూరుకు పోయిన శ్రీచక్రాళ్వార్ విగ్రహాన్ని వెలికి తీయించి పునః ప్రతిష్ఠించారు. ఇటువంటి విగ్రహం కడప జిల్లా ఒంటిమిట్ట రామాలయంలో మాత్రమే మనకు కనిపిస్తుందని ఆలయం ప్రధానార్చకులు రఘునాథాచార్యులు చెప్పారు. ఏటా ఉత్తరాయణం, దక్షిణాయణాల్లో రెండేసి రోజుల చొప్పున ఉషోదయాన భానుని కిరణాలు స్వామిపాదాలను తాకుతాయి.


చెన్నకేశవస్వామి ఆలయం


ఆలయ ప్రాంగణంలో అచ్చుతరాయల శిలాశాసనం


చెన్నకేశవస్వామి మూలవిరాట్


ఇటీవల వెలుగులోకి వచ్చిన శ్రీచక్రాళ్వార్ విగ్రహం

5న శ్రీనివాస కల్యాణం

జనవరి 5న చెన్నకేశవస్వామి ఆలయం ప్రాంగణంలో చీరాల ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తాం. గ్రామస్థుల సహకారంతో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నాం. – శ్యామ్ సుందరరావు, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్

గ్యాస్ సమాచారం

అద్దంకి: వివిఎస్‌ఎన్‌ఆర్. ఎంటర్‌ప్రైజెస్(భారత్‌గ్యాస్), శ్రీరాధాకృష్ణ ఇండేన్ గ్యాస్ పంపిణీదారులు బుధవారం వరకు బుకింగ్ చేసుకున్న వారికి గురువారం సిలిండర్‌లు సరఫరా చేయనున్నారు. **కొరిశపాడు:** శ్రీ ఉమమహేశ్వర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు ఈనెల 3 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు గురువారం సిలిండర్లు సరఫరా చేస్తారు. **బల్లికురవ:** స్థానిక హనుమాన్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 3 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు గురువారం సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. **పంగులూరు:** ఓందివ్యా ఇండేన్‌గ్యాస్ సిబ్బంది ఈనెల 03వరకు గ్యాస్ బుక్ చేసుకున్న ఖాతాదారులకు గురువారం సిలిండర్లు సరఫరా చేస్తారు. **సంతమాగులూరు:** వెంకట సాయి హెచ్‌పీ గ్యాస్ పంపిణీదారు ఈ నెల 3 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు గురువారం గ్రామీణంలో సిలిండర్లు సరఫరా చేస్తారు.

ఏబీసీలో 936 క్యూసెక్కుల జలాలు

అడవిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: అద్దంకి బ్రాంచి కాలువలో జిల్లా పరిధి మొదలయ్యే అడవిపాలెం 18/0 మైలు వద్ద బుధవారం 936 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు సంతమాగులూరు ఎన్నెస్పీ డీఈ అప్పారావు తెలిపారు. ఈ నీటిని మేజరు, మైనరు కాలువలకు సరఫరా చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణలేక ఎగువనున్న రైతులు మేజరు, మైనరు కాల్వల్లో పొక్లెయిన్ యంత్రాలతో మట్టి కట్టలు అడ్డుగా వేసి దుక్కులకు నీటిని మళ్లిస్తున్నారు. పుట్టావారిపాలెం రక్షిత పథకం పైపు లైనుకు మరమ్మతులు చేపట్టక పోవడంతో సాగర్ జలాలు వృధాగా కూడలిలోకి చేరి మురుగు నీటి కాల్వల్లో కలిసి పోతున్నాయి. నీరందడం లేదని ఆయకట్టు చివరి భూముల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ఏబీసీలో కొమ్మాలపాడు వంతెన వద్ద సాగర్ నీటి ప్రవాహం


ధర్నా చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు

విద్యుత్ ఒప్పంద కార్మికుల్ని క్రమబద్ధీకరించాలి

అద్దంకి, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా విద్యుత్‌శాఖలో పని చేస్తున్న ఒప్పంద కార్మికుల్ని క్రమబద్ధీకరించి వారిని ఆదుకోవాలని విద్యుత్ ఒప్పంద కార్మికుల ఐక్యవేదిక నాయకులు వై.వి.ఎస్.సురేష్ కోరారు. రాష్ట్రసంఘం పిలుపు మేరకు అన్ని విద్యుత్ డీఈ కార్యాలయాల ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.సి.హెచ్.వీరాంజనేయులు పాల్గొని సంఘీభావం తెలిపారు. సమస్యల్ని పరిష్కరించని పక్షంలో ఈనెల 27 నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటామని వెల్లడించారు. అనిల్, శ్రీనివాసరావు, అమరనాథ్, రత్నరాజు, ప్రభాకర్, దాసు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో ముందడుగు

పసుమర్తిపాలెం (అద్దంకి): సమన్వయంతో అద్దంకి నియోజకవర్గం అభివృద్ధి దిశలో ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే జి. రవికుమార్ అన్నారు. బుధవారం 9వ వార్డులో ఇంటింటికీ తెదేపా నిర్వహించారు. సాయిబాబా గుడిలో పూజలు చేశారు. దేవాలయం ఎదుట జరిగిన సభకు నియోజకవర్గ సమన్వయకర్త నాగినేని రామకృష్ణ అధ్యక్షత వహించారు. సాయిబాబా గుడి వీధి వద్ద సారెను తిప్పుతూ ప్రజల్ని ఉత్సాహ పరిచారు. వార్డులో రెండు చోట్ల ఏర్పాటు చేసిన తెదేపా జెండాలను ఆవిష్కరించారు. వార్డు కౌన్సిలర్ పద్మ- సుబ్బారావు, నగరపంచాయతీ వైస్‌ఛైర్మన్ చిన్ని శ్రీనివాసరావు, కరి పరమేష్, సందిరెడ్డి శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు చుండూరి మురళీసుధాకర్, కుందారపు రామారావు, చెన్నుపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సారెను తిప్పుతున్న రవికుమార్

ముగ్గురికి తీవ్ర గాయాలు

కొమ్మాలపాడు (సంతమాగులూరు): నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిలో కొమ్మాలపాడు కూడలి వద్ద బుధవారం జరిగిన రహదారి ప్రమాదంలో ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. గ్రామంలోని ప్రవేశించే మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి ఢీ కొన్నాయి. ప్రమాదంలో ముళ్లమూరు మండలం, వేంపాడుకు చెందిన రమణ, సామ్రాజ్యం, మక్కెనవారిపాలేనికి చెందిన వీరాంజనేయులుకు తీవ్రంగా గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే గాయపడ్డ క్షతగాత్రులను నామ్, 108 వాహనాల్లో చికిత్స నిమిత్తం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు.

వస్త్రదుకాణాల మూసివేత

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి నగరపంచాయతీ ఎదురుగా ఉన్న రెడీమేడ్ దుకాణం యజమాని ఆంజనేయులు అనారోగ్యంతో బుధవారం గుంటూరు వైద్యశాలలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అన్ని రకాల వస్త్రదుకాణాల యజమానులు దుకాణాలు మూసివేసి సంతాపం తెలిపారు.

ఎన్నెస్పీ ఇన్‌ఛార్జి ఈఈగా శ్రీనివాసరెడ్డి

అద్దంకి: అద్దంకి ఎన్నెస్పీ ఈఈగా దర్శి ఒఅండ్‌ఎం డివిజన్ ఈఈ ఎన్.శ్రీనివాసరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.


మా ఆత్మీయ శ్రేయోభిలాషికి
అశ్రునివాళి
చెరగని చిరునవ్వుతో, ప్రేమ ఆప్యాయత అనురాగాలు మాకు పంచి, చురుకైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మా మిత్రుడు స్వర్గీయ వల్లూరి పూర్ణచంద్రరావు గారి మరణం మాకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ... మీ మిత్రబృందం
కీ॥శే॥ వల్లూరి పూర్ణచంద్రరావు గారు
రావినూతల, కొరిశపాడు(మం)
మరణం: 19-12-2017
కారుసాల నాగేశ్వరరావు (బాబు) ఛైర్మన్: RSCA
కారుసాల గురుబాబు మాజీ వైస్ MPP
మోపర్తి వెంకటేశ్వర్లు (బంగారపు)
చేబ్రోలు నాగేశ్వరరావు (మన్నేదారు)
కారుసాల వెంకటేశ్వర్లు (చిన్న)
నల్లూరి రంగారావు
కారుసాల కోటేశ్వరరావు (రఖన్నగారి)
అన్నమనేని కోటేశ్వరరావు (RTC)
మోపర్తి లక్ష్మీనారాయణ మాజీ టిడిపి ప్రెసిడెంట్
కారుసాల సుబ్బారావు (పోతురాజుగారి) 13వ వార్డు మెంబర్
రామినేని శ్రీనివాసరావు సస్యఅగ్రి సర్వీసెస్
కారుసాల నాగేశ్వరరావు (విద్యాకమిటి ఛైర్మన్)
అన్నంగి వీరయ్యచౌదరి (ఒంగోలు)
వజ్జా వాసుబాబు హైదరాబాద్
కంచర్ల కొండయ్య హైదరాబాద్
పెద్దకర్మ: ది 4-1-2018 గురువారం రావినూతలలోని మా స్వగృహం నందు జరుగును

పల్లెల్లో శాంతి వెల్లి విరియాలి

■ సీనియర్ సివిల్ జడ్జి రాజావెంకటాద్రి


ఫత్తేపురంలో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న ఒంగోలు సీనియర్ సివిల్ జడ్జి రాజా వెంకటాద్రి

ఫత్తేపురం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: ప్రతి పల్లెలో శాంతి వెల్లి విరియాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి టి.రాజావెంకటాద్రి ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో వివాద రహిత గ్రామంగా ప్రత్యేక గుర్తింపు పొందిన సంతమాగులూరు మండలంలోని ఫత్తేపురం పంచాయతీని బుధవారం ఆయన సందర్శించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజలంతా కలిసి మెలిసి జీవించాలన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. జిల్లా బాల సంరక్షణాధికారి ఎన్. జ్యోతి సుప్రియ, పారా లీగల్ వాలంటీర్ సాగర్, స్థానిక సర్పంచి కొల్లి రత్తాయమ్మ, అంకమ్మ, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రామాంజనేయపురం (బల్లికురవ) : ఒంటరిగా ఉన్న బాలలు, బడి బయట ఉన్న బాలలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి టి.రాజావెంకటాద్రి తెలిపారు. బుధవారం రామాంజనేయపురం పర్యటించారు. మూడేళ్ల క్రితం తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా ఉన్న బాలల ఆస్తులు ఇతరులు ఆక్రమించారనే ఫిర్యాదు రావడంతో విచారించడానికి వచ్చామని అన్నారు. వారికి చెందిన నివేశస్థలాలను వెంటనే ఖాళీ చేయించాలని స్థానికులకు సూచించారు. ప్రభుత్వ చొరవతోనే వారిని మార్టురులో ఓ పాఠశాల్లో చేర్పించినట్లు వివరించారు. పది నెలల వ్యవధిలోనే 40మంది బాలలకు వసతులు, విద్యను అందిచేందుకు కృషి చేశామన్నారు. అనాథలు, బాలకార్మికులు ఎవరైనా ఉంటే వారి గురించి రాత పూర్వకంగా తెలిపినా లేదా పత్రికలో వచ్చిన కథనాలను సుమోటోగా స్వీకరించి వెంటనే వారికి వసతులు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట బాలల సంరక్షణాధికారి ఎం.సుప్రియ, పేరాలీగల్ అధికారి బి.వి.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల

విద్యా ఉన్నతికి కృషిచేసిన పూలే

చీరాల పట్టణం: బడుగు, బలహీన వర్గాల మహిళల విద్యా ఉన్నతికి కృషిచేసిన మహిళ సావిత్రి బాయి పూలేనని డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్ అన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం రాత్రి పూలే జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా డీఎస్పీ విచ్చేసి ప్రసంగించారు. భారతదేశంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయునిగా ఎందరో మహిళలకు విద్యను నేర్పించిన గొప్ప మహిళ అని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ గంగాదేవి, ఎస్టీవో భాగ్యలక్ష్మి, యూటీఎఫ్ నాయకులు కె.వీరాంజనేయులు, హరిబాబు, గవిని నాగేశ్వరరావు, కుర్రా రామారావు, జానీభాష, వివిధ మండలాల నుంచి ఉపాధ్యాయులు, యూటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కష్టిస్తే కొలువులు

ముంతావారి కూడలి (చీరాల పట్టణం): ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని పోటీ పరీక్షలకు ప్రయత్నించాలని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ముంతావారి కూడలిలో ఉన్న వీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాంపిటేటివ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం టీఈటీ, డీఎస్సీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, నిపుణులు కేఎస్ లక్ష్మణరావు విచ్చేసి అభ్యర్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఎస్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సుబ్బులు కుటుంబాన్ని ఆదుకుంటాం: ఆర్డీవో

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: స్థల వివాదంలో జరిగిన ఘర్షణలో మృతిచెందిన గవినివారిపాలేనికి చెందిన దేవర సుబ్బులు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఆర్డీవో కె.శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. బుధవారం చీరాల వచ్చిన ఆయన తొలుత గవినివారిపాలేనికి వెళ్లారు. అక్కడ సుబ్బులు కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో మాట్లాడారు. అనంతరం వివాదంలో ఉన్న స్థలాన్ని, దస్త్రాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తహసీల్దార్ వెంకటేశ్వర్లు నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులో మృతి చెందితే ప్రభుత్వం రూ.8.25 లక్షలు అందజేస్తుందన్నారు. అయితే తొలుత సుబ్బులు మృతదేహానికి సంబంధించిన పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన వెంటనే ఇందులో సగం నగదును అందజేస్తామని, అనంతరం ఛార్జిషీట్ ఫైల్ అయిన తరువాత మిగతా నగదును ఇస్తామని చెప్పారు. దీంతోపాటు ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతోపాటు, నెలకు రూ. 5వేల పింఛన్ వస్తుందన్నారు. వీటినన్నింటిని సాధ్యమైనంత త్వరగా బాధిత కుటుంబానికి అందేవిధంగా తన వంతు కృషిచేస్తానని చెప్పారు. సుబ్బులు మృతికి సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.




తహసీల్దార్ నుంచి వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో శ్రీనివాసరావు

న్యాయం చేయాలి: దళిత, ప్రజా సంఘాల డిమాండ్

సుబ్బులు మృతిపై విచారణకు వచ్చిన ఆర్డీవో శ్రీనివాసరావును పలువురు దళిత, ప్రజా సంఘాల నాయకులు కలసి మాట్లాడారు. ప్రభుత్వ పరంగా సుబ్బులు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈమె మృతికి కారణమైన మిగతా వారిని కూడా అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆర్డీవోను కలసిన వారిలో జడ్పీటీసీ సభ్యురాలు పృథివి అరుణ, ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, పౌర హక్కుల సంఘ నాయకుడు పొటికలపూడి జయరాం, దుడ్డు విజయ్‌సుంధర్, మోహన్ కుమార్‌ధర్మా తదితరులు ఉన్నారు.

సేకరణ అద్భుతం కాలువలే అధ్వానం

- చీరాలలో చెత్త సేకరణకు ఇబ్బందులు
- అధికారుల చర్యలు నామమాత్రం
- కౌన్సిలర్లు నిలదీసినా కానరాని స్పందన



ఘన, వ్యర్థాల నిర్వహణలో చీరాల ఎంతో ముందుంది. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ నూతన పద్ధతులు అమలు చేస్తున్నారు. అంతవరకు బాగున్నా మురుగు కాల్వల పరిస్థితి అధ్వానంగా ఉండడంతో అసలు లక్ష్యం నీరుకారుతోంది.

చీరాల, న్యూస్‌టుడే :

చీరాలలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చెత్త సేకరణ బాగుందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతున్నా కాల్వల పరిస్థితి సరిగ్గా లేకపోవడం ఆవేదన కలిగిస్తోంది. ప్రస్తుతం పట్టణంలో ఇంటింటి చెత్తసేకరణను పక్కాగా నిర్వహిస్తున్నారు. వాటిని ఫుట్‌కాట్లపై ఉంచి తీసుకెళుతున్నారు. ప్రస్తుతం తోపుడు బండ్ల ద్వారా చెత్తను సేకరిస్తుండటంతో అన్ని ఇళ్ల నుంచి సేకరించే వీలు చిక్కింది.



మోహన్ థియేటర్ పక్కన పడేసిన వ్యర్థాలు

దశ మారని రోడ్లు, కాలువలు

చెత్తసేకరణ విధానం బాగున్నా రహదారులు, కాలువల విషయంలో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ప్రధాన రహదార్లలో సైతం చెత్తను తొలగించటంలేదు. కాలవల పరిస్థితి నానాటికీ అధ్వానంగా తయారవుతోంది. దీంతో దుర్వాసనతో పాటు దోమలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.



మార్కెట్ రహదారిలో..

దృష్టి సారించని అధికారులు

ఘన, వ్యర్థాల నిర్వహణపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించిన అధికారులు ఇళ్ల నుంచి చెత్తసేకరింటం తరలించటం వంటి వాటిపై ఎక్కువగా సమయం కేటాయిస్తున్నారు. రహదారులు, కాలువలను మెరుగుపర్చడంపై వారు నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడంతో ప్రయోజనం లేకుండాపోతోందని స్థానికులు పెదవి విరుస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉందని గత కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. అయితే ఈవిషయంలో అధికారుల నుంచి స్పందన మాత్రం కనిపించటం లేదు. ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. ఇప్పటికైనా అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధచూపాలని కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు కృషి

- ఎమ్మెల్యే ఆమంచి





చీరాలలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: చీరాల నియోజకవర్గంలో పారిశుద్ధ్య విధానాన్ని ప్రజలకు తెలియజేసేందుకు పూర్తిస్థాయిలో కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం పురపాలక సంఘంలోని 5,6,7,8 వార్డులలో ఈ కార్యక్రమం జరిగింది. అయిదో వార్డులో జరిగిన సభకు ఎమ్మెల్యే విచ్చేసి మాట్లాడారు. రాష్ట్ర విభజన జరిగి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఆ ప్రభావం ఏమాత్రం మన రాష్ట్రంపై పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు చేసిన పనులు, భవిషత్తులో చేయాల్సిన అభివృద్ధి కోసమే దీన్ని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారుల ఇందులో భాగస్వాములను చేసి స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. గత వేసవిలో దాదాపుగా అన్నిచోట్లా మంచినీటి సమస్య ఎదురైనా చీరాలవాసులకు ఈ ఇబ్బంది రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. అదేవిధంగా సంపూర్ణ ఆరోగ్యం కోసం నూతన పారిశుద్ధ్య విధానం అవలంబిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను నిర్మించినట్టు చెప్పారు. ఇంట్లో చెత్తను బయట రోడ్లపై వేయకుండా మున్సిపల్ సిబ్బందే నేరుగా ఇంటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యవంత సమాజం ఆవిష్కరణకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రేషన్‌కార్డులు, ప్రభుత్వం నుంచి వచ్చిన ఉపకారవేతనాలు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముందుగా ఆయా శాఖలకు చెందిన అధికారులు ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మోదడుగు రమేష్‌బాబు, కమిషనర్ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి, పీపీపీ యూనిట్ వైద్యాధికారిణి కమలశ్రీ, డీఈ గణపతి, కౌన్సిలర్లు జంజనం శ్రీనివాసరావు, జి.సత్యనారాయణ, జగదీష్, ప్రకాష్, టీం లీడర్ రమేష్, జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

చీరాల,న్యూస్‌టుడే : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పరిరక్షించుకోవచ్చని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డి.వెంకయ్య పేర్కొన్నారు. జన్మభూమి, మాఊరు కార్యక్రమాలలో భాగంగా బుధవారం ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు 25వ వార్డులో ఆరోగ్య అవగాహన ర్యాలీని నిర్వహించారు. దీన్ని ప్రారంభించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక కార్యక్రమాలలో కూడా ముందుండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. క్రమమైన జీవనం గడిపితే ఆరోగ్యవంతంగా జీవిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త పి.శ్రీలత, హరిహరప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు



కొత్తరెడ్డిపాలెంలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తిరుమలాదేవి తదితరులు

పందిళ్లపల్లిలో...

పందిళ్లపల్లి(వేటపాలెం): సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పుల్లరిపాలెం పంచాయతీ కొత్తరెడ్డిపాలెంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. సభకు సర్పంచి యెండ్లూరి నవమ్మ అధ్యక్షత వహించారు. పలుశాఖల ప్రగతిని అధికారులు వివరించారు. అంతకుముందు ముఖ్యమంత్రి సందేశాన్ని సభలో ఎంపీడీవో కె.నేతాజీ చదివి వినిపించారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, స్వయం సహాయక సంఘాలకు రుణాలను ఎంపీపీ తిరుమలాదేవి అందజేశారు. ఎంఈవో నాసిక ఏకాంబరేశ్వరరావు, ఈవోఆర్డీ బీటీఆర్ సుబ్రహ్మణ్యం, వ్యవసాయాధికారి పూర్ణచంద్రరావు, ఐకేపీ ఏపీఎం గంటా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు కోడూరి వెంకటేశ్వర్లు, తుల సీరాం, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80080 06619
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

తెరపై ఈనాడు

చీరాల గ్రామీణం: సాయి ప్యాలెస్: ఒక్క క్షణం, సంగం:ఎంసీఏ, మోహన్: హలో, శాంతి: 2 కంట్రీస్ , **వేటపాలెం:** విజయభాస్కర్: జవాన్

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ వంటి శుభసందర్భాలకు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
జి.ఎస్.టి. 5% అదనం
వివరాలకు సంప్రదించండి : చీరాల
9701112824, 8008709908

చైతన్యానికి ప్రతిరూపం సావిత్రిబాయి

చీరాల, న్యూస్‌టుడే : మహిళా చైతన్యానికి సావిత్రిబాయి పూలే ప్రతిరూపమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయని సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక గడియారస్తంభం వద్ద పూలే విగ్రహం వద్ద ఏర్పాటు



కేకు కత్తిరిస్తున్న ఛైర్మన్ రమేష్‌బాబు, మాజీ ఛైర్‌పర్సన్ అందె కస్తూరి బాయి తదితరులు

❖ ఘనంగా జయంతి కార్యక్రమం

చేసిన సావిత్రి చిత్రపటానికి వివిధ వర్గాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయా కార్యక్రమాలలో బీసీ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, శిద్దాబత్తిన సూర్యప్రకాశరావు, మాచెర్ల వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జంగిలి వెంకట సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు. రాత్రికి గోపాలకృష్ణయ్య పార్కు వద్ద జరిగిన బహిరంగ సభలో వక్తలు సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు.

* ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షుడు ఎం. రమేష్‌బాబు మాట్లాడుతూ సావిత్రిబాయి మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు. మహిళలు చదువు కోవటం తప్పుగా భావించే రోజులలో తాను చదువుకోవటమే కాకుండా కుటుంబ వికాసం స్త్రీవిద్యతోనే సాధ్యమని భావించి ఎంతోమంది మహిళలకు చదువు నేర్పించిన గొప్ప వనిత



నివాళి అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

న్నారు. అనంతరం కేకును కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్‌పర్సన్ అందెకస్తూరి బాయి, కౌన్సిలర్లు జీ. సత్యనారాయణ, జగదీష్, ప్రకాష్, ప్రిన్సిపల్ రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నెంబర్లు:

చీరాల	80085 74098
చీరాల పట్టణం	80085 52660
చీరాల గ్రామీణం	70329 75860
వేటపాలెం	80085 74099

దేశాయిపేట(వేటపాలెం), న్యూస్‌టుడే:



సమస్య: సిద్ధాంతి దోగుపర్తి భద్రయ్య ఇంటి ఎదురుగా ఉన్న వీధిలైటు నెల రోజుల నుంచి వెలగటంలేదు. దీనివల్ల రాత్రి వేళ అటుగా వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నాం.

కోట సుబ్బారావు, సజ్జావారివీధి

సమాధానం: వెంటనే అక్కడ లైటు ఏర్పాటు చేయిస్తా.

కందిమళ్ల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, దేశాయిపేట

పదో తరగతి అత్యంత కీలకం

ఆదినారాయణపురం(చీరాల పట్టణం), న్యూస్‌టుడే: విద్యార్థి దశలో పదో తరగతి అత్యంత కీలకమైనదని కష్టించి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆదినారాయణపురం ఏఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భవనం బద్రిరెడ్డి అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత రూపొందించిన పదోతరగతి పరీక్షలకు సంబంధించి పరీక్ష పత్రాలను బుధవారం విద్యార్థులకు అందజేశారు. తన కుమారుడు మేఘనాథ్ రెడ్డికి ఉద్యోగం వచ్చిన సందర్భంగా వీటిని ఉచితంగా విద్యార్థులకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు భవనం బద్రిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, పుష్పరాజు, శ్రీనివాసరెడ్డి, రామాంజనీదేవి, సబీహాబేగం, రీనా, సుహాషిని, ధనలక్ష్మి పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష పత్రాలు అందజేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భవనం బద్రిరెడ్డి

ఒంగోలు మార్గంలో ట్రిప్పులు తగ్గించాలి

❒ ఆర్టీసీ కార్మికుల ధర్నా

చీరాల, న్యూస్‌టుడే : ప్రస్తుతం ఒంగోలు రూటులో రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నందున ఆ మార్గంలో సర్వేచేసి ట్రిప్పులను తగ్గించాలని ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కోరారు. ఈయూ ఆధ్వర్యంలో బుధవారం డిపో వద్ద కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి ఏలీషా, సాయిబాబు, కాల్వ శ్రీనివాసరావు, రహీం తదితరులు మాట్లాడుతూ ప్రస్తుతం ఒంగోలు రూటులో ఎక్కువ సమయం పడుతుందని ట్రిప్పులు గతంలో వలే వేయటానికి కార్మికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలకు తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని చెప్పారు. బస్టాండ్‌లో కార్మికులకు మరుగుదొడ్డి సౌకర్యం కల్పించాలని చెప్పారు. గ్యారేజ్ కార్మికులకు పరికరాలను అందజేయాలన్నారు. విజయవాడ వెళ్లే అద్దె బస్సులకు కండక్టర్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నరసింహారావు, అమర్‌నాథ్, సలీం, బార్గవి, నాగమణి, పుణ్యవతి, పుల్లయ్య, సంజీవయ్య, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తు న్న కార్మికులు

వైకాపాలో చేరిన బీరక

చీరాల, న్యూస్‌టుడే : చీరాలకు చెందిన చేనేత నాయకుడు బీరక సురేంద్ర బుధవారం మదనపల్లిలో జరిగిన చేనేత సదస్సులో వైకాపాలో చేరారు. సురేంద్రకు పార్టీ కండువాకప్పి జగన్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానన్నారు.

గ్యాస్ సమాచారం

చీరాల: 30.12.2017, వేటపాలెం:1.1.2018

కూరగాయల ధరలు

చీరాల: టమాటా: 20, దుంప:30, బీరకాయ:35, బెండకాయ: 35, దొండకాయ:40, కాకరకాయ :40, క్యారెట్:60, మిర్చి: 50

బస్సు సమాచారం

తేది: 04-01-2018

సమయం	సర్వీసు	ఊరిపేరు	వయా	ఖాళీలు
5.30	ఎక్స్‌ప్రెస్	శ్రీశైలం	ఒంగోలు	30
7.45	అల్ట్రాడీలక్స్	కాకినాడ	విజయవాడ	20
1.30	అల్ట్రాడీలక్స్	బెంగళూరు	కడప	13
3.00	సూపర్‌లగ్జరీ	షాపూర్	పర్చూరు,ఒంగోలు	15
4.00	సూపర్‌లగ్జరీ	షాపూర్	మార్టూరు, అద్దంకి	12
8.30	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	12
9.00	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	10
9.30	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	14
10.00	సూపర్‌లగ్జరీ	ఈసీఐఎల్	మిర్యాలగూడ	18
10.30	ఇంద్రా ఏసీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	22

రిజర్వేషన్ ఫోన్ నంబర్ 9959225734

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: సంతోషకర సమాజం నిర్మించి ప్రజా శ్రేయస్సు పెంపొందించడమే ప్రభుత్వ ఆశయమని జడ్పీఛైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. బుధవారం బుర్లవారిపాలెం గ్రామ పంచాయతీలో జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామ సభలో ఆయన పాల్గొని ఆయన సందేశాన్ని కాగితంపై రాసి ఇవ్వడంతో దీన్ని జడ్పీటీసీ అరుణ చదివి విన్పించారు. ప్రతి ఏటా జన్మభూమి కార్యక్రమం ప్రజలకు ఒక పెద్దపండుగని గుర్తుచేశారు. సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిట ఉంచేందుకు చేపడుతున్న ఈ మహత్తరమైన కార్యక్రమం ప్రజలకు ప్రయోజనకరమైనదన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఐఎఫ్ఎస్ అధికారి సుమన్ మాట్లాడారు. తదుపరి చంద్రన్న సంక్రాంతి కానుకలు, నూతన రేషన్‌కార్డులు అందజేశారు. ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, వైస్‌ఎంపీపీ కోటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు అరుణ, ప్రత్యేకాధికారి రాజకుమారి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచి నారాయణ, జన్మభూమి కమిటీ సభ్యులు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డు అందజేస్తున్న జడ్పీఛైర్మన్, ప్రత్యేకాధికారులు

విజయనగర్‌కాలనీలో..

విజయనగర్‌కాలనీలో సర్పంచి రూపవతి అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎంపీపీ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు ముందుగా శాఖల ద్వారా అందుతున్న పథకాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో ఎటువంటి చెడు సావాసాలకు బానిసవ్వకుండా ఉండాలని షీ టీం ఏఎస్సై రాంబాబు పేర్కొన్నారు. బుధవారం ఈవ్ టీజింగ్‌పై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏఎస్సై రాంబాబు మాట్లాడుతూ విద్యార్థినులు మంచి స్నేహితులను ఎంచుకోవాలని సూచించారు. విద్యార్థినులు, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఒప్పంద విద్యుత్తు కార్మికుల నిరసన

చీరాల, న్యూస్‌టుడే : ఒప్పంద విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక ఉద్యోగులు భోజన విరామ సమయం డీఈ కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహించి డీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్, మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు ఎంతో కాలంగా పనిచేస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. పవన్‌కుమార్, సలీం, సురేష్, ప్రభుదాసు, సుబ్రహ్మణ్యం, ప్రభాకరరెడ్డి, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న ఉద్యోగులు

దర్శి

బీమా నగదు అందజేత

బొద్దికూరపాడు(తాళ్లూరు), న్యూస్‌టుడే : ప్రమాదవశాత్తు మృతి చెందిన బొద్దికూరపాడు గ్రామానికి చెందిన మొలకా నారాయణరెడ్డి భార్య ఎం.సుజాతకు బుధవారం సర్పంచి పులి వెంకటకృష్ణారెడ్డి తక్షణ సాయంగా రూ.5వేల బీమా సొమ్ము అందజేశారు. మృతుడు చంద్రన్న బీమా తీసుకోవడంతో ఖర్చుల కోసం తక్షణ సాయం అందజేశామని వివరించారు. మిగలిన మొత్తాన్ని త్వరలోనే అందజేస్తామని బీమా మిత్ర అనంతలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో వీవోఏ అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దోర్నాల వరలక్ష్మమ్మ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పీడీగా సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు విశాఖలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆ పురస్కారం అందుకున్నారు.



శివరాంపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు



కేవీపాలెంలో సభకు హాజరైన ప్రజలు



పోలవరంలో ఇళ్ల పట్టాలందిస్తున్న ఆనందకుమార్ ఝా



రేషన్‌కార్డు అందిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

జన్మభూమితోనే సమస్యల పరిష్కారం

శివరాంపురం, కొత్రపాటివారిపాలెం(తాళ్లూరు), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడానికి 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీడీవో ఎం.రాజేష్‌బాబు స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. గత నాలుగు పర్యాయాలుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజలిచ్చిన అర్జీలన్నింటినీ పరిష్కరించడం జరిగిందన్నారు. శివరాంపురంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. సమాజాభివృద్ధికి, వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కేవీపాలెంలో జరిగిన సభలో తహసీల్దార్ కేవీ.కృష్ణారావు మాట్లాడుతూ.. పేదలకు రేషన్‌కార్డులు, నిత్యావసర వస్తువుల సేకరణ కార్డులు, పక్కాగృహాలు మంజూరు చేశామని వివరించారు. ప్రభుత్వ సహకారంతో ప్రజలు వృద్ధి చెందాలన్నారు. అనంతరం రెండు గ్రామాల్లో అధికారులు, ప్రజలు కలిసి జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. శివరాంపురంలో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి ఉత్సాహాన్ని నింపారు.

రెండు గ్రామాల్లో వాదులాట

శివరాంపురంలో జన్మభూమి సభ ప్రారంభానికి ముందు ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ అక్కడకు వచ్చి డీప్‌బోరు ఏర్పాటుకు పంచాయతీ తీర్మానం ఇవ్వలేదని, అది ఇచ్చే వరకూ సభ నిర్వహించొద్దంటూ వాదనకు దిగాడు. తీర్మానం కావాలని తమను ఎవరూ అడగలేదని సర్పంచి వివరణ ఇచ్చాడు. అధికారులు జోక్యం చేసుకొని సర్దిచెప్పిన అనంతరం సభ మొదలైంది. కొత్రపాటివారిపాలెంలో సంక్షేమ పథకాల గురించి అధికారులు వివరిస్తుండగా.. పలువురు అడ్డుతగులుతూ పదే పదే ప్రశ్నల వర్షం కురిపించారు. అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు ఎందుకు మంజూరు చేయలేదంటూ నిలదీశారు. దీంతో కాసేపు గందరగోళం నెలకొంది. అధికారులు సర్దిచెప్పడంతో సభా సజావుగా కొనసాగింది. సర్పంచి సుబ్బులు, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఎం.రాజేష్‌బాబు, తహసీల్దార్ కేవీ.కృష్ణారావు, డీటీ రామ్మోహన్‌రావు, సీడీపీవో ఫణిరాజకుమారి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

240 మందికి ఇళ్ల పట్టాలు

పోలవరం, శంకరాపురం(ముండ్లమూరు),న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం కోసమే ముఖ్యమంత్రి 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమాన్ని చేపట్టారని రాష్ట్ర పరిశీలకుడు, ఐఎఫ్ఎస్ అడిషనల్ పీసీసీఎఫ్ ఆనందకుమార్‌ఝా అన్నారు. పోలవరం, శంకరాపురం గ్రామాల్లో బుధవారం సర్పంచులు మల్లికార్జునరావు, శ్రీనుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. పోలవరం సభలో పాల్గొన ఆనందకుమార్‌ఝా మాట్లాడుతూ..ప్రజల జీవన, ఆరోగ్య, ఆహారభద్రత కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని తెలుసుకొని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్‌బాబును పిలిపించి మాట్లాడారు. అనంతరం 240మందికి ఇళ్ల పట్టాలు అందజేశారు. వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి బి.రవి, మండల ప్రత్యేకాధికారి ఈమాల కొండరెడ్డి, తహసీల్దార్ గంగాధర్‌రావు, ఎంపీడీవో వెంకటరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు నాగరాజు, ఈవోఆర్డీ చూడామణి, ఎస్సై శివనాంచరయ్య పాల్గొన్నారు.

దొనకొండ మండలంలో..

దొనకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, ఆరవల్లిపాడు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి సభల్లో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్హులైన 14మందికి రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీడీవో రాజేందర్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లు, చౌక దుకాణాల్లో సరుకులు అందజేస్తున్నామని వివరించారు. ఎంఈవో సాంబశివరావు, ఏవో శైలజారాణి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎన్‌ఏపీ ఏఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎర్రఓబనపల్లిలో..

దర్శి, న్యూస్‌టుడే : ఎర్రఓబనపల్లిలో జరిగిన గ్రామ సభలో ఎంపీపీ పూసల సంజీవయ్య పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం గ్రామస్థులు అధికారులకు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సంఘమేశ్వరరెడ్డి, కనీస వేతనాల సంఘం డైరెక్టర్ శోభారాణి పాల్గొన్నారు.

నేడు మన్నేపల్లికి రానున్న మంత్రి

మన్నేపల్లి(తాళ్లూరు), న్యూస్‌టుడే: స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు గురువారం మన్నేపల్లికి రానున్నారు. గ్రామంలో నిర్వహించే 'జన్మభూమి- మా ఊరు' గ్రామ సభలో ఆయన పాల్గొంటారని మండల తెదేపా అధ్యక్షుడు శాగం కొండలు తెలిపారు.

ముండ్లమూరు,న్యూస్‌టుడే: మండలంలో నేడు నిర్వహించే జన్మభూమి సభలకు మంత్రి శిద్దా రాఘవరావు హాజరవుతారని తెదేపా మండలాధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. పసుపుగల్లులో జరిగే సభలో మంత్రి పాల్గొంటారన్నారు. అన్ని గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గర్భిణులకు సీమంతాలు.. చిన్నారులకు అన్నప్రాసన

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. ఆరు నెలలలోపు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. సీడీపీవో కె.ఫణిరాజకుమారి సూచనల మేరకు అంగన్‌వాడీల తరఫున ఆయా గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. తాళ్లూరు పంచాయతీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచి ఐ.పెద్దిరెడ్డి చిన్నారుల ఎత్తు, బరువుల వివరాలు నమోదు చేశారు. అంగన్‌వాడీలు కల్పిస్తున్న సదుపాయాలను గర్భిణులు, పిల్లలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. బొద్దికూరపాడులో సర్పంచి పులి వెంకటకృష్ణారెడ్డి మిఠాయిలు పంపిణీ చేశారు. లక్కవరంలో సర్పంచి వెంకట రమణమ్మ మహిళలకు పసుపు, కుంకుమ అందజేశారు. కార్యక్రమాల్లో ఆయాగ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం వద్దు

దర్శి, న్యూస్‌టుడే: మీ కోసం మీ కుటుంబసభ్యులు ఎదురుచూస్తుంటారు.. మీరు చేసే చిన్న తప్పిదం వారిని వీధి పాలు చేస్తుంది. వాహనాలు నడిపేప్పుడు నిర్లక్ష్యంగా ఉండొద్దని దర్శి ఎస్సై సుబ్రమణ్యం బుధవారం రాత్రి దర్శిలో పలువురు వాహనదారులకు హితబోధ చేశారు. చరవాణి మాట్లాడుతూ, శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని ఆపి అలా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు.

తూర్పుగంగవరం(తాళ్లూరు): మండలంలోని తూర్పుగంగవరంలో బుధవారం సాయంత్రం పోలీసులు ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎస్సై మహేష్ సిబ్బందితో కలిసి బస్టాండ్ కూడలిలో పలువాహనాలను ఆపి తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 15 వాహనదారులకు జరిమానా విధించారు.

ముండ్లమూరు: ముండ్లమూరులోని అద్దంకి-దర్శి ప్రధాన రహదారిలో ఎస్సై ఎం.శివనాంచారయ్య సిబ్బందితో కలిసి బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 25 వాహనదారులపై ఎంవీఐ యాక్ట్ ప్రకారం 25ఈ చలానా కేసులు నమోదు చేశారు.



వాహన పత్రాలను పరిశీలిస్తున్న ఎస్సై సుబ్రమణ్యం

కాంగ్రెస్ హయాంలోనే రైతులకు మేలు



సమావేశంలో మాట్లాడుతున్న పుట్లూరి కొండారెడ్డి

దర్శి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే రైతులకు మేలు జరిగిందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్లూరి కొండారెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దర్శి సభలో మంగళవారం ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ హయాంలో మిర్చి, పత్తి, కంది, పొగాకు, వరి పంటలకు గిట్టుబాటు ధరలు లభించాయన్నారు. ప్రస్తుతం మద్దతు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో కర్నా పుల్లారెడ్డి, కొడవటికంటి ప్రశాంత్, ఆంధ్ర ఎలీషా, రాచపూడి ఎలిషాబాబు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మాల్యాద్రి

విద్యార్థులకు ఆటల పోటీలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: స్థానిక వీకే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కళాశాల నుంచి ఎస్సీ కాలనీ వరకూ ప్రదర్శన తీశారు. కళాశాల ప్రధానాచార్యులు మాల్యాద్రి స్థానిక ప్రాథమిక పాఠశాల చిన్నారులకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలను బహుమతులు అందజేశారు. సమన్వయకర్త రాజేశ్వరమ్మ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

పొదిలి, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం పొదిలి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. నోడల్ అధికారుల ఆదేశాల మేరకు... ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పట్టణంలోని విరాట్‌నగర్‌కాలనీ, ఇస్లాంపేట ఉర్దూ, ప్రకాశ్‌నగర్, బాప్టిస్టుపాలెం, పార్వతీపురం, పొదిలి నార్త్, సౌత్ తదితర పాఠశాలల్లో విద్యార్థులకు కబడ్డీ, ఇతర పోటీలు నిర్వహించారు. బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించి విజేతలను ఎంపికచేశారు. జన్మభూమి చివరిరోజున విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ప్రదానోపాధ్యాయులు తెలిపారు.

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 35389
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

కూరగాయల ధరలు

దొండ కిలో రూ.20, పచ్చిమిర్చి-30, తోటకూర-07, గోంగూర-05, టమోట-10, క్యాబేజీ-30, దోస-20, దుంపలు-25, బీట్‌రూట్-60, క్యారెట్-60, బీన్స్-100, గోరుచిక్కుళ్లు-30, వంకాయలు-30, మునగకాయలు-120, కాకర-30, బెండ-30, బీర-40, పొట్ల-30, సొర-15, కీరదోస-40

దర్శి


మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ
వంటి శుభసందర్భాలకు ఈనాడులో
తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
జీఎస్‌టీ 5% అదనం
వివరాలకు సంప్రదించండి : దర్శి
9701112824, 8008709789, 8008510934

మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే

ముండ్లమూరు, న్యూస్‌టుడే: స్త్రీ సాధికారత, వారి హక్కుల కోసం కృషి చేసిన సావిత్రిబాయి జీవితం మహిళలకు ఆదర్శనీయమని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ముండ్లమూరు మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అన్నారు. సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి ఆమె ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. పాఠశాల ఎస్‌వో సునీత, ఆదర్శ పాఠశాల పిన్సిపల్ సుజాత, జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని పద్మావతిలను సత్కరించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.కోటిరెడ్డి, మండలాధ్యక్ష, ప్రధానకార్యదర్శి పూర్ణచంద్రరావు, కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీరామచంద్రమూర్తి, ఇన్‌ఛార్జి ఎస్‌వో రత్నమాలినీదేవి పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

దర్శి, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని దర్శి కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్పెషల్ అధికారి అరుణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈశ్వరయ్యల ఆధ్వర్యంలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు, సతీసహగమనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన మొదటి మహిళ పూలే అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షుడు భాస్కరరెడ్డి, జిల్లా కార్యదర్శి కోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఖాశీం, శ్రీనివాసులు, పెంచలయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దర్శి, న్యూస్‌టుడే: స్థానిక ఎపీటీఎఫ్ దర్శి జోనల్ కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినులు పద్మజ, మంజుల, సరోజిని, అంజనాదేవి, ఆదిలక్ష్మి, సామ్రాజ్యం, విజయలక్ష్మి, శ్రీగిరి మస్తాన్‌లను సన్మానించారు. కేవీజీ కీర్తి, వి.బాలాజీరావు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కురిచేడు, న్యూస్‌టుడే: స్థానిక బాలికోన్నత జడ్పీ పాఠశాలలో పూలే జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని హల్టా నైటింగేల్ మాట్లాడుతూ.. మొదటి మహిళా ఉపాధ్యాయినిగా పూలే స్త్రీప్రగతికి ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్యాణి, జోత్స్న, సునీత, శోభారాణి, రెజ్వానాభాను, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ మండల కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు.

దర్శి, న్యూస్‌టుడే: స్థానిక ఏపీటీఎఫ్ మండల కార్యాలయంలో బుధవారం జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనార్దన్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయినిలను సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు గోవిందయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ వయోజన విద్య సూపర్‌వైజర్ చౌడిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీగిరి, ఉపాధ్యాయులు రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న సహోపాధ్యాయులు



దర్శిలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినులు

మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

దర్శి	8008574091
ముండ్లమూరు	8008574939
తాళ్లూరు	8008574095
దొనకొండ	8008574094

నేడు రామయోగిస్వామి తిరునాళ్ల

కురిచేడు: పొట్లపాడులో గురువారం శ్రీగుత్తికొండ రామయోగి స్వామి 108వ తిరునాళ్ల వైభవంగా జరుగనున్నాయి. తెల్లవారు జాము నుంచే పూజలు, భజనా కార్యక్రమాలుంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కాకతీయ సత్రంలో తిరునాళ్లకు వచ్చిన భక్తులందరికీ అన్నదానం చేస్తామని పేర్కొన్నారు.

సొంతింటి కల నెరవేర్చాలన్నదే ధ్యేయం

దర్శి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరి సొంతింటి కలను నెరవేర్చడమే తమ బ్యాంకు ధ్యేయమని దర్శి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బాలాధిత్య అన్నారు. బ్యాంక్‌లో బుధవారం సాయంత్రం ఆయన విలేకరుతో మాట్లాడారు. గృహ రుణ పథకాల విషయంతో బ్యాంక్ కొన్ని కొత్త నిర్ణయాలు తీసుకుందన్నారు. అతి తక్కువ 8.95 శాతం వడ్డీతో (నూటికి 75 పైసలు) రుణం ఇస్తున్నామని తెలిపారు. రూ.50 లక్షలకు మించి ఇచ్చే రుణాలకు ఇది వర్తిస్తుందన్నారు. ఈ నెల 1నుంచి ఫిబ్రవరి 28 వరకు బ్యాంకు ఆధ్వర్యంలో గృహ రుణ వితరణ ద్విమాసోత్సవాలు కొనసాగుతాయన్నారు. ఈ సమయంలో తీసుకున్న రుణంపై ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రూ.7.5లక్షల లోపు రుణాలను ఆదాయ పన్ను పత్రాలు లేకుండానే మంజూరు చేస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామని వివరించారు. ఖాతాదారుల ప్రయోజనమే పరమావదిగా తమ బ్యాంకు 11 ఏళ్లుగా నిర్విరామ సేవలు అందిస్తుందని పేర్కొన్నారు.

విలువలతో కూడిన విద్యనభ్యసించాలి



మాట్లాడుతున్న డా॥కొర్రపాటి సుధాకర్

దర్శి, న్యూస్‌టుడే: పొతకమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుని ఎం.సత్యవతి అధ్యక్షతన 'పుస్తకాలతో స్నేహం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒంగోలుకు చెందిన ప్రముఖ ఈఎన్‌టీ వైద్యుడు కొర్రపాటి సుధాకర్ పాఠశాలకు రూ.25,000 విలువ చేసే పుస్తకాలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విలువలతో కూడిన విద్య అభ్యసించాలన్నారు. చదువుతో పాటు ఆటలాడటం, పుస్తకాలతో స్నేహం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఝాన్సీ ఆసుపత్రి వైద్యుడు కోటిరెడ్డి మాట్లాడుతూ.. జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవడం కోసం పుస్తకాలు చదవాలన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రసాదరావు, లివింగ్‌స్టన్, హనుమంతరెడ్డి, విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వరి నాట్లు వేస్తున్న తిరుపతమ్మ

తిరుపతమ్మకు ఎంత కష్టం..

తురకపాలెం(తాళ్లూరు), న్యూస్‌టుడే: ఈ చిత్రంలో వరి నాట్లు వేస్తున్న మహళ పేరు గంగిరెడ్డి తిరుపతమ్మ. భర్త అంజిరెడ్డి బీపీఎంగా పని చేస్తున్నారు. వీరిది తురకపాలెం గ్రామం. భర్త ఆరోగ్యం బాగా లేక కుటుంబానికి అన్నీతానై వ్యవహరిస్తోంది తిరుపతమ్మ. ముగ్గురు పిల్లలను చదివిస్తూ వారి అవసరాలను తీరుస్తోంది. కూలీల ఖర్చు భరించే స్తోమత లేక ఉన్న అరెకరం పొలంలో ఒక్కతే రెండు రోజులుగా వరినాట్లు వేస్తోంది. తాళ్లూరు ప్రాంతంలో నెలకొన్న ఆర్థిక ఇబ్బందులకు ఈ దృశ్యం దర్పణం పడుతోంది.

విఠలాపురం చెరువుకు జలకళ

• సాగర్ జలాల రాక • తీరనున్న నీటి కష్టాలు



జలకళ సంతరించుకున్న చెరువు

విఠలాపురం(తాళ్లూరు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని విఠలాపురం చెరువు జలకళ సంతరించుకోంది. రెండేళ్లుగా వర్షాలు లేక చెరువు పూర్తిగా ఎండిపోయింది. ఫలితంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. గ్రామాల్లో డీప్‌బోర్లు, చేతిపంపుల్లో నీరు లేక తాగు, సాగునీటి సమస్యలు అధికమయ్యాయి. చెరువు ఆయకట్టకిందున్న పొలాలకు నీరందక రైతులు నానా కష్టాలు పడ్డారు. గ్రామంలోని తెదేపా నాయకులు విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు దృష్టికి తీసుకెళ్లారు. సాగర్ జలాలతో చెరువును నింపాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన చెరువును నింపాలని ఆదేశించారు. దీంతో దర్శి సెక్షన్ ఈఈ, డీఈ, ఇతర అధికారులు వచ్చి ఇక్కడి పరిస్థితిని పరిశీలించారు. నీటి సరఫరాకు తగినట్లుగా కాలువలు లేవని చెప్పారు. దీంతో తెదేపా నాయకులు గ్రామస్థుల సహకారంతో ప్రత్యేక కాలువలు, పైపుల కల్వర్టు ఏర్పాటు చేశారు. అధికారుల సహకారంతో గత నాలుగు రోజులుగా సాగర్ జలాలను చెరువులోకి తరలిస్తున్నారు. ఫలితంగా చెరువు 70 శాతం నిండింది. జలాల రాకతో ఈ ప్రాంత నీటి ఎద్దటి తీరనుంది. మొన్నటి వరకు నిరుపయోగంగా ఉన్న చేతిపంపులకు నీరందడం ఆరంభమైంది. డీప్‌బోర్లలోకి కూడా నీరుచేరడంతో తమ నీటి కష్టాలు తీరుతాయని ప్రజలు భావిస్తున్నారు. నీటి సరఫరాకు తోడ్పాటు అందించిన మంత్రికి, అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

గ్యాస్ సమాచారం

దర్శి: స్థానిక ఇండేన్ గ్యాస్ ఏజన్సీలో ఐవీఆర్ఎస్ ద్వారా ఈనెల 2వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు మంగళవారం నుంచి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. **తాళ్లూరు:** స్థానిక శ్రీ మంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 3వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న అన్ని గ్రామాల వినియోగదారులకు గురువారం సిలిండర్లు అందజేస్తారు. **ముండ్లమూరు:** వైష్ణవి భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటలలోపు ఐవీఆర్ఎస్ ద్వారా నమోదు చేసుకున్న వినియోగదారులకు అదే రోజు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

తెరపై ఈనాడు

దర్శి: వెంకటేశ్వర (హలో), శివశంకర (ఎంసీఏ), శ్రీనివాస (ప్రోజెక్ట్ జెడ్), భాస్కర (ఒక్క క్షణం).

9వ వర్ధంతి

మంచితనము, మానవత్వం మూర్తీభవించిన ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి పొతకమూరు గ్రామ పంచాయతి సర్పంచ్‌గా ప్రజల మన్ననలు పొందిన కీ॥శే॥ శాగం రామ్మోహన్‌రెడ్డి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...
జననం 01-08-1959
మరణం: 04-01-2009
కీ॥శే॥ శాగం రామ్మోహన్‌రెడ్డి
పొతకమూరు (మాజీ సర్పంచ్)
భార్య శాగం పద్మ
సునీత,MCA సునంద,B.Tech మీనా,B.Tech రాజేంద్రరెడ్డి M.S(USA)
అన్న-వదిన: శాగం కోటిరెడ్డి - సుభద్రమ్మ
అన్నకుమార్తె - అల్లుడు: వర్రా అరుణ - నాగిరెడ్డి
పిల్లలు: ఆర్తి, బంధన్‌రెడ్డి
అన్నకుమారులు: శాగం కిరణ్‌రెడ్డి, MCA., శాగం రవీంద్రరెడ్డి MBA

కందుకూరు

నామఫలకాలు తెలుగులో ఉండాలి

కందుకూరు,న్యూస్‌టుడే: దుకాణాల నామఫలకాలన్నీ తెలుగులోనే ఉండాలని అధికార భాషా సంఘం జిల్లా సభ్యుడు ఎస్‌కె.జహంగీర్ అన్నారు. స్థానికంగా బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న తెలుగు భాషా పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో తెలుగును అమలు చేయాలన్నారు. కందుకూరులో వ్యాపార,వాణిజ్య సంస్థల నామఫలకాలు 90 శాతం తెలుగులోనే ఉన్నాయని మిగిలిన వారుకూడా తెలుగులో ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బిలాల్‌నగర్, తానికొండవారి కొష్టాలు, దూబగుంట, ఓవీ రహదారి ప్రాంతాలో విద్యుత్తు తీగలను మార్పు చేస్తున్నందున గురువారం సరఫరా నిలిపి వేస్తున్నట్లు పట్టణ ఏఈ మధుబాబు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

క్రమశిక్షణ, నాణ్యమైన విద్య అవసరం

లింగసముద్రం,న్యూస్‌టుడే: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని ప్రవాసాంధ్రుడు డాక్టర్ కొప్పనాధం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుడు సూర్యప్రకాశరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమెరికాలో బోధించే విద్యకు ఇక్కడికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. పాఠశాలలు ప్రభుత్వం ఆధీనంలోనే ఉంటాయన్నారు. ఇక్కడి పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాల విద్య బోధించడానికి ఒప్పంద ఉద్యోగిని నియమిస్తే కొంత కాలం పాటు జీతం ఇవ్వడానికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు దామోదర, శ్రీధర్, కృష్ణ, మాల్యాద్రి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

స్త్రీ విద్యతోనే సమాజాభివృద్ధి

చేవూరు(గుడ్లూరు),న్యూస్‌టుడే: స్త్రీవిద్య వ్యాప్తికి పాటుపడిన సావిత్రిబాయిపూలే నేటి సమాజానికి ఆదర్శమని చేవూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక పాఠశాలలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. స్త్రీ విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని పూలే గుర్తించిందన్నారు. గుడ్లూరు ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి హెచ్ఎం కమల్‌కుమార్, ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు మల్లీశ్వరి, పద్మావతి, సులోచన, వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం: మండలంలోని అన్ని పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. లింగసముద్రం, పెదపవని, కస్తూర్బాగాంధీ పాఠశాలలో పూలే చిత్రపటానికి మహిళా ఉపాధ్యాయినులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయినులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రవాసాంధ్రుడు డాక్టర్ కొప్పనాధం వెంకటేశ్వరరావు, సర్పంచి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సూర్యప్రకాశరావు, కోటేశ్వరరావు, సజనా, బీటీఏ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కరేడు, (ఉలవపాడు): పూలే జయంతిని పురస్కరించుకొని బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరేడు కేజీబీవీ గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రత్యేకాధికారిణి జరీనా, బహుజన టీచర్సు నాయకులు ప్రభాకర్, సురేష్, శ్రీనివాసులు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కలవళ్ల(వలేటివారిపాలెం): దేశంలో స్త్రీ విద్యను నిషేధించిన రోజుల్లో స్త్రీలకు చదువు నేర్పించేందుకు పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందని మోడల్ పాఠశాల ఉపాధ్యాయుడు టీవీ రమణరాజు అన్నారు. పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కందుకూరుగ్రామీణం, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి. అనూరాధ అన్నారు. పాఠశాలలో బుధవారం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయనిని సన్మానిస్తున్న సహచరులు



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న రాజేశ్వరాచారి, బీవీ రమణ



పెదపవని ఉన్నత పాఠశాలలో పూలేకు నివాళి

రాత పుస్తకాల పంపిణీ

పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం పేద విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేసినట్లు జాతీయ బీసీ ప్రజా చైతన్య వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.రాజేశ్వరాచారి తెలిపారు. స్థానిక మార్కెట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మ వెల్ఫేర్ అధ్యక్షుడు బీవీ రమణ, వసంతలక్ష్మి, నూతలపాటి రమేష్, కె.మోహన్‌రావు, బి.నారాయణ, మాల్యాద్రి పాల్గొన్నారు. గుడ్లూరు మండలం అడవిరాజుపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎమ్ మాలకొండయ్య ఆధ్వర్యంలో బుధవారం పూలే జయంతి నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఖాదర్‌బాషా, నాగేశ్వరరావు, మనోహార్, పద్మకిషోరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

కందుకూరు	:	70939 81624
కందుకూరు గ్రామీణం	:	99126 10809
గుడ్లూరు	:	80085 74112
లింగసముద్రం	:	80085 74109
వలేటివారిపాలెం	:	80089 02892
ఉలవపాడు	:	80085 74111

తెరపై ఈనాడు

రాజ్..: 2 కంట్రీస్, **యువరాజ్:** సాఖి, **కోటేశ్వర:** ఒక్క క్షణం, **ప్రశాంతి:** ప్రాజెక్టు జడ్, **రాఘువ మల్టీప్లెక్స్:** 1.. ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి), 2; హలో

కూరగాయల ధరలు

కందుకూరు: స్థానిక రైతుబజారులో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి...
టమోటా రూ.08, కాకర రూ.14, వంకాయలు రూ.18, బెండకాయలు రూ.22, కాకరకాయలు రూ.16, పచ్చిమిర్చి రూ.18, బీరకాయలు రూ.36, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.60, దొండకాయలు రూ.20, కాలీఫ్లవర్ రూ.32, క్యాబేజి రూ.45, ఉర్లగడ్డలు రూ.16, చామగడ్డలు రూ.34, దోసకాయలు రూ.15, మునగకాయలు రూ.70, సొరకాయ రూ.10, కీరదోసకాయ రూ.15, ఆకుకూర కట్ట రూ.05

పేదలకు భరోసా చంద్రన్న బీమా

చినపవని(లింగసముద్రం),న్యూస్‌టుడే: పేదలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు అన్నారు. గ్రామానికి చెందిన షేక్ జిలానీ ఇటీవల మృతి చెందగా.. బాధిత కుటుంబానికి బుధవారం తక్షణ సాయంగా రూ.5వేలు అందజేశారు. మిగిలిన రూ.1.95 లక్షలను త్వరలోనే జిలానీ భార్య ఖాతాలో జమ చేస్తామని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఆదెన్న, ఎంపీటీసీ సభ్యుడు నరసింహారావు, తెదేపా మండల బాధ్యుడు వీరబాబు, ఏపీఎం మధు, బీమా మిత్రా జయమ్మ పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న దృశ్యం

సమాన పనికి సమాన వేతనమివ్వాలి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న న్యాయస్థానం ఉత్తర్వులను అమలు చేయాలని విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్యవేదిక డివిజన్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక డీఈఈ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు రూ.10 లక్షల ఇవ్వాలన్నారు. తమిళనాడు, తెలంగాణ తరహాలో ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. అనంతరం కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. నాయకులు యు.సుధాకర్, నాయబ్‌రసూల్, జిల్లా సహాయ కార్యదర్శి డి.రవికుమార్‌లు మద్దతు తెలిపారు. డివిజన్ నాయకులు జగదీష్, వెంకట్, సురేష్, శ్రీను, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఒప్పంద విద్యుత్తు కార్మికులు

మంద కృష్ణ అరెస్టుకు నిరసన

గుడ్లూరు, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కార్యకర్తలు గుడ్లూరులో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల బాధ్యుడు దివాకర్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ నుంచి బస్టాండు కూడలి వరకు కేసీఆర్ దిష్టి బొమ్మను ఊరేగించారు. అనంతరం బస్టాండు కూడలిలో దహనం చేశారు. శాంతియుతంగా దీక్ష చేస్తున్న మంద కృష్ణను కేసీఆర్ అరెస్టు చేయడం మాదిగలను చులకనగా చూడటమేనన్నారు. రాబోయే కాలంలో కేసీఆర్‌కు గుణపాఠం చెబుతామంటూ నినాదాలు చేశారు. ఎంపీటీసీ సభ్యుడు విజయ్‌కుమార్, చేవూరి జయపాల్, ప్రకాశం, ఎర్రబ్బాయి, ధనరాజ్, జీవన్‌బాబు, ఎలీషా, సుందరం పాల్గొన్నారు.



కేసీఆర్ దిష్టిబొమ్మను ఊరేగిస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

క్రీడాకారులకు అభినందన

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: కందుకూరులోని టీఆర్ఆర్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన కస్తూర్బా గాంధీ బాలికల డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో వలేటివారిపాలెం కేజీబీవీ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారని విద్యాలయ ప్రత్యేకాధికారి గోవర్ధిని తెలిపారు. త్రైక్వాండో పోటీల్లో కె.చందన, మేఘన, బి.మణి, ఎం.శృతి, హై జంప్‌లో నాలుగో స్థానంలో ఎస్తేరు రాణి, 200 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానంలో మణి, కబడ్డీలో రన్నర్‌గా జడ శిరీష బృందం నిలిచి మంచి ఆట తీరును కనబరిచారని ఆమె వివరించారు. బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో క్రీడాకారులను, పీఈటీలను ఉపాధ్యాయురాలు అభినందించారు.



క్రీడాకారులతో ప్రత్యేకాధికారి గోవర్ధిని

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 35389
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

గ్యాస్ సమాచారం

కందుకూరు: స్థానిక లక్ష్మీవెంకటేశ్వర గ్యాస్ ఏజన్సీలో ఈ నెల 3 వరకు నమోదు చేసుకున్న పట్టణం, మండలంలోని వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

కందుకూరు

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ
వంటి శుభసందర్భాలకు ఈనాడులో
తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
వివరాలకు సంప్రదించండి : కందుకూరు
9701112824, 8008709901, 8008709902

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం


చినపవనిలో రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే


చినపవనిలో సభకు హాజరైన ప్రజలు


దప్పళంపాడులో పశువైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి



అవగాహన ర్యాలీ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

చినపవని(లింగసముద్రం),న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రభుత్వ ధ్యేయమని కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు అన్నారు. చినపవనిలో బుధవారం 'జన్మభూమి-మా ఊరు' గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పంటల బీమా పథకం కింద సాగు చేసిన పైర్లు వివరాలను బీమా చేయించుకోవాలని సూచించారు. సోమశిల జలాలను రాళ్లపాడు జలాశయానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని వివరించారు. గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకుంటే సరిపోదని, పరిశుభ్రత పాటిస్తేనే వ్యాధులు దరి చేరవని సూచించారు. అనంతరం అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కె.ఆదెన్న, నోడల్ అధికారి నాగభూషణశర్మ, మండల ప్రత్యేకాధికారి కె.ఎన్.రమేష్, ఉపతహసీల్దార్ టి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు నరసింహారావు, తెదేపా మండల బాధ్యుడు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు..

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని 'జన్మభూమి-మాఊరు' నోడల్ అధికారి నాగభూషణశర్మ తెలిపారు. పెదపవని పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహాలక్ష్మి మాట్లాడుతూ.. పేదలకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కలిపిస్తుందన్నారు. అనంతనం సర్పంచి నాయబ్ రసూల్ చేతుల మీదగా పింఛన్లు, రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ప్రభావతి, ప్రత్యేకాధికారి రమేష్, వార్డన్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ఆరోగ్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

పరకొండపాడు,దప్పళంపాడు(గుడ్లూరు),న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పరకొండపాడు సర్పంచి బసవయ్య అన్నారు. పరకొండపాడు, దప్పళంపాడులో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. 72 మంది విద్యార్థులకు ఉపకార వేతనాల కింద రూ.76,400 అందజేసినట్లు ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచి మమత, కార్యదర్శి రాజయ్య పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యను పరిష్కరించాలి

మన్నేటికోట, (ఉలవపాడు), న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే పోతుల రామారావు విద్యుత్ ఏఈ జడ్డయ్యను ఆదేశించారు. లేదంటే మరో కాంట్రాక్టరును నియమించుకోవాలని మన్నేటికోటలో జరిగిన గ్రామసభలో ఆయన ఏఈకి సూచించారు. ఇంతకు ముందు గ్రామంలో ఉన్న వ్యవసాయ విద్యుత్ పరివర్తకాల స్థానంలో నెల రోజుల కిందట మూడు, ఐదు కనక్షన్ల సామర్థ్యం గల పరివర్తకాలను అమర్చారు. మోటార్ల కనక్షన్లు తొలగించిన గుత్తేదారు వాటిని బిగించకుండా వదిలేయడంలో పాటు మరికొందరికి పరివర్తకాలు అమర్చకుండానే వెళ్లిపోయాడు. దీనిపై గ్రామస్థులు సభలో ఏఈని నిలదీశారు. వెంటనే గుత్తేదారును పిలిపించిన ఏఈ మోటార్లకు కనక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే తాగునీటి సమస్య, గృహనిర్మాణశాఖ, మరుగుదొడ్ల నిర్మాణ పనుల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు మండల ప్రత్యేకాధికారి అహ్మద్‌రఫీ , సర్పంచి సత్యన్నారాయణ, ఎంపీపీ చిన్నమ్మి, జడ్పీటీసీ పద్మావతి, తహసీల్దార్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ...

ఉలవపాడు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు మేరీరాణి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులు 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమంపై ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నూకవరం, నేకునాంపురం(వలేటివారిపాలెం), న్యూస్‌టుడే: జన్మభూమి ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేకునాంపురం సర్పంచి కంచర్ల ప్రకాశరావు అన్నారు. నేకునాంపురం, నూకవరం గ్రామాల్లో బుధవారం ఎంపీడీవో విజయశేఖర్, తహసీల్దార్ సుబ్బారావుల ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా నూకవరం మాజీ సర్పంచి యలమంద మాట్లాడుతూ.. పేదల సంక్షేమం సంతృప్తే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలకు చుండి చెర్లోపాలెం రక్షత పథకం నుంచి తాగునీరు సక్రమంగా రావడం లేదని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విక్టోరియా రాణి ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు సుబ్బారావు, వెలుగు ఏపీఎం లాజర్, గృహనిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాసరావు, ఎస్సీ, బీసీ వసతి గృహాల అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ ఏడీ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో..

కందుకూరుగ్రామీణం,న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని మైనింగ్ ఏడీ, మండల ప్రత్యేకాధికారి డా.రామచంద్రరావు అన్నారు. పాలూరుదొండపాడు, శ్రీరంగరాజపురంలో జన్మభూమి మాఊరు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్‌లు అందచేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఎంపీపీ జి.అనూరాధ, ఎంపీడీవో జి.హనుమంతరావు, సర్పంచి వెంకారెడ్డి, ఏవో అబ్దుల్‌రహీం, ఏపీవో సుభాషిణి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

- శ్రీరంగరాజపురంలో ఉప తహసీల్దార్ వీరారెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జన్మభూమి కమిటీ సభ్యులు శ్రీనివాసులు, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.
- పట్టణంలోని 5,6,7,8 వార్డుల్లో కమిషనర్ శ్రీనివాసన్ ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. జన్మభూమి ప్రత్యేకాధికారి కె.బ్రహ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ దివి లింగయ్యనాయుడు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న మైనింగ్ ఏడీ డా.రామచంద్రరావు

నీటి మళ్లింపునకు యత్నం

లింగసముద్రం, న్యూస్‌టుడే: రాళ్లపాడు జలాశయం కుడి కాలువ పరిధిలోని సత్యనారాయణపురం వద్ద కొంత భాగానికి నీరు చేరుకోక పోవడంతో రహదారి పగుల గొట్టి పైపులు ఏర్పాటు చేశారు. చినపవనికి వెళ్లే బ్రాంచి కాలువ నుంచి జంగాలపల్లి, సత్యనారాయణపురం, చినపవని పరిధిలోని ఆయకట్టు భూములకు నీరు సక్రమంగా వెళ్లలేదు. దీంతో రైతులు పొక్లెయిన్లతో రహదారిని తొలగించి పైపులు ఏర్పాటు చేశామన్నారు.


రోడ్డును పగుల గొట్టి పైపులు వేస్తున్న దృశ్యం

20 మద్యం సీసాల స్వాధీనం

గుడ్లూరు, న్యూస్‌టుడే: స్థానిక సినిమా హాలు రహదారిలోని అక్షయ హోటల్‌లో మద్యం అమ్మకాలు చేస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు బుధవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ సీఐ జనార్దన్, ఎస్ఐ పోలారావుల ఆధ్వర్యంలో బృందం హోటల్‌ను తనిఖీ చేయగా 20 మద్యం సీసాలు లభించాయని కందుకూరు ఎక్సైజ్ సీఐ కృష్ణారావు తెలిపారు. ప్రధాన మద్యం దుకాణం మూసివేసి ఉండగా ఈ హోటల్‌లో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు గుర్తించి తనిఖీలు నిర్వహించామన్నారు..

ఎస్సీలపై దాడిని ఖండించాలి

ఉలవపాడు, న్యూస్‌టుడే: కోరేగావ్ గ్రామంలో భీమ్ కోరేగావ్ పోరాటానికి 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం నిర్వహించిన ప్రదర్శనపై దాడి చేయడాన్ని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.మోహన్ ఖండించారు. ఎస్సీలపై జరుగుతున్న మతోన్మాదుల దాడులకు నిరసనగా ఎస్సీలు, ప్రజాస్వామిక శక్తులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

క్రీడల్లోనూ ప్రతిభ హర్షణీయం

కనమళ్ల(సింగరాయకొండ గ్రామీణం): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నూరాణించడం ఆనందంగా ఉందని మలినేని కళాశాల ఛైర్మన్ డా.మలినేని లక్ష్మయ్య అన్నారు. ఈనాడు ఛాంపియన్ క్రికెట్‌లో రన్నరప్‌గా నిలిచిన జట్టు సభ్యులకు బుధవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు డైరెక్టర్ పూర్ణచంద్రరావు పీడీలు సుబ్బారావు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాదుస్తుల వితరణ

విప్పగుంట(పొన్నలూరు), న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యకమిటీ అధ్యక్షుడు దేపూరి కొండలరావు రూ.12 వేల విలువైన క్రీడాదుస్తులు వితరణగా ఇచ్చారు. హెచ్‌ఎం శివరామకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో దాత విద్యార్థులకు వీటిని అందజేశారు. దాతల సహకారంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయన్ను దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త వ్యక్తులు కనిపిస్తే తెలపాలి

పాకల(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: తీరంలో కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే మెరైన్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై శివకుమార్ తెలిపారు. తీరం వెంబడి బుధవారం ప్రత్యేక డ్రిల్ బుధవారం నిర్వహించారు. సిబ్బందితో కలిసి స్థానిక మత్స్యకారులకు, వేటకు వెళ్లే వారికి సూచనలు చేశారు.


మత్స్యకారులకు సూచనలు చేస్తున్న మెరైన్ ఎస్సై

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొండపి, న్యూస్‌టుడే: కొండపిలో బుధవారం సాయంత్రం సమయంలో సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న మద్దులూరు రోడ్డులో ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో కింద పడి వాహనంపై ఉన్న వారికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెదకండ్లగుంటకు చెందిన కె.చిన్నకొండయ్య మరొకరితో కలిసి ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో చినకొండయ్యకు తలకు, చేతులకు గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఒంగోలు ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.


చిన్నకొండయ్యకు చికిత్స చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

కనిగిరి

98 క్వాలిఫైడ్ అభ్యర్థులందరికీ ఉద్యోగాలు

కనిగిరి, న్యూస్‌టుడే: అందరికి ఉద్యోగాలు వస్తాయని 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.కొండారెడ్డి పేర్కొన్నారు. కనిగిరి పట్టణంలో బుధవారం 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల సమావేశం నిర్వహించారు. దర్శిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో కూడా ముఖ్యంత్రికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. సంఘం నాయకులు మీరా, మురళి, చాంద్, జిలాని, నాగేశ్వరరావు, దయాకర్, భాస్కర్, ఖలీల్ పాల్గొన్నారు.

దాతల సహకారంతో గ్రంథాలయాల అభివృద్ధి

కనిగిరి: దాతలు సహకారంతో గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెన్నా పోలిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను సాంకేతికంగా తీర్చిదిద్దేందుకు కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఇంటర్‌నెట్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. దాతలు, ఎన్‌ఆర్ఐలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా విరాళాలు సేకరించి అవసరమైన పుస్తకాలు కొనుగోలు చేస్తామన్నారు. గ్రంథపాలకుడు షేక్ అహ్మద్‌షరీఫ్ ఉన్నారు.



మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

'పేదల కష్టాలు పట్టని ప్రభుత్వం'

పామూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటు శక్తులకు ఊడిగం చేస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ కార్యాలయం వద్ద బుధవారం సీపీఐ కనిగిరి నియోజకవర్గ ద్వితీయ మహాసభలు మౌలాలి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ.. సింగపూర్, లండన్‌లా రాజధాని నిర్మాణం చేపడతానంటూ ప్రపంచ దేశాలు తిరుగుతూ ప్రజాధనాన్ని సొంత ధనంలా దుర్వినియోగం చేస్తున్నారని రామకృష్ణ ధ్వజమెత్తారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్లు గడిచినా రాజధాని ప్రాంతంలో వర్షం వస్తే కారిపోయే రెండు తాత్కాలిక భవనాలు నిర్మించడం తప్ప చేసిందేమీ లేదన్నారు. సంవత్సరానికి మూడు పంటలు పండే పచ్చటి పొలాలను బీడు భూములుగా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అధికారంలోకి రాకముందు 100 రోజుల్లో విదేశాల్లో దాగి ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరి ఖాతాకు రూ.15 లక్షలు వేస్తామన్న ప్రధాని మోదీ ఇంత వరకు ఎందుకు తీసుకురాలేకపోయారని రామకృష్ణ ప్రశ్నించారు. 2జీ స్పెక్ట్రమ్, బొగ్గు కుంభకోణాలు చేసిన వారిని ఎన్నికల ముందు విమర్శించిన మోదీ ప్రభుత్వం ఇప్పుడు వారికి అండగా నిలిచిందని ఆరోపించారు. రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందుగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకయ్య, జిల్లా కార్యదర్శి అరుణ, సహాయ కార్యదర్శి ఎంఎల్ నారాయణ, నాయబ్ రసూల్, రవీంద్రబాబు, యాసిన్, పెదమస్తానయ్య, మాలకొండయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడికి నిధులు కేటాయించాలి

కనిగిరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ఆరు మండలాలకు తాగునీటి ఎద్దడి దృష్ట్యా రూ.50 లక్షల నిధులు కేటాయించాలని బుధవారం ఎమ్మెల్యే కదిరి బాబూరావు కలెక్టరు వినయ్‌చంద్‌ను కలిసి కోరారు. నియోజకవర్గంలో ఈ ఏడాది వర్షాలు పడక తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు కలెక్టరు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎస్‌పురం జడ్పీటీసీ సభ్యుడు డేవిడ్, ఎంపీపీ పెదఅల్లూరయ్య, వెలిగండ్ల తెదేపా అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, చల్లారాఘవులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరు వినయ్‌చంద్‌ను కలిసిన ఎమ్మెల్యే బాబూరావు, తెదేపా నాయకులు

పడకేసిన పారిశుద్ధ్యం

'మా వార్డుల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది.. మురుగుకాలువలు శుభ్రం చేయడం లేదు. రోడ్డుపై మురుగు పారుతోంది. జన్మభూమి గ్రామసభల్లో మమ్మలను నిలదీస్తారంటూ..' నగర పంచాయతీ సమావేశాల్లో పలువురు వార్డు సభ్యులు విన్నవించినా పాలకులు, అధికారుల్లో చలనం లేదు. పంచాయతీలో ఏ వార్డులో చూసినా చెత్తాచెదారం, మురుగు నీరు దర్శనమిస్తున్నాయి. – న్యూస్‌టుడే, కనిగిరి

- నాలుగు రోజులుగా రోడ్లపై పారుతున్న మురుగు
- ఏ వీధిలో చూసినా చెత్తా చెదారమే
- ఇదీ కనిగిరి పంచాయతీలో పరిస్థితి
- పట్టించుకోని పాలకులు



కాస్మోపాలిటిన్ క్లబ్ రోడ్డులో నిల్వ ఉన్న చెత్త



రామాలయం వీధిలో పేరుకుపోయిన మురుగు

కనిగిరి నగర పంచాయతీలో 20 వార్డులు ఉండగా 45 వేల మంది జనాభా నివసిస్తున్నారు. 70 మందికి పైగా పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు. ఏడాదికి రూ.కోటికి పైగా పారిశుద్ధ్యం మెరుగుకు ఖర్చు చేస్తున్నారు. కానీ పారిశుద్ధ్యం మెరుగుపడిన దాఖలాలు లేవు. శివారు కాలనీల్లోనూ పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. నాలుగు రోజులుగా వెంకటేశ్వర థియేటర్ ప్రాంతం, రామాలయం వీధి, చింతలపాలెం, శంఖవరం, ఇందిరాకాలనీ, కొత్తపేట తదితర ప్రాంతాల్లో రోడ్డుపై మురుగునీరు పారుతున్నా ఎవరూ పట్టించుకోక పోవడం గమనార్హం. ఇక్కడ కార్మికులు పనులు చేస్తున్నారా? లేదా అని పర్యవేక్షించే అధికారి లేకపోవడం విచిత్రం. కనీసం వార్డు సభ్యులకైనా బాధ్యత లేక పోవడం బాధాకరం. కాంట్రాక్టుల కోసం కమీషన్ల కోసం వాదులాడుకోవడం తప్ప ప్రజల బాగోగులు పట్టించుకునే పరిస్థితి వార్డు సభ్యులకు లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి పనులు చేపట్టాలని కోరుతున్నారు.



శివనగరకాలనీలో పది రోజులుగా ఇదే పరిస్థితి

వెంటనే పనులు చేయిస్తాను

రోడ్లపై మురుగునీరు పారుతున్న ప్రాంతాలను పరిశీలిస్తాం. గురువారం ఉదయం శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను పంపి పారిశుద్ధ్య పనులు చేయించి బ్లీచింగ్ చల్లిస్తాం. చెత్తాచెదారాలు తొలగింపజేస్తాం.

– కె.వి.పద్మావతి (కమిషనర్)



ఉప్పురోడ్డు వద్ద రహదారిపై..



ఆర్టీసీ డిపో వద్ద వారం రోజులుగా ఉన్న చెత్త



హెచ్‌ఎంపాడు: సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంఈవో, అధికారులు



సి.ఎస్. పురం: ఉపాధ్యాయునికి బహుమతులు పంపిణీ చేస్తున్న బాలచంద్రయ్య



కనిగిరి: మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా నాయకురాలు వయోలారాణి

మహిళా లోకానికి స్ఫూర్తి సావిత్రిబాయి పూలే

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సమాజంలో నాటి సాంఘిక దురాచాలను రూపుమాపేందుకు సావిత్రిబాయి పూలే ఎంతగానో కృషి చేశారని సి.ఎస్.పురం జడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు కె.చాలచంద్రయ్య అన్నారు. పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు నివాళి అర్పించారు. ఆమె జీవిత చరిత్ర, చేసిన కృషి గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయనులు, విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేశారు.

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని ఎంఈవో జి.పెద్దిరాజు అన్నారు. మండలంలోని హెచ్‌ఎంపాడు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయ్ పూలే జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సభలో సర్పంచి వై.వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు జీవి.సురేష్‌బాబు, కె.శేషయ్య, దేపూరి వెంకటేశ్వర్లు పాల్గొని ఆమె ఘనతను కొనియాడారు. ఆదే స్ఫూర్తితో మహిళలు, విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నారన్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయనిలకు గౌరవ సన్మానం చేశారు. హెచ్‌ఎంపాడు మాజీ సర్పంచి మురహరి నరసయ్య, వైకాపా కన్వీనర్ వై.శ్రీనివాసరెడి, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చీకటి రోశయ్య, ఛైర్మన్ కత్తి బుజ్జమ్మ, కో ఆప్షన్ సభ్యుడు మౌలాలి, పాఠశాలల ఉపాధ్యాయులు చీకటి వెంకట సుబ్బయ్య, బి.సుబ్బారావు, నాగయ్య, గౌస్ బాషా, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కనిగిరి, న్యూస్‌టుడే: భారతదేశంలో మహిళల విద్యాభివృద్ధికి పాటుపడ్డ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని యూటీఎఫ్ జిల్లా మహిళా నాయకురాలు వయోలారాణి పేర్కొన్నారు. యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం రాత్రి మహిళా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సభ్యులు షేక్ చాంద్‌బేగం, ఆదిలక్ష్మమ్మ, సరోజినిదేవి, సుష్మ, సుబ్బరత్నం, రత్నకుమారి, స్వప్న, అరుణ, పద్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు. అలాగే కనిగిరి బీటీఏ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బీటీఏ నాయకులు సిహెచ్ వెంగయ్య, ఎల్.ఆంథోని, కె.శేషయ్య, కె.రామ్మోహన్, ప్రేమ్‌కుమార్, నాగేశ్వరరావు, అల్లూరయ్య, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.రవికుమార్ మాదిగ, బీసీ సంఘం అధ్యక్షులు కె.పెద్దన్న పాల్గొన్నారు.

- తుమ్మగుంట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయనులు పివి.రమణమ్మ, బి.విజయలక్ష్మి, ఉమామహేశ్వరి, ఎంకె బేగం, గుల్జార్‌బేగంలను ప్రధానోపాధ్యాయుడు తాతాపూడి ఇస్రాయెల్ ప్రతాప్ సన్మానించారు. పట్టణంలోని ఐకిడ్స్ పాఠశాలలో హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధాయులు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

పామూరు, న్యూస్‌టుడే: ప్రతి మహిళ సావిత్రిబాయ్ పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి గురవయ్య, సర్పంచ్ డివి మనోహర్ పేర్కొన్నారు. స్థానిక కేజీబీవీ వద్ద బీటీఏ ఆధ్వర్యంలో ఆమె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ముసలయ్య, జోసఫ్, ప్రసాదు, గోవిందయ్య, తోట రమేష్, మచ్చా ప్రసాదు, తూడెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 35389
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

కనిగిరి

కూరగాయల ధరలు

టమాటా-10, మిర్చి-20, దొండ-24, బెండ-30, బంగాళదుంప-25, దోస-10, వంగ-25, క్యారెట్-40, గోరుచిక్కుడు-30, కాకర-50, చిక్కుళ్లు-60, చామదుంప-25

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ
వంటి శుభసందర్భాలకు ఈనాడులో
తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
జీఎస్‌టీ 5% అదనం
వివరాలకు సంప్రదించండి : కనిగిరి
9701112824, 8008709789, 7674014269

తెదేపా హయాంలోనే గ్రామాల అభివృద్ధి

❖ ఎమ్మెల్యే కదిరి బాబూరావు



సి.ఎస్.పురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు

అరివేముల(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: తెదేపా హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే కదిరి బాబూరావు తెలిపారు. చింతపాలెంలో పలు అభివృద్ధి పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. అరివేముల ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ.25 లక్షలు, సిమెంట్ రహదారుల నిర్మాణానికి రూ.1.49 కోట్లు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. రూ.12 లక్షల నిధులతో నిర్మించిన సిమెంట్ రహదారులు, రూ.7 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.6.40 లక్షల నిధులతో చేపట్టిన నీటిశుద్ధి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దాతల సకారంతో స్థానిక ప్రాథమిక పాఠశాలకు నిర్మించిన ప్రహరీని జడ్పీటీసీ సభ్యుడు ఎం.డేవిడ్ ప్రారంభించారు. ఎంపీపీ టి.పెదఅల్లూరయ్య, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి కదిరి ప్రకాశరావు, అరివేముల సర్పంచి పి.వెంకటయ్య, పంచాయతీరాజ్ డీఈఈ సీహెచ్.చెంచురామయ్య, ఏఈఈ షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

కనిగిరి, న్యూస్‌టుడే: మండలంలోని వంగపాడులో బుధవారం ఎంపీడీవో పి.కోదండరామయ్య ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఎవరికైనా ప్రభుత్వ పథకాలు అందకుంటే నేరుగా అర్జీల రూపంలో తెలపాలన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి సరకులు, చంద్రన్న బీమా కార్డులను అందజేశారు. ఉప తహసీల్దార్ కిశోర్‌కుమార్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రతాప్‌రెడ్డి, నాయకుడు కదిరి రమణయ్య పాల్గొన్నారు.

వెలిగండ్ల, న్యూస్‌టుడే: అర్హులకు అతీతంగా పింఛన్లు పంపిణీ చేయాలని ఎంపీపీ ముక్కు జయరామిరెడ్డి అన్నారు. పందువ, జాళ్లపాలెం గ్రామాల్లో బుధవారం ఎంపిడీవో యజ్ఞేశ్వరరావు, తహసీల్దారు చంద్రావతి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, అధికారులు రుణమాఫీ చెక్కులు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మారుమూల గ్రామాల్లో చంద్రన్న సంచార వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారానికోసారి సేవలందిస్తున్నట్లు వైద్యులు ఎం.కేశవరావు పేర్కొన్నారు. దాసళ్లపల్లి, కూటాగుండ్ల గ్రామాల్లో బుధవారం చంద్రన్న సంచార వైద్య శిబిరాలు నిర్వహించిన 90 మందికి సేవలందించారు. గ్రామాల్లో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో జ్వర పీడితులకు మందులు ఉచితంగా అందజేశారు. సిబ్బంది వరలక్ష్మి, శిరీష, మస్తాన్‌వలి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పీసీపల్లి, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని ఎంపీడీవో సురేష్ బాబు అన్నారు. వేపగుంపల్లి, వెంగళాయపల్లి గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. వెంగళాయపల్లి గ్రామసభలో తహసీల్దార్ షేక్ మౌలా షాహెబ్ పాల్గొని మాట్లాడారు. వైద్యాధికారిణి డాక్టర్ సృజన, ఎంఈవో ఎం.నరసింహారావు, పశు వైద్యాధికారి డి.నరేంద్ర, వ్యవసాయాధికారి సుచేంద్ర ప్రసాద్, సర్పంచి మాలకొండయ్య పాల్గొన్నారు.

అరివేముల(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ద్వారా ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కదిరి బాబూరావు తెలిపారు. మండలంలోని అరివేముల, ఎ.కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. మూడున్నరేళ్ల కాలంలో రూ.1500 కోట్లు నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఏకునాంపురానికి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయించాలని, సి.ఎస్.పురం పీహెచ్‌సీలో పూర్తిస్థాయిలో సిబ్బందిని, రెగ్యులర్ వైద్యాధికారులను నియమించాలని ప్రజలు కోరారు. ఎ.కొత్తపల్లిలో పక్కా గృహాలను మంజూరు చేయాలని పలువురు వినతిపత్రాలు అందజేశారు. చంద్ర బీమా పథకం కింద రావుల లక్ష్మికి రూ.1.95 లక్షల మంజూరు పత్రం, విద్యార్థులకు అభయహస్తం పథకం కింద ఉపకార వేతనాలను, నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. యువతులు వేసిన ముగ్గులను పరిశీలించారు. ఎంపీపీ టి.పెదఅల్లూరయ్య, జడ్పీటీసీ సభ్యుడు ఎం.డేవిడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కదిరి ప్రకాశరావు, గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా రాఘవులు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు టి.వి.సుబ్బారెడ్డి, మండల ప్రత్యేకాధికారి సీహెచ్.చెంచురామయ్య, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, తహసీల్దార్ వి.పుల్లారావు, సీడీపీవో బి.లక్ష్మీప్రసన్న, ఎంఈవో జె.ప్రసాదరావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభలను ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దారు జి.సావిత్రిదేవి, ఎంపిడీవో కెఎస్.మల్లికార్జునరావు కోరారు. దొడ్డిచింతల, సీతారాంపురం, దాసల్లపల్లి, కూటాగుండ్ల గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. దొడ్డిచింతల గ్రామసభలో తొమ్మిది మంది లబ్ధిదారులకు, సీతారాంపురంలో అయిదుగురు, కూటాగుండ్లలో ఇద్దరికి కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు కాగా పంపిణీ చేశారు. ప్రధానంగా దొడ్డిచింతల, కూటాగుండ్ల గ్రామాల్లో మంచినీటి సమస్య, పక్కా గృహాలు, మరుగుదొడ్డి బిల్లుల ఏర్పాటు తదితర అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేశారు. పంటనష్టం పరిహారం నిజమైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గాయం బలరామిరెడ్డి కోరారు. సర్పంచులు రెహేనా, కాటంరాజు, నాగూర్, సుజాతల ఎంపిటీసీ సభ్యురాలు వసుంధరమ్మ, ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఉప తహసీల్దారు జగదీశ్వరరావు, వైద్యాధికారులు ప్రతాపరెడ్డి, ఆర్.రమేష్, జన్మభూమి కమిటీ సభ్యులు డి.రఘునాధకాశిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, ఎస్.తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



సీతారాంపురం: ప్రజల అర్జీలు పరిశీలిస్తున్న అధికారులు

సీతారాంపురం (హనుమంతునిపాడు), న్యూస్‌టుడే: గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో తహసీల్దారు సావిత్రిదేవి, ఎంపిడీవో కెఎస్.మల్లికార్జునరావులు చంద్రన్న సంక్రాంతి కానుక సరకులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సర్పంచి ఎస్.రహేనాబేగం, జన్మభూమి కమిటీ సభ్యులు కోడిపిల్ల ఆంజనేయులు, రామిరెడ్డి, బ్రహ్మంగౌడ్, శామల వెంకటేశ్వర్లు, మురహరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

కంభాలదిన్నె(పామూరు), న్యూస్‌టుడే: కంభాలదిన్నె, బోడవాడ గ్రామాల్లో బుధవారం ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, సర్పంచి గోళ్ల మాల్యాద్రి, పువ్వాడి వెంకటేశ్వర్లు, దేవరపు మాల్యాద్రి, ఎంపీడీవో నాగభూషణరావు, తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ వాసుదేవరావు పాల్గొన్నారు.



పందువలో రుణమాఫీ చెక్కును అందజేస్తున్న అధికారులు



సిమెంట్ రహదారుల ప్రారంభ శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు



దాసళ్లపల్లి: రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు, సిబ్బంది



సీతారాంపురం: చంద్రన్న సంక్రాంతి కానుక సరుకులు అందుకుంటున్న లబ్ధిదారులు

గొర్రెల దొంగలకు రిమాండ్

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలోని బోడావులదిన్నె, సి.ఎస్.పురం గ్రామాల్లో ఇటీవల 11 గొర్రెలను దొంగిలించిన నలుగురు దొంగలను మంగళవారం అరెస్టు చేసి బుధవారం కనిగిరి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఏఎస్సై జె.శ్రీను తెలిపారు. కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామానికి చెందిన కోనేటి చిన్నయ్య, సురసుర పరమేష్, కడప జిల్లా బి.కోడూరు మండలం మూలవారిపల్లికి చెందిన పెనుగుడి నరసింహులు, కడప జిల్లా మైదుకూరు మండలం సోమయాజులపల్లికి చెందిన ఓబుగాని నాగయ్యలను కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. రిమాండ్ విధించడంతో ఒంగోలు ఉప కారాగారానికి తరలించినట్లు పేర్కొన్నారు.

తెరపై ఈనాడు

కనిగిరి: సుదర్శన్- హలో, శ్రీనివాస- ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), **పామూరు:** శేషమహల్: ఎంసీఏ(మిడిల్‌క్లాస్ అబ్బాయి), కేవీ సినీమ్యాక్స్: 2 కంట్రీస్

నీరు సరఫరా చేయడం లేదంటూ మహిళల నిరసన



జన్మభూమి గ్రామసభలో ఛైర్మన్ చినమస్తాన్, కమిషనర్ పద్మావతిని నిలదీస్తున్న మహిళలు

కనిగిరి, న్యూస్‌టుడే: ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశామని రూ.లక్షలు బిల్లులు చేసుకుని జేబులు నింపుకుంటున్నారు తప్ప ఒక్క చుక్క నీటిని సరఫరా చేయలేదంటూ.. నగర పంచాయతీలోని 3, 4 వార్డుల మహిళలు ఖాళీబిందెలతో ఛైర్మన్ చినమస్తాన్, కమిషనర్ కేవీ పద్మావతిలను నిలదీశారు. నగర పంచాయతీలోని 3, 4 వార్డుల్లో బుధవారం గ్రామసభ నిర్వహించారు. తొలుత ఛైర్మన్ షేక్.చినమస్తాన్ ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తుండగా.. తెదేపా నాయకులు ఏనుగు శ్రీనివాసరెడ్డి, బారాయిమామ్ ఆధ్వర్యంలో 100 మందికిపైగా మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన ఛైర్మన్ చినమస్తాన్ వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయిస్తానని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. వైస్ ఛైర్మన్ వివి.మనోహరరావు, వార్డు సభ్యుడు షేక్ ఫయాజ్, ఎస్ఐ యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల జయప్రదానికి వినతి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: కనిగిరిలో ఈ నెల 8 నుంచి 10 వరకు నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు సి.ఎస్.పురం గ్రామంలోని పలు వీధుల్లో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ గ్రామ కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సి.ఎస్.పురంలో ట్యాంకర్లు ద్వారా తాగునీటిని సరఫరా చేసిన ట్యాంకర్ల యజమానులకు త్వరితగతిన బిల్లుల చెల్లింపులను చెల్లించాలని కోరారు. ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించి విరాళాలు సేకరించారు. నాయకులు నారాయణ, రమణమ్మ, సుబ్బయ్య, రత్నం, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం బడ్జెట్‌లో అధిక నిధులను కేటాయించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎస్డీ హనీఫ్ కోరారు. గ్రామంలోని నారాయణస్వామి దుకాణ సముదాయంలో ఎస్.తిరుపతిరెడ్డి అధ్యక్షతన సీపీఎం శాఖ కార్యదర్శుల సమావేశాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. పశ్చిమ ప్రకాశం అభివృద్ధి చేస్తామని పాలకులు చెప్పిన మాటలు అమలు కాలేదన్నారు. వలసలు అరికట్టాలంటే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికావాలన్నారు. ఈ నెల 8 నుంచి 10 వరకు కనిగిరిలో జరిగే సీపీఎం జిల్లా మహాసభల్లో ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి తీర్మానాలు చేసి పోరాటాలకు ప్రజలను సిద్ధం చేస్తామన్నారు. పార్టీ మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి, ఖాజావలి, రత్నం, అజీజ్‌బాషా, నారాయణ, బి.జ్ఞానరాజు, సుబ్బయ్య, రమణమ్మ, పాల్గొన్నారు.

కొండపి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చౌటపాలెం(పొన్నలూరు), న్యూస్‌టుడే: మండలం చౌటపాలెంలోని విద్యుత్తు ఉపకేంద్రంలో గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక మరమ్మతులు జరుగుతాయని ఏఈ సాంబశివరావు తెలిపారు. కావున ఉపకేంద్రం పరిధిలోని విప్పగుంట, పెదవెంకన్నపాలెం, లింగంగుంట, చెంచుపాలెం, మాలెపాడు, తిమ్మపాలెం, సుంకిరెడ్డిపాలెం, చెరుకూరు, ముండ్లమూరివారిపాలెం గ్రామాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు.

క్రీడల్లోనూ రాణించడం హర్షణీయం

కనమళ్ల(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించడం ఆనందంగా ఉందని మలినేని కళాశాల ఛైర్మన్ డా.మలినేని లక్ష్మయ్య అన్నారు. ఈనాడు ఛాంపియన్ క్రికెట్‌లో రన్నరప్‌గా నిలిచిన జట్టు సభ్యులకు బుధవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు డైరెక్టర్ పూర్ణచంద్రరావు పీడీలు సుబ్బారావు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వాణిశ్రీ

ఆరోగ్య పథకాలపై విద్యార్థులకు అవగాహన

కొండపి, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యశాల ద్వారా ప్రజలకు అందే ఆరోగ్య పథకాలపై డాక్టర్ వాణిశ్రీ విద్యార్థులకు వివరించారు. బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపల్ ఎస్.ధర్మారావుతో కలిసి ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ వైద్య సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జన్మభూమి కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు ఎం.వెంకటేశ్వర్లు వర్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● **మర్రిపూడి, న్యూస్‌టుడే:** జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. కళాశాల పిన్సిపాల్ రామాచారి ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు ప్రదర్శన ఏర్పాటుచేయటంతో పాటు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రంగయ్య, కరిముల్లా, నాయక్, అల్లూరయ్య పాల్గొన్నారు.



ప్రదర్శనగా వస్తున్న విద్యార్థులు,అధ్యాపకులు

ప్రచార చిత్రాలతో చిక్కులు!

- ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీల ఏర్పాటు
- రద్దీ ప్రదేశాల్లో అడ్డంగా ఉండటంతో ప్రజలకు తప్పని అవస్థలు

సింగరాయకొండ, న్యూస్‌టుడే

తమ నాయకులపై అభిమానాన్ని చూపడానికి కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు ఫ్లెక్సీలనే అస్త్రాలుగా వినియోగిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఫలితంగా జంట పంచాయతీల్లో ప్రధాన రహదారులు ప్రచార చిత్రాలతో నిండిపోయాయి. సందర్భం ఏదైనా అభిమాన నాయకుల మెప్పు పొందటానికి వారి అనుచరులు మాత్రం ఇష్టారాజ్యంగా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలనే తేడా లేకుండా ఎవరికి వారు రోడ్ల వెంబడి కర్రలతో వీటిని ఏర్పాటు చేయడంతో ఎప్పుడు వాటి వల్ల ప్రమాదాలు జరుగుతాయోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

అనుమతులు లేకుండా...

ప్రచార చిత్రాలు ఏర్పాటు చేయాలంటే పంచాయతీ అనుమతి పొందాలి. ఏర్పాటు చేసే ప్రాంతం వివరాలతో నిర్వాహకులు రాతపూర్వకంగా అధికారులకు దరఖాస్తు అందించాలి. వారు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకొంటారు. అనుమతులు వచ్చినా తరవాత కేవలం ఏడు రోజుల మాత్రమే వాటిని ఆయా ప్రాంతంలో ప్రదర్శించాలి. కానీ సింగరాయకొండ, మూలగుంటపాడు గ్రామాల్లో ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదు. నాయకులు రాత్రికి రాత్రే భారీ స్థాయి ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. వ్యాపారాలు నిర్వహించే వారిలో కొంతమంది తమ ప్రకటనలను ప్రజలకు తెలియజేయటానికి ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకొంటున్నారు.

ప్రమాదాలకు కారకాలుగా...

ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కర్రల సాయంతో ప్రదర్శిస్తున్న ఈ ప్రచార చిత్రాలు గాలి వీచిన సందర్భాల్లో విరిగి జనంపై పడుతున్నాయి. గతంలో ఓ నాయకునికి శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ ఈదురు గాలులకు ప్రజలపై పడి ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన పట్టణ ప్రజలకు విధితమే. భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన వాటిని గమనిస్తూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ట్రంకురోడ్డులో ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చూస్తూ రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి స్వల్ప గాయాలవడం సమస్య తీవ్రతను చెప్పకనే చెబుతోంది.

రాజకీయ వైషమ్యాలకు...

అభిమాన నాయకుల అభిమానాన్ని పొందడానికి ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల వల్ల రాజకీయ వైషమ్యాలు సంతరించుకుంటున్నాయి. ఇటీవల జిల్లాలోని కందుకూరు, అద్దంకి ప్రాంతాలలో ప్రచార చిత్రాల రగడ జరిగిన సంగతి తెలిసిందే. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో అటువంటివి జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బస్‌స్టాప్‌లు కనిపించకుండా...

ప్రయాణికుల సౌకర్యార్థం రహదారుల కూడలిలో నిర్మించిన బస్‌స్టాప్‌లు ఫ్లెక్సీలతో నిండిపోయి నిరుపయోగంగా మారాయి. పట్టణంలోని పోలీసు స్టేషన్, పాత సిండికేట్ బ్యాంకు ఎదురు, కందుకూరు రోడ్డు కూడలిలో ప్రయాణికులు వేచి ఉండేందుకు వీలుగా సింగాయకొండ పంచాయతీ అధికారులు బస్‌స్టాప్‌లను ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం అవన్నీ ప్రయాణికులకు కన్నా నాయకులకు ఉపయోగపడుతున్నాయి. నాయకుల శుభాకాంక్షల ప్రకటనలతో అవన్నీ నిండిపోయాయి.



బస్ స్టాండ్‌నకు ప్లెక్సీలు ఏర్పాటు చేసిన దృశ్యం

నిబంధనలు కఠినతరం చేయాలి



పట్టణంలో ఏర్పాటు చేస్తున్న ప్రచార చిత్రాల వల్ల ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి. వాటి ఏర్పాటుకు అవసరమైన నిబంధనలను కచ్చితంగా అమలు చేయటానికి అధికారులు చొరవ చూపాలి. రెండు పంచాయతీల్లో దాదాపు 100 వరకు రహదారుల వెంట ఉన్నాయి. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వాటిని వెంటనే తొలిగించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

- సయ్యద్ జిలానీ బాషా, అంతర్జాతీయ మానవహక్కుల సంఘం జిల్లా ఛైర్మన్

అనుమతి తప్పనిసరి

- ఎల్.బ్రహ్మయ్య,
ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ, సింగరాయకొండ

ఫ్లెక్సీలు వల్ల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వీటిని ఏర్పాటు చేసే వారు ఆయా పంచాయతీల నుంచి అనుమతి తప్పక తీసుకోవాలి. నిబంధనలు పాటించకపోతే వెంటనే వాటిని తొలిగిస్తాం.

పూలే స్ఫూర్తితో మహిళలు రాణించాలి

టంగుటూరు, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను అందించడానికి ఎంతో కృషి చేశారని దళిత రైట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ తెలిపారు. స్థానిక కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం పలు కుల సంఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బుద్ధకోటి, సురేంద్ర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జమ్ములపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో కూడా పూలే జయంతి వేడుకలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పీటర్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

● **కొండపి, న్యూస్‌టుడే:** స్త్రీ విమోచనకు కృషి చేసిన తొలి మహిళా కిరణం సావిత్రిబాయి పూలే అని డీబీఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.కోటయ్య అన్నాడు. బుధవారం ఆమె 187వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీటీఏ జిల్లా అధ్యక్షుడు ఎం.మాధవరావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఇలవర ప్రధానోపాధ్యాయురాలు అనుపమ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బీటీఏ డైరీలను ఆవిష్కరించారు.

● **సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే:** సావిత్రి బాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని మండల ప్రత్యేకాధికారి జెన్నమ్మ అన్నారు. ఊళ్లపాలెం ఉన్నతపాఠశాలలో పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయని శారదను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జమీవుల్లా, ఎంఈవో బి.శివన్నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసులు, ఉపాధ్యాయనులు పాల్గొన్నారు.

● **చౌటపాలెం(పొన్నలూరు), న్యూస్‌టుడే:** దేశంలో మొదటి ఉపాధ్యాయినిగా గుర్తింపుపొందిన సావిత్రిబాయి పూలేను నేటి యువ ఉపాధ్యాయనులు ఆదర్శంగా తీసుకోవాలని హెచ్‌ఎం మహేష్ అన్నారు. మండలంలోని చౌటపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆమె చిత్రటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయని శైలజను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. సావిత్రీబాయి పూలేజయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం కాటా వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

● **సోమరాజుపల్లి(సింగరాయకొండ), న్యూస్‌టుడే:** భారత తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే బాటలో ఉపాధ్యాయులందరూ పయనించాలని పీఎన్‌సీఏ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎన్.గీతారాణి సూచించారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన పూలే 187వ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని కళాశాల దత్తత గ్రామమైన సోమరాజుపల్లెలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

● **సింగరాయకొండ, న్యూస్‌టుడే:** ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బామ్‌సెప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ జాతీయ కార్యదర్శి చింతల శ్రీకాంత్ పాల్గొన్నారు. విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాస పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్.ఎం.జయ, డా.నిరంజన్, యరమాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



సోమరాజుపల్లి: పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న గీతారాణి తదితరులు



చౌటపాలెంలో ఉపాధ్యాయనిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



కొండపి: సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



టంగుటూరు: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దళిత నాయకులు

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 50837
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 97011 12824
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

కొండపి

తెరపై ఈనాడు

సింగరాయకొండ: ప్రశాంతి: ఎంసీఏ, **శాంతి:** ఒక్క క్షణం, **ఒంగోలు:** రత్నమహల్– ఒక్క క్షణం, జుమంజి, **గోరంట్ల కాంప్లెక్స్**- ఒక్క క్షణం, మళ్లీ రావా, ప్రోజెక్ట్ జడ్, టైగర్ జిందా హై, జుమంజి, **గోపి**- ఎంసీఏ, **సరోజ్‌మయూరి**- 2 కంట్రీస్, **తులసీరామ్**- ప్రోజెక్ట్ జడ్, **సత్యం**- హలో, **జయరామ్**- గరుడవేగ

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ
వంటి శుభసందర్భాలకు ఈనాడులో
తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
జీఎస్‌టీ 5% అదనం
వివరాలకు సంప్రదించండి : కొండపి
9701112824, 8008709902, 8008709909

క్రీడాదుస్తుల వితరణ

విప్పగుంట(పొన్నలూరు), న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యకమిటీ అధ్యక్షుడు దేపూరి కొండలరావు రూ.12 వేల విలువైన క్రీడాదుస్తులు వితరణగా ఇచ్చారు. హెచ్‌ఎం శివరామకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో దాత విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయన్ను దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే.. 'జన్మభూమి' ధ్యేయం



మద్దిపూడి: ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఈ-పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్, జన్మభూమి ప్రత్యేకాధికారి, అధికారులు, నాయకులు



టంగుటూరు: మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రశేఖర్



జరుగుమల్లి: చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎంపీపీ పద్మావతి

వెన్నూరు, కట్టుబడిపాలెం(కొండపి), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే - జన్మభూమి మా ఊరు ధ్యేయమని ఏఎంసీ ఛైర్మన్ జీ.రామయ్య అన్నారు. బుధవారం ఆయన మండలంలోని వెన్నూరు కట్టుబడిపాలెం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ-పాస్ పుస్తకాలను జన్మభూమి ప్రత్యేకాధికారి అనిల్ కుమార్ మౌర్యతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు సామూహిక సీమంతాలు నిర్వహించారు. వెన్నూరులో వివిధ సమస్యలపై 16 అర్జీలు, కట్టుబడిపాలెంలో పాఠశాలకు వాడుకు నీరు రావడం లేదని ఒక్క అర్జీ వచ్చాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ డి.రత్తమ్మ, ఎంపీడీవో ఎ.ప్రభాకర్, తహసీల్దారు శ్రీశిల్ప, సీడీపీవో కె.కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు కె.అనురాధ, సర్పంచి పీ.కోటమ్మ మండలస్థాయి అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వల్లూరు(టంగుటూరు), న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే తెదేపా ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని వల్లూరు, వాసేపల్లిపాడు గ్రామాల్లో బుధవారం జరిగిన 5వ విడత జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు శైలజ, సర్పంచులు రవిబాబు, చుండి సుబ్బమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు, విజయకుమార్, శ్రీను, ఎంపీడీవో హనుమంతురావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, పలువురు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

చిర్రికూరపాడు, ఎడ్లూరపాడు(జరుగుమల్లి), న్యూస్‌టుడే: అర్హులందరికీ తెదేపా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందజేస్తున్నట్లు ఎంపీపీ పోటు పద్మావతి అన్నారు. మండలంలోని చిర్రికూరపాడు, ఏడ్లూరపాడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు గాలి పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ సువర్ణరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పోకూరి రవీంద్ర, నరాల సోమయ్య, సర్పంచులు కృపావతి, సరోజనమ్మ, ఎంపీటీసీ సభ్యులు వెంకట నరసయ్య, వర్రసాద్, జిల్లా డెయిరీ డైరెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాకర్ల(మద్దిపూడి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని సహకారసంఘం అధ్యక్షుడు శ్రీనువాసులు అన్నారు. మండలంలోని పన్నూరు, కాకర్ల గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమపథకాలను వివరించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంకాంత్రి కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కాకర్ల జిల్లా పరిషతు ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ, ముగ్గులు, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. జన్మభూమి లోగోతో బాలికలు వేసిన ముగ్గు ఆకట్టుకుంది. గ్రామసభలో జడ్పీటీసీసభ్యులు తూళ్లూరి నరసింహరావు, వీరనారాయణ, ఈవోఆర్డీ రాజశేఖర్, వ్యవసాయాధికారి మధుబాబు, శ్రీనువాసులు, కృష్ణారెడ్డి, బ్రహ్మం, వెంకటరెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

అగ్రహారం, తిమ్మపాలెం(పొన్నలూరు), న్యూస్‌టుడే: పథకాల అమలులో అవినీతికి తావులేని పాలన ఒక్క చంద్రబాబుకే సాధ్యమని ఎంపీపీ మండవ వీరకుమారి అన్నారు. మండలంలోని అగ్రహారం, తిమ్మపాలెం గ్రామాల్లో బుధవారం జరిగిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, బాలామృతం, చంద్రన్న సంక్రాంతి సరకులు అందజేశారు. పలువురు విద్యార్థులకు వెలుగుపథకంకద్వారా మంజూరైన ఉపకారవేతనాలు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, సర్పంచులు రామాంజనేయులు, విజయకుమారి, ఎంపీటీసీ సభ్యులు పలనాటి వెంకటేశ్వరరెడ్డి, చొప్పర వరలక్ష్మి మండల తెదేపా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారిగా నియమితులైన అటవీశాఖాధికారి కె.మౌర్య తిమ్మపాలెంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని పరిశీలించారు.



పొన్నలూరు: బాలామృతం అందజేస్తున్న ఎంపీపీ, తదితరులు



సింగరాయకొండ: మాట్లాడుతున్న సర్పంచి కుంభా నాగమణి

సింగరాయకొండ, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా రెండోవ రోజు ఆరోగ్యం-ఆనందం అనే అంశంపై మండలంలోని అన్నీ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. సింగరాయకొండ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి కుంభా నాగమణి ఆధ్వర్యంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త వ్యక్తులు కనిపిస్తే తెలపాలి



మత్స్యకారులకు సూచనలు చేస్తున్న మెరైన్ ఎస్సై

పాకల(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: తీరంలో కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే మెరైన్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై శివకుమార్ తెలిపారు. తీరం వెంబడి బుధవారం ప్రత్యేక డ్రిల్ బుధవారం నిర్వహించారు. సిబ్బందితో కలిసి స్థానిక మత్స్యకారులకు, వేటకు వెళ్లే వారికి సూచనలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొండపి, న్యూస్‌టుడే: కొండపిలో బుధవారం సాయంత్రం సమయంలో సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న మద్దులూరు రోడ్డులో ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో కింద పడి వాహనంపై ఉన్న వారికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెదకండ్లగుంటకు చెందిన కె.చిన్నకొండయ్య మరొకరితో కలిసి ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో చినకొండయ్యకు తలకు, చేతులకు గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఒంగోలు ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.



చిన్నకొండయ్యకు చికిత్స చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగస్వాములు కావాలి

సింగరాయకొండ, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా రూపొందించడానికి కృషిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు సహకారమందించి భాగస్వాములు కావాలని కొండపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయ స్వామి కోరారు. ఆయన బుధవారం కందుకూరు రోడ్డులో సింగరాయకొండ పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.2.50 లక్షలతో కొనుగోలు చేసిన చెత్త తరలించే ఆటోను ప్రారంభించారు. అనంతరం ఎన్టీయార్, దామచర్ల ఆంజనేయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచి నాగమణి, ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ ఎల్.బ్రహ్మయ్య, కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డి, తెదేపా నాయకులు దామచర్ల సత్యనారాయణ, కృష్ణంశెట్టి బసవయ్య, కూనపరెడ్డి వెంకట సుబ్బారావు, గంజి సుబ్బారావు, మాగుంట ప్రజాసేవా సమితి అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పాటుపడాలి

ఊళ్లపాలెం(సింగరాయకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: కొత్తగా పార్టీలో చేరుతున్న వ్యక్తులు గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఊళ్లపాలెం లైను వీధిలోని రామాలయం వద్ద బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నాకోటిరెడ్డి, బంగారెడ్డి తదితరులను కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొండపి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పులి వీరప్రసాదు, ఎంపీపీ యాటగిరి శోభారాణి, జడ్పీటీసీ పొనుగోటి ఎస్తేరమ్మ, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సింగయ్య, సుదర్శి ప్రసాద్, సీనియర్ నాయకులు సందాని బాషా, కూనపరెడ్డి సుబ్బారావు, పొనుగోటి కొండయ్య, మాలకొండయ్య, గొల్లపోతు రాఘవులు, బాయిరెడ్డి మురళి, చైతన్య ఇతర నాయకులు పాల్గొన్నారు.



ఊళ్లపాలెం: పార్టీలో చేరిన వారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గ్యాస్ సమాచారం

కొండపి: సాయిరాం హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ ద్వారా గురువారం కొండపి, అనకర్లపూడి, ముప్పరాజుపాలెం, నెన్నూరుపాడు, గుర్రపడియ, మూగచింతల, చిలంకూరు పోలిరెడ్డిపాలెం, చిన్నకండ్లగుంట, తాటాకులపాలెం, పెట్లూరు, చవటపాలెం,కోయవారిపాలెం, వెంకటకృష్ణాపురం, ధర్మవరం, జువ్విగుంట గ్రామాల్లో సిలిండర్లు సరఫరా చేస్తారు.
టంగుటూరు: నిర్మలా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ గురువారం ఎం.నిడమలూరు, పొందూరు, కొణిజేడు, మర్లపాడు, జమ్ములపాలెం, కాకుటూరివారిపాలెం, జయవరం, సాధువారిపాలెం, పాలేటిపాడు, తూమాడు, కె.ఉప్పలపాడు గ్రామాల్లో సిలిండర్లు పంపిణీ చేస్తారు.
మద్రిపూడి: నివేదిత ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు సిలిండర్లు నిల్వలేని కారణంగా గురువారం ఏ గ్రామాల్లో సిలిండర్లు సరఫరా చేయమని నిర్వాహకులు తెలిపారు.
పొన్నలూరు: కందుకూరు లక్ష్మీవెంకటేశ్వర ఇండేన్‌గ్యాస్ కంపెనీవారు గురువారం పొన్నలూరు మండలంలోని ఏ గ్రామంలోను సిలెండర్లు సరఫరా చేయరు. అయితే జరుగుమల్లి మండలంలోని చిర్రికూరపాడు, నర్శింగోలు, కట్టుబడిపాలెం గ్రామాల్లో సరఫరా చేస్తారు. **సింగరాయకొండ:** సింగరాయకొండ శివసాయి హెచ్.పి.గ్యాస్ వారు గురువారం మండలంలోని పాకల, ఊళ్లపాలెం, బింగినపల్లి, ఫకీర్‌పాలెం, పాతసింగరాయకొండ, టంగుటూరు మండలంలోని టంగుటూరు, ఆలకూరపాడు తదితర గ్రామాలలోని వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తారు.

మార్కాపురం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో హనుమంతరావు

పథకాల సద్వినియోగంతోనే ప్రయోజనం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: ఎంపీడీవో హనుమంతరావు, తహసీల్దారు జ్వాల నరసింహ ఆధ్వర్యంలో సిద్దవరం, గరిమినపెంట, చింతగుంట, వద్దిమడుగు గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపు దిశగా చేపడుతున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యాధికారి బాలయ్య మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హత ఉన్నా పింఛన్లు, స్వయం ఉపాధి రుణాలు, పక్కా ఇళ్లు, రేషన్ కార్డులు అందడం లేదని చింతగుంట, వద్దిమడుగు గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. తీవ్ర కరవు నేపథ్యంలో వెంటనే ఉపాధి పనులు ప్రారంభించాలని పలువురు స్థానికులు కోరారు. జడ్పీటీసీ సభ్యుడు మెట్టు వెంకటరెడ్డి, ఎంపీపీ రాంనారాయణరెడ్డి, ఏవో కాశీవిశ్వనాథ్, వెలుగు ఏపీఎం సుధాకర్, ఉపాధి ఏపీవో రవిబాబు, గృహ నిర్మాణ ఏఈ శ్రీనివాసులు, పీఆర్ ఏఈ పాములయ్య, సర్పంచులు వెంకటలక్ష్మీనారాయణ చౌదరి, చంద్రశేఖర్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ జాబితాలో చేర్చితేనే రజకులకు న్యాయం

మార్కాపురం పట్టణంఐ రాష్ట్ర ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి ఆదుకోవాలని ఏపీ రజక సంఘం కార్యదర్శి పోలిశెట్టి తిరుపతయ్య అన్నారు. నాయుడుపల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాల ప్రచార కార్యక్రమం బుధవారం జరిగింది. రజక సంఘం నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, సురభి వెంకటేశ్వర్లు, టీవీ కాశయ్య, వై.వన్నూరయ్య, నారాయణ, తూంపాటి శ్రీను, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం చేయాలి

అక్కచెరువు (పొదిలి గ్రామీణం), న్యూస్‌టుడే: అర్హులందరికీ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం... అక్కచెరువులో జరిగిన జన్మభూమి - మా ఊరు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత గ్రామసభల్లో రేషన్‌కార్డులు, పింఛన్లు, నీటి సమస్యపై ప్రజలు అధికారులను నిలదీసే పరిస్థితి నెలకొందన్నారు. తమ గ్రామానికి నీటి సరఫరా పెంచాలని అక్కచెరువు గ్రామస్థులు సభలో కోరారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గత జన్మభూమిలో నమోదు చేసుకున్న వారికి పింఛన్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్త వహించాలని పొదిలి సీహెచ్‌సీ వైద్యురాలు షాహిదా పేర్కొన్నారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్కచెరువు, జువ్వలేరు గ్రామాల్లో సర్పంచులు వేల్పుల కృపమ్మ, తాళ్లూరి యేసుదాసు అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, జడ్పీటీసీ సభ్యులు సాయిరాజేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి బండ్లమూడి రమేష్‌బాబు, తహసీల్దారు విద్యాసాగరుడు, ఎంపీడీవో రత్నజ్యోతి, ప్రాదేశిక సభ్యులు దోర్నాల సీతామహాలక్ష్మి, కసిరెడ్డి శ్రీదేవి, మండల తెదేపా బాధ్యులు కాటూరి వెంకటనారాయణబాబు, జన్మభూమి కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జన్మభూమి- మా ఊరు గ్రామ సభలు నిర్వహిస్తోందని కార్యక్రమ రాష్ట్రస్థాయి ప్రత్యేకాధికారి బి.రామ్‌కుమార్ అన్నారు. మార్కాపురం పట్టణంలోని 4, 5, 6, 7 వార్డుల్లో బుధవారం గ్రాభ సభలు జరిగాయి. 7వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామ్‌కుమార్ మాట్లాడుతూ... ప్రజలు ఈ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారన్నారు. ఛైర్‌పర్సన్ రాధిక మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ రహదారులు, మురికి కాలువల నిర్మాణం చేశామన్నారు. పట్టణంలో ప్రతి కుటుంబానికి పక్కా గృహం అందివ్వాలన్న లక్ష్యంతో తెదేపా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పట్టణానికి మూడు వేల గృహాలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో పరిశీలకులు, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ ఛైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి లక్ష్మీసుధ, కమిషనర్ షేక్ ఫజులుల్లా, అర్బన్ సీడీపీవో జి.లక్ష్మీదేవి, సూపర్‌వైజర్ నీలోఫర్‌బేగం, కౌన్సిలర్లు వక్కలగడ్డ మల్లికార్జున్, షేక్ ఇస్మాయిల్, చిర్లంచర్ల లీలావతి, కనిగిరి బాల వెంకటరమణ, తెదేపా నాయకులు శాసనాల వీరబ్రహ్మం, జక్కా ప్రకాష్, షేక్ షెక్షావలి, బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

● మండల పరిధిలోని కె.కొత్తపల్లి, కోలభీమునిపాడు, భూపతిపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి- మా ఊరు గ్రామ సభలు జరిగాయి. కె.కొత్తపల్లిలో తహసీల్దారు ఉమారాణి సంక్రాంతి సరకులు అందజేశారు. భూపతిపల్లిలో ఎంపీడీవో బీవీఎన్ సాయికుమార్ అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు.



చిన్నారులను పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక, ప్రత్యేక అధికారి రామ్‌కుమార్



కె.కొత్తపల్లిలో చంద్రన్న సంక్రాంతి సరకులు అందజేస్తున్న తహసీల్దార్ ఉమారాణి

● 2016లో ఓ మహిళకు ఒకే కాన్పులో ముగ్గురు బిడ్డలు జన్మించారు. బరువు తక్కువగా ఉండటంతో కోడ్ నెంబర్ 1వ అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త వారి పర్యవేక్షణ బాధ్యత చేపట్టారు. ఇప్పుడు వారు కోలుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఆ ముగ్గురు చిన్నారులను గ్రామసభకు తీసుకురావడంతో... ఛైర్‌పర్సన్ రాధిక వారిని పరిశీలించి అంగన్‌వాడీ సిబ్బంది పనితీరును ప్రశంసించారు.



నూతన రేషన్ కార్డులు అందజేస్తున్న ప్రత్యేక అధికారి కొండయ్య

పేదలందరికీ సంక్షేమ ఫలాలు

మీర్జాపేట (తర్లుపాడు), న్యూస్‌టుడే: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమఫలాలు అందజేసేందుకే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నియోజకవర్గ ప్రత్యేకాధికారి కొండయ్య తెలిపారు. గొల్లపల్లె, మీర్జాపేట గ్రామాల్లో ఎంపీడీవో శ్రీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. గత జన్మభూమిలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి... కొత్తగా మంజూరైన కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏసుదాసు, తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సుదర్శన రాజు, ఈవోఆర్డీ వీరభద్రాచారి, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగుల ఆందోళన

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులందరినీ వయసు, విద్యార్హతతో సంబంధం లేకుండా క్రమబద్ధీకరించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు ఒప్పంద కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక డీఈ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. సిటు డివిజన్ కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించి సంస్థలో ఉద్యోగం కల్పించాలన్నారు. మీటర్ రీడర్లు, బిల్లు కలెక్టర్లకు పీస్ ధర రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సాంకేతిక ఏఈ శియానాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు పీవీ రంగారెడ్డి, టీవీ సుబ్బారావు, ఎం.శ్రీనివాసరావు, కేవీ రమణ, మహ్మద్‌అలీ, షేక్ పెద్దబాషా, బీవీ నరసింహారావు, బంగారు రాములు, అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న విద్యుత్తు కార్మికులు

మార్కాపురం విద్యార్థికి 3వ ర్యాంకు



మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: గ్రూప్-3 పరీక్షల్లో భాగంగా నిర్వహించిన పరీక్షలో పంచాయతీ కార్యదర్శి మెరిట్ జాబితాలో మార్కాపురంలోని మైస్ సంస్థకు చెందిన విద్యార్థి గాయం దిలీప్‌రెడ్డి జిల్లాస్థాయిలో 3వ ర్యాంకు సాధించినట్లు గౌరవ సలహాదారు ఎం.సుధాకర్, డైరెక్టర్ బీవీ నారాయణరెడ్డి తెలిపారు. తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామానికి చెందిన దిలీప్‌రెడ్డి 178 మార్కులు సాధించాడన్నారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

టీసీఎస్ మైక్రో డిగ్రీలో విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మకమైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కంపెనీ సైన్స్ విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించేందుకు నిర్వహించే సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఇండస్ట్రియల్ ప్రాక్టీస్ మైక్రో డిగ్రీ ఆన్‌లైన్ పరీక్షలో సాధన విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రధానాచార్యులు డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. పరీక్షల్లో మొత్తం 15 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను ప్రేరేపిస్తూ టీసీఎస్ కంపెనీ, అనుబంధ పారిశ్రామికరంగాల్లో ఉద్యోగాలకు మైక్రో డిగ్రీ ఉత్తీర్ణులయినవారు ప్రాథమిక రాత పరీక్ష మినహాయింపు పొందుతారన్నారు. మూడేళ్ల వరకు చెల్లుబాటయ్యే ఈ ధ్రువపత్రంతో నేరుగా ఐటీ ఉద్యోగానికి ముఖాముఖికి హాజరుకావచ్చన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు ఎంవీ కృష్ణారెడ్డి, వీఆర్‌కే ప్రసాద్, జీఎల్ రమేష్‌బాబు, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, డి.రాజగోపాల్‌రెడ్డిలు అభినందించారు.



ప్రతిభ చాటిన విద్యార్థులతో అధ్యాపకులు

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 35389
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

మార్కాపురం

తెరపై ఈనాడు

మార్కాపురం: జగదీశ్వరి: ఒక్క క్షణం, శ్రీనివాస: ఎంసీఏ, విశ్వేశ్వర: ప్రాజెక్టు జెడ్, విజయా: ఆక్సిజన్, రాధాకృష్ణ: 2 కంట్రీస్, సాయిబాలాజీ: హలో! **పొదిలి:** శ్రీవెంకటేశ్వర: హలో!, హరికృష్ణ : ఒక్క క్షణం, రాఘవేంద్ర: ఎంసీఏ

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ వంటి శుభసందర్భాలకు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
జి.ఎస్.టి. 5% అదనం
వివరాలకు సంప్రదించండి : మార్కాపురం
9701112824, 8008709789, 8008709810



పార్వతీపురం యూపీ పాఠశాలలో కబడ్డీ ఆడుతున్న బాలికలు

ఉత్సాహంగా ఆటల పోటీలు

పొదిలి, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం పొదిలి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. నోడల్ అధికారుల ఆదేశాల మేరకు... ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పట్టణంలోని విరాట్‌నగర్‌కాలనీ, ఇస్లాంపేట ఉర్దూ, ప్రకాశ్‌నగర్, బాప్టిస్టుపాలెం, పార్వతీపురం, పొదిలి నార్త్, సౌత్ తదితర పాఠశాలల్లో విద్యార్థులకు కబడ్డీ, ఇతర పోటీలు నిర్వహించారు. బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించి విజేతలను ఎంపికచేశారు. జన్మభూమి చివరిరోజున విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

నైపుణ్య శిక్షణతో ఉపాధిబాట



మెటీరియల్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

పొదిలి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకొని కుటుంబానికి ఉపాధి బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం... పొదిలి పాతూరులోని ఎస్.ఎస్. శిక్షణ కేంద్రంలో కౌసల్ వికాస్ యోజన ద్వారా శిక్షణ పొందుతున్న మహిళలకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకొని... నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. తద్వారా మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎంపీపీ కె.నరసింహారావు, జడ్పీటీసీ సభ్యుడు వి.సాయిరాజేశ్వరరావు మాట్లాడారు. కేంద్రం నిర్వాహకులు ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం కంప్యూటర్ యానిమేషర్, టైలరింగ్, అగర్‌బత్తీల ప్యాకింగ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. వైకాపా మండల అధ్యక్షులు జి.సంజీవరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, కె.రాజశేఖర్, నారాయణరెడ్డి, ఆదాం, నాయబ్‌రసూల్, వి.కాశీ తదితరులు పాల్గొన్నారు.

● పాతూరులోని షిరిడి సాయి మందిరంలో ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి బుధవారం ప్రత్యేకపూజలు చేశారు. బాబాను సూర్యప్రభ అలంకరణలో ప్రత్యేకంగా అలంకరించారు. దేవస్థానం అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

నీటి సరఫరా వేళలు

మార్కాపురం: ఈ నెల 5న శుక్రవారం ఉదయం 5 గంటలకు పెద్దట్యాంకు ద్వారా వడ్డెబజారు, తర్లుపాడు రోడ్డు, వై.పాలెం రోడ్డు, పూలసుబ్బయ్య కాలనీలోని ట్యాంకు ద్వారా పీఎస్ కాలనీ ఆర్చీ చుట్టుపక్కల, కొండారెడ్డికాలనీ, బాపూజీ కాలనీ, బిలాల్ మసీదు ప్రాంతాల్లో నీటి సరఫరా ఉంటుందని మున్సిపల్ డీఈ షేక్ సుభాని తెలిపారు.

గ్యాస్ సమాచారం

మార్కాపురం: స్థానిక సుధాగ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 23న ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న వినియోగదారులకు గురువారం సిలిండర్లు సరఫరా చేస్తారు.

● స్థానిక భారత్, పీఎల్‌పీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీల్లో ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న వినియోగదారులకు మరుసటి రోజున సిలిండర్లు అందజేస్తారు.

కొనకనమిట్ల: కొనకనమిట్ల సహజ భారత్ గ్యాస్ ఏజెన్సీలో నేరుగా బుధవారం నమోదు చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం సిలిండర్లు పంపిణీ చేస్తారు. ఐవీఆర్ఎస్ ద్వారా నమోదు చేసుకున్న వారికి మరుసటి రోజున పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పొదిలి: పొదిలి కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబరు 27 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. 98488 24365 నెంబరుకు ఫోన్ చేసి గ్యాస్‌బుక్ చేసుకోవాలి.

చెన్నకేశవ దర్శనం

మార్కాపురం: స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, నంద్యాల తిరుమలాచార్యులు తెలిపారు. ఉదయం 6 నుంచి 7 గంటల మధ్య లక్ష్మీచెన్నకేశవస్వామి, రాజ్యలక్ష్మి అమ్మవార్లకు అభిషేకాలు జరుగుతాయన్నారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారికి సహస్రనామార్చన, 8 గంటలకు పొంగలి, నివేదన, మంగళహారతి అనంతరం సర్వదర్శనం ఉంటుందన్నారు. రాత్రి... సర్వదర్శనం, 8.30 గంటలకు పూజ, నైవేద్యం, మంగళహారతి అనంతరం దేవాలయం తలుపులు మూసి వేయనున్నట్లు తెలిపారు.

చంద్రన్న బీమా నగదు పంపిణీ

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడుకు చెందిన సయ్యద్ చిన్న మౌలాలి (52)... మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. చంద్రన్న బీమా సభ్యుడు కావడంతో... తక్షణసాయంగా రూ.5 వేలను బీమామిత్ర బ్యూలారాణి ఆ కుటుంబానికి అందజేశారు. మిగిలిన బీమా మొత్తం నామినీ బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు అక్బర్ అలీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న ప్రతినిధులు



ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

మార్కాపురం పట్టణం	80085 74122
మార్కాపురం గ్రామీణం	80086 31313
పొదిలి	80085 50360
పొదిలి గ్రామీణం	80085 52682
తర్లుపాడు	80086 32223
కొనకనమిట్ల	91775 05721


గరిమినపెంట (కొనకనమిట్ల), న్యూస్‌టుడే:



సమస్య: గరిమినపెంట పంచాయతీ పాతపాడులో చేతి పంపులు మరమ్మతులకు గురయ్యాడు. తాగునీటి కోసం స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.
– బ్రహ్మయ్య, పాతపాడు

సమాధానం: నాలుగు రోజుల్లో మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం.
– నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి

రేగుమానపల్లె (కొనకనమిట్ల), న్యూస్‌టుడే:



సమస్య: రేగుమానపల్లె పంచాయతీ గుర్రాలమడుగులో వాటర్ ట్యాంకు మోటారు మరమ్మతులకు గురైంది. తాగునీటికి అవస్థలు తప్పడం లేదు. – శ్రీనివాసులు, గుర్రాలమడుగు

సమాధానం: తర్వలో మోటారుకు మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చూస్తాం. – రమణారెడ్డి, సర్పంచి

ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వార్షిక వేడుక



కేకు కత్తిరిస్తున్న అతిథులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక తర్లుపాడు రోడ్డులోని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల పదో వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తర్లుపాడు మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో వైద్యశాల అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. తెదేపా జిల్లా నాయకులు చెరుకూరి శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ అత్యాధునిక యంత్రాలతో అతి తక్కువ ఖర్చుతో నేత్ర వైద్యం అందించడం ప్రశంసనీయమన్నారు. డాక్టర్ నిఖిల్ గాంధీ మాట్లాడుతూ వైద్యశాల ద్వారా ఇప్పటివరకు 1.2 లక్షల మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 18 వేల మందికి శస్త్రచికిత్సలు చేశామన్నారు. ముందుగా కార్యక్రమానికి హాజరైన అతిథులు కేకు కత్తిరించి దశాబ్ది ఉత్సవాలు జరిపారు. కార్యక్రమంలో డీవీ కృష్ణారెడ్డి, ఏపీ అడ్మినిస్ట్రేటర్ వాసుబాబు, మార్కాపురం అడ్మినిస్ట్రేటర్ జె.పాపయ్య, వీరరాఘవులు, రాజశేఖర్, ప్రసాద్, డాక్టర్ సిద్దార్థ దీక్షిత్, వర్షారాధి పాల్గొన్నారు.

ఆపద సమయంలో ప్రాథమిక చికిత్స కీలకం



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆరోగ్యపరంగా ఆపదలో ఉన్న సమయంలో ప్రాథమిక చర్యలు చేపడితే బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డాక్టర్ చంద్ర రాధికారాణి అన్నారు. ఎన్‌ఆర్‌ఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఆరోగ్య అంశాలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం జరిగింది. వైద్యులు డాక్టర్ గొట్టిముక్కల అనుపమ, డాక్టర్ ప్రశాంతి... పలు ప్రమాదాలు ఎదురైనపుడు తీసుకోవాల్సిన ప్రాథమిక చికిత్సల గురించి వివరించారు. అవగాహన కార్యక్రమాలే కాకుండా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలో మూడు పాఠశాలలను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. వాటిల్లో జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.శర్వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లీగల్ పబ్లిక్ నోటీసు

నా క్లయింట్, నటుకుల శ్రీనివాస చంద్రశేఖర్ అలియాస్ శ్రీనివాసరావు S/o కీ.శే. రామస్వామి, హైదరాబాద్ కాపురస్తుడి నుండి సంజాయిషీ పొంది జారీచేసిన నోటీసు. ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణం నివాసి తిరివీది చిన్న వెంకటేశ్వర్లు S/o లేటు సత్యనారాయణ గారు

1) 26-12-2011వ తేదీన, మార్కాపురం పట్టణ కాపురస్తురాలు శ్రీమతి ఊటుకూరి శ్యామలాదేవి W/o లేట్ మల్లేశ్వరరావు నుండి కొనుగోలుచేసుకుని, మార్కాపురం సబ్ - రిజిస్ట్రార్ గారి కార్యలయంలో రిజిస్టర్ చేయించుకున్న దస్తావేజు నంబరు 8433/2011లోని 2వ అయిటం: ప్రకాశం జిల్లా, మార్కాపురం మున్సిపాలిటి, మార్కాపురం పట్టణ ఇలాకాలోని సర్వే నంబరు 479లో గల 240 చదరపు గజాలు లేక 201.6 చ.మీటర్లు తూర్పు - పడమర 72చ. అడుగులు, ఉత్తర-దక్షిణం. 30చ.అడుగులు విస్తీర్ణపు ఖాళీ స్థలం. దీనికి హద్దులు: **తూర్పు:** తానుగుంట్ల వెంకటరెడ్డి వగైరాల స్థలం, **పడమర:** 16అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** దామసాని వేంకటాచలసుబ్రమణ్యంస్వామి నా తాలూకు 1వ అయిటము మరియు గ్రంధిశిల కళావతి గార్ల స్థలం, **దక్షిణం:** దామసాని వేంకటాచల సుబ్రమణ్యంస్వామి గారి స్థలం

2) 05-01-2011వ తేదిన, గూడా అంజిరెడ్డి S/o చిన్న సుబ్బారెడ్డి కలవకూరు గ్రామము, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా వారి తరపున జ.ప ఏజంటు గొంట్లా హరనాధబాబు S/o వెంకటేశ్వర్లు, విశ్వనాధపురం, పొదిలి. వారి నుండి కొనుగోలుచేసుకుని, పొదిలి సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేయించుకున్న దస్తావేజు నంబరు 17-2017లోని ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, కంభాలపాడు గ్రామ పంచాయతీ, కంభాలపాడు గ్రామ ఇలాకాలోని సర్వేనంబరు. 1/1లో గల 629.2 చదరపు గజములు లేక 528.528చ.మీటర్లు తూర్పు-పడమర 59 చ.అడుగులు, ఉత్తర-దక్షిణం 96 చ.అడుగులు విస్తీర్ణపు ఖాళీ స్థలము, దీనికి హద్దులు: **తూర్పు:** కల్లూరి కృష్ణారెడ్డి వగైరాల భూమి, **దక్షిణం:** 17 అడుగుల వెడల్పుగల రోడ్డు, **పడమర:** దొడ్డా రోశిరెడ్డి గారి స్థలం: **ఉత్తరం:** పొదిలి పొలిమేర గోడ.

పై రెండు షెడ్యూలు ఆస్థులను తిరివీది చిన్న వెంకటేశ్వర్లు గారు బిల్ మొగతాగా రూ.30,000,00-00లు.అక్షరాలా ముప్పైలక్షల రూపాయలకు తేది 03-02-2017 నాడు మా క్లయింటు నటుకుల శ్రీనివాస చంద్రశేఖర్ అలియాస్ శ్రీనివాసరావుకు విక్రయించి క్రయధనమును పొంది ఆ దినమే నాక్లయింటుకు స్వాధీన పరచియున్నాడు. అప్పటి నుండి పైన ఉదహరించిన షెడ్యూలు ఆస్థులు మా క్లయింటు స్వాధీనానుభవంలో యున్నవి.

ఈ మధ్య కాలంలో సదరు తిరివీధి చిన్న వెంకటేశ్వర్లు గారు పైన ఉదహరించిన షెడ్యూలు ఆస్థులను మరలా కొందరికి విక్రయించే ప్రయత్నం చేస్తున్నాడని విశ్వసనీయముగా మా క్లయింట్‌కు తెలిసినది. పైన ఉదహరించిన షెడ్యూలు ఆస్థులను తిరివీధి చిన్న వెంకటేశ్వర్లు నుండి కొనుగోలు చేసి మోసపోవద్దనీ, మరియు సదరు ఆస్థులను కొనుగోలుచేసినా అది అక్రమంగా పరిగణింపబడుతుందనీ, కావున ఆ కొనుగోలు చెల్లదని ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచడమైనది.

సం/- **తురగా కాశీపతిఅప్పారావు,** M.Sc.,L.L.B అడ్వొకేట్, **వుర్ల శ్రీనివాసరావు,** B.A.L.,B.L అడ్వొకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా

ఒంగోలు

జేఎంబీసీ చర్చి నూతన పాలకవర్గం ఎంపిక

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: జువెట్ మెమోరియల్ బాప్టిస్టు చర్చికి 2018-19కి పాలకవర్గ కమిటీ ఎంపిక బుధవారం జరిగింది. నూతన అధ్యక్షునిగా పుల్లగూర జయరావు, కార్యదర్శిగా తేళ్ల తిమోతి, ఖజనాదారుగా పంది నిర్మల కుమారి, కార్యవర్గ సభ్యులుగా యనమదల స్వరూప్, కొమ్మాల పాటి రవి, బక్క అరుణ ఎంపికయినట్లు ప్రస్తుత కార్యదర్శి వి.జయకుమారి చర్చి తరపున లిఖిత పూర్వకంగా తెలిపారు. వీరు ఏడాదిపాటు చర్చి వ్యవహారాలను పర్యవేక్షిస్తారన్నారు.

విద్యుత్తు ఒప్పంద కార్మికుల ధర్నా

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు ఒప్పంద కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూసీ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విద్యుత్తు సంస్థ డీఈ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి కార్మికులు సమ్మెలోకి వెళుతున్నట్లు చెప్పారు. కార్మికులంతా ఐక్యమై హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డి.శ్రీనివాసులు, చంద్ర, సీహెచ్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొని తీవ్ర గాయాలు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన ఒంగోలులోని కలెక్టర్ బంగళా రోడ్డులో మంగళవారం రాత్రి జరిగింది. స్థానిక గోరంట్ల సినిమాస్ రోడ్డులోని మహేంద్రనగర్‌కు చెందిన దిలీప్‌కుమార్ ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడి ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

5,633 మందికి రేషన్ కార్డులు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు ద్వారా జిల్లాలో అర్హులైన 15,633 మందికి కొత్తగా తెలుపురంగు రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని జిల్లా పౌరసరఫరాల అధికారి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఇది వరకే కార్డులో సభ్యులుగా ఉన్నవారు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకూ ఎలాంటి కార్డు లేని వారు జన్మభూమిలో నోడల్ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పరివర్తకాల ఏర్పాటుకు చర్యలు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: కందుకూరులో మార్చి నాటికి రెండు వంద ఎంవీఏ పరివర్తకాలను 220 కె.వి. ఉపకేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ సుందర్ తెలిపారు. బుధవారం స్థానిక 220 కె.వి. ఉప కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి నాటికి 132 కేవీ ఉపకేంద్రాల పరిధిలో 150 కిమీ లైన్లు వేయనున్నట్లు వెల్లడించారు.

ఎస్సీలుగా గుర్తించాలని వినతి

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ బేడ బుడ్గ జంగం ఆధ్వర్యంలో బేడబుడ్గ జంగంలను ఎస్సీలుగా గుర్తించాలని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఎలమర్తి మధు ఆధ్వర్యంలో బుధవారం మంత్రిని కలిసి వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి శిద్దా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని వారికి హామీ ఇచ్చారు.

బీఎస్సెన్నెల్ ఉచిత కాల్స్ సమయాల మార్పు

ఒంగోలు సమతానగర్, న్యూస్‌టుడే: బీఎస్ఎన్ఎల్ అన్ని ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్ కాంబో వినియోగదారులకు అందిస్తున్న ఉచిత కాల్స్ సమయాల్లో మార్పులు చేసినట్లు ఆ సంస్థ జీఎం చంద్రసేన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఈ ఉచిత సేవలు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకూ అందించగా- కొత్త ఏడాది ఒకటో తేదీ నుంచి రాత్రి 10.30 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ సవరించినట్లు తెలిపారు. వినియోగదారులు, ప్రజలు మార్పును గమనించాలని కోరారు.

పీఆర్ పీఐయు ఈఈగా మారుతీరాం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ పీఐయు ఒంగోలు ఈఈగా మారుతీరాం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పీఐయు ఈఈ గోపినాథ్ గత నెలాఖరున ఉద్యోగ విరమణ పొందారు. దాంతో విజయవాడలోని ఈఎన్‌సీ కార్యాలయంలో పని చేస్తున్న ఈఈ మారుతీరాంను డిప్యూటేషన్‌పై ఒంగోలు ఈఈగా నియమించారు. ఆ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగులు, ఇంజినీర్లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఆత్మహత్యాయత్నం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రిమ్స్ ఆసుపత్రిలో ఏజెన్సీ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఒకేసారి మధుమేహ నివారణకు వినియోగించే మాత్రలు అధికంగా మింగి అస్వస్థతకు గురయ్యారు. బాధితురాలిని ప్రత్యేక వార్డులో చేర్చి వైద్యులు వైద్యం అందిస్తుండగా- ప్రస్తుతం కోలుకుంటున్నారు. ఈ సంఘటన గత 30వతేదీ జరగ్గా... బాధితురాలు బుధవారం ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బాధితురాలిని కలిసి వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. ఆమెను పనిలో చేర్చిన మరో కార్మికుడు తిట్టడం వల్లే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం.

e - బడిలో భలే చదువు



బండ్లమిట్ట ప్రభుత్వ బాలికల పాఠశాల

- 'వర్చువల్' హబ్‌గా బండ్లమిట్ట బాలికల పాఠశాల
- రూ. కోటి నిధులతో ఆధునికీకరణ

ఒంగోలు విద్య

అఖిల భారత స్థాయి పరీక్షల్లో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను సిద్ధం చేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా అన్ని జిల్లాల్లో ఒక్కో పాఠశాలను ఎంపిక చేసి.. వాటిలో వర్చువల్ తరగతి గదులు, స్టూడియో, విద్యార్థుల ఇంటరాక్షన్ గదులను ఏర్పాటు చేస్తున్నారు. పథకం కింద ఎంపిక చేసిన ఒక్కో పాఠశాలకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో దాదాపు రూ. కోటి నిధులను కేటాయించి.. వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. 1628 అడుగుల స్థలంలో ప్రత్యేకంగా స్టూడియోను నిర్మించనున్నారు. కాగా.. జిల్లాలో ఈ ప్రతిష్ఠాత్మక పథకం అమలుకు ఒంగోలు నగరంలోని బండ్లమిట్ట ప్రభుత్వ బాలికల పాఠశాలను ఎంపిక చేశారు. ప్రాజెక్టును దక్కించుకున్న రైజింగ్ అండ్ గుంబీ సంస్థకు చెందిన రాధాశ్యాం, దిగ్విజయ్‌లు బుధవారం అమరావతి నుంచి వచ్చి పాఠశాలలో వసతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నాలుగు వేల పాఠశాలల్లో త్వరలో వర్చువల్ తరగతి తరగతి గదులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలకు సంబంధించిన స్టూడియోను ఈ పాఠశాలలో ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఇక్కడి నుంచే జిల్లాలోని అన్ని పాఠశాలలకు లైవ్‌లో ప్రసారాలు జరుగుతాయన్నారు. విద్యార్థులు కూడా లైవ్‌లోనే బోధకులను ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు మంచి అవకాశం ఈ ప్రాజెక్టు ద్వారా లభించినట్లవుతుందన్నారు.


పాఠశాలను సందర్శిస్తున్న రాష్ట్ర పరిశీలకులు

వర్చువల్ తరగతులు నిర్వహించనున్నాం

- వీఎస్ సుబ్బారావు, డీఈవో



త్వరలో జిల్లా వ్యాప్తంగా నాలుగు వేల పాఠశాలల్లో వర్చువల్ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలను ఇప్పటికే సిద్ధం చేశాం. అందులో భాగంగానే నగరంలోని బండ్లమిట్ట ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్టూడియో, విద్యార్థుల ఇంటరాక్షన్ తరగతి గదులను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యాశాఖ అధికారుల నుంచి స్పష్టమైన లిఖిత పూర్వక ఆదేశాలు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

ఎంపిక చేయడం ఆనందంగా ఉంది

- శ్రీదేవి, కుమారి, ఉపాధ్యాయనులు



మా పాఠశాలలో ఇప్పటికే ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. ఇప్పుడు వర్చువల్ హబ్‌గా ఎంపిక చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. మా ఆవరణలోనే ప్రత్యేక తరగతులు నిర్వహించడం వల్ల తరగతి గదుల్లో కలిగే ఎన్నో సందేహాలను నివృత్తి చేసుకునేందుకు వీలుంటుంది. ప్రతి విషయాన్ని సమగ్రంగా గ్రహించే అవకాశం లభిస్తుంది.

ఆచార్య పరంపరకు అభివందనం

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను నేటి వరకూ పరిరక్షించి మనకందించిన భగవద్రామానుజుల లాంటి అనేక మంది ఆచార్యవర్యులు చేసిన చేసిన కృషిని మనం దరం తరతరాలపాటు గుర్తుంచుకోవాలని విశాఖపట్టణానికి చెందిన అష్ట లక్ష్మీ వైభవ దీపిక పీఠం నిర్వాహకులు పీతాంబరం రఘునాథాచార్య స్వామి తెలిపారు. బుధవారం దీపిక స్థానిక శాఖ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఒంగోలుకు వచ్చారు. అద్దేపల్లి వారి వీధిలోని సంపత్కుమార ఆర్యవైశ్య రామానుజ కూటమి కల్యాణ మండపంలో తిరుప్పావైపై ప్రవచనాలు అందిస్తున్న ప్రతివాది భయంకర రాజహంస స్వామి(కంచి)ని సందర్శించి.. ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో యతిరాజ సేవాసంఘం ప్రతినిధులతో పాటు, అష్టలక్ష్మీ వైభవ దీపిక స్థానిక శాఖ నిర్వాహకులు చుండూరు శ్రీమన్నారాయణ, రేణుక, ఉమ, అన్నం చంద్రిక, గోనుగుంట సుజాత తదితరులు పాల్గొన్నారు.


కంచి రాజహంస స్వామిని సత్కరిస్తున్న పీతాంబరం రఘునాథాచార్యస్వామి

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం స్థాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఉపవాస దీక్షలు ప్రారంభించారు. మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవిరాజ్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎస్సీల్లోని ఉపకులాలకు న్యాయం చేయాలని దశాబ్దాలుగా ఉద్యమం చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల వాగ్దానాలు విస్మరించి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మందా కృష్ణమాదిగపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.సుజన్, బి.ప్రేమానందం, జి.విల్సన్, ఎం.సుధాకర్ తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు. అంతకు ముందు బ్రహ్మయ్య ఎంసీపీఏ భవన్‌లో మాట్లాడుతూ మందా కృష్ణమాదిగపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని మరోసారి డిమాండ్ చేశారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ


విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాత వెంకారెడ్డి

ఈతముక్కల(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలం ఈతముక్కల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 140 మంది పదో తరగతి విద్యార్థులకు బుధవారం గ్రామానికి చెందిన పొందూరి వెంకారెడ్డి ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు ఓగిరాల అంకబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తున్న దాత వెంకారెడ్డి సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు కోడూరి హరికృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వితరణ


ట్రాక్‌సూట్లు పంపిణీ చేస్తున్న రైల్వే ఉద్యోగి సురేంద్రబాబు

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని రైల్వే ఉద్యోగి ఎం.సురేంద్రబాబు అన్నారు. లింగంగుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పలువురు విద్యార్థులకు బుధవారం ఆయన ఉచితంగా ట్రాక్ సూట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.రామ్మోహనరావు, జీఎస్ఆర్‌సాయి, పీఈటీ ఎస్.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 50837
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

ఒంగోలు

తెరపై ఈనాడు

ఒంగోలు: రత్నమహల్‌- ఒక్క క్షణం, జుమంజి, గోరంట్ల కాంప్లెక్స్‌- ఒక్క క్షణం, మళ్లీ రావా, ప్రాజెక్ట్‌ జడ్‌, టైగర్‌ జిందా హై, జుమంజి, గోపి- ఎంసీఏ, సరోజ్‌మయూరి-2 కంట్రీస్‌, తులసీరామ్‌- ప్రాజెక్ట్‌ జడ్‌, సత్యం- హలో, జయరామ్‌- గరుడ వేగ

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ వంటి శుభసందర్భాలకు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
జీఎస్‌టీ 5% అదనం
వివరాలకు సంప్రదించండి: ఒంగోలు - 9701112824
8008709902, 9652666030, 8008709904

బీపీఎస్‌ గడువు మార్చి ఆఖరు వరకూ పొడిగింపు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ క్రమబద్ధీకరణ గడువును మార్చి 31 వరకూ పొడిగిస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. గతంలో ఇచ్చిన గడువు ప్రకారం గత ఏడాది డిసెంబరు 31తో ముగుస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ప్రాథమిక రుసుము చెల్లించి తదుపరి రుసుములు చెల్లించలేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వం గడువు పొడిగిస్తూ ఉత్తర్వులిచ్చింది.

ప్రజలకు పథకాలు చేరువ చేయడమే లక్ష్యం

■ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌



ఎనిమిదో డివిజన్‌లో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే జన్మభూమి కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ అన్నారు. బుధవారం నగరంలోని 6, 7, 8, 9 డివిజన్లలో జరిగిన జన్మభూమి- మా ఊరు సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గోపాల్‌నగర్‌ కృష్ణయాదవ్‌ స్కూలు, ఎన్టీఆర్‌ బొమ్మ సమీపంలోని దేవుడి అరుగు, తూర్పుకమ్మపాలెం, కొప్పోలు రోడ్డు రాజీవ్‌ గృహకల్ప కాలనీల వద్ద జరిగిన సభల్లో అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కమిషనర్‌ సంక్రాంతి వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన సభల్లో దామచర్ల ముఖ్యఅతిథిగా పాల్గొనగా- ల్యాండ్‌ రికార్డుల కమిషనర్‌ చల్లా విజయమోహన్‌ పరిశీలకులుగా పాల్గొన్నారు. ఆరో డివిజన్‌లో సభకు హాజరైన ఒక మహిళకు ఫిట్స్‌ వచ్చి పడిపోగా... అక్కడున్న ఏఎన్‌ఎంలు ప్రాథమిక చికిత్స చేశారు. ఎమ్మెల్యే స్పందించి గురువారం నుంచి ఒక వైద్యుడిని కూడా అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు ఫోన్‌ ద్వారా సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత జన్మభూమిలో వచ్చిన అర్జీలన్నీ పరిష్కరించామన్నారు. ఈ డివిజన్‌లో ఇప్పటికే రూ. 110 లక్షల విలువైన అభివృద్ధి పనులు జరిగాయని, మరో రూ. 30 లక్షల విలువైన పనులు జరుగుతున్నాయని వివరించారు. 67 మందికి పింఛన్లు, 61 మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. ఏడో డివిజన్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ 290 మంది అపార్ట్‌మెంట్‌ తరహా గృహాల కోసం దరఖాస్తు చేసుకోగా... తొలి దశలో 25 మందికి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సొంత స్థలాలు కలిగిన 13 మందికి ఇళ్లు మంజూరు చేశామన్నారు. స్థానికులు విద్యుత్తు లోఓల్టేజీ సమస్య పరిష్కరించాలని, దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్తవి వేయాలని, బైపాస్‌ నిర్మాణం కోసం తీసుకున్న భూములకు పరిహారం ఇప్పించాలని కోరగా- పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్‌ గృహకల్ప కాలనీ వద్ద జరిగిన సభలో ప్రజలు మురుగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. డివిజన్‌ తెదేపా అధ్యక్షుడు నడిపినేని భాస్కరరావు, కనుమూరి శ్రీను, కృష్ణమూర్తి, కె.నారాయణ కాలనీలో సమస్యలు వివరించారు. పరిశీలకులు విజయమోహన్‌ నగరపాలక సంస్థ పనితీరుపై ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు బ్యాలెట్‌ విధానం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నగర తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు కొటారి నాగేశ్వరరావు, ధర్మా, ప్రత్యేక అధికారి ఆనంద మోహన్‌, ఎంఈ సుందరరామిరెడ్డి, ఆయా డివిజన్ల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

● **ఆలూరు, గాదెపాలెం(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే:** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్‌ ప్రజలకు సూచించారు. కొత్తపట్నం మండలం ఆలూరు, గాదెపాలెం గ్రామాల్లో బుధవారం గ్రామసభలో ఆయన మాట్లాడారు. గృహనిర్మాణశాఖ డీఈ నాగేశ్వరరావు, ఈవోఆర్డీ అజిత, తహసీల్దారు సుబ్బారావు, వ్యవసాయాధికారి సుచరిత, ఆర్‌డబ్ల్యూఎస్‌ ఏఈ కాలేషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు.


లబ్ధిదారులకు పత్రాలను అందచేస్తున్న మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్‌

● **జర్నలిస్టుకాలనీ, కొప్పోలు(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే:** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కొప్పోలు గ్రామ పరిధిలోని జర్నలిస్టుకాలనీ, కొప్పోలుకు చెందిన 9, 10 డివిజన్లలో బుధవారం జరిగిన గ్రామసభల్లో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు. తొలుత ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్‌ అధికారులు కె.శ్రీనివాసరావు, హరిప్రసాద్‌, అనిల్‌కుమార్‌, శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానికుల నుంచి అర్జీలను స్వీకరించారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

కమ్మపాలెం(ఒంగోలు విద్య), న్యూస్‌టుడే: అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ అన్నారు. పీజీ కేంద్రం అధికారుల పర్యవేక్షణలో బుధవారం కమ్మపాలెం సమీపంలోని 7, 8 వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రేషన్‌కార్డు, ఓటరుకార్డు, పింఛన్లు, ఇళ్ల పట్టాల సమస్యలు.. ఇలా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అల్పాదాయ వర్గాలకు యరజర్ల వద్ద ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

»» హౌసింగ్‌ బోర్డులో... ««

ఒంగోలు విద్య: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం దామచర్ల సక్కుబాయమ్మ మహిళా కళాశాల విద్యార్థినులు నగరంలోని హౌసింగ్‌ బోర్డు కాలనీలో ఆరోగ్యం- ఆనందం అన్న అంశంపై ఇంటింటికి తిరిగి స్థానికులకు అవగాహన కల్పించారు. సత్యసాయి పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు కల్యాణి, జన్మభూమి సమన్వయకర్త యామిని తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

పీసీసీ అధ్యక్షుని పాదయాత్రను జయప్రదం చేయండి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు సాధన కోసం పీసీసీ అధ్యక్షుడు ఎన్‌.రఘువీరారెడ్డి ఈ నెల 7 నుంచి 10 వరకూ చేపట్టిన పాదయాత్రను కాంగ్రెస్‌ కార్యకర్తలంతా జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్‌ కమిటీ అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం ప్రాజెక్టును పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పూర్తి చేస్తుందని ప్రకటించగా, ఇప్పుడు మాట మార్చి మోసం చేస్తున్నారన్నారు. కేంద్రం హామీలు అమలు చేయాలని డిమాండ్‌ చేస్తూ పీసీసీ అధ్యక్షుడు చేపట్టిన పాదయాత్ర ఈ నెల 10న పోలవరం వద్ద సామూహిక సత్యాగ్రహంతో ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్‌ అధ్యక్షుడు శ్రీపతి ప్రకాష్‌, యాదాల రాజశేఖర్‌, లక్ష్మారెడ్డి, రసూల్‌, యుగంధర్‌, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రకు ప్రజల్ని సమీకరించే అంశంపై చర్చించేందుకు ఈ నెల 5న పీసీసీ ఉపాధ్యక్షుడు తులసీరెడ్డి ఒంగోలుకు వస్తున్నట్లు సుధాకరరెడ్డి తెలిపారు.

కూలీ ధరలు పెంచాలని నిరసన



బాపూజీ వాణిజ్య సముదాయం ఎదుట ధర్నా చేస్తున్న ముఠా కార్మికులు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: పెరిగిన నిత్యవసర సరకులకు అనుగుణంగా ప్రభుత్వ ఒప్పందాల ప్రకారం కూలీ ధరలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌.డి.సర్దార్‌ డిమాండ్‌ చేశారు. ఈ మేరకు వారు ఏఐటీయూసీ, ముఠా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ముఠా కార్మికులు బుధవారం స్థానిక బాపూజీ వాణిజ్య సముదాయం ముందు ధర్నాచేశారు. కూలీ ధరలు పెంచి కార్మికులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీఆర్‌ చౌదరి, కార్యదర్శి ఎస్‌.కె.మస్తాన్‌, సుబాన్‌నాయుడు, సీహెచ్‌ వెంకటేశ్వర్లు, ఉమ్మన బబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

మాచవరం (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: నిరాదరణకు గురైన బాలలకు అండగా నిలిచి... వారి ఉన్నత భవిష్యత్తుకు అంతా కృషి చేయాలని సీనియర్‌ సివిల్‌ జడ్జి టి.రాజావెంకటాద్రి అన్నారు. బుధవారం... మాచవరంలోని ఆశాసదన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. సదన్‌లో అందిస్తున్న వృత్తి శిక్షణలను బాలలు సద్వినియోగం చేసుకుని... మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. వివిధ అంశాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి ఎన్‌.జ్యోతి సుప్రియ, పారా లీగల్‌ వలంటీర్‌ బి.వి.సాగర్‌, ఆశా సదన్‌ ఇన్‌ఛార్జి జయశ్రీ నాగేశ్వరరావు, బుజ్జిబాబు, పావని పాల్గొన్నారు.


ఆశాసదన్‌లో వివరాలు తెలుసుకుంటున్న సీనియర్‌ సివిల్‌ జడ్జి టి.రాజావెంకటాద్రి

శ్రద్ధాంజలి

కీ॥శే॥ కరారి రవికుమార్ గారు
జననం: 12-9-1952, మరణం: 15-12-2017
RTD ట్రైనింగ్ ఆఫీసర్, గవర్నమెంట్ ITI, ఒంగోలు
మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మా శ్రేయోభిలాషి మా నుండి దూరమైననూ మా మదిలో మీ రూపం చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
K.Krishnamurthy, Training Officer, Govt ITI, Vakadu
Dr.A.Siva Prasad, Sr. Lecturer, DA Govt, Polytechnic, Ongole
P.Narayana, Insurance Surveyor, AKITI, Ex. Principal
Sk. Khadarvali, AKITC, Ongole
B. Sudhakar Rao, Ongole
M.Nagaraju, Sub Engineer, APSPDCL, Ongole
K. Gurumurthy, Advocate Dist Court, Ongole
U.Sathish Babu, ATO, Girls ITI, Ongole

పర్చూరు

బయో మెట్రిక్‌లో యద్దనపూడి ప్రథమం

యద్దనపూడి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు బయోమెట్రిక్ హాజరు నూరుశాతం నమోదుచేయడంలో యద్దనపూడి మండలం రాష్ట్రంలోనే ముందుందని ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు బుధవారం యద్దనపూడి మండలం ప్రథమంలో నిలవడాన్ని ప్రశంసించారన్నారు.



మార్టూరు జన్మభూమి సభకు పెద్దసంఖ్యలో హాజరైన గ్రామస్థులు

జన్మభూమితో ప్రగతి పరుగు

☛ ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రగతి పరుగులెట్టించేందుకే జన్మభూమి సభలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మార్టూరు పంచాయతీ ఆవరణలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు సభకు విచ్చేసి మాట్లాడారు. వైద్యసేవలందించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పలు రకాల వ్యాధులకు ఉచితంగా వైద్యసేవలందిస్తున్నామని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కార్పొరేట్ వైద్యసేవలను చేరువచేస్తున్నట్లు సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పారదర్శకంగా ఎంపికలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, వ్యవసాయ పనిముట్లను పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామచంద్రమూర్తి, తహసీల్దార్ మధుసూదనరావు, సీడీపీవో విజయలక్ష్మీ, ఎంపీపీ తాళ్లూరి మరియమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు శివరాత్రి ఈశ్వరమ్మ, సర్పంచి దయానాయక్, ఉపసర్పంచి ఫారూక్, పోపూరి శ్రీనివాసరావు, తొండెపు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మార్టూరులో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి, అధికారులు, ప్రజాప్రతినిధులు

పల్లెపాలెంలో...

పల్లెపాలెం, (చినగంజాం), న్యూస్‌టుడే: పేదల వికాసానికి సీఎం నిరంతరం కృషి చేస్తున్నారని మండల జన్మభూమి కమిటీ సభ్యులు యార్లగడ్డ లక్ష్మి, మండల ప్రత్యేకాధికారి గణేష్ అన్నారు. పల్లెపాలెం యూపీ పాఠశాల ఆవరణలో బుధవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభ సర్పంచి డి. సుశీల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ సమస్యలకు సంబంధించి ప్రజలు 20 అర్జీలను అధికారులకు అందజేశారు. కబడ్డీ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అంగన్‌వాడి కేంద్రం పరిధిలోని చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. చిన్నారులకు యార్లగడ్డ లక్ష్మి తీపి అన్నం తినిపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొక్కిలగడ్డ సుబ్బరత్నం, మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు కొల్లాటి నాగరాజు, తెదేపా నాయకులు కొక్కిలగడ్డ రాములు, గ్రామ కార్యదర్శి ఎం. భారతి, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో...

కొణికి, దుద్దుకూరు (ఇంకొల్లు) న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలు గుర్తించి పరిష్కరిస్తున్నామని పర్చూరు నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి ఎ.ప్రభాకరరావు అన్నారు. బుధవారం కొణికి, దుద్దుకూరు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి సభల్లో ఆయన పాల్గొన్నారు. దుద్దుకూరులో సర్పంచి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. తాగునీటి సమస్యను సభ దృష్టికి తెచ్చారు. పశువైద్యుడు లేక ఇబ్బంది పడుతున్నట్లు పశుపోషకులు విన్నవించారు. కొణికిలో వీధిదీపాల సమస్యను గ్రామస్థులు అధికారులకు తెలిపారు. రెండు సభల్లో ముఖ్యమంత్రి సందేశం వినిపించి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. దుద్దుకూరు ఆరోగ్యకేంద్రం సిబ్బంది వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మెహర్ తాజ్, కొణికి సర్పంచి ఎలియాజర్ ఎంపీడీవో స్వరూపరాణి, తహసీల్దార్ లక్ష్మీకుమారి, వైద్యాధికారి చరణ్‌రాయ్, వివిధ శాఖల అధికారులు కిరణ్‌కుమార్, వంశీకృష్ణ, రామకృష్ణ, శ్రీనివాసరావు, సుబ్బారావు, మహలక్ష్మి, కార్యదర్శులు పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు

సంక్షేమం చేరువ చేసేందుకే

గన్నవరం, పెద్దివారిపాలెం, పూనూరు, (యద్దనపూడి) : ప్రభుత్వం పేద వర్గాలకు సంక్షేమ ఫలాలను చేరువ చేసేందుకు గ్రామాల్లో జన్మభూమి, మా ఊరు గ్రామసభలును ఏర్పాటుచేసిందని ఎంపీపీ వేల్పుల దేవమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు ఇంటూరి సౌజన్యలు తెలిపారు. యద్దనపూడి మండలం పడమర పెద్దివారిపాలెం, గన్నవరం, పూనూరు, గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను తెలుసుకున్నారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను సభల్లో పంపిణీ చేశారు. గన్నవరం సభలో గ్రామీణ వైద్యుడు విజయ్‌కుమార్‌ను ఎంపీపీ దేవమ్మ, సర్పంచి నల్లపనేని వీరమ్మలు ఘనంగా సత్కరించారు. పెద్దివారిపాలెం జరిగిన సభలో జడ్పీటీసీ గ్రామస్తుల నుంచి వినతులను సేకరించి సమస్యల పరిష్కారినికి తోడ్పాటునందిస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో రాంబాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, రావిపాటి సీతయ్య, నల్లపనేని రంగయ్యచౌదరి, ఇంటూరి మురళి, సర్పంచి బోయపాటి సాంబశివరావు, ఈవో మురళి తదితరులు పాల్గొన్నారు.

చిననందిపాడులో...

చిననందిపాడు (పర్చూరు) న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పారదర్శకంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ కమిషనర్, పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి కేఆర్‌బీహెచ్‌ఎన్.చక్రవర్తి తెలిపారు. చిననందిపాడులో బుధవారం జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో పాల్గొన్నారు. సభకు సర్పంచి ఆళ్ల మోహనరావు అధ్యక్షత వహించారు. అర్హులందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వ్యవసాయాధికారి కె.శివనాగప్రసాద్ మాట్లాడారు. రైతులు ఉద్యాన శాఖ పంటల సాగు అలవర్చుకోవాలని ఉద్యానశాఖాధికారిణి శ్రీలక్ష్మి కోరారు. అనంతరం వెలుగు ఏపీఎం రామకృష్ణ మాట్లాడారు. రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకను ప్రజలకు ప్రత్యేక అధికారి చక్రవర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఉషారాణి పంపిణీ చేశారు. తాగునీరు కలుషితంగా ఉందని గ్రామస్థులు సభ దృష్టికి తెచ్చారు. ఎంపీడీవో ప్రమీలాదేవి, ఉప తహసీల్దార్ జి.ప్రభాకరరావు, సీడీపీవో విజయగౌరి, ఎంపీటీసీ సభ్యుడు అడ్డగడ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య, ఆర్ఐ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇనగల్లులో జన్మభూమి సభ నిర్వహించారు.



కేశవరప్పాడు సభలో మాట్లాడుతున్న డీఎస్వో వెంకటేశ్వర్లు

అన్నంబొట్లపాలెంలో...

అన్నంబొట్లవారిపాలెం (పర్చూరు): జన్మభూమి సభలలో ప్రజలు ఇచ్చే అర్జీలను పారదర్శకంగా పరిష్కరిస్తామని తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు తెలిపారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్నంబొట్లవారిపాలెంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పింఛన్లు, తెల్లకార్డులు తదితర అవసరాల కొరకు 37మంది వినతి పత్రాలు అందజేశారు. ఐదుగురికి తెల్లరేషను కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ శ్రీలక్ష్మి, ఆర్ఐ హనుమంతరావు, సర్వేయర్ శ్రీనివాసరావు, సర్పంచి దారా సునీత, ఎంపీటీసీ సభ్యుడు పి.పోతురాజు, ఉప సర్పంచి అప్పలనేని వెంకటేశ్వర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేశవరప్పాడు (కారంచేడు) న్యూస్‌టుడే: పేద ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీఎస్వో, కారంచేడు మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు కోరారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా కారంచేడు మండలం కేశవరప్పాడులో బుధవారం గ్రామసభ నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మాదాసు మరియమ్మ, తహసీల్దార్ సీహెచ్.రమేష్, ఎంపీడీవో ఎన్.ఉమ, వ్యవసాయాధికారిణి నక్కా ప్రవీణ, ఏపీఎం రవికుమార్, ఏపీఎం లక్ష్మీదేవి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న యార్లగడ్డ లక్ష్మి



ఇంకొల్లు : ఉపకార వేతన మంజూరు పత్రం అందచేస్తున్న ప్రభాకరరావు



పర్చూరు: కార్డు పంపిణీ చేస్తున్న ప్రత్యేక అధికారి చక్రవర్తి



పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపు

చినగంజాం, న్యూస్‌టుడే: విద్యార్థులు, ప్రజలు పుస్తక పఠనంతో విజ్ఞానం పెంచుకోవాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ పి.పార్వతి అన్నారు. చినగంజాం గ్రంథాలయాన్ని బుధవారం రాత్రి 8 గంటల సమయంలో సందర్శించారు. ఈ సందర్భంగా పార్వతి విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా పర్యటలో భాగంగా బుధవారం మార్టూరు, ఉప్పుగుండూరు, చినగంజాం గ్రంథాలయాల్ని సందర్శించానన్నారు. మార్టూరులో గ్రంథపాలకుడు సెలవులో ఉండగా, ఉప్పుగుండూరు ఒకరే పాఠకుడు ఉన్నాడన్నారు. చినగంజాంలో పాఠకులు ఎక్కువగా ఉన్నారని కొనియాడారు. రాష్ట్రంలో 2,300 గ్రంథాలయాలున్నాయన్నారు. సెలవుల సమయంలో పిల్లలను సమీపంలోని గ్రంథాలయాలకు వెళ్లేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. చినగంజాంలాంటి చోట్ల దాతలు సహకారం బాగుందన్నారు. చినగంజాం గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న కొందరు విద్యార్థునులతో పార్వతి మాట్లాడారు. గ్రంథపాలకుడు అళహరి లక్ష్మీనరసింహాచార్యులు పాల్గొన్నారు. ఇటీవల గ్రంథాలయ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలకు చెందిన జ్ఞాపికను పార్వతికి గ్రంథపాలకుడు అందజేశారు.



దస్త్రాలను పరిశీలిస్తున్న డీపీఎల్ పార్వతి

దాతల సాయంతో ముందడుగు

చినగంజాం, న్యూస్‌టుడే: దాతల సాయంతో విద్యార్థులు ముందడుగు వేయాలని ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ అన్నారు. స్థానిక ఇస్లామ్‌పేటకు చెందిన దివంగత విశ్రాంత ఎస్సై సయ్యద్ అక్తర్‌అలీ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ కలామ్ అజాద్ చినగంజాం జడ్పీ పాఠశాలలోని తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు చెందిన 154 మంది పదో తరగతి విద్యార్థులకు అభ్యసన సామగ్రి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షులు డాక్టర్ కె.కృష్ణమూర్తి, తెదేపా నాయకులు పఠాన్ లతీఫ్‌షా, షేక్ కరీముల్లా, ఉపాధ్యాయులు గంటా వీరాంజనేయులు, ఎస్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



అభ్యసన సామగ్రి అందజేస్తున్న దృశ్యం

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80080 06619
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

కూరగాయల ధరలు

వంకాయ: 26, దొండకాయ: 24, బీరకాయ: 40, బెండకాయ: 30, చిక్కుళ్లు: 30, క్యాబేజీ: 26, దోసకాయ: 24, దుంప: 22, టమాట:16, క్యారెట్: 60, కాకరకాయ: 36, మిరపకాయ: 30, గోంగూర కట్ట: 5

పర్చూరు



సావిత్రిబాయి జీవితం ఆదర్శప్రాయం

కుంకలమర్రు (కారంచేడు) న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జీవితం మహిళా ఉపాధ్యాయునులకు ఆదర్శమని ఎంపీటీసీ సభ్యురాలు రావి రాజేశ్వరి అన్నారు. కారంచేడు మండలం కుంకలమర్రు ప్రాథమిక పాఠశాలలో బుధవారం పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని రాజేశ్వరి కొనియాడారు. సమ్మేటివ్ 2 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్‌ఎల్‌ఎన్. సత్యనారాయణ, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయుడు పావులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చినగంజాం పరిధిలో...

మున్నంవారిపాలెం, పల్లెపాలెం, (చినగంజాం), న్యూస్‌టుడే: మున్నంవారిపాలెం, పల్లెపాలెం ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్నంవారిపాలెం పాఠశాలలోని పల్లపోలు హిమంతేశ్వరీ, నాగకుమారీలను బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరహరి చంద్రశేఖర్, సిద్దం నాగమల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. పల్లెపాలెం యూపీ పాఠశాలలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయనిలు విజయకుమారి, లక్ష్మీసుబ్బులు, జ్యోత్స్న, ఆనంతలక్ష్మిలను పాఠశాల సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గణేష్, ఎంఈవో వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు సోమయ్య, ఉపాధ్యాయులు జి. రమేష్, ధనరాజ్, భాస్కరరావు, ఏసోబు, వెంకటేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పావులూరులో...

పావులూరు(ఇంకొల్లు)న్యూస్‌టుడే: పావులూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే .జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా విద్యకు సావిత్రిబాయి చేసిన కృషిని మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయని సీహెచ్. గిరిజారాణి ఉపాధ్యాయనిలు పి. హైమవతి, బి. శివకుమారిని పాఠశాల పక్షాన సావిత్రిబాయి పూలే అవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహచ్. శ్రీనివాసరావు, బడేషా, రమేష్, సుభాకర్, అంకినీడు, భాస్కరరావు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న ఎంఈవో సుబ్రమణ్యం, సర్పంచి జగదీశ్వరి

సావిత్రీబాయికి నివాళి

యద్దనపూడి, న్యూస్‌టుడే: బాలికా విద్యకు శ్రమించిన మహనీయురాలు సావిత్రీబాయిపూలే అని ఎంఈవో పి. సుబ్రమణ్యేశ్వరరావు అన్నారు. యద్దనపూడి ప్రాథమిక పాఠశాల్లో బుధవారం ఆమె జయంతిని ఘనంగా నిర్వహించి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సర్పంచి కనపర్తి జగదీశ్వరి, రావి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఇంకొల్లు : సన్మానం పొందిన ఉపాధ్యాయనులు


మున్నంవారిపాలెంలో నాగకుమారిని సత్కరిస్తున్న దృశ్యం


కారంచేడు : నివాళి అర్పిస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

పర్చూరు	8008574100
ఇంకొల్లు	8008574102
చినగంజాం	8008574103
మార్టూరు, యద్దనపూడి	8008574106

గ్యాస్ సమాచారం

పర్చూరు: 30.12.17; చినగంజాం: ఇండేన్ గ్యాస్: 02.01.18; ఇంకొల్లు: ఇండేన్ గ్యాస్: 2.1.18. మార్టూరు: ఇండేన్ గ్యాస్ 29.12.17, భారత్ గ్యాస్ 29.12.17

మార్టూరు మార్కెట్ సమాచారం

మార్టూరు: మార్టూరు కూరగాయల మార్కెట్‌లో బుధవారం రైతుల నుంచి 10 కిలోల కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. వంకాయలు (130 -150), బెండకాయలు (180 -230), దొండకాయలు (90- 100), కాకరకాయలు (180-200), గోరుచిక్కుళ్లు (140- 160), బీరకాయలు (160-200), క్యారెట్ (270-300), బీట్‌రూట్ (200-230), క్యాబేజి (80-100), క్యాలీఫవర్ (100-120), మిర్చి (120-190), మునగకాయలు (1200-1300), పొట్లకాయలు (100-130), బంగాళదుంపలు (100-120), ఉల్లిపాయలు (300-330), టమాటా (26 కిలోలు రూ. 100- 150), దోసకాయలు (50 కిలోలు రూ. 500-6000), సొరకాయ (ఒకటి రూ. 4- 6).

ఇళ్ల స్థలాలిచ్చే వరకూ పోరాటం


ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నినాదాలు చేస్తున్న బాధితులు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మండలంలోని ఇళ్లులేని నిరుపేదలందరికి ఇళ్ల స్థలాలను ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని పలు ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. చినగంజాం మండల ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు, సీపీఎం పర్చూరు ప్రాంత కన్వీనర్ జి. ప్రతాప్‌కుమార్‌లు మాట్లాడుతూ కడవకుదురులోని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన సుమారు 200 కుటుంబాల వారు గత ఇళ్ల స్థలాల కోసం అర్జీలు పెట్టుకొని గత నాలుగేళ్లగా పట్టాల కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. చినగంజాంలోని సర్వే నంబర్లు 828, 829లో ఇటీవల కడవకుదురులోని నిరుపేదలు పాకలు వేసుకుంటే అధికారులు వాటిని బలవంతంగా తొలగింపజేశారన్నారు. జిల్లా యానాది సంఘం ప్రధాన కార్యదర్శి అద్దంకి అంకారావు , చినగంజాం మండల ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు గంధం వెంకట్రావు, గోసు శ్రీనివాసరావు మాట్లాడారు. అనంతరం ఉప తహసీల్దారు జయలక్ష్మికి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.

తెరపై ఈనాడు

పర్చూరు: భాస్కర్: ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి , శేషుమహల్: ఒక్క క్షణం , **చినగంజాం:** మార్నింగ్‌షో, ఫస్ట్‌షో: హలో, మ్యాట్నీ, సెకెండ్‌షో : ఎంసీఏ **ఇంకొల్లు: అలంకార్:** 2 కంట్రీస్, **రామకృష్ణ:** ఎంసీఏ, **చెంచులక్ష్మి:** ఒక్క క్షణం

13 నుంచి రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన

అన్నంబొట్లవారిపాలెం (పర్చూరు) న్యూస్‌టుడే: తెలుగురాష్ట్రాల స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఈనెల 13 నుంచి పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెంలో జరుగుతాయని నిర్వాహక కమిటీ సభ్యులు గోరంట్ల భాస్కరరావు, కొనకంచి సుబ్బారావు తెలిపారు. దాతల సహకారంతో మూడు దశాబ్దాలుగా నిర్విఘ్నంగా నిర్వహిస్తూ పశుపోషకుల అభినందనలు గ్రామస్థులు అందుకుంటున్నారు. ఈఏడాది పెద్ద సైజు విభాగంలో ప్రథమ బహుమతి రూ. 60,116లు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పెద్దసైజు, సబ్ జూనియర్, సేద్యం విభాగం, 6 పళ్లు, 4 పళ్లు, 2 పళ్లు విభాగాలలో పోటీలు జరుగుతాయని వివరించారు. సబ్ జూనియర్స్, సేద్యం విభాగం, 6 పళ్ల విభాగాలలో ఐదేసి బహుమతులు, మిగిలిన విభాగాలలో ఆరేసి బహుమతులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పోటీలు ప్రారంభోత్సవం రోజు ఉదయం కోడెదూడల అందాల పోటీలు జరుగుతాయని చెప్పారు. గ్రామానికి చెందిన స్నేహమిత్ర యువత ఆధ్వర్యంలో ముగ్గురు విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. సబ్‌జూనియర్స్ విభాగంలో రూ. 35,116లు, సేద్యం విభాగంలోల రూ. 30,116లు, 6 పళ్ల విభాగంలో రూ. 25,116లు, 4 పళ్ల విభాగంలో రూ. 15,116లు, 2 పళ్ల విభాగంలో రూ. 12,116లు ప్రథమ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

న్యాయమూర్తి నీటి పథకం పరిశీలన

చెరుకూరు (పర్చూరు) న్యూస్‌టుడే: న్యాయసేవాధికార సంస్థ ఆదేశాలతో మరమ్మతులు చేసిన పర్చూరు మండలంలోని చెరుకూరు చెరువు, నీటి పథకాన్ని సీనియర్ సివిల్ జడ్జి రాజా వెంకటాద్రి పరిశీలించారు. బుధవారం చెరుకూరు గ్రామంలో పర్యటించారు. నీటి సరఫరాపై గ్రామస్థులతో మాట్లాడారు. చెరువు నీరు కలుషితంగా ఉండడంపై కొద్ది నెలల క్రితం గ్రామస్థులు జిల్లా న్యాయసేవాధికార సంస్థకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా జడ్జి ప్రియదర్శిని ఆదేశాలతో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టింది. చెరువులోని తామరను తొలగించేందుకు దేవాదాయ శాఖ చర్యలు తీసుకుంది. నీటి సరఫరా సక్రమంగా చేయకుంటే వైదొలగాలని పైలెట్‌ప్రాజెక్టు కమిటీఛైర్మన్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పష్టం చేశారు. పైలెట్‌ప్రాజెక్టు కమిటీ వైదొలగగా గ్రామ పంచాయతీ నీటి సరఫరా బాధ్యతను చేపట్టింది. ఈనేపథ్యంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాజావెంకటాద్రి గ్రామానికి వచ్చి నీటిని పరిశీలించారు. నీటి సరఫరాపై గ్రామస్థులతో చర్చించారు. ఆయన వెంట ఛైల్డ్ లైన్ ప్రతినిధి సాగర్, తదితరులున్నారు.

ఒప్పంద విద్యుత్తు కార్మికుల నిరసన

చీరాల, న్యూస్‌టుడే : ఒప్పంద విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక ఉద్యోగులు భోజన విరామ సమయం డీఈ కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహించి డీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్, మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు ఎంతో కాలంగా పనిచేస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. పవన్‌కుమార్, సలీం, సురేష్, ప్రభుదాసు, సుబ్రహ్మణ్యం, ప్రభాకరరెడ్డి, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

క్వారీ కార్మికుడి ఆత్మహత్య

వలపర్ల, మార్టూరు, న్యూస్‌టుడే: కంకర పరిశ్రమకు చెందిన క్వారీలో పనిచేసే కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జంగమహేశ్వరపురంలో జరిగింది. ఎస్సై వి. నాగమల్లేశ్వరరావు బుధవారం ఘటనపై వివరాలు అందించారు. బస్తర్ జిల్లాకు చెందిన పీసన్(35)మద్యం తాగి రావడంతో అతని భార్య రాంబోతిల మధ్య మంగళవారం అర్ధరాత్రి వివాదం రేగిందన్నారు. దీంతో మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి ఆత్మాహత్యాయత్నం

వలపర్ల(మార్టూరు), న్యూస్‌టుడే: మండలంలోని వలపర్లకు చెందిన అనిల్ అనే వ్యక్తి ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో బుధవారం మెరుగైన వైద్యసేవల కోసం గుంటూరుకు తరలించారు. ముందుగా మార్టూరు వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన సేవలకోసం 108లో గుంటూరు తరలించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram City Union Finance Ltd., Chirala branch issued the following notice to the general public.

My Client intends to grant loan to the applicant 1) Kakolu Venkateswara Rao S/o Koteswararao R/o Marturu village and Mandal, Prakasam Dist., A.P. 2) Kakolu Sujatha W/o Kakolu Venkateswararao R/o Marturu Village and Mandal (co-obligant) offered the following notice schedule property as a security of the Business Loan granted to the above said person and after scrutinasation of the documents pertaining to the notice schedule property by the way of registered mortgage as such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, disputes etc., shall be informed to my client or to me within 7 days from the date of notice otherwise later objections will not bind my client in this regards

Schedule: Item No.2: Prakasam District - Marturu Mandal - Ongole RD. Marturu SRO - Marturu Grama Panchayat - Marturu village revenue sy.No. 718/3 - Sri Sai Gardens -Plot No.7 - an extent of 238 sq.yards vacant site bounded by; **East:** 20ft. width road - 28 ft. **South:** Atluri SrinivasaRao Plot No.6 - 76ft.06inch. **West:** 20ft. width road- 28ft. **North:** Kakolu RamaRao's Plot No.8 - 46ft.06inch.

Place: Chirala Sd/- **G.Srinivasulu**
Date: 29-12-2017 Advocate, Chirala

సంతనూతలపాడు

5న బీఎస్పీ సమావేశం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులోని అంబేడ్కర్ భవనంలో ఈ నెల అయిదో తేదీన బీఎస్పీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ప్రతినిధి పాలడుగు రాంబాబు తెలిపారు. అంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే సురేష్

పార్టీలకు అతీతంగా అభివృద్ధి సాధిద్దాం

దొడ్డవరం (మద్దిపాడు), న్యూస్‌టుడే: పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి అధికారి, ప్రజాప్రతినిధి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. బుధవారం... దొడ్డవరం, గార్లపాడు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను, రేషన్ కార్డులు అందేలా చూడాల్సిన బాధ్యత జన్మభూమి కమిటీపై ఉందన్నారు. అభివృద్ధిలో మండలం చాలా వెనుకబడి ఉందన్నారు. ఎంపీపీ నారా విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా... అన్ని ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు జయంత్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నామన్నారు. ముందుగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో 31 అర్జీలు రాగా వాటిలో 15 వెంటనే పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, సర్పంచి వెల్లెపు భూదేవమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు చినవీరాంజమ్మ, తెదేపా మండల కార్యదర్శి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు ప్రసీద, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



కబడ్డీలో తలపడుతున్న బాలికలు

నిధుల మంజూరుకు మంత్రి హామీ

చీమకుర్తి, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం చీమకుర్తిలోని బోర్డు పాఠశాల వద్ద వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, కలెక్టర్ వినయ్‌చంద్, ఎమ్మెల్సీ బలరామకృష్ణమూర్తి, ఎమ్మెల్యే సురేష్, మాజీ ఎమ్మెల్యే బీఎన్.విజయ్ కుమార్ తదితరులు ముందుగా గోపూజ నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సందర్శించారు. ఐసీడీఎస్, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. చిన్నారులు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం తదితరాలపై సీడీపీవో భారతి తదితరులు వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ శిబిరాన్ని సందర్శించిన మంత్రి బీపీ పరీక్ష చేయించుకున్నారు. మహిళలు తీర్చిదిద్దిన రంగవల్లులను ఆసక్తిగా తిలకించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. తహశీల్దారు అశోక్‌వర్ధన్, ఆయా శాఖల అధికారులు డాక్టర్ సురేంద్రప్రసాద్, కె.గోపీచంద్, టి.కిశోర్‌బాబు, టీపీవో లక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, నాయకులు కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి శేషగిరి, గొల్లపూడి సుబ్బారావు, వెంగన్న, ఎస్.ఆంజనేయులు, తాతినేని శ్రీనివాసరావు, నూకల సుబ్రమణ్యం, జి.కోటేశ్వరరావు, జి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

● గత రెండేళ్లుగా సుబాబుల్, జామాయిల్ కర్ర కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారని... వారికి మేలు కలిగేలా చర్యలు తీసుకోవాలని జన్మభూమి కమిటీ సభ్యులు కాట్రగడ్డ రమణయ్య కోరారు. ఈ విషయమై మద్దిపాడు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పమిడి వెంకట్రావు స్పందిస్తూ... ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల ఉప సంఘం సూచనల మేరకు మద్దతు ధరకు సంబంధించి త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయని చెప్పారు. సంక్రాంతి తర్వాత కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయని చెప్పారు.

● మండలంలోని ఆర్‌ఎల్‌పురం, పల్లామల్లిల్లో నిర్వహించిన జన్మభూమి మా ఊరు గ్రామ సభల్లో ప్రజలు ఆయా సమస్యలపై అధికారులకు అర్జీలు అందజేశారు. సర్పంచులు పమిడి వెంకట్రావు, పెద అంకమ్మ గ్రామసభలకు అధ్యక్షత వహించారు. ఆర్‌ఎల్‌పురం పంచాయతీ పరిధిలో భూములు సమగ్రంగా సర్వే నిర్వహింప చేయాలని పలువురు దరఖాస్తు అందజేశారు. పల్లామల్లిలో వివిధ పనుల కోసం 70 వరకు దరఖాస్తులు అందాయి. తహసీల్దారు యు.అశోక్‌వర్ధన్, ఎంపీడీవో కె.కుసుమకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రామసాని సూర్యచంద్రరావు, పశువైద్యాధికారులు కె.ప్రశాంతి, మురళీమోహన్, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



వ్యవసాయ ఉత్పత్తుల గురించి మంత్రికి వివరిస్తున్న అధికారులు

అభివృద్ధికి అండ...

చీమకుర్తి సమగ్ర మంచినీటి పథకంతో పాటు నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చిన అంశాలకు తక్షణం నిధులు మంజూరు చేస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. 'మంత్రి రాకతోనైనా సమస్యలు తీరేనా...?' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన పలు సమస్యలను నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రూ.67 కోట్ల మంచినీటి పథకానికి త్వరలో టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. కార్యాలయ భవనం స్థలం విషయాన్ని శనివారంలోగా పరిష్కరించాలని మంత్రి సూచించారు. సైడు కాలువల, రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్లస్థలాలకు భూమి కొనుగోలు కోసం తక్షణం రూ.2 కోట్లు నిధులు మంజూరు చేస్తానని చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.వెంగన్న తదితరుల ఆధ్వర్యంలో మంత్రిని సత్కరించారు.

కుటుంబ శ్రేయస్సుతోనే అభివృద్ధి సాధ్యం



అన్నప్రాసన చేస్తున్న ప్రత్యేక అధికారి లక్ష్మీదుర్గ

నిడమానూరు (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: కుటుంబ, సమాజ శ్రేయస్సుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు పేర్కొన్నారు. నిడమానూరు, కొత్తకోట, తక్కెళ్లపాడులో బుధవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ ఛైర్మన్ హరిబాబు మౌనదీక్షలో ఉండడంతో... ఆయన రాసి ఇచ్చిన మాటలను ప్రత్యేక అధికారి లక్ష్మీదుర్గ చదివి వినిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కలలుగంటున్న స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అంతా కలిసి పనిచేయాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటు పడాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రతి ఒక్కరికీ చేయూతనిచ్చేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ వీరయ్య చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్ర స్థాయిలో అందరికీ అందుతున్నాయా లేదా అన్న విషయం తెలుసుకోవడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ప్రతి అడుగులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉంటున్నారన్నారు. అనంతరం... ప్రత్యేక అధికారి లక్ష్మీదుర్గ చిన్నారులకు అన్నప్రాసన చేశారు. లబ్ధిదారులకు ఉపకార వేతనాలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో కవితా చౌదరి, తహసీల్దారు సుజాత, సర్పంచులు అన్నపూర్ణమ్మ, తెలగతోటి పోతురాజు, ఎంపీటీసీ సభ్యురాలు విజయమ్మ, పలుశాఖాధికారులు, నాయకులు పాల్గొన్నారు.



ఉపకార వేతనాలను అందజేస్తున్న జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు

బాలల హక్కులు పరిరక్షించాలి

మాచవరం (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: నిరాదరణకు గురైన బాలలకు అండగా నిలిచి... వారి ఉన్నత భవిష్యత్తుకు అంతా కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి టి.రాజా వెంకటాద్రి పేర్కొన్నారు. బుధవారం... మాచవరంలోని ఆశాసదన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. సదన్‌లో అందిస్తున్న వృత్తి శిక్షణలను బాలలు సద్వినియోగం చేసుకుని... మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. వివిధ అంశాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి ఎన్.జ్యోతి సుప్రియ, పారా లీగల్ వలంటీర్ బి.వి.సాగర్, ఆశా సదన్ ఇన్‌ఛార్జి జయశ్రీ నాగేశ్వరరావు, బుజ్జిబాబు, పావని పాల్గొన్నారు.



ఆశాసదన్‌లో వివరాలు తెలుసుకుంటున్న సీనియర్ సివిల్ జడ్జి టి.రాజావెంకటాద్రి

చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులో చంద్రన్న కానుక సరకులను పంపిణీ చేశారు. బుధవారం రాత్రి... సర్పంచి ఆర్.అంకారావు, తహసీల్దారు నీలకంఠేశ్వరరావు రేషన్ కార్డుదారులకు సరకులు అందజేశారు. కార్యక్రమంలో మన్నం రంగనాయకమ్మ, జన్మభూమి కమిటీ సభ్యుడు మట్టా పోలిశెట్టి పాల్గొన్నారు.

● నాగులుప్పలపాడు మండలం ఓబన్నపాలెంలో చంద్రన్న సరకులు పంపిణీ చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు ఖాజావలి, జడ్పీటీసీ సభ్యురాలు ఎస్.కె.ఇమాంబీ, మాజీ సర్పంచి విజయ్‌కుమార్, నాయకులు పి.బాబూరావు చేతుల మీదుగా సరకులు అందజేశారు.



సరకులు పంపిణీ చేస్తున్న సర్పంచి అంకారావు

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 50837
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

తెరపై ఈనాడు

ఒంగోలు: రత్నమహల్- ఒక్క క్షణం, జుమాంజి, గోరంట్ల కాంప్లెక్స్- ఒక్క క్షణం, మళ్లీ రావా, ప్రాజెక్ట్ జడ్, టైగర్ జిందా హై, జుమంజి, గోపి- ఎంసీఏ, సరోజ్‌మయూరి- 2 కంట్రీస్, తులసీరామ్- ప్రాజెక్ట్ జడ్, సత్యం- హలో!, జయరామ్- గరుడ వేగ

సంతనూతలపాడు

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ
వంటి శుభసందర్భాలకు ఈనాడులో
తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
జీఎస్‌టీ 5% అదనం
వివరాలకు సంప్రదించండి :సంతనూతలపాడు
9701112824, 8008709902
9652666030, 8008709904

ఆదర్శనీయురాలు సావిత్రిబాయి పూలే



సంతనూతలపాడులో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, నాయకులు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటరులో సమాచార హక్కు చట్టం ప్రచార వేదిక ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సంకె సుబ్బారావు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి సావిత్రి బాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇస్తర్ల శ్రీనివాసరావు, సురేష్, ఎడ్లూరి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండ్లాపల్లి (మద్దిపాడు), న్యూస్‌టుడే: అందరికీ ఆదర్శనీయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. గుండ్లాపల్లి, మద్దిపాడులో ఆమె జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మోపర్తి శ్రీనివాసరావు, కాలేషా, కేశవులు, మనోరమ, సంధ్యారాణి, వీరమ్మ, యలమందమ్మ తదితరులు పాల్గొన్నారు.

● మద్దిపాడు ఎమ్మార్సీలో ప్రధానోపాధ్యాయుడు ధర్నాసి చిరంజీవి ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టారు.



గుండ్లాపల్లి పాఠశాలలో...

ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. శ్రీనివాసులు, హనుమంతరావు, వెంకటేశ్వరావు, రాజ్‌కుమార్, శేషారావు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బీమా నగదు అందజేస్తున్న కైలా శ్రీను

చంద్రన్న బీమా సాయం అందజేత

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పేర్నమిట్టకు చెందిన పి.ఈశ్వరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె చంద్రన్న బీమా సభ్యురాలు కావడంతో ఆ కుటుంబానికి... తక్షణ సాయంగా మట్టిఖర్చుల నిమిత్తం రూ.5 వేలను 42వ డివిజన్ అధ్యక్షుడు కైలాశ్రీను బుధవారం అందజేశారు. మిగిలిన మొత్తం త్వరలో అందుతుందని బీమా మిత్ర సుభాషిణి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎం.పోలయ్య, ఎన్.మధు, సైదులు పాల్గొన్నారు.

5 నుంచి ఆటల పోటీలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని చీమకుర్తి మండలం కె.అగ్రహారం ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జీర్ణోద్ధరణ కైంకర్య పోషకులు శిద్దా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 5 క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. 8 నుంచి కబడ్డీ, వాలీబాల్ పోటీలు, 10న పెద్దలకు తాడు లాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల వారు ఈ నెల 5లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 95737 36053, 95151 51600 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

* 9న ముగ్గుల పోటీలు: ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న మహిళలకు ముగ్గులు పోటీలు, కుర్చీలాట, తాడాట, నిమ్మకాయ-చెంచా, వెనుకకు నడవడం వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శిద్దా సూర్యకుమారి తెలిపారు. ఆసక్తిగల వారు 96767 64815, 99856 11285 నెంబర్లలో సంప్రదించాలన్నారు.



కర్నూలు రహదారిలో కొమ్మలు నరికేసిన వేపచెట్టు

చరిత్రను నేలకూల్చారు!

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఏళ్ల చరిత్ర కలిగిన వేప చెట్టును నిలువునా నరికేశారు. కర్నూలు రహదారిపై ఎండ్లూరు చెరువుకు నీరు తరలించే కాలువ సమీపంలో పత్తి మిల్లును ఏర్పాటు చేయదలిచారు. మిల్లుకు విద్యుత్తు సరఫరా చేసేందుకు స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. వీటికి అడ్డంగా ఉందని... ఎటువంటి అనుమతి లేకుండా ఏళ్ల చరిత్ర కలిగిన వేప చెట్టును సగానికి పైగా నరికేశారు. ఉన్న మూడు పెద్ద కొమ్మల్లో రెండింటిని యంత్రంతో కోసేశారు. ఈ దృశ్యం చూసిన వారంతా... చెట్టును ఇలా కొట్టేశారేంటి అని వాపోయారు. అధికారులు ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోకపోవడం విశేషం.

ఉత్సాహంగా ఆటల పోటీలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. బండ్లమూడి, దేవరపాలెం, ఆర్ఎల్‌పురం, గోనుగుంట జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.



దేవరపాలెం ఉన్నత పాఠశాలలో కబడ్డీలో తలపడుతున్న బాలికలు

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

మద్దిపాడు, న్యూస్‌టుడే: మాదిగ హక్కుల కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగను... కేసీఆర్ ప్రభుత్వం అరెస్టు చేయడం తగదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు అన్నంగి వెంకట్రావు అన్నారు. ఇందుకు నిరసనగా బుధవారం... కేసీఆర్ దిష్టిబొమ్మను మద్దిపాడులో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అరెస్టు వంటి చర్యలతో ఉద్యమం ఆగిపోదన్నారు. కార్యక్రమంలో విజయరాజు, మోహన్‌రావు, నాగబాబు, వినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పోలవరం ప్రాజెక్టు సాధనకు పాదయాత్ర

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు సాధన కోసం పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి ఈ నెల 7 నుంచి 10 వరకూ చేపట్టిన పాదయాత్రను కాంగ్రెస్ కార్యకర్తలంతా జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం ప్రాజెక్టును పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పూర్తి చేస్తుందని ప్రకటించగా, ఇప్పుడు మాట మార్చి మోసం చేస్తున్నారన్నారు. కేంద్రం హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పీసీసీ అధ్యక్షుడు చేపట్టిన పాదయాత్ర ఈ నెల 10న పోలవరం వద్ద సామూహిక సత్యాగ్రహంతో ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీపతి ప్రకాష్, యాదాల రాజశేఖర్, లక్ష్మారెడ్డి, రసూల్, యుగంధర్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రకు ప్రజల్ని సమీకరించే అంశంపై చర్చించేందుకు ఈ నెల 5న పీసీసీ ఉపాధ్యక్షుడు తులసీరెడ్డి ఒంగోలుకు వస్తున్నట్లు సుధాకరరెడ్డి తెలిపారు.

మాజీ సర్పంచి మృతి

చీమకుర్తి (గాడిపర్తివారిపాలెం) న్యూస్‌టుడే: గాడిపర్తివారిపాలెం మాజీ సర్పంచి పంబా వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఎంపీటీసీ సభ్యులు విజయ్ భాస్కర్‌రెడ్డి, సర్పంచి సుబ్బారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి తదితరులు ఆయన మృతికి సంతాపం ప్రకటించి... కుటుంబ సభ్యులను పరామర్శించారు.



గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

రాఘవయ్య సేవలు మరువలేనివి

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత స్థలాలను దానంగా ఇచ్చిన గొప్పవ్యక్తి ఆరి రాఘవయ్య అని ఎస్సై సురేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో రాఘవయ్య 23వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు, పాఠశాలలకు తమ పొలాలను దానంగా ఇచ్చారన్నారు. నేడు అవి ఎందరికో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. ముందుగా రాఘవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి నరసింహారావు, గ్రంథపాలకుడు శ్యాంసన్, గంటా కోటేశ్వరరావు, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసరావు, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల జయప్రదానికి వినతి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: కనిగిరిలో జరగనున్న సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి షేక్ మాబు పేర్కొన్నారు. బుధవారం... సంతనూతలపాడులో సీపీఎం మహాసభలకు మద్దతుగా బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమరభేరి మోగించేందుకు సీపీఎం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు దిగజారాయన్నారు. సాగరు కాలువ చివరి భూములకు నీరందడం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న వైకాపా సైతం సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. 8, 9, 10 తేదీల్లో జరగనున్న సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ముందుగా సుందరయ్య భవనం నుంచి పోలీస్ స్టేషన్, మద్దులూరు బస్టాండ్ మీదగా బస్టాండ్ వరకు ద్విచక్రవాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎన్.వెంకటేశ్వర్లు, బంకా సుబ్బారావు, మస్తాన్, అబ్బూరి వెంకటేశ్వర్లు, తేళ్ల ప్రభుదాసు, దాసరి చినబాబు, రమణారావు, ఈదర సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం డివిజన్ కార్యదర్శి షేక్ మాబు

యర్రగొండపాలెం

బాల్యవివాహాలు అరికట్టాలి

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మండలంలోని వైడీపాడు ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు మహిళా సమతా సొసైటీ కార్యకర్త నారాయణమ్మ జెండర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. గ్రామాల్లో ఇప్పటికీ అమ్మాయిలపై తల్లిదండ్రులు వివక్షతను చూపుతున్నారని వారికి ధైర్యం చెప్పి ఉన్నత స్థాయికి ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

మహిళా సర్పంచిపై దాడి అన్యాయం

పుల్లలచెరువు, న్యూస్‌టుడే: దోర్నాల మండలం నల్లగుంట్ల మహిళా సర్పంచిపై దాడి చేయడం హేయమైన చర్య అని దళిత ప్రగతి సమైఖ్య వ్యవస్థాపకుడు ఆదిమూలపు కొండయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ నియోజకవర్గంలోనే ఇటువంటి చర్యలు జరగడం బాధాకరమన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

❖ ఎమ్మెల్యే డేవిడ్‌రాజు



పెద్దారవీడు: జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



ముడివేములలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

పి.ముడివేముల(త్రిపురాంతకం), న్యూస్‌టుడే: కులమతాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ ఫథకాలను అందించి వారిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని యర్రగొండపాలెం ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు అన్నారు. మండలంలోని పి.ముడివేముల, జి.ఉమ్మడివరం గ్రామాల్లో బుధవారం జరిగిన 'జన్మభూమి-మా ఊరు' గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం 35 కుటుంబాలకు సాధికారి మిత్రలను నియమించిందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పింఛను, రేషన్‌కార్డు మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేజీ రహదారి నుంచి ముడివేముల వరకు తారు రోడ్డు మంజూరుకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన తెలిపారు. పరిసర గ్రామాల్లో విద్యుత్తు లోవోల్టేజీ నివారణకు ఉపకేంద్రాన్ని మంజూరు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. గుండ్లకమ్మ నదిపై వంతెన నిర్మాణంతో పాటు సాగర్ ఆయకట్టు దిగువ రైతులకు 3,200 ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు గుండ్లకమ్మపై లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేయిస్తామన్నారు. అంతకు ముందకు జన్మభూమి ప్రతిజ్ఞ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి ప్రసంగాన్ని అక్కడ ఏర్పాటు చేసిన టీవీ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ అధికారి జబ్బార్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ ఎన్.పోలప్ప, మండల ప్రత్యేకాధికారి చిన్నబాబు, తహసీల్దారు జి.జయపాల్, ఎంపీడీవో కె.మాణిక్యరావు, మండల ఉపాధ్యక్షురాలు కె.మాధవి, మండల పార్టీ కన్వీనర్ ఊట్ల సీతయ్య, సర్పంచి సుదర్శనం, నాయకులు దేవినేని చలమయ్య, పల్లె మార్కురాజు, ఎన్.జయప్రకాష్, జి.గురవయ్య, ఆళ్ల నాసర్‌రెడ్డి, వి.రఘురాములు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో...

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు వేదిక అని అధికారులు తెలిపారు. అయిదవ విడత జన్మభూమి సందర్భంగా బుధవారం గోళ్లవిడిపి, మురారిపల్లె గ్రామాల్లో గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా మురారిపల్లె ప్రభుత్వ పాఠశాల్లో సర్పంచి రాజయ్య అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఎంఈవో ఆంజనేయులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం అధికారులు, నాయకులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తహసీల్దార్ రత్నకుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యుడు నారాయణరెడ్డి, ఐసీడీఎస్ అధికారి కవిత, ప్రభుత్వ వైద్యుడు కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు. గోళ్లవిడిపిలో సర్పంచి ఆవులయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీడీవో హనుమంతురావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ లక్ష్మయ్య, విద్యుత్తు ఏఈ అల్లూరయ్య ఏపీవో సాంబశివరావు, ఏపీఎం సాగర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఏఈవో బాలాజీ గంగాధర్, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు సుబ్బమ్మ, వైద్యుడు శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువులో...

నాయుడుపాలెం(పుల్లలచెరువు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు సులోచన పేర్కొన్నారు. మండలంలోని నాయుడుపాలెం, పిడికిటివారిపల్లె పంచాయతీల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఈవోఆర్డీ వెంకటరెడ్డి నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. వైద్యసిబ్బంది ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు రాయితీపై రైతులకు అందించే వ్యవసాయ పరికరాలను, థైవాన్ స్ప్రేయర్లను ప్రదర్శనగా ఉంచారు. లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు, సంక్రాంతి చంద్రన్న కానుక సరకులను తహసీల్దారు పంపిణీ చేశారు. నాయుడుపాలెం 64, పిడికిటివారిపల్లెలో 81 అర్జీలు అందినట్లు ఈవోఆర్డీ వెంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీను, ఆవుల నారాయణమ్మ, గృహనిర్మాణ శాఖ ఏఈ రమణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరెడ్డి, పీఆర్ ఏఈ భాస్కరబాబు, ఇరిగేషన్ శాఖ ఏఈ చంద్రశేఖర్, ఆర్ఐ సుబ్బారావు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో...

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎంపీపీ ఎం.వేదాంత ప్రభాకర్ అన్నారు. గంటవానిపల్లె సర్పంచి కాశినాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. యడవల్లిలో సర్పంచి లూకయ్య అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీఎఫ్‌వో జయచంద్రారెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దారు వేణు, ఎంఈవో బి.మస్తాన్‌నాయక్, మండల పశువైద్యాధికారి నందన మండలంలోని పలుశాఖల అధికార్లు పాల్గొన్నారు.

పెద్దారవీడులో...

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మండలంలోని సుంకేసుల, పుచ్చకాయలపల్లి, గ్రామాలలో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు రమణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరై ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఎంఈవో వెంకటరెడ్డి జన్మభూమి ప్రతిజ్ఞను ప్రజలందరితో చేయించారు. అనంతరం ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచులు అనుముల వెంకటరమణ, కోలగొట్ల వెంకటలక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యుడు మల్లీశ్వరి, నాయకులు మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు, మల్లారెడ్డి, సహదేవుడు, పోలురాజు, వీరారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



గోళ్లవిడిపిలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో హనుమంతరావు



పుల్లలచెరువు: మాట్లాడుతున్న తహసీల్దారు సులోచన



గంటవానిపల్లెలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ ప్రభాకర్ తదితరులు

ఏకరూపు దుస్తుల అందజేత

మిట్టపాలెం(త్రిపురాంతకం), న్యూస్‌టుడే: మండలంలోని మిట్టపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఏకరూప దుస్తులను సర్పంచి ఊట్ల వెంకటేశ్వర్లు, హెచ్ఎం రామిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామిరెడ్డి మాట్లాడుతూ నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నందున పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ఆయన కోరారు. ప్రైవేటు చదువు వల్ల కుటుంబానికి ఆర్థిక భారంతో పాటు పిల్లలు మనోవికాసాన్ని కోల్పోతారని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేస్తున్న సర్పంచి వెంకటేశ్వర్లు, హెచ్ఎం రామిరెడ్డి



చిన్నారులకు అవగాహన కల్పిస్తున్న అబీదా

విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఆరోగ్యం-ఆనందం' కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. ఆహార నియమాలతో పాటు పరిసరాలను పరిశుభ్రత వంటి విషయాలపై అవగాహన కలిగి ఉన్నట్లయితే సంతోషంతో జీవించవచ్చని వైద్యసిబ్బంది పఠాన్ అబీదా తెలిపారు. సాంక్రమిక వ్యాధులు వాటి నివారణ గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఎన్.కాశింపీరా, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలి

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలంటూ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మండాది పీటర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై నిరాహార దీక్ష చేస్తున్న వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగను అరెస్టు చేయడం హేయనీమన్నారు. ఆయన్ను వెంటనే విడుదల చేసి పార్లమెంటు సమావేశాల్లో చట్ట బద్ధత కల్పించేలా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు పి.నాగరాజు, సుందరయ్య, మోజెస్, పురుషోత్తం, దేవదాసు, ఎంఎస్ఎఫ్ నాయకులు చందు, కోటి, మణి తదితరులు పాల్గొన్నారు.



తహసీలార్దు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఎంఆర్పీఎస్ నాయకులు

శిక్షణ పొందిన వారికి సాయం అందించాలి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడానికి గత ఏడాది జులైలో త్రిపురాంతకంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో 450 మంది కార్మికులు పాల్గొన్నారు. అప్పట్లో కార్మిక శాఖ వీరికి స్టైఫండ్ మంజూరు చేస్తామని తెలిపి ఇంతవరకు మంజూరు చేయలేదు. వెంటనే మంజూరు చేయాలని కోరుతూ బుధవారం యర్రగొండపాలెంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక డిప్యూటీ తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎ.యోగయ్య, సభ్యులు ఎం.చెన్నకేశవులు, మొగిలి చిన్నవెంకటేశ్వర్లు, షేక్ బచ్చాసాహెబ్, సీపీఐ నాయకులు చెన్నయ్య, కృష్ణగౌడ్, యరజర్ల వెంకటశివయ్య తదితరులు పాల్గొన్నారు.



డీటీ రమాదేవికి వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

అన్నదాత, ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35779 80085 35389
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంట్‌ను సంప్రదించండి లేదా ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి 80085 55132
1800-425-8888 ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

యర్రగొండపాలెం

మందకృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ ధర్నా

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మందకృష్ణ మాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని హనుమాన్ జంక్షన్‌కుంటలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. మాదిగల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంకాళ్ల శ్రీనివాస్, ఉప్పలపాటి నాగయ్య, అబ్రహం కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ ఇంట్లో శుభకార్యమా...
వేడుక ఏదైనా వేదిక ఒక్కటే...
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ వంటి శుభసందర్భాలకు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వండి.
జి.ఎస్.టి. 5% అదనం
వివరాలకు సంప్రదించండి : యర్రగొండపాలెం
9701112824, 8008709789, 7674014268

పూలే సేవలు ఎనలేనివి

❑ ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



పుల్లలచెరువు: సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేస్తున్న దృశ్యం

చాపలమడుగు(పుల్లలచెరువు), న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయులు డి.రామదాసు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో సావిత్రిబాయి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ లిల్లీ ప్రకాశవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను స్థానిక ఎస్టీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఓ.వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు ఎం.వి.హేమలత, ఎంఈవో ఆంజనేయులు, నలందా పాఠశాల కరస్పాండెంట్ పద్మజ, హెచ్.ఎం. ఇందిరాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల యూటీఎఫ్ మహిళా కార్యదర్శి సుధాకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత జ్యోతిరావు, సావిత్రిబాయి పూలేల చిత్రపటానికి ఎంఈవో బి.మస్తాన్‌నాయక్, సర్పంచి తత్తూరి మరియమ్మ, ఉపాధ్యాయులు సుధారాణి, తులసి, ఏసురత్నం, శ్రీదేవిలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు సావిత్రిబాయి విద్యారంగానికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, వర్ధన్, ఉపాధ్యాయులు షరీఫ్, రామకృష్ణనాయక్, లావణ్య, సౌజన్య సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: తొలి మహిళా ఉపాధ్యాయని సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను స్థానిక జడ్పీ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు.



వై.పాలెం: పూలే చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

హెచ్ఎం టి.రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే నిరుపేదలకు సేవలు అందించిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులకు బహుమతులు ప్రదానం చేశారు.

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మండలంలోని ఓబులక్కపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే 187వ జన్మదిన వేడుకలను నిర్వహంచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సుబాన్ పూలే సేవలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు త్యాగరాజు, ప్రసన్నదేవి, సుగునలత, మంత్రునాయక్, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దారవీడులో ఉపాధ్యాయుల నివాళి



త్రిపురాంతకంలో...



పెద్దదోర్నాలలో...

తెరపై ఈనాడు

యర్రగొండపాలెం పట్టణం: శ్రీవెంకటేశ్వర:(ఎంసీఏ)
శ్రీ శ్రీనివాస: (హలో): గాయత్రి: (2 కంట్రీస్)

అర్హుల పంట నష్టాన్ని లెక్కించాలి

గొల్లపల్లి(త్రిపురాంతకం): పంట నష్టపోయిన రైతులందరిని పంట నష్టం జాబితాలో చేర్చాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దేవెండ్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో బుధవారం జరిగిన సీపీఐ శాఖ మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందితో పాటు పలు రకాల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని ఆయన కోరారు. ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించి వలసలను నిరోధించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శిగా ఎనిబెర ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా వేముల గురవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల బహూకరణ

యర్రగొండపాలెం పట్టణం: పట్టణంలోని వేగినాటి కోటయ్య నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ పాఠశాలకు స్థానిక షోరోన్ డీఈడీ కళాశాలకు చెందిన విద్యార్థునులు జె.దుర్గాభవాని, బి.అంజలిదేవి, బి.అంజనీకుమారి, అదెమ్మ, పోతురాజు నాలుగు కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, తహసీల్దార్ రత్నకుమారి, ప్రధానోపాధ్యాయుడు, జె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, బ్రహ్మయ్య, పాఠశాల ఛైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రాళ్లు కనిపిస్తున్న దృశ్యం



రోడ్డుపైకి చేరిన దుమ్ము

రోడ్డంతా గోతులమయం

❑ అధ్వానంగా బోయలపల్లె-ఏజీపాడు రోడ్డు

అమానిగుడిపాడు(యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: మండలంలోని బోయలపల్లె-అమానిగుడిపాడు మట్టి రోడ్డు గోతులుపడి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఈ రోడ్డు ద్వారా నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఎం.ఎస్. రోడ్డు నుంచి గుడిపాడు వెళ్లేందుకు ఇది దగ్గర దారి. బోయలపల్లె రైతుల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు అత్యంత కీలకమైన మార్గం. మట్టి రోడ్డు కావడంతో వర్షాలకు కోతకు గురై చాలాచోట్ల గోతులుపడ్డాయి. కొన్నిచోట్ల మరీ ప్రమాదకరంగా మారింది. ఏమాత్రం చూడకుండా వెళ్లినా ప్రమాదానికి గురికావడం ఖాయం. చిన్నపాటి వర్షంకురిసినా జారుడు బల్లను తలపిస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. రెండు గ్రామాల ప్రజలకు ఉపయోగకరమైన ఈ రోడ్డును బాగుచేయాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

గ్యాస్ సమాచారం

యర్రగొండపాలెం పట్టణం: స్థానిక భవాని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్ బుక్ చేసుకున్న వారికి బుధ, గురువారాల్లో సిలిండర్ సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు మహేశ్వరరెడ్డి తెలిపారు. **పెద్దదోర్నాల:** స్థానిక శివమణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వెంటనే సిలిండర్ సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు రావిక్రింది లక్ష్మీనరసింహారావు తెలిపారు. **పుల్లలచెరువు:** శ్రీ శ్రీనివాస భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని వినియోగ దారులు రీఫిల్లింగ్ కోసం సిలిండర్ బుక్ చేసుకున్న వెంటనే సిలిండర్ సరఫరా చేస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. **త్రిపురాంతకం:** స్థానిక త్రిపుర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల ఒకటి వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు ఎం.బాలగురవారెడ్డి తెలిపారు.

పెద్దారవీడు: స్థానిక జయదీప్ భారత్ గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారులకు గ్యాస్ బుక్ చేసుకున్న వెంటనే సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
O.A.No.540/2017

Between:
State Bank of India Dhupadu Branch, Dhupadu Village, Tripuranthakam, Prakasam District reptd by its Branch Manager ... **Applicant**
And
1. Jampala China Ramaiah 2). Mundra Yesu Dayamma ... **Defendants**

SUMMONS BY PAPER PUBLICATIONS

Defendant No:1: ***Jampala China Ramaiah S/o Obaiah, R/o. Brahmama Gari Colony, Thripuranthakam Village and Mandal, Prakasam District***
Defendant No:2: ***Mundra Yesu Dayamma W/o Kantha Rao R/o Brahmama Gari Colony, Thripuranthakam Village and Mandal, Prakasam District***

1. Whereas the Applicant has instituted an Application under Section 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act, 1993 against all of you for recovery of sum mentioned threin together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file Written Statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal to 25/1/2018 answer the claim.
2. If you intend to file documents, you may file the same with a list along with Written Statement.
3. You should file your registered address and memo of appearance when you enter appearance before the tribunal either in person or by Pleader/Advocate duly instructed.
4. Take notice that, in case of default of, your appearance on the day mentioned herein before , the proceeding will be heard and determined in your absence.

GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS 19th DAY OF December 2017.
Sd/- AUTHORISED OFFICER

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT: VISAKHAPATNAM
O.A.No. 543/2017

Between: **State Bank of India Dhupadu Branch,** Dhupadu Village, Tripuramthakam, Prakasam District repted by its Branch Manager ....**Applicant**
And: 1. **Venna Pedda Alluraiah, 2. Bochu Veera Reddy, 3. Danda Peramma, 4. Veena Veeramma** ....**Defendants**

SUMMONS BY PAPER PUBLICATION

Defendant No.2
Bochu Veera Reddy S/o Venkaiah R/o Ramayapalem Village, Peddaraveedu Mandal, Prakasam District.
Defendant No.3
Danda Peramma W/o Venkata Subbaiah R/o Ramayapalem Village, Peddaraveedu Mandal, Prakasam District.

1. Whereas the applicant has instituted an Application under section 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act, 1993 against all of you for recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written Statements before this Tribunal at 10.30 a.m or at such time immediately thereafter according to the convenience of Tribunal to 25-01-2018 answer the claim
2. If you intend to file documents, you may file the same with a list along with written Statement.
3. You should file your registered address and memo of appearance when you enter appearance before the tribunal either in person or by Pleader/Advocate duly instructed.
4. Take notice that, in case of default of, Your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS 19th DAY OF December 2017
Sd/- **Authorised Officer**

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
O.A.No.541/2017

Between:
State Bank of India Dhupadu Branch, Dhupadu Village, Tripuranthakam, Prakasam District reptd by its Branch Manager .... **Applicant**
And
1. Danda Peramma ... **Defendants**

SUMMONS BY PAPER PUBLICATIONS

Defendant : Danda Peramma W/o Venkata Subbaiah R/o Ramayapalem Village, Pedaraveedu Mandal, Prakasam District.

1. Whereas the Applicant has instituted an Application under Section 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act, 1993 against all of you for recovery of sum mentioned threin together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file Written Statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal to 25/1/2018 answer the claim.
2. If you intend to file documents, you may file the same with a list along with Written Statement.
3. You should file your registered address and memo of appearance when you enter appearance before the tribunal either in person or by Pleader/Advocate duly instructed.
4. Take notice that, in case of default of, your appearance on the day mentioned herein before , the proceeding will be heard and determined in your absence.

GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS 19th DAY OF December 2017.
Sd/- AUTHORISED OFFICER